సాహితీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-3-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 29 పేజీలు: 16 వెల: 8.00

భారత్ ధనిక దేశంగా మారాలంటే.. 5లో

ఉత్తరాఖండ్ మంచు చరియల్లో మరో నలుగురు మృతి

# పేదరికంలేని సమాజమే లక్ష్యం

## బడ్జెట్‌లో బడుగు, బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యం

### ఉగాది నుంచి పి-4, మే నుంచి తల్లికి వందనం

### జూన్ నాటికి డిఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులు భర్తీ

### చిత్తూరు జిల్లాలో సిఎం చంద్రబాబు



శనివారం చిత్తూరు జిల్లా గంగాధరనెల్లూరు ప్రజావేదిక కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబునాయుడు

**చిత్తూరు, మార్చి 1 ప్రభాతవార్త:** పేదరికం లేని సమాజం ఆవిష్కరించడానికి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా గంగాధరనెల్లూరు మండలం గంగాధరనెల్లూరు దళితవాడలో శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ భరోసాసామాజిక పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇచ్చామని, రాష్ట్ర ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా ఏ ఒక్కరి ముఖంలో చిరునవ్వు లేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజలందరు సంతోషంగా వున్నారన్నారు. గత పాలకులు రాష్ట్రంను అడవి పందుల్లా దోచుకుతిన్నారని, రాష్ట్రంను 10 లక్షల కోట్ల రూపాయల మేరకు అప్పుల భారంను ప్రజలపై మోపి వెళ్ళడంతో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయడానికి చిత్తశుద్ధితో ప్రతి నిముషం పని చేయడంతో పాటు నాయకులు, అధికార యంత్రాంగంను అభివృద్ధిలో భాగస్వాములు చేస్తున్నామన్నారు. కేవలం ఈ 9 నెలల కాలంలోనే రాష్ట్రానికి 6.50 లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకురావడం జరిగిందని, ఫలితంగా నిరుద్యోగ యువతకు 5 లక్షల ఉద్యోగాలు రానున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 64 లక్షల మంది పెన్షన్ లబ్ధిదారులకు ఏడాదికి 33 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. గతంలో అధికారంలో వున్న వైకాపా ప్రభుత్వం ముక్కుతూ మూలుగుతూ పెన్షన్ల పంపిణీ చేసిందన్నారు. రాష్ట్రంలో 200 రూపాయలు వున్న పెన్షన్‌ను రూ.2వేలు చేసింది తానేనన్నారు.అలాగే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన >>2

# మార్చిలోనే ఎండ మంటలు



### పెరుగుతున్న ఉష్ణోగ్రతలు చూసి జనం బెంబేలు

### నంద్యాల జిల్లా ఆత్మకూరులో 38.6°

### ఏప్రిల్‌లో వేడి మరింత పెరిగే అవకాశం


**విజయవాడ,మార్చి 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎండలు ముదురుతున్నాయి. ఫిబ్రవరి నెలలోనే వేసవి కాలం ఎంట్రీ ఇచ్చిందా అన్నంతగా గత వారం 24న (ఫిబ్రవరి) నంద్యాల జిల్లా బండి ఆత్మకూరులో 38.6° అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ వేసవిలో సూర్యుడు మార్చి నెల నుంచే సుర్రుమనిపించనున్నాడు. ఏప్రిల్, మే లో సూర్యుడు మరింత మండనున్నాడు. భానుడు భగభగా మండిపోతున్నాడు. మధ్యాహ్నం సమయంలో బయటికెళ్తే చెమటలు కక్కిస్తున్నాడు. బయట అడుగు పెట్టేందుకు జనం భయపడుతున్నారు. ఎండల నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కొన్ని జాగ్రత్తలు చెబుతుంది.

**మార్చి, ఏప్రిల్, మేలో తీవ్రతరం:** ఈ ఏడాది ఏప్రిల్, మే నెలలతోపాటు మార్చి నుంచే ఎండల తీవ్రత క్రమేపీ పెరగనుందని, >>2

# 'ఆశా'లకు సర్కార్ ఆసరా

> గ్రాట్యుటీ చెల్లింపునకు నిర్ణయం
> ఒక్కొక్కరికి రూ.1.5 లక్షల లబ్ధి
> 180 రోజుల ప్రసూతి సెలవు
> ఉద్యోగ విరమణ 62యేళ్లకు పెంపు
> ఆరోగ్యశాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వ ఆసరాగా నిలుస్తుందని,వారికి గ్రాట్యూటీ చెల్లింపుకు నిర్ణయం తీసుకున్నామని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు. ఆరోగ్య శాఖపై జరిగిన సమీక్షలో సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ముందు ఆశాలకు ఇచ్చిన హామీ మేరకు ఈ నిర్ణయానికి ఆమోద ముద్ర వేసినట్లు తెలిపారుజ గ్రాట్యుటీ చెల్లింపు ఏ విధంగా ఉండాలనే దానిపై వివిధ రాష్ట్రాల్లోని ఆశా వర్కర్లకు అందజేస్తున్న వేతనాలు, పదవీ విరమణ అనంతర ప్రయోజనాలు, తదితరాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. గ్రాట్యూటీ అమలుఆశా వర్కర్లకు గ్రాట్యుటీని అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆశా కార్యకర్తలకు గ్రాట్యూటీ అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోంది. 30 ఏళ్ల పాటు సేవల్లో ఉన్న ప్రతి ఆశా కార్యకర్తకు గ్రాట్యూటీ కింద రూ.1.50 లక్షల వరకు లబ్ధి చేకూరుతుంది. గ్రాట్యూటీ అమలు చేయాలని వారు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు వారి డిమాండ్‌ను పరిగణలోకి తీసుకుని అమలుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ విధంగా గ్రాట్యూటీ చెల్లింపు మరే రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కూడా అమల్లో లేదు.180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరుఆశా వర్కర్లకు గతంలో ప్రసూతి సెలవుల సమయంలో వేతన చెల్లింపు ఉండేది కాదు. ఇప్పుడు సుమారు 180 రోజుల ప్రసూతి సెలువులను పని దినాలుగా పరిగణలోకి తీసుకుని వేతనం చెల్లింపునకు సీఎం అంగీకరించారు. ఈ నిర్ణయం ద్వారా 6 నెలల పాటు ప్రసూతి సెలవుల్లో ఉన్నప్పటికీ ఈ జీతం అందుతుంది. ప్రసూతి సెలవులు పొందిన వారు రూ.60 వేల మేర ప్రయోజనం పొందుతారు. అత్యధిక జీతం ఇస్తున్న ఏకైక రాష్ట్రం2019 కి ముందు కూడా ఆశా వర్కర్‌లను చంద్రబాబు ఆదుకున్నారు. 2018లో పనిరిత్యా వారికి అవసరమైన స్మార్ట్ ఫోన్‌లను అందించడం, ఏఎన్‌మ్‌ల నియామకంలో అర్హత ఉన్నవారికి ప్రాధాన్యత, రేషన్ కార్డులు, ఎన్టీఆర్ వైద్య సేవ, ఉద్యోగ విరమణ వయసును 60 ఏళ్లకు పెంచడం వంటి ప్రయోజనాలను కల్పించారు. ఉద్యోగ విరమణ అనంతరం వృద్ధాప్య పెన్షన్‌కు కూడా అర్హత కల్పించారు. ఈ తరహా సేవలు అందిస్తూ ఐదు రకాల కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారికి ఉత్తరప్రదేశ్‌లో రూ.750, హిమాచల్‌ప్రదేశ్‌లో రూ.2,000, రాజస్థాన్‌లోరూ.2,700, పశ్చిమ బెంగాల్, ఢిల్లీలో రూ.3,000, హర్యానా, కర్ణాటకలో రూ.4,000 కేరళలో రూ.5,000, సిక్కింలోరూ.6,000, తెలంగాణలో రూ.7,500 చొప్పున నెలవారీ వేతనం అందిస్తు న్నాయి. ఆశాలకు ఏపీ ప్రభుత్వం నెలకు రూ.10,000 చొప్పున జీతం చెల్లిస్తోంది. ఇది దేశంలోని అన్ని రాష్ట్రాలకంటే అత్యధికం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్య మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ మరియు సీనియర్ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. గ్రాట్యు టీ చెల్లింపునకు ఆదేశాలు ఇవ్వడానికి ముందు, వివిధ రాష్ట్రాలలో ఆశా కార్యకర్తలకు అందిస్తున్న ప్రయోజనాలను, వేతనాలు, పదవీ విరమణ అనంతర ప్రయోజనాలు మొదలైన వాటిని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. గ్రాట్యుటీ చెల్లింపు ఆశా కార్యకర్తల డిమాండ్లలో లేదు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ ప్రయోజనం కల్పించింది.ఆశా వర్కర్ల దీర్ఘకాలిక డిమాండ్లను తీర్చినందుకు ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సిఎం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమనీ, వైద్య ఆరోగ్య రంగంపై ఆయనకున్న చిత్తశుద్ధికిది >>2



# ప్రపంచ శక్తిగా మారిన భారత్

### ప్రధాని మోడీ


**న్యూఢిల్లీ, మార్చి 1:** ప్రపంచ కర్మాగారంగా భారత్ రూపొందుతోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ప్రపంచ దేశాలు కొన్ని దశాబ్దాలుగా భారత్‌ను ఓ ఉపశాఖగా చూశాయని, కానీ ప్రస్తుతం ఆ విధానం పూర్తిగా మారిపోయిందని పేర్కొన్నారు. దేశ రాజధానిలో నిర్వహించిన ఎన్ఎక్స్‌టీ కాన్‌క్లేవ్‌లో భాగంగా ప్రధాని మాట్లాడుతూ భారత్ గురించి చాలా సానుకూల వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని వ్యాఖ్యానించారు. ప్రపంచ దేశాల ప్రజలు భారత్‌కు రావాలని కోరుకుంటున్నారన్నారు. ఇన్నేళ్లు శ్రామికశక్తిగా పేరు పొందిన భారతదేశం ప్రస్తుతం ప్రపంచశక్తిగా మార్పు చెందిందని మోడీ అన్నారు. సెమీ కండక్టర్లు, విమాన వాహక నౌకల తయారీ వంటి వాటిలో వేగంగా అభివృద్ధి చెందుతూ ఆటో మొబైల్ ఉత్పత్తిదారుగా మారిందని పేర్కొన్నారు. దేశంలో లభించే సూపర్‌ఫుడ్‌లైన మఖానా, మిల్లెట్‌లు, ఆయుష్ ఉత్పత్తులు, మనం పాటించే యోగా, ధ్యానం వంటి వాటిని విదేశీయులు ఆచరిస్తున్నారన్నారు. బిజెపి నేతృత్వంలోని ఎన్డీఎ ప్రభుత్వానికి ప్రజలు మూడోసారి >>2



# బడ్జెట్‌లో నిధుల కోతలే ఎక్కువ

### సిపిఎం నేత బి.వి.రాఘవులు

**విజయవాడ.మార్చి1.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో మాటల కోతలు, నిధుల కోతలు తప్ప ప్రజల ప్రాధాన్యతలేదని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. శనివారం విజయవాడలోని బాలోత్సవ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో కలిసి ఆయన మాట్లాడారు. బడ్జెట్ అంచనాల్లో ప్రజలను పట్టించుకోలేదని, నిజాయితీ లేదని తెలిపారు. ఆదాయం పెరుగుతుందని చెప్పిన లెక్కలన్నీ మోసపూరితమని అన్నారు. అంచనాలు ఎక్కువచేసి చూపించి సవరణ అంచనాల్లో తగ్గించేస్తున్నారని, ప్రతిసారీ ఇదే జరుగుతోందని, ఇలాంటి లెక్కలు ప్రజలను మోసం చేయడానికి తప్ప మరొకటికాదని విమ ర్శించారు. రూ.15వేల కోట్ల సొంత >>2





# ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల పరీక్షలు జరుగనున్నాయి. తొలిరోజు మొదటి సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ భాషపై పరీక్ష నిర్వహిస్తున్నారు. ఏపీ వ్యాప్తంగా 1500 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 10.58 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఆన్‌లైన్‌లో ఉన్నతాధికారుల కార్యాలయాలకు అనుసంధానం చేశారు. పరీక్షా కేంద్రాలకు నో మొబైల్ జోన్‌గా ప్రకటించారు. అధికారిక సమాచారం కోసం చీఫ్ సూపరింటెండెంట్‌కు మాత్రమే ఇంటర్ బోర్డు ఒక కీపాడ్ ఫోన్ సమకూర్చింది. ఈ పరీక్షలకు నిమిషం నిబంధనను అమలు చేస్తున్నారు. పరీక్షలు హాజరయ్యే వారు ఒక్కనిమిషం ఆలస్యమైనా అనుమతించరు. ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమని అధికారులు తెలిపారు. విద్యార్థులందరూ >>2



శ్రీకాళహస్తిలో శనివారం స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవ ఊరేగింపు దృశ్యం

# కమనీయం.. గౌరీశంకర కల్యాణం

### శ్రీకాళహస్తిలో కన్నుల పండువగా వేడుక

**శ్రీకాళహస్తి, ప్రభాతవార్త:** మహాశివరాత్రి అంటే శ్రీకాళహస్తిలో పండగ వాతావరణమే. ప్రతి ఒక్కరు తమ ఇంటిలో ఉత్సవంలా నిర్వహించటం ఆనవాయితి. ఈ ఏడాది శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఇఓ డి.బాపిరెడ్డికు మొదటి శివరాత్రి. అయినా అనుభవం ఉన్న సిబ్బందితో నిర్వహించారు. గతంలో కన్నా భిన్నంగా నిర్వహించాలని భావించి అందుకు చర్యలు తీసుకున్నారు. శ్రీకాళహస్తిలో వెలసిన గౌరీ శంకరుల కళ్యాణోత్సవం సంప్రదాయబద్ధంగా శనివారం వేకువజామున జరిగింది. వేలాది మంది భక్త జనులు విఐపిలు వీక్షిస్తుండగా దేవదేవుని కళ్యాణం కన్నుల పండువగా సాగింది. వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాధానార్చకుల మంత్రాలతో భోళాశంకరుని మాంగల్యధారణ శాస్త్రోక్తంగా భావి తరాలకు హిందూ సంప్రదాయంలో వివాహానికి గల ప్రాధాన్యతను తెలియజేస్తూ కార్యక్రమాలను నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్ల కళ్యాణానికి ఎంతోప్రాముఖ్యత ఉంది. ఈ కళ్యాణంతో పాటు అనాదిగా నిరుపేదలు, మొక్కులు కలిగిన వారు ప్రేమజంటలు రెండవ పెళ్ళిచేసుకోవాలనుకునే వారు పాల్గొని >>2

2-3pg2exHMNWJQE.qxdO/P:2-3pg2exHMNWJQE.qxd 1/1/02 6:59 AM Page 1






న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శనివారం 49వ సివిల్ అకౌంట్స్ డే వేడుకలలో బుక్‌లెట్‌ను విడుదల చేస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

# అన్నాడిఎంకె పళనిసామి సిఎం

## డిప్యూటీ సిఎంగా టివికె విజయ్

## రూట్‌మ్యాప్ ఇచ్చిన వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్

**చెన్నై, మార్చి 1:** తమిళనాడులో వచ్చే సంవత్సరం జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కోలీవుడ్‌నటుడు విజయ్‌స్థాపించిన పార్టీ ఎడప్పాడి పళనిస్వామి ఆధ్వర్యంలోని ఎఐఎడిఎంకెతో అవగాహనకు వస్తోంది. ఈమేరకు ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ విజయ్‌కు సమగ్రంగా వివరించినట్లు పార్టీవర్గాలు తెలుపుతున్నాయి. అవగాహనపరంగా అయితే పళనిసామి ముఖ్యమంత్రిగాను, డిప్యూటీ సిఎంగా విజయ్ అన్నీఏర్పాట్లు తీసుకుంటే బావుంటుందని సూచించారు. అయితే విజయ్ ఈ అవగాహనపై ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని డిఎంకె తనకు శత్రువులని ప్రకటించిన విజయ్ తన నాయకత్వం స్వీకరించే పార్టీలతో పొత్తులకు సిద్ధమని కూడా ప్రకటించారు. ఇటీవలే వ్యూహకర్త ప్రశాంత్‌కిషోర్ టివికె చీఫ్ విజయ్‌ని కలిసిన సంగతి తెలిసిందే. అప్పుడే ఈసూచనలు విజయ్‌కు చేసారని అంటున్నారు. రాజకీయ భవిష్యత్తు దృష్ట్యా విజయ్ రాజీపడాల్సిందేనని చెప్పినట్లు సమాచారం. టివికెప్రచార కార్యదర్శి ఆదవ్ అర్జున నేతృత్వంలో 2026 ఎన్నికల వ్యూహాలనురచించేందుకు ప్రశాంత్ కిశోర్‌తో టివికె ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. విజయ్‌తో కలిసినపుడు శాశ్వత ఓటు బ్యాంకు ఉన్న అన్నాడిఎంకెతో కూటమి ఏర్పాటుచేస్తే డిఎంకెను కట్టడిచేయగలమని పీకే చెప్పినట్లు సమాచారం. అన్నాడిఎంకెకు 25శాతం ఓట్లు ఉన్నాయని, టివికెకు ఎక్కువ అయితే మహా 20శాతం ఓట్లు వచ్చిన అవకాశం ఉందని దాంతోపాటు అన్నాడిఎంకె కూటమిలోని ఇతరపార్టీలను కలిపితే మొత్తం 50శాతం ఓట్లు దక్కుతాయని పికె విజయ్‌కి చెప్పారని రాష్ట్రంలో చర్చలుజరుగుతున్నాయి. కూటమి వల్లనే ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు విజయం సాధించారని పీకే వివరించారు.

అలాగే పళని సామి సీఎంగాను, విజయ్ డిప్యూటి సిఎంగాను ఒప్పందంచేసుకోవచ్చని ప్రశాంత్‌కిశోర్ సూ చించారు. అయితే ఇందుకు విజయ్ ఇంకా డోలా యమానంలోనే కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. టివికె కార్యకర్తలు మాత్రం ఇపుడే కూటమి ఏర్పడినట్లు హర్షాతిరేకాలు వ్యక్తంచేస్తున్నారు.

# అమెరికాకు భవిష్యత్తులో అధ్యక్షుడు ఆయనే

## వైస్ జెడివాన్స్‌ను ప్రశంసించిన ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, మార్చి 1:** ప్రపంచ బిలియనీర్ ఎలాన్ మస్క్ అమెరికాకు భవిష్యత్తులో ఆయనే అధ్యక్షుడవుతారని ప్రస్తుత ఉపాధ్యక్షుడు జెడివాన్స్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. దేశానికి మంచి నాయకుడిగా ఉంటారంటూ ఎక్స్ వేదికగా కొనియాడారు. అమెరికా ఉపాధ్యక్షుడి హోదాలో ఉన్న జెడి వాన్స్ అత్యుత్తమంగా పనిచేస్తున్నారని ఆయన దేశానికి కాబోయే అధ్యక్షుడు అంటూ మస్క్ ఒక పోస్టుకు సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం మస్క్ పెట్టిన పోస్టు దేశంలో వైరల్ అయింది. అధ్యక్షుడుగా డొనాల్డ్‌ట్రంప్ విజయం సాధించడంలోమస్క్ కీలకపాత్రపోషించారు. ట్రంప్ బాధ్యతలు చేపట్టినప్పటినుంచి టెస్లా అధినేత నేతృత్వంలోని డిపార్టుమెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషి



యెన్సీ (డోజ్) ప్రభుత్వ శాఖల్లో ప్రక్షాళన కోసం కొతనత విధానాలు తీసుకొస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన అమెరికాకు భవిష్యత్తులో కాబోయే అధ్యక్షుడి విషయంలో ఈ వ్యాఖ్యలు చేసారు.

# 14యేళ్లలోపు బాలికలకు ఉచిత కేన్సర్ వ్యాక్సిన్

## మహారాష్ట్రలో అమలుకు సంకల్పించిన ప్రభుత్వం



**ముంబయి, మార్చి 1:** మారుతున్న జీవన విధానంతోగ్రామీణ పట్టణ ప్రాంతాల్లో కేన్సర్ వ్యాధులు పెరుగుతున్నారని గతంలో నిర్దిష్టమైన వ్యసనాలు ఉన్నవారే కేన్సర్ బారినపడేవారని ఇపుడు పిల్లలతో సహా అన్ని వయసుల వారిలోనూ ఈ లక్షణాలున్నాయని మహారాష్ట్ర ఆరోగ్యమంత్రి పేర్కొన్నారు. ఇందుకోసం 14 ఏళ్లలోపు బాలికలకు ఉచిత కేన్సర్ వాక్సిన్ ఇవ్వాలనిప్రభుత్వం నిర్ణయించింది. మారుతున్న జీవన విదానంతో గ్రామీణ పట్టణప్రాంతాల్లోకేన్సర్ వ్యాదులు పెరుగుతున్నాయని అలాగే రోగుల సంఖ్యకూడా గణనీయంగా పెరుగుతున్నట్లు ఆయన అన్నారు. 14 ఏళ్లలోపు బాలికలకు ఉచిత వాక్సిన్ సదుపాయం కల్పించాలని ఉపముఖ్యమంత్రి ఆర్థికమంత్రి అజిత్‌పవార్‌నుకోరామని ఆయన వెంటనే అంగీకరించారని అన్నారు. అలాగే విదర్భలోనిక ఆకుల్లో బర్డ్‌ఫ్లూ కనిపించడంతోముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు మంత్రి వివరించారు. మనుషుల్లో ఎవరికి బర్డ్‌ఫ్లూ సోకినట్లు నిర్ధారణ కాలేదని తెలిపారు. ముందస్తు చర్యగా ఆప్రాంతంలోని చికెన్ దుకాణాలు తాత్కాలికంగా మూసేసామన్నారు. పూణెలో జిబిఎస్ లక్షణాలు కనిపించడంలో వంటకోసం సిద్ధంచేసిన చికెన్‌కు ప్రజలు దూరంగా ఉండాలని మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్‌పవార్ కోరారు.

# బడ్జెట్‌లో నిధుల కోతలే ఎక్కువ

>> పన్నులు పెరుగుతాయంటే ప్రజలపై భారం వేయడమేనని అన్నారు. పన్నేతర ఆదాయం రూ.7 వేల కోట్ల నుండి రూ.19 వేల కోట్లకు పెంచారని, వాటికోసం భూములు అమ్ముతారా? ఎర్రచందనం అమ్ముతారా ? సారా తాగించి తెస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలని రాఘవులు నిలదీశారు. మొత్తం పన్నుల్లో కేంద్రం వాటా రూ.52 వేల కోట్ల నుండి రూ. 57వేల కోట్లకు పెరుగుతుందని తెలిపారని, 15 ఏళ్లలో ఐదువేల కోట్ల రూపాయలు ఎప్పుడూ పెరగలేదని వివరించారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూ.10 వేల కోట్లు పెరుగుతున్నట్లు లెక్కల్లో చూపించారని గతంలోనూ ఇలా పెంచి చూపించడం సంవత్సరాంతంలో తగ్గించడం ప్రజలను మభ్యపెట్టడానికి కాదా ? అని ప్రశ్నించారు. సూపర్‌సిక్స్ పథకంలో బడ్జెట్ ప్రారంభంలోనే మూడు ఎగిరిపోయాయని, మిగిలిన మూడు పథకాలు సగం నిధులకే పరిమితం అయ్యాయని విమర్శించారు. రూ.48 వేల కోట్లు వ్యవసాయ బడ్జెట్ చూపించి 22 శాతం గ్రోత్‌రేట్ ఉంటుందని చెప్పడం ద్వారా కడుపునింపే మాటలు చెప్పారని ఎద్దేవా చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టులో పోలవరానికి ఆరు వేల కోట్ల రూపాయలు చూపించారని, అది పూర్తవ్వాలంటే రూ.60 వేల కోట్లు అవసరం ఉంటుందని తెలిపారు. నిర్వాసితులకు రూ.30 వేల కోట్లపై బడి ఇవ్వాలని, అంచనాల పెరుగుదల ఉందని దానికి తగిన విధంగా కేటాయింపులు లేవని వివరించారు. తక్కువ ఖర్చుతో పూర్తయ్యే వెలిగొండ, హంద్రీనీవా కూడా కేటాయింపులు సరిగా లేవని అన్నారు. రూ.1400 కోట్లు ఖర్చు పెడితే వెలిగొండ టన్నెల్ పూర్తవుతుందని, అలా చేయకుండా కాంట్రాక్టర్లకు కట్టబెట్టే కేటాయింపులు చేశారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మార్చి నుండి మే నెల వరకూ పొయ్యిమీద పెనంలా ఉంటుందని వార్తలు వస్తున్నాయని, ఇప్పటికే 54 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని, అంతేకాదని కోస్తా సహా తీవ్రపరిస్థితిని ఎదుర్కోబోతోందని అయినా బడ్జెట్లో ఎక్కడా ప్రజలను ఆదుకునే లెక్కలు కనిపించడం లేదని రాఘవులు ధ్వజమెత్తారు.

**ఎంపి సీట్ల డీలిమిటేషన్‌పై అఖిలపక్షం వేసి చర్చించాలి**

**అమిత్‌షా ప్రకటన మోసపూరితం**

పార్లమెంటు సీట్ల పునర్విభజనపై అమిత్‌షా చేసిన ప్రకటన పచ్చి మోసపూరితమని, ఆంధ్రప్రదేశ్ సహా దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గించబోమన్న మాటలో నిజాయితీ లేదని, దీనిపై అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఉమ్మడి అభిప్రాయం మేరకు అమోదయోగ్య ప్రక్రియ చేపట్టాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు పిలుపునిచ్చారు. బిజెపి పాలకులు వారు కోరుకున్న రాష్ట్రాలకు సీట్లు పెంచుకోవడానికే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీట్లు పెరుగుతాయని చెబుతున్నారని, ఎక్కడ పెరుగుతాయో ? ఎలా పెరుగుతాయో చెప్పాలని ప్రశ్నించారు. అమిత్‌షా చెప్పిన దానిలో దామాషా పద్ధతి లేదని రాఘవులు స్పష్టం చేశారు.

# పేదరికంలేని సమాజమే లక్ష్యం

>> హామీ మేరకు 3వేల రూపాయలకు వున్న పెన్షన్‌ను 4 వేల రూపాయలకు పెంచిన ఘనత తనదేనన్నారు. డయాలసిస్ రోగులకు నెలకు 10 వేల రూపాయలు, మంచానికే పరిమితం అయిన వారికి నెలకు 15 వేల రూపాయలు పెన్షన్ ఇచ్చి తమ ప్రభుత్వం మానవత్వంను నిరూపించుకుంటున్నదన్నారు. అలాగే ప్రతి నెల ఒకటవ తేదీ నాడు ఉద్యోగులకు జీతాలు చెల్లించినట్లు సామాజిక పెన్షన్ లబ్దిదారులకు పెన్షన్ చెల్లిస్తున్నామన్నారు. నిరుపేదల జీవితాల్లో వెలుగులు రావాలని, వారు ఆనందంగా వుంటే మాకదే ఆనందమన్నదే తన తపన అని సిఎం పేర్కొన్నారు. గత వైకాపా పాలన చూసిన ప్రజలు వారిని ఆశీర్వదించకుని కూటమి ప్రభుత్వానికి పెద్ద పీట వేశారన్నారు. గత వైకాపా ప్రభుత్వ పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేసి అడవి పందుల్లా తిన్నంత తిని నాశనం చేసి వెళ్ళిపోయారన్నారు. రాష్ట్రానికి నాల్గవ సారి ముఖ్యమంత్రి అయిన తనకే రాష్ట్ర పరిస్థితి అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడిప్పుడే ఒకొక్క అడుగు ముందుకు వేసి అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం చేసిన 24 వేల కోట్ల రూపాయల రుణంను ప్రస్తుత ప్రభుత్వం తీర్చిందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ 9 నెలల పాలనలో 12.92 శాతం వృద్ధి రేటును రాష్ట్రం సాధించిందన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం 3 లక్షల కోట్ల రూపాయలతో బడ్జెట్ తెచ్చామన్నారు. ఈ ఏడాది జూన్ నాటికి డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే మే నెలలో తల్లికి వందనం పథకంకు శ్రీకారం చుట్టనున్నామని, ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలు వుంటే అంతమందికి 15 వేల రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ కింద అర్హులైన ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు ఇస్తామన్నారు. మత్స్యకారులకు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. అలాగే పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఈ నెల 30వ తేదీ ఉగాది నుండి పి4కు శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. పేదరిక నిర్మూలన విషయంలో ప్రజల నుండి అభిప్రాయాలు, వారి ఆలోచనలు తీసుకుని పి4 విధానంను అమలు చేస్తామన్నారు. ఆర్థికంగా అగ్ర స్థానంలో వున్న 10 శాతం మంది అట్టడుగు స్థానంలో వున్న 20 శాతం మందికి చేయూత ఇవ్వడం ద్వారా పేదలను ఆర్థికంగా బలోపేతం చేయవచ్చునన్నారు. గత వైకాపా ప్రభుత్వం తప్పుడు విధానాలతో రాష్ట్రంను దోచుకుతింటే ఎన్డీఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రతి ఒక్క రూపాయలు నిరుపేదల కెంతొ చేస్తుంటు దన్నారు. తాను చెత్త నుండి సంపద సృష్టిస్తే గత వైకాపా పాలకులు చెత్తపై పన్ను వేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని ఇంటి ఎదుట వున్న చెత్తను మాత్రం తొలగించలేదన్నారు. గత వైకాపా ప్రభుత్వం గత ఐదేళ్లలో ఒక్క గ్రామంలోను సిమెంటు రోడ్డు వేయలేదని, ఈ 9 నెలల కాలంలో 20 వేల కిమీ రోడ్ల మరమ్మత్తులు చేసి గుంతలు పూడ్చడం జరిగిందన్నారు. ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుని ప్రజలు మెచ్చేలా పాలన సాగిస్తామన్నారు. రాష్ట్రంలో అమరావతి పనులు పట్టాలు ఎక్కాయని, అలాగే పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అలాగే ప్రతి ఇంటిపై ఇక సోలార్ వెలుగులు రానున్నాయని, ప్రజలు తమ ఇళ్ళపై సౌర విద్యుత్ ఉత్పత్తి చేస్తే విద్యుత్ బిల్లుల భారం వుండదన్నారు. ఇంటిపై సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా ప్రతి ఇల్లు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి, రాష్ట్ర రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, కలెక్టర్ సుమిత్‌కుమార్, ప్రభుత్వ విప్, గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే విఎం థామస్, చిత్తూరుఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, అనంతపురం రేంజ్ డిఐజి షిమోషి బాజ్‌పేయ్, ఎస్పీ మణికంఠ చందోలు, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, కడ పిడి వికాస్ మర్మత్, జిల్లా అటవీశాఖ అధికారి భరణి, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్, మాజీఎమ్మెల్యే సికెబాబు, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, మాజీఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఆర్. గాంధీ, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత తదితరులు పాల్గొన్నారు.

# మార్చిలోనే ఎండమంటలు!

>> దీంతోపాటు వడగాలుల ప్రభావం కూడా అధికంగా ఉంటుందని భారత వాతావరణ శాఖ విడుదల చేసిన బులెటిన్‌లో పేర్కొందని విపత్తుల సంస్థ ఎండి కూర్మనాథ్ తెలిపారు. మార్చి నుంచి మే నెల వరకు చూసుకుంటే శ్రీసత్యసాయి, అన్నమయ్య, వైఎస్సార్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కానున్నట్లు తెలిపారు. తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. మార్చిలో ఉత్తరాంధ్రలో ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించారు.

**ప్రాణ నష్టం జరగకుండా చర్యలు:** విపత్తుల నిర్వహణ సంస్థ తగు చర్యలు తీసుకుని ఎప్పటికప్పుడు ఎండతీవ్రతపై ముందస్తుగా హెచ్చరికలు జారీ చేస్తుందన్నారు. జిల్లాయంత్రాంగం సమన్వయ చర్యలతో ప్రాణనష్టాన్ని తగ్గించగలుగుతుందన్నారు. ఎండ తీవ్రత

గడిచిన ఎనిమిది సంవత్సరాల్లో నమోదైన అత్యధిక ఉష్ణోగ్రతల వివరాలు క్రింది విధంగా ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు.

| క్రమ సంఖ్య | సంవత్సరం | జిల్లా | మండలం | తేది | నమోదైన అధిక ఉష్ణోగ్రత వివరాలు |
|---|---|---|---|---|---|
| 01 | 2017 | ప్రకాశం | టంగుటూరు | 17-05-17 | 47.8°C |
| 02 | 2018 | నెల్లూరు | మర్రిపాడు, దాచేపల్లి | 31-05-18 | 45.6°C |
| 03 | 2019 | కృష్ణా | ఇబ్రహీంపట్నం | 26-05-19 | 47.3°C |
| 04 | 2020 | కృష్ణా | పమిడిముక్కల | 21-05-20 | 47.8°C |
| | | గుంటూరు | భట్టిప్రోలు | 21-05-20 | |
| | | ప్రకాశం | కనిగిరి | 23-05-20 | |
| 05 | 2021 | పశ్చిమ గోదావరి | పెదపాడు | 31-03-21 | 45.9°C |
| 06 | 2022 | తిరుపతి | గూడూరు | 01-05-22 | 45.9°C |
| 07 | 2023 | తూర్పుగోదావరి | రాజమహేంద్రవరం రూరల్ | 16-05-23 | 46.8°C |
| | | కాకినాడ | సామర్లకోట | 16-06-23 | |
| 08 | 2024 | నంద్యాల | గోస్పాడు | 03-05-24 | 47.7°C |

అంచనాల నేపథ్యంలో జిల్లా అధికారులు దృష్టి సారించాలని ఇప్పటికే సూచనలు జారీ చేశామన్నారు. విపత్తుల నిర్వహణ సంస్థలోని స్టేట్ ఎమర్జన్సీ ఆపరేషన్ సెంటర్ నుంచి ఎప్పటికప్పుడు అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పులపై పర్యవేక్షిస్తామన్నారు. జిల్లా యంత్రాంగానికి రెండు రోజుల ముందుగానే ఉష్ణోగ్రత వివరాలు, వడగాల్పులు, ఎండ తీవ్రతపై సూచనలు జారీచేయనున్నట్లు చెప్పారు. రియల్ టైమ్ లో ఎండ ప్రభావం చూపే మండల అధికారులను, ప్రజలను అప్రమత్తం చేయనున్నట్లు తెలిపారు. ఎండల సమాచారం కోసం 24 గంటలు అందుబాటులో ఉండే విపత్తుల సంస్థ స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలన్నారు. ప్రజల ఫోన్లకు విపత్తుల సంస్థ నుంచి వడగాల్పుల హెచ్చరిక సందేశాలు వచ్చినప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఎండలతో పాటు క్యుములోనింబస్ మేఘాల వలన ఆకస్మికంగా భారీవర్షాలు. పిడుగులు పడనున్నందున చెట్ల క్రింద ఉండకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

**ఎండ ప్రభావానికి గురికాకుండా వేసవి జాగ్రత్తలు**

వేసవి కాలం ఎండ తీవ్రతకు గురికాకుండా దినసరి కూలీలు ఉదయంపూటనే పనులు పూర్తిచేసుకొని మధ్యాహ్నం నీడలో ఉండేలా చూసుకోవాలన్నారు. ఇక నుంచి మధ్యాహ్నం పూట బయటికి వెళ్లాలంటే తప్పకుండా గొడుగులు వెంట తీసుకెళ్లాలన్నారు. తెలుపు రంగు, పలుచటి కాటన్ వస్త్రాలు ధరించడం, కర్చీఫ్ కట్టుకోవడం , టోపి పెట్టుకోవడం వంటి చిన్న చిన్న జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు వీలైనంత వరకు ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరిం చాలన్నారు. డీహైడ్రేట్ కాకుండా ఉండటానికి ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్) ఇంట్లో తయారుచేసిన పానీయాలైన లస్సీ, నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు మొదలైనవి త్రాగాలి. మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి కూర్మనాథ్ సూచించారు.



శనివారం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి నుంచి కడపకు పోసాని మురళీకృష్ణను తరలిస్తున్న దృశ్యం

# పోసానికి అస్వస్థత: కడప రిమ్స్‌కు తరలింపు

**రాజంపేట అర్బన్, మార్చి1 ప్రభాతవార్త:** సినీ నటుడు పోసాని మురళీకృష్ణ శనివారం అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం ఉమ్మడి కడప జిల్లా రాజంపేట సబ్ జైలుకు తరలించిన విషయం తెలిసిందే. రాజంపేటకు వచ్చిన కొద్దిసేపటికే ఆయనకు కడుపునొప్పి, విరోచనాలు అయ్యాయి. శనివారం మరలా అస్వస్థతకు గురి కావడంతో వైద్యం కోసం జైలు అధికారులను కోరినట్టు తెలిసింది. జైలుకు వచ్చిన వైద్యులు పరీక్షల కోసం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షల అనంతరం మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ కు తరలించాలని సూచించారు. ఈ మేరకు పోలీసు అధికారులు బందోబస్తు కడప రిమ్స్ కు తరలించారు. అక్కడ పోసాని మురళీకృష్ణకు వైద్యం అందిస్తున్నట్టు తెలిసింది. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం. అనారోగ్య పరిస్థితుల నేపథ్యంలో పోసాని మురళీకృష్ణ బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసినట్టు తెలిసింది. మరోవైపు పోలీసులు కూడా పోసానినీ విచారించేందుకు దాఖలు చేసినట్లు తెలిసింది. రెండు పిటిషన్లు సోమవారం విచారణకు రానున్నట్లు సమాచారం.

ఇదిలా ఉండగా పోసాని మురళీకృష్ణను సబ్ జైల్లో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి పరామర్శించారు. ఆయన అనారోగ్యం ఉన్నట్లు చెప్పారు. మరోవైపు రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివా సులు కూడా పోసానినీ కలిసేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఆయన్ను సబ్ జైల్‌లోకి వెళ్లేందుకు జైలు అధికారులు ఒప్పుకోలేదు.

# ఇంటర్ పరీక్షలు ప్రారంభం

>> నింబంధనలను తప్పకుండా పాటించాలని చెప్పారు.

**ఆల్ ది బెస్ట్ చెప్పిన సీఎం చంద్రబాబు,విద్యా మంత్రి నారా లోకేష్:** ఇంటర్ పరీక్షలు ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ట్విట్టర్ వేదికగా ఆయన స్పందిస్తూ.. ఇవాళ పరీక్షలకు హాజరువుతున్న స్టూడెంట్స్‌లో ధైర్యం నింపారు. విద్యార్థులు తమ బెస్ట్ ఇవ్వాలన్నారు. ఫోకస్ చెదరకుండా చూసుకోవాలన్నారు. తమ ప్రతిభ మీద తాము నమ్మకం ఉంచాలని సీఎం సూచించారు. "ఎక్స్" వేదికగానే విద్యామంత్రి నారా లోకేష్ కూడా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. విద్యార్థులు ఏకాగ్రతతో పరీక్షలు రాయాలన్నారు మంత్రి లోకేష్. అలాగని అనవసర ఒత్తిడి పడొద్దని సూచించారు. ఇన్నాళ్లుగా చేసిన ప్రిపరేషన్, ఆత్మవిశ్వాసం మిమ్మల్ని గెలుపు దిశగా నడిపిస్తాయని చెప్పుకొచ్చారు. ఎండలు మండి పోతున్న నేపథ్యంలో స్టూడెంట్స్ ఆరోగ్యం విష యంలో జాగ్రత్త వహించాలన్నారు లోకేష్. పరీక్షల్లో అదరగొట్టాలన్నారు. బెస్ట్‌ఇవ్వాలని తప్పక విజయం దక్కుతుందని లోకేష్ పేర్కొన్నారు.

# 'ఆశా'లకు సర్కార్ ఆసరా

>> నిదర్శనమనీ మంత్రి హర్షాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 42,752 మంది ఆశా వర్క ర్లకు చేకూరనున్న లబ్ధి సిఎం నిర్ణయం పట్ల హర్షాన్ని వ్యక్తం చేసిన మంత్రి సత్య కుమార్ ఆశా వర్కర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీపి కబురు అందించారు. వారు ఎప్పటినుంచో కోరుతున్న ప్రయోజనాల అమలుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రజలు,ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు మధ్య వారధులుగా నిలిచే ఆశాల ఆకాంక్షలను నెరవేర్చేందుకు పచ్చజెండా ఊపారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయంతో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే 37,017 మందికి, పట్టణ ప్రాంతంలో పనిచేసే 5,735మంది ఆశావర్కర్లకు లబ్ధి చేకూరనుంది.

# ప్రపంచ శక్తిగా మారిన భారత్

>> పట్టం కట్టడం వారికి తమపై ఉన్న విశ్వాసాన్ని తెలియచేస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రారంభిస్తున్న కొత్త గ్లోబల్ న్యూస్ ఛానల్ దేశం సాధించిన విజయాలను స్థానిక ఉత్పత్తులకు ప్రచారం కల్పించాలనే తన ప్రయత్నాన్ని విదేశాలకు తెలియచేస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

భారత్ అభివృద్ధిలో ముందడుగు వేస్తూ అనేక ప్రపంచవ్యాప్త కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తోందని అన్నారు. పెద్ద ఎత్తున నిర్వహించిన మహాకుంభమేళా భారతదేశం పాటించే నిర్వహణా నైపుణ్యాలు, ఆవిష్కరణలను ప్రపంచానికి చాటిచెప్పిందని అన్నారు. తమ ప్రభుత్వం పాలనలో కాలం చెల్లిన అనేక చట్టాలను రద్దుచేసి, కొత్త వాటిని రూపొందించామన్నారు.

# రాష్ట్రంలో వారం పాటు జన ఔషధి దివస్

**విజయవాడ, మార్చి 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధానమంత్రి భారతీయ జన ఔషద ప్రయోజన స్కీమును ప్రోత్సహిస్తూ ఫార్మసిటికల్ మెడికల్ డివైసెస్ బ్యూరో ఆఫ్ ఇండియా డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మసిటికల్స్, మినిస్ట్రీ ఆప్ కెమికల్ అండ్ ఫెర్టిలైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం నుంచి 7వ తేదీ మార్చి వరకు 7వ జన ఔషది దివస్ జరపడం జరుగుతుంది. ఈ వారం రోజులపాటు ఏడు రకముల కార్యచరణను రూపొందించారు. అందులో భాగంగా శనివారం జన ఔషద ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం గుజ్జుల సరళాదేవి కళ్యాణ మండపం దగ్గరగల జన ఔషధీ మెడికల్ షాప్, అజిత్ సింగ్ నగర్, విజయవాడ నందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కె.వి.ఆర్ సిద్దార్థ ఫార్మసీ కాలేజ్ విద్యార్థులు మరియు జన ఔషది కేంద్రాల యొక్క యాజమాన్యులు మరియు ఫార్మసిస్టులు తో పాటగా ముఖ్యఅతిథిగా కె.వి.ఆర్. సిద్దార్థ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సునీత జన ఔషది నోడల్ ఆఫీసర్ అల్లు హరికృష్ణ, జన ఔషది యజమాని కె.ఈశ్వర్‌రావు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 02-03-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల తదియ రా.9.03
ఉత్తరాభాద్ర ఉ.8.58
వర్జ్యం రా.7.48-9.15
దు.సా.4.44-5.31
శుభసమయం : ఉ.6.00-7.00, సా.7.00-8.00
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

మేషం : వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. రుణ వత్తిడులు తప్పవు.

వృషభం :సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఉద్యోగాలలో స్థాన మార్పులు.

మిథునం: దూర ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. ఇతరుల విషయాలలో జోక్యంవద్దు.

కర్కాటకం: బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు. కొత్త విద్యలపై ఆసక్తి చూపుతారు.

సింహం: వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

కన్య :పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఊహించని సంఘటనలు జరుగుతాయి.

తుల : కొత్త మిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

వృశ్చికం: కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. యాత్రలకు ప్రాధాన్యత.

ధనుస్సు:దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

మకరం: మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఖర్చులు పెరిగి చికాకులు పెడతాయి.

కుంభం: కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తు, వస్త్రా లాభాలు పొందుతారు.

మీనం : ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. రుణబాధలు తప్పవు. జాగ్రత్త అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కారి, హైదరాబాద్

# కమనీయం.. గౌరీశంకర కళ్యాణం

>> స్వామి అమ్మవార్ల మాంగల్యధారణ సందర్భంగా వివాహం చేసుకోవటం ఆనవాయితి. ఈ అనవాయితిఈ ఏడాది కూడా సాగింది. అయితే కొంత కాలం దొంగపెళ్ళిళ్ళు విచ్చల విడిగా జరుగుతున్నాయని గగ్గోలు పుట్టింది. తరువాత బాల్యవివాహాలకు సంబంధించి రభస చెలరేగటంతో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గింది. 2005వ సంవత్సరం సరాసరి ఇక్కడకు మానవహక్కుల కమిషన్ రావటంతో ఈ సమస్యకు ప్రత్యేక ప్రాధాన్యత చోటు చేసుకుంది.అప్పటి నుంచి ఇక్కడ బాల్య వివాహాల నిర్మూలనకుజిల్లా రెవెన్యూ,పోలీసు,దేవదాయశాఖఅధికారులు కృషి చేస్తున్నారు.

**చండికేశ్వరుని రాయబారం ఆకర్షణీయం:** స్వామి అమ్మవార్ల కళ్యాణం జరిగే పెండ్లిమండపం వద్ద కళ్యాణోత్సవానికి ముస్తాబు చేసారు. సంప్రదాయబద్ధంగా మామిడి తోరణాల, అరటి చెట్లు కట్టారు.వేదిక వద్ద హోమం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. స్వామి వారి అంబారి వాహనాన్ని వివాహ వేదికలో నిలిపారు. స్వామి అమ్మవార్ల కళ్యాణానికి రాయబారిగా చండికేశ్వరుని రాయభారం సాగింది. చండికేశ్వరుడుగా ఆలయ పూజారి రామకృష్ణ వ్యవహారించారు. దేవేరి అడవిరాజు పుత్రిక శ్మశానాధీశుని వరించటం ఆ విషయాన్ని అడవిరాజు తిరస్కరించటం లాంటి సంఘటనలను కళ్ళకు కట్టినట్లు చండికేశ్వరుడు చదివి వినిపించారు. అడవిరాజు తిరస్కరించినప్పటికీ పార్వతీ దేవి వినకుండా తాను పరమేశ్వరుని వివాహ మాడటానికి నిర్ణయించుకొనగా ఆ నిర్ణయానికి పరమేశ్వరుడు తాను శ్మశానాధీశుడని కపాలు, పాములు తనకు పూల మాలలని వివరించటం అందుకు పార్వతీ దేవి అంగీకరించే కథను మూడుసార్లురాయబారిగా వెళ్ళి రావటం కథను పండిత పామరులకు అర్థమయ్యేటట్లు చదివి వినిపించారు.

**మూడున్నర గంటలకు మాంగల్యదారణ:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి కళ్యాణంలో మాంగల్యధారణ ఘడియలు వేకువజాము ఖరారుచేసారు.ఈ మేరకు శాస్త్రోక్తంగా వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా ఆలయప్రధానార్చకులు వరదా గురుకుల్ అమ్మవారి పల్లకిపై డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్ స్వామి పల్లకిపై ఉంటూ స్వామి వారు అందించిన మాంగల్యాన్ని అమ్మవారి మెడలో ధరింపజేసే కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాల్లో ఉభయదారులు కైకాల వారి సంఘం, తమిళనాడులోని తిరవళ్ళూరు జిల్లాలోని కొళవెళత్తూరుకు చెందిన సెంగుందర్ సంఘానికి చెందిన వారు, శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి దంపతులు,మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ కోలా ఆనంద్‌కుమార్ దంప తులు, ఆలయ కార్యనిర్వహణాధికారి డి,బాపిరాజు సేవా కమిటి నాయకుడు మాజీ శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి చైర్మెన్ రంగినేని చెం చయ్యనాయుడు బిజెపికి చెందిననాయకులు అమర్‌నాథ్,మేళాగారం సుబ్ర మణ్యంరెడ్డి, డిల్లిబాబు ఉత్సవాల ఇన్‌చార్జి లోకేష్‌రెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి, ఎఇఇ కిషోర్ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి టెంపుల్ ఇన్స్పెక్టర్స్ హరియాదవ్, సుదర్శనం పాల్గొన్నారు. కళ్యాణోత్సవం అంగరంగవైభంగా సాగింది.స్వామి అమ్మవార్ల కళ్యాణానికి విజయసారధి వ్యాఖ్యాతగా వ్యవహారించారు. ఈ సందర్భంగా డివైయస్‌పి నరసిం హామూర్తి, సిఐలు గోపి, తిమ్మప్ప, వెంకటేశ్వర్లు, రవినాయక్ వారి సిబ్బంది బందోబస్తుతో పాటు బాల్య వివాహాల నిర్వహణను ప్రత్యేకంగా పర్యవేక్షించారు.

02-03Pg3exHMNWJQE.qxd OK:02-03Pg3exHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1



# అనంతపురంలో ఘనంగా ఎస్‌సిటి, ఎస్ఐల పాసింగ్ అవుట్ పెరేడ్




గౌరవవందనం స్వీకరిస్తున్న హోంమంత్రి, డిజిపిలు

-ముఖ్య అతిథులుగా హాజరైన హోంమంత్రి వంగలపూడి అనిత, డిజిపి హరీష్ కుమార్ గుప్తా

**అనంతపురం కలెక్టరేట్, మార్చి 1 ప్రభాతవార్త**

అనంతపురంలోని పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 394 ఎస్‌సిటి, ఎస్ఐల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంశాఖామంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్‌గుప్తా ముఖ్యఅతిథులుగా పాల్గొని ఎస్‌సిటి, ఎస్ఐలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హోంశాఖామంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్‌కుమార్‌గుప్తా, సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్‌శాఖ తన మెరుగైన పనితీరుతో ప్రజలను ఆకట్టుకుంటోందని నిరంతరం మెరుగైన సేవలను అందించడంలో పోలీసుశాఖ కృషి ఎనలేనిదని, అందుకు ముందుగా డిజిపి, పోలీసుశాఖను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అంతటి గొప్ప శాఖకు నేను హోంమంత్రిగా వున్నందుకు గర్వపడుతూ ఇంతటి అద్భుతమైన అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రికి మరోసారి హోంశాఖామంత్రి కృతజ్ఞతలు తెలియచేశారు. శనివారం 394 మంది సబ్ ఇన్‌స్పెక్టర్ల పాసింగ్ అవుట్ పెరేడ్‌కు హాజరైనందుకు చాలా సంతోషంగా వుందన్నారు. విజయవంతగా శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరబోతున్న నూతన సబ్ ఇన్‌స్పెక్టర్లకు నా హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నానన్నారు. పోలీసు ఉద్యోగం మిగిలిన ఉద్యోగాల వంటిది కాదని ఇందులో మీరు 24 గంటలు వారానికి 7 రోజులు విధుల్లో వుంటారని మీకు కావాల్సిన గుణాలు, నిజాయతీ, నిష్పక్షపాతం, బాధితుల పట్ల సానుభూతి, విధి పట్ల విబద్దత, గౌరవప్రసదమైన ఈ ఉద్యోగంలో మీరు సమాజాన్ని సుస్థిరంగా వుంచి శాంతిభద్రలను కాపాడే కీలక బాధ్యతలు కలిగి వుంటారని ప్రజల ధన, మాన, ప్రాణాలను రక్షించి నేరాలను కట్టుదిట్టంగా అరికట్టడానికి అలాగే చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేయడానికి మీరు సమర్థవంతంగా పనిచేయాల్సిన ఆవశ్యకత వుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ బాధితులకు న్యాయం చేయడం ద్వారానే వారికి భరోసా కలుగుతుందన్నారు. అప్పుడే మీరు మీ వృత్తికి న్యాయం చేసిన వారవుతారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ ఉద్యోగం మీరు అహర్నిశలు ఎంతో శ్రమించి పగలు రేయి కష్టపడి సాధించారని, ఈ డ్యూటీని నిజాయితీగా సమర్థవంతంగా నిర్వర్తించడంతో పాటున ప్రజలకు నిష్పక్షపాతంతో కూడిన సేవలను అందించాలని నూతనంగా సబ్ ఇన్‌స్పెక్టర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న మీలో 97 మహిళా సబ్ ఇన్‌స్పెక్టర్లు వుండడం సంతోషంగా వుందన్నారు. మరి ఈ క్రమంలో రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో మహిళలపై దాడులకు తెగపడుతున్న సంఘటనలు చూస్తున్నామని మహిళలు, చిన్నారులపై ఏ చిన్న నేరం జరగకుండా వారిని కాపాడే బాధ్యత మనందరిపై వుందన్నారు. నేడు ఎంతగానో మారుతోందని అంతే వేగంగా నేరాలు కూడా సరికొత్త దారుల్లో ఊహకందని రీతుల్లో ప్రజలను కబళిస్తున్నాయని అందుకు ధీటుగా మన ఆంధ్రప్రదేశ్ పోలీస్‌శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ నేరాలను నియంత్రిస్తూ ప్రజలకు నిరంతరంన అందుబాటులో వుంటూ అత్యుత్తమ సేవలు అందిస్తుందన్నారు. నేర రహిత సమాజస్థాపన కోసం మన ప్రభుత్వం పనిచేస్తోందని ఇందులో రాజీ ప్రసక్తే లేదని నేర రహిత సమాజమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడం ద్వారా ప్రజలకు భరోసా కల్పించాల్సిన గురుతర బాధ్యత ప్రధానంగా పోలీసుశాఖపై వుందన్నారు. టెక్నాలజీలో ఎప్పటికప్పుడు మెరుగుపడుతుండాలని, దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వాడి సైబర్ నేరాలు అరికట్టేలా కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో ఒక ప్రధాన సమస్య గంజాయి అయిన గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై సదస్సులు పెట్టి ప్రజల్లో అవగాహన తీసుకరావాలన్నారు. గంజాయి నిర్మూలనకు యాంటి నార్కోటిక్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసి మన రాష్ట్రమును పూర్తిగా గంజాయి, డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా చేయడమే ధ్యేయంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పోలీసు వ్యవస్థలో సిబ్బంది కొరతను దృష్టిలో వుంచుకుని న్యాయపరమైన సమస్యల వల్ల ఆగిపోయిన కానిస్టేబుల్ నియామక ప్రక్రియను త్వరలోనే పూర్తి చేసి 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. పోలీసు వ్యవస్థలో అన్ని స్థాయిలోని సిబ్బందికి సకాలంలో పదోన్నతులు ఇవ్వడం ద్వారా వారిలో నూతన ఉత్తేజాన్ని నింపి ఆత్మ విశ్వాసంతో పనిచేసే వాతావరణాన్ని కల్పించి పోలీసు వ్యవస్థ ప్రతిష్టను పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. దేశంలో మునుపెన్నడూ లేని విధంగా బ్యాంకు ఖాతాల ద్వారా పోలీసు సిబ్బందికి ఉచిత ప్రమాద బీమా కోటి రూపాయలు, హోంగార్డులకు 30 లక్షలు, మానిటరీ ప్రయోజనం కల్పించారు. పోలీసు సిబ్బంది వాటి కుటుంబసభ్యుల మెరుగైన ఆరోగ్యం కోసం హెల్త్‌క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. నేర రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మన ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం రాష్ట్రంలో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది అందరూ ఇదే లక్ష్యంతో పనిచేసి రాష్ట్రానికి మంచి పేరు తీసుకొచ్చేవిధంగా కృషి చేయాలన్నారు.



రాష్ట్రస్థాయి స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు

# గెలుపు, ఓటములను సమంగా స్వీకరించాలి

**- విజయవాడ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సాయి సుధాకర్**

**విజయవాడ,మార్చి 1,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగినప్పుడే జీవితంలో సైతం గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించగలరని విజయవాడ డాక్టర్ ఎన్ఆర్ఎస్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సాయి సుధాకర్ అన్నారు. చదువుతో పాటు ఆటలు జీవితంలో భాగంగా చేసుకోవాలని రాష్ట్రస్థాయి ఆయుష్ పరిధిలోని వైద్యకళాశాలల స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో ప్రతిభ చూపిన విద్యార్థుల అభినందన సభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ఆర్ఎస్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభకు ముఖ్య అతిధిగా హజరైన ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సాయి సుధాకర్ మాట్లాడుతూ కష్టపడి కాకుండ ఇష్టపడి చదవడం, క్రమశిక్షణ, నైపుణ్యాలను పెంచుకోవడం వల్ల విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించ గలరన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం వ్యాయామం చేయడం వలన మానసికంగా, శారీరకంగా దృడంగా తయారవుతారన్నారు. క్రీడలను కూడా జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఏలూరు జిల్లా పత్తిపాడులోని ఏఎస్ఆర్ హోమియో పతి వైద్య కళాశాల క్రీడా ప్రాంగణంలో ఈ నెల 24 నుండి 26 వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన వాలీబాల్, రన్నింగ్, షార్ట్‌ఫుట్‌ల్లో ప్రతిభ చూపారు.


BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(12-03-25) అనంత్‌పూర్ - సుభాష్ రోడ్; PGA7SGL10282885, 0360054, 0370730, 0412761, 0480079. భీమవరం - ప్రకాష్ చౌక్; PEG7SGL10215646. చీరాల - సంత బజార్; PEJ9SGL10184632, 0268485, 0401066, 0410730, 0431394, 0427272, 0528263, 0557069, 0556860. కడప-భాగ్యనగర్ కాలనీ; PGA9SGL10488809, 0540537, 0545372. ఏలూరు - వసంత్ మహల్ స్ట్రీట్; PEG8SGL10216137, 0396289, 0398482, 0560123. గుడివాడ - వీజీఎల్; P563SGL6282590. (13-03-25) గూడూర్; P5N7SGL8708895, 0079215, 0115490. గుంటూర్ - కొత్తపేట; P73FSGL10335734, 0460790, 0480681. హిందూపూర్-ధన లక్ష్మీ రోడ్; PEG4SGL10207154, 0253940, 0308652, 0411909, 0428412, 0519042, 0525968, 0526339, 0553392, 0555003. జంగారెడ్డిగూడెం - ఏలూరు మైన్ రోడ్; PGH1SGL10295905, 0347269, 0417880. కాకినాడ-జగన్నాయిక్‌పూర్; PBW1SGL10203987, 0240957, 0340843, 0354079, 0419641, 0414057, 0413653, 0414298. కాశీబుగ్గ-కేటీ రోడ్; PEG5SGL10201668, 0337624, 0434212. కర్నూల్-గాంధీ నగర్; PBW2SGL10198406, 0282720, 0280877, 0281656. మదనపల్లె- ఎన్‌టీఆర్ సర్కిల్; PEG6SGL10229085, 0239838, 0370495, 0431578, 0519063, 0520506, 0547574, 0558759. (17-03-25) అమలాపురం - మైన్ రోడ్; PGC2SGL10220503, 0272123, 0367030, 0368634, 0487927, 0552572, 0552750, 0554565. మార్కాపూర్; PW03SGL7268576, 7966954, 8225183, 8225849, 9507524, 0538873. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; PE01SGL10199345, 0230484, 0255804, 0275704, 0302322, 0307915, 0364666, 0385305, 0446736, 0445739, 0461885, 0472705, 0487715, 0554041. నరసారావుపేట్-అరుండేల్‌పేట్; PE02SGL10186327, 0204725, 0214921, 0278708, 0320048, 0347219, 0359267, 0411520, 0411889. నెల్లూర్ - వీజీఎల్; P468SGL10146392, 0231924, 0381956, 0532865. నెల్లూర్ - కనకమహల్ సెంటర్; P19ISGL10373588. నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL10192751, 0284552, 0368779, 0416774. నెల్లూర్-వేదయపాలెం; PXB5SGL10198306, 0464417, 0464819, 0475656, 0486964, 0542672, 0547150. ఒంగోలె అద్దంకి-బస్ స్టాండ్ సెంటర్; P564SGL7791828, 0346682, 0372603, 0444301, 0541966, 0557745. (18-03-25) పీలేరు - కడప రోడ్; PEG3SGL10269024, 0269395, 0412603, 0447997, 0472342, 0471839. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL10201128, 0228444, 0538229. రాజమండ్రి - దేవీ చౌక్; PBW3SGL10244934, 0410669, 0544618, 0544942. రాయచోటి - బంగ్లో రోడ్; PBW4SGL10242647, 0242403, 0268940, 0277924, 0277709, 0307583, 0345980, 0371518, 0366524, 0381789, 0432866, 0430321, 0445660, 0461188, 0461992, 0476878, 0513987, 0513814, 0541655. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL10258530, 0365452, 0431123, 0443212, 0451656, 0448290, 0462477. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PGC6SGL10192843, 0257017, 0285045, 0291016, 0372938, 0368874, 0486969, 0513047. శృంగవరపు-కోట; PBW6SGL10220464, 0319937, 0341006, 0370462, 0400426, 0434228, 0561429, 0552969, 0561305. సుళ్ళూర్‌పేట-పాండు రంగ స్ట్రీట్; PBW7SGL10191986, 0202356, 0386720, 0387315, 0474056, 0531235. (19-03-25) తాడిపత్రి-యల్లనూర్ రోడ్; PBW8SGL10192427, 0213696, 0213139, 0253699, 0283795, 0283973, 0292897, 0369767, 0410250, 0429659, 0429560, 0430973, 0431652, 0515212, 0517945, 0526401, 0537699, 0553500. తెనాలి-గాంధి చౌక్; PEK2SGL10343255, 0448339, 0538471. తిరుపతి-బైరాగి పట్టెడ; PMB8SGL10541814. తిరుపతి - వీజీఎల్; P442SGL10283897, 0359168, 0359621, 0352226. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL10513436. తుని-సినిమా రోడ్; PBW9SGL10205227, 0266513, 0436935, 0554562. విజయవాడ-అజిత్ సింహ్ నగర్; PLB9SGL10204714, 0213201, 0409783, 0457630. విజయవాడ-భవానీపురం; PMB1SGL10188481, 0271630. (20-03-25) విజయవాడ-చిట్టి నగర్; PMB3SGL10278272, 0320050, 0414095, 0479831, 0486287. విజయవాడ-ఎలూరు రోడ్; PMB2SGL10188854, 0430630, 0449321. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL10411928, 0412195. విజయవాడ - గురునానక్ కాలోనీ; PGH4SGL10002493, 0427736, 0450903. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL10199052, 0217513, 0291191, 0302759, 0532269. విజయవాడ-మొఘల్‌రాజ్‌పురం; PGA8SGL10199186, 0239722, 0280334, 0280740, 0446813, 0494493. విజయవాడ-సత్యనారాయణపురం; PMB4SGL10288697, 0337053, 0374385, 0400360, 0417357, 0517657. వైజాగ్-అక్కయ్యపాలెం; PI90SGL10288570. (21-03-25) వైజాగ్ - వీజీఎల్; P408SGL10218107, 0229382, 0351446, 0369679, 0381423, 0395420, 0451240, 0446963, 0476141, 0478629, 0474803, 0559242. వైజాగ్ - దాబాగార్డెన్స్; PI55SGL10188060, 0228985, 0386011. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL10192351, 0397597, 0417404, 0489673. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL10191874, 0333341. వైజాగ్-హెచ్‌బీ కాలనీ; PI58SGL10305264, 0477858. వైజాగ్-కంచర పాలెం; PI54SGL10205950, 0238628, 0264449, 0355747, 0392282, 0416868, 0431428. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL10244103, 0303093, 0358796, 0359877, 0366568. వైజాగ్-మద్దిలపాలెం; PI93SGL10292340, 0447378, 0463456, 0475724, 0478971, 0474183, 0520426, 0520300, 0552104. (22-03-25) అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL10278378, 0332769, 0491647, 0540256. వైజాగ్ - మర్రిపాలెం; PI94SGL10245986, 0245573, 0428181, 0481504, 0481731. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL10192519, 0281481, 0333304, 0351896, 0364638. వైజాగ్-పాత గాజువాక; PB47SGL10197977, 0334238, 0335924, 0426324, 0450275, 0460164, 0459743, 0554120. వైజాగ్-పెద్దవాల్తైర్; PI56SGL10373848, 0514212, 0540009, 0539818. వైజాగ్ - పెందుర్తి; PI92SGL10214446, 0257481, 0255045, 0270755, 0379983, 0444986, 0461957, 0462248, 0473546, 0488159, 0488550, 0488419, 0488249, 0488312, 0543213, 0543025, 0560153, 0553180. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL10276590, 0481367, 0530762. విజయనగరం - పోర్ట్ ఏ జె రోడ్; PBX1SGL10183914, 0205396, 0207608, 0322362, 0322642, 0410105, 0437655, 0473517, 0526631, 0560702. విజయనగరం - ఎంజీ రోడ్; PCZ4SGL10228190, 0256973, 0264737, 0386304, 0435145, 0435801.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


## సింగపూర్ తెలుగు సమాజం వేడుకలకు స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌కు ఆహ్వానం

**విశాఖపట్నం, మార్చి1, ప్రభాతవార్త:** సింగపూర్ తెలుగు సమాజం ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడుని స్పీకర్ ఛాంబర్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. 1975లో స్థాపితమైన ఈ సంఘం గోల్డెన్ జూబిలీ వేడుకలను ఏప్రిల్ 2025లో ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా సమాజ అధ్యక్షుడు బొమ్మరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కాకర్ల మహేష్ చౌదరి స్పీకర్ అయ్యన్నపాత్రుడుని, డిప్యుటీ స్పీకర్ రఘు రామకృష్ణారాజుని వ్యక్తిగతంగా కలిసి, వేడుకలకు సాధారంగా ఆహ్వానించారు. సింగపూర్‌లో స్థాపితమైన తెలుగు సమాజం, ప్రముఖ తెలుగు సంఘాలలో ఒకటైన ఈ సంస్థ తెలుగువారి సాంస్కృతిక, సాహిత్య, సామాజిక, విద్యా సేవా కార్యక్రమాలకు వేదికగా నిలుస్తోందని వారు తెలిపారు. దశాబ్దాలుగా ఈ సంస్థ తెలుగు రాష్ట్రాలతో బంధాన్ని పెంపొందిస్తూ, రెండు ప్రాంతాల మధ్య పెట్టుబడులు, మైగ్రేషన్ మార్పిడులను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు హాజరు సమాజానికి గౌరవంగా ఉండటంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి గొప్ప ప్రేరణగా నిలుస్తుందని బొమ్మరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు.

## ఐఎఎస్ అధికారి ఎల్.శివశంకర్‌ను ఎపికి కేటాయించాలంటూ ఆదేశాలు

**విజయవాడ,మార్చి1.ప్రభాతవార్తప్రతినిధి:** ఐఏఎస్ అధికారి ఎల్.శివశంకర్ ఏపీకి కేటాయించాలంటూ తాజాగా క్యాట్ ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు, శివశంకర్ ను నాలుగు వారాల్లోగా ఏపీ క్యాడర్‌కు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలంటూ డీవోపీటీని ఆదేశించింది. దీంతో శివశంకర్‌కు భారీ ఊరట లభించినట్లయింది. విభజన సమయంలో తనను తెలంగాణకు కేటాయించడం పట్ల ఐఏఎస్ అధికారి ఎల్.శివశంకర్ న్యాయపోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలో కొన్నాళ్ల కిందట ఐఏఎస్ అధికారి శివశంకర్ సీఎం చంద్రబాబును కలిశారు. తన సొంత రాష్ట్రం ఏపీ అని, కానీ పోస్టింగ్ సమయంలో తాత్కాలిక చిరునామా కింద హైదరాబాద్ అని పేర్కొన్నానని చంద్రబాబుకు వివరించారు. స్థానికతను పరిగణనలోకి తీసుకుని తనను ఏపీలో కొనసాగేలా చూడాలని కోరారు. శివశంకర్ విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన చంద్రబాబు.. కేంద్రంతో మాట్లాడారు. ఈ క్రమంలోనే, శివశంకర్ ను ఏపీకి కేటాయించేలా చర్యలు తీసుకోవాలంటూ క్యాట్ తాజాగా డీవోపీటీకి ఆదేశాలు జారీ చేసింది.

# రాయలసీమలో వలసల నివారణే ప్రధాన లక్ష్యం

- రైతులు సంతోషంగా ఉండాలి: మంత్రి లోకేష్



మాట్లాడుతున్న మంత్రి లోకేష్

**మంత్రాలయం,మార్చి 1,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాలైన కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో వలసలు నివారించి ప్రజలకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. శనివారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో నిర్వహిస్తున్న గురుభక్తి ఉత్సవాలకు ముఖ్య అథితిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకన్నా రాయలసీమ జిల్లాల ప్రాంత ప్రజలు ఎక్కువగా వలసలు వెళుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. స్థానికంగా ప్రజలకు ఉపాధి లేకపోవడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రంలో అనేక పెట్టుబడులు వస్తున్నట్లు తెలిపారు. రాయలసీమ జిల్లాల్లో పరిశ్రమలు ఏర్పాటుచేసి నిరుద్యోగులకు, ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అదేవిధంగా రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో భగవంతుడి దయవలన వర్షాలు సమృద్ధిగా కురవాలన్నారు. తద్వారా రైతులకు పంటలు బాగాపండి సంతోషంగా ఉండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపి బస్తిపాటి నాగరాజు, పత్తికొండ ఎంఎల్‌ఏ కెఈ శ్యాంబాబు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, చూడి ఉలిగయ్య, రఘునాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రమాకాంత్‌రెడ్డి, కలెక్టర్ రంజిత్‌భాష, ఎస్‌పి విక్రాంత్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి వార్షిక బడ్జెట్ ప్రజాహితంగా ఉంది

- బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి





విజయవాడ బిజెపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న దగ్గుబాటి పురందేశ్వరి

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ ప్రజాహితంగా ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. విద్య, వైద్యం, పంచాయతీరాజ్ శాఖలకు పెద్దపీట వేశారని అభిప్రాయపడ్డారు. ఐదేళ్ల కాలంలో విచ్చిన్నమై అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఆది నుంచి తగిన సహకారం అందిస్తోందని అన్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు బడ్జెట్ చర్చల్లో పాల్గొని తమ వాణి వినిపిస్తారని తెలిపారు. మొదటి నుంచి తమ పార్టీ అధినేత అమిత్ షా సూచించినట్లుగా భారతీయ జనతా పార్టీ ప్రజల వాణిగా ఉంటుందని పురందేశ్వరి అన్నారు. భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యాలయం లో పలువురు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి చేతులు మీదుగా కాషాయ కండువా కప్పుకున్నారు. వారిలో అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేల్ మండలానికి చెందిన పారిశ్రామికవేత్త చంద్రశేఖర్ బిజెపి లో చేరారు. చంద్రశేఖర్ యూరప్ లో స్థిరపడి అనంతరం స్వదేశానికి వచ్చి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పారిపాలన నచ్చి పార్టీ లో చేరుతున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఈసందర్భంగా చెప్పారు. వైసీపీ రాయలసీమ జోన్ మహిళా నేత రైల్వే కోడూరు మండలానికి చెందిన కుప్పాల జ్యోతి కాషాయ కండువా కప్పుకున్నారు. చేరికలను ఉద్దేశించి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ బిజెపి బలోపేతానికి కృషి చేయాలని అదేవిధంగా పార్టీ లో భాద్యతలు కూడా నిర్వర్తించే విధంగా నేతలు సమయం కేటాయించి పార్టీ కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల ఇండియాటుడే నిర్వహించిన సర్వేలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీజేపీ 52 శాతం ఓట్లు సాధిస్తుందని అన్నారు. పార్టీ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ వారి ఆశీర్వాదానికి నిదర్శనమని చెప్పారు. ఆర్థికంగా చితికిపోయిన రాష్ట్రాన్ని పునర్ నిర్మించే దిశగా బడ్జెట్ ఉందని ఆదోని ఎమ్మెల్యే డాక్టరు పార్థసారథి తెలిపారు. ఇది దిద్దుబాటు బడ్జెట్‌గా పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నా సాయం తీసుకునేందుకు తమ వాటా నిధులు ఇవ్వలేని స్థితిలో గత ప్రభుత్వ పాలన ఉందని అన్నారు. కాని ఇప్పుడు ఆగిన ఆ 74 పథకాలకు ఈ బడ్జెట్‌లో కేటాయింపులు చేశారని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. ఇకవిజయవాడ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని అమ్మ ఆసుపత్రి వైద్యులు దుర్గా శ్రీలక్ష్మీపవన్ కుమార్‌తోపాటు చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీదేవిలకు స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరి సమక్షంలో బీజేపీలో చేరారు.

# మున్సిపాలిటీల్లో ఇక పనుల వద్దే బిల్లుల చెల్లింపులు

**- పురపాలక మంత్రి పి.నారాయణ**



**విజయవాడ మార్చి 1 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధి పనులకు అక్కడే బిల్లులు చెల్లించేలా ప్రభుత్వం కీలక నిర్ణయించం తీసుకుందని పురాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఈ విధానం ఏప్రిల్ 1 నుంచి అన్ని మున్సిపాలిటీలు కార్పొరేషన్లు, నగర పంచాయతీల్లో అమలులోకి రానుందని ఆయన వివరించారు. గత ప్రభుత్వం మున్సిపల్ నిధులను గుప్పిట్లో పెట్టుకుని విడుదల చేయని కారణంగా బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజధాని స్వయం సమృద్ధి ప్రాజెక్టు. ఎక్కడా ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి అదనంగా ఖర్చు పెట్టడంలేదు. రాష్ట్ర ప్రజలు కట్టే పన్నుల నుంచి ఒక్క పైసా దీనికి వినియోగించడం లేదు. వారిపై ఎలాంటి భారం లేదు. అందుకే ప్రపంచ బ్యాంకు, ఈడీవీ, హడ్కో లాంటి సంస్థలు రాజధాని నిర్మాణానికి రుణాలు మంజూరు చేశాయి. రాజధాని నిర్మాణానికి ఇప్పటి వరకు రూ.48 వేల కోట్ల విలువగల పనులకు టెండర్లు పిలిచాం. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే మార్చి 10న టెండర్లు తెరుస్తాం. కరకట్టపై నాలుగు వరుసల మార్గంగా నిర్మిస్తున్నాం. త్వరలోనే దానికి టెండర్లు పిలుస్తాం. కృష్ణా నదిని ఆనుకుని రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలన్నది ప్రణాళిక అని మంత్రి వివరించారు. వైకాపా ప్రభుత్వం కేంద్ర పథకాలకు రాష్ట్ర వాటా నిధులను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసింది. పట్టణాల్లో తాగునీటి సరఫరా కోసం అమృత్ పథకంలో కేంద్రం ఇచ్చిన రూ.8500 కోట్లను గత ప్రభుత్వం ఖర్చు చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులను ఇవ్వకపోవడమే దీనికి కారణం. ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు 2019 ఫిబ్రవరిలో తాగునీటి ప్రాజెక్టుల పనులకు రూ.5350 కోట్లు మంజూరు చేస్తే రాష్ట్ర వాటా నిధులివ్వని కారణంగా ప్రాజెక్టు నిలిచిపోయింది. స్వచ్ఛభారత్ కార్యక్రమాలకు కేంద్రం ఇచ్చిన రూ.2800 కోట్లనూ ఖర్చు చేయలేదు. ఇందుకు తగిన ఆర్థిక ప్రణాళిక లేకపోవడమే కారణం.

ఇలాంటి అనేక సమస్య లను అధిగమిస్తూ ఇప్పుడిప్పుడే ముందడుగు వేస్తున్నాం అని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

ఎస్‌ఎల్‌బిసి సొరంగం తవ్వడంతో నిధులు, నిండు ప్రాణాలు వృధాకావొద్దు. శ్రీశైలం జలాశయంలో గరిష్ఠంగా 885అడుగుల నీరు నిలుపుకొనే సామర్థ్యం ఉంటుంది. 215.8 టిఎంసిల గరిష్ఠంగా నీటిని నిల్వ చేసుకోవచ్చు .శ్రీశైలం నుంచి ఎపి ఇప్పటికే అత్యధికంగా రోజుకు 8టిఎంసిలు డ్రాచేసే మౌళికవసతులు నిర్మించుకొంది,.శ్రీశైలం ప్రాజెక్టుకు నాలుగు కి.మి దూరంలో 854 అడుగులకు నీరు చేరితే ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లోకి నీరు వస్తుంది. శ్రీశైలం రిజర్వాయర్‌కు 798అడుగుల నీరుచేరితే చాలు రాయలసీమ ఎత్తిపోత పథకం ద్వారా హంద్రినీవాకు రాయసీమకు నీటిని తీసుకొని పోవచ్చును. అదిపోతే శ్రీశైలంలో 802అడుగులవరకు నీరురాగానే ముచ్చుమర్రినుంచి నీటిని తరలించుకొని పోయే అవకాశం ఉంది.ఈ రెండు కైలాసం పాములు దాటితే 841అడుగుల



వరకు నీరు శ్రీశైలంలోకి చేరితే కైలాసంలోని పెద్దపాము వలే మూడోది పోతిరెడ్డిపాడు ఉంటుంది. పోతిరెడ్డి పాడు నుంచి రోజుకు ఆరుటిఎంసిలు తరలించుకొని పోయే మౌళిక వసుతుఉన్నాయి. బనకచర్లనుంచి ఇక చంద్రబాబు ప్రతిపాదనలు కార్యరూపం దాల్చితే 854అడుగుఎత్తులో శ్రీశైలంలోకి వస్తే ప్రస్తుతం కడుతున్నా ఎస్ఎల్‌బిసి సొరంగంలోకి నీరు గ్రావిటిద్వారా నల్లగొండకు తరలించే అవకాశం ఉంది. ఇంత వ్యయప్రయా సలతో కట్టే ఈ ఎస్ఎల్‌బిసిసొరంగం ఇచ్చే ఆయకట్టు లేదు.ఆల్‌రడీ పులిచింతలతోకొంత ఎస్సా రెస్పీ స్టెజ్-2,కాళేశ్వరం,దేవాదులతో తడిచిన భూములకు స్థిరీకరణ చేయడం కోసమే.

# ప్రాణాలతో చెలగాటం ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు!

**భాగ్యనగర్ భాస్కర్‌కుమార్**

'జీవితమే ఒక వైకుంఠపాళి ... ఎగరేసే నిచ్చనలే కాదు పడదోసే పాములు ఉంటాయి" సినారే అన్నట్లు ఎస్ఎల్‌బిసి సొరంగ తవ్వకపు పనులు ఆది నుంచి విష వలయాలను చేధించలేక దశాబ్దాలుగా నత్తలకు నడకనేర్పుతూ కొనసాగుతోంది. ఒక అడుగు ముందుకు పడుతోందనే సమయంలో పెద్ద అవాంతరం వచ్చిపడుతోన్నది. తాజాగా షీర్ జోన్‌లో తవ్వకాల కారణంగా సొరంగం కుప్పకూలి ఎనిమిది మంది కార్మికులు, ఇంజినీర్లు ఫిబ్రవరి 22ఉదయం గల్లంతైనారు. దుర్ఘటన జరిగి ఆరురోజుల వరకు ఎన్‌ఆర్‌ఎఫ్, ఇండియన్ మెరైన్ కమాండోలతోపాటు త్రివిధ దళాలకు చెందినవారు అనేకమంది విపత్తు రక్షణ దాళాలు పరిశ్రమిస్తున్నా గల్లంతైనవారి ఆచూకి తెలియక సర్వత్రా అనిశ్చితి ఆవరించింది. పంజాబ్ నుంచి గల్లంతైన ఇంజినీరు గురుప్రీత్ సింగ్ కుటుంబ సభ్యులతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన గల్లంతైన కుటుంబ సభ్యులు ప్రమాదస్థలికి చేరుకొని "మా వాళ్ళు ఎప్పుడు వస్తారని కన్నీళ్లతో అధికారుల వద్దకు వెళ్ళి ఆరా తీస్తున్న దయనీయ పరిస్థితి నెలకొంది. మరోవైపు ఎస్ఎల్‌బిసి దుర్ఘటనను అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్‌ఎస్ శవరాజకీయంకు వాడుకొంటున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఈప్రమాదం బిఆర్‌ఎస్ వైఫల్యంగా వర్ణించడం తోపాటు ఇటీవల అనుమానస్పద చావులు సంభవిస్తున్నాయని వ్యాఖ్యలు చేయడంతో రెస్క్యూ ఆపరేషన్ రాజకీయాల వైరుధ్యాలకు ఆజ్యంపోసింది. దీనికి ప్రతిగా హరీష్‌రావు సంఘటన స్థలంకు మందిమార్బలంతో వెళ్ళారు.పోలీసులు ఆయనను అడ్డుకోవడంతో బైఠాయించి నిరసన తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, టూరిజం శాఖ నాగర్‌కర్నూల్ జిల్లా వాస్తవ్యుడు జూపల్లి కృష్ణారావు అక్కడకు చేరుకొని సహాయక చర్యలను పరిశీలిస్తున్నారు. జూపల్లి కృష్ణారావు తన వయస్సును కూడా లెక్కచేయకుండా టన్నెల్‌లోకి వెళ్ళి దాదాపు 10కి.మిలోపలికి వెళ్ళి రెస్క్యూటీమ్‌కు నైతిక బలం మద్దతు ఇచ్చే ప్రయత్నంచేశారు. ప్రమాదం జరిగిన ఆరు రోజులకు మొత్తానికి శుక్రవారం ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో ఎనిమిది మంది చిక్కుకున్న ప్రదేశాన్ని గుర్తించారు. రేడియోతరంగాల ద్వారాకార్మికులు చిక్కుకున్న ప్రదేశాన్ని గుర్తించి గల్లంతైనవారి కోసం తవ్వకాలు చేపట్టారు. గురువారం టన్నెల్‌బోర్ మిషన్ చివరివరకు చేరుకొన్నరెస్క్యూ బృందాలు టిబిఎం విభాగాలను తొలగించడం మొదలుపెట్టారు. దేశంలోని ప్రముఖ పదకొండు విభాగాలకు రెస్క్యూ బృందాలు సింగరేణి కార్మికులు ప్రాణాలకు తెగించి పనతి చేస్తున్నారు.130మీటర్ల నిడివి కలిగిన టిబిఎం చేరుకోవడానికి రెస్క్యూ బృందాలు పెద్దఎత్తునకష్టపడాల్సి వచ్చింది. బురదలో





కాలు కదపలేని స్థితిలోబరువైన యంత్రాలతో వారు సహాయక చర్యలు చేపట్టేందుకు కఠిన పరీక్షలను ఎదుర్కొన్నారు. సొరంగం పనులను పరిశీలనకు వెళ్లిన మంత్రి మండలి సభ్యులు అక్కడి పరిస్థితులు జియాలోజికల్, జియోఫిజిక్ అంశాలపై కూడా నిపుణుల అభిప్రాయం స్వీకరిం చాల్సి ఉండాల్సింది. ఎస్ఎల్‌బిసి సొరంగం 43.931కి.మి తవ్వకాలు పూర్తిచేస్తే శ్రీశైలం రిజర్వాయర్‌నుంచి గ్రావిటి ద్వారా మిడ్‌దిండి రిజర్వాయర్‌వరకు నీటి వసతి కలుగుతోంది. శ్రీశైలం రిజర్వాయర్ దోమలపెంట ఇన్‌లెట్‌నుంచి ఒక టన్నెల్‌బోరింగ్ మిషన్ 13.93కిమి మన్నెవారి గూడెం నుంచి ఔట్‌లెట్ నుంచిమరొక టిబిఎం 20.43కి.మి సొరంగం తవ్వినారు. ఇంకా తవ్వాల్సింది.9.55 కిమి మాత్రమేఉంది. ఔట్‌లెట్ మిషన్ చెడిపోవడంతో రెండు సంవత్సరాలకు పైగా పనులు నిలిచిపోయాయి. ఆర్‌అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేకంగా అమెరికా రాబిన్‌సన్ కంపెనీకి వెళ్ళి ఔట్‌లెట్ తవ్వకాలు జరిపే చెడిపోయినటిబిఎం బేరింగ్‌లు త్వరగా ఇండియాకు వచ్చేలా అనేక ప్రయత్నాలు చేశారు. ఇన్‌లెట్ పనులు కూడా నిమిషాని 10వేల లీటర్లు బురద నీరు ఉబికి రావడంతో నిలిపివేశారు. గతంలోకూడా ఇలాగే షీర్‌జోన్ వస్తే ఆనాటి నీటిపారుదల శాఖమంత్రి హరీష్‌రావు కశ్మీర్‌నుంచి ఒక నిపుణుడి అభిప్రాయంతో సొరంగం తవ్వకాలను ప్రమాదరహితంగా ముందుకు నడిచేలా చేశారు. అప్పుడు కూడాచాలారోజులు పనులు నిలిచిపోయాయి. శ్రీశైలం కుడిగట్టున వెలిగొండ ప్రాజెక్టులో కూడా ఇలాంటి షీర్‌జోన్ ఎదురుకాగా అంతర్జాతీయ నిపుణులను సంప్రదించి ప్రమాద రహితంగా ఆంధ్ర పాలకులు పరిష్కరించారు. ఆ ప్రాజెక్టులో కూడా రెండు సొరంగాలు రెండు టిబిఎంలతో తవ్వినారు. అమెరికాకు చెందిన రాబిన్‌సన్ కంపెనీ టిబిఎంతో 21 కి.మి, జర్మనికి చెందిన టిబిఎంతో 20కి.మి నిడివితో తవ్విఇటీవలే పనులు విజయవంతంగా ఎపి పాలకులు ముగించారు. ఇన్ని అనుభవాలు నీటిపారుదల శాఖ ఇంజనీర్లకు కాంట్రాక్టు కంపె నీకి ఉన్నా షీర్‌జోన్ తేలికగా తీసుకొని ఏపరీక్షలు నిపుణుల అభిప్రాయాలుస్వీకరించకుండా శ్రీశైలం జలాశయంలో నీటినిల్వలు తగ్గడంతో జనవరి చివరివారంపనులు ఆరంభించేందుకు ట్రయల్ రన్‌చేశారు. అప్పుడుకూడా నీటి ఊటఉబికి వస్తున్న విషయం గుర్తించారు.ప్రభుత్వం ఎలాగైనాఎస్ఎల్‌బిసి సొరంగం పనులు వేగంగా చేయాలని సంకల్పంతో ఉండటంతో పనులను ఫిబ్రవరి మూడవ వారంలో మొదలుపెట్టారు. ఫిబ్రవరి 21శుక్రవారం విధులకు వెళ్ళి తిరిగివచ్చిన కార్మికులు లోపల లీకేజి ప్రమా దకరంగా ఉందని తోటి కార్మికులను హెచ్చరించారని తెలిసింది. దీనికి బయపడి కొంత మంది కార్మికులు పనులకు వెళ్ళ డానికి సంకోచించగా కాంట్రాక్టు సంస్థ ఒత్తిడిచేసి వారిని బలవంతంగా పంపారని కార్మికుల బంధువులు ఆరోపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మర్రిచెన్నారెడ్డి ఎస్ఎల్‌బిసి ద్వారా నల్లగొండజిల్లాకు సాగు తాగునీరు వసతి కల్పించాలని సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు తయారీకి నిపుణుల కమిటీ వేశారు.

హైదరాబాద్ రాష్ట్రంలో నిజామ్‌రాజు సూచనల మేరకుఅలీనావాబ్‌జంగ్ ఏలేశ్వరం ప్రాజెక్టు కృష్ణానదిపై ప్రతిపాదించారు. హైదరాబాద్ స్టేట్ ఇండియన్‌యూనియన్‌లో విలీనంఅయ్యాక అత్యధిక ప్రయోజనం కలిగించే ఈ ప్రాజె క్టును నందికొండ వద్దకు మార్చినారు. దీనితో నల్లగొండ,జనగామ,ఖమ్మం వరకు పదిలక్షల ఎకరాలకు పారకంకలిగే ఏలేశ్వరం నాగార్జున సాగర్ ముంపుకు గురైంది. కృష్ణానది జడపిన్ను ఆకృతిలో వంక తిరిగాక కట్టడంతో ఆంధ్రప్రదేశ్‌కు లాభం కలిగింది. తెలంగాణ ప్రాంతానికి చెందిన నల్లగొండ ఖమ్మంకు ఐదులక్షల ఎకరాలకు పారకం వచ్చేలా కుదించబడ్డది. 1969 తెలంగాణ ఉద్యమం సందర్భంగా ఇదే పెద్దచర్చగామారింది.నాగార్జున సాగర్ కుడివైపు జవహర్‌కాలువకు 21లక్షల క్యూసెక్కుల నీరువిడుదలచేసే సామర్థ్యంతో ఆంధ్రపాలకులు నిర్మించారు. తెలంగాణకు వచ్చేఎడమ కాలువకు చిన్నవి మూడు తూములు పెట్టి 11లక్షలక్యూసెక్కుల నీటినితీసుకొచ్చే కాలువను తవ్వినారు. తెలంగాణ భూములు ఎత్తు పైఉండటంతో అసంతృప్తి చెందడంతో లిఫ్టులు పెడుతామని చెప్పి ఆంధ్రావైపు లిఫ్టులుపెట్టుకొన్నారు.రైతులు కట్టుకొన్న లిఫ్టులకు కరెంటుబిల్లువేశారు. వీటిని సవరించాలని చెన్నారెడ్డి సూచనల మేరకు డిపిఆర్ తయారుచేశారు. డిపిఆర్ వచ్చే సమయానికి ఆయన కుర్చి నుంచి దిగిపోయారు. ఇక అంజయ్య 1982 ఎస్ఎల్‌బిసి జివోఇచ్చారు. ఎన్టీఆర్ టన్నెల్ కాదని పులిచింత ప్రాజెక్టు ప్రతిపాదన చేశారు. పులిచింతల ప్రాజెక్టు కట్టడంతో ఎస్ఎల్‌బిసి ప్రతిపాదన కాగితాలకు పరిమితమైంది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2004ఆగస్టులో నార్కెట్‌పల్లి కామినేని గెస్ట్‌హౌజ్‌లో విలేఖరు సమావేశంలో టన్నెల్ బోరింగ్ మిషన్లతో సొరంగం తవ్వుతా మని ప్రకటించారు. 2005లో టెండర్ ప్రక టన ఇచ్చారు. చైనా కంపెనీ తక్కువ కోట్‌చేసినా జెపి కంపెనీకి బాక్రానంగళ్ ,సర్దార్‌సరోవర్ ప్రాజెక్టు అనుభవం ఉందనికట్టబెట్టారు.2008 లోపనులు మొదలుపెట్టగానే అవాంతరాలు వచ్చాయి. 2009 అక్టోబర్ నెలలో శ్రీశైలం వరదల్లో ఇన్‌లెట్‌వైపు ఉన్న టిబిఎం మునిగింది. 2011పనులు జరగలేదు.వైఎస్ నుంచి కిరణ్ కుమార్‌రెడ్డిహయాం వరకు ఈప్రాజెక్టు3300 కోట్లు ఖర్చుచేశారు. బిఆర్‌ఎస్‌హయాంలో 3900కోట్లు ఖర్చుచేశారు వైఎస్ హాయంలో 2008అంచనా వ్యయంతో మొదలైన ప్రాజెక్టు తాజాగా పూర్తిచేయడానికి రూ.4637కోట్లకు చేరింది. ●

స్థానిక
తమిళనాడు

# తుట్టె కదిలింది!

**ఎ.వి.వి ప్రసాద్**

తేనెతుట్టె మళ్లీ కదులుతోంది. కొంత కాలానికొకసారి తమిళ నాట ఇది సాధారణమే అయినా ఈ సారి మాత్రం అసాధారణ రీతిలో కదులుతున్నట్లుగా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి స్టాలిన్ ఇటీవల పదే పదే చెబుతున్నమాట త్రిభాషా సూత్రాన్ని తాము అంగీకరించబోమనీ,ద్విభాషావిధానానికే కట్టుబడి ఉంటామనీ అంటున్నారు. అది మొదటినుంచి డిఎంకె విధానంలోభాగమే.తమిళనాట ద్రవిడపార్టీలన్నీ అదే విధానాన్ని అనుసరిస్తున్నాయి. అన్నాడిఎంకె పార్టీ కూడా గతంలో ఇదే బాటపట్టింది. అయితే బిజెపితో చేతులు కలిపినప్పుడు మాత్రం నిశ్శబ్దంగాఉన్నా, తర్వాత హిందీ వ్యతిరేక విధానమే అనుసరించేది.అయితే ఇక్కడ గమనించవలసిన విషయంఒకటి ఉంది. దక్షిణాదిలో తమిళమే అతిప్రాచీన భాష అనీ, ఆ తర్వాతే మిగిలిన భాషలన్నీ అభివృద్ధి చెందాయనీ, హిందీ కూడా అటువంటిదేననీ, ఉత్తరాది పార్టీలు అక్కడిభాషలను తమపైరుద్దితే సహించబోమనీ హెచ్చరికలు చేయడం కూడా డిఎంకె పార్టీకి అలవాటైనదే. ఇప్పుడిక ఎన్నికలు దగ్గర కొస్తున్నాయి గనుక 'బ్యాలట్ భాష' ఉపయోగించడం మొదలు పెట్టిందనిపిస్తుంది.స్టాలిన్ కేంద్ర వ్యతిరేక విధానంలో భాగంగా మళ్లీ భాషా వాదాన్ని లేవనెత్తడం తమకు పదివేల కోట్లుఇచ్చినా త్రిభాషాసూత్రం అంతర్భాగంగా ఉన్న 'ఎన్ఇపి'(కొత్త జాతీయ విద్యావిధానం)అమలు చేయబోమని చెప్పడం చూస్తుంటే నిజంగానే యుద్ధానికి సిద్ధమవుతున్నట్లుగా కనిపిస్తోంది.తన వాదానికి సమర్థనగా ఆయన మరికొన్నిఅంశాలుకూడా లేవనెత్తుతున్నారు.వాటిలో ముఖ్యమైనది హిందీ వల్ల దేశంలో చాలాభాషలు అంతరించిపోతున్నాయనే అంశం. హిందీ వ్యతిరేకతతోపాటు సంస్కృతాన్ని వ్యతిరేకించడంకూడా వారివాదంలో అంతర్భాగం. ప్రత్యేకంగా 'ద్రవిడ వేదం' ద్రవిడ సంస్కృతి అనేపేర్లతో ప్రత్యేక ద్రావిడ భాషావిధానం ప్రకటించి దేశభాషలందు తమిళం ఒకటిగా గాక, ప్రత్యేక స్వయం ప్రతిపత్తి కలిగిన భాషగా ప్రకటించాలన్నది కూడాచాలా కాలంనుంచితమిళ పార్టీలవాదంగా సాగుతోంది.పెరియార్, అన్నాదురై కాలం నుంచి తొలుత ద్రవిడకజగం పార్టీ కాలం నుంచి ఈవాదం ఆరంభమైనా, కరుణానిధి నాయకత్వంలోడిఎంకె (ద్రవిడ మున్నేట్ర కజగం)ఆరంభమైనప్పటి నుంచి ఊపందుకొంది. ఎమ్జిఆర్ నాయకత్వంలోని అన్నాడిఎంకె, తర్వాత జయలలిత పాలనలో కూడా హిందీ వ్యతిరేకత కొనసాగింది.అయితేజయలలిత హయాంలో అన్నాడిఎంకె కొన్ని'పట్టువిడుపులు'ప్రదర్శించింది. ప్రాంతీయ పార్టీల ఆధిక్యత కొనసాగడంతోహిందీ వ్యతిరేకోద్యమం కూడా చల్లారకుండానే సాగుతోంది. ఎన్నికలు వచ్చినప్రతిసారి అదొక కీలకాంశంగాకూడా మారుతోంది.



స్టాలిన్

తమిళ సంస్కృతిని నాశనం చేయడానికి ప్రయత్నించి హిందీ,సంస్కృతం భాషలను రుద్దడానికి ఎవరు ప్రయత్నించినాతాము తిప్పికొడతామనీ, తమిళ గడ్డపై మరోసంస్కృతికి, మరోభాషకు తావులేదనీ బాహాటంగానే స్టాలిన్ అంటున్నారు. బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ మరికొన్ని రాష్ట్రాలలో మాట్లాడే ప్రాంతీయ భాషలైన మైథిలి, వ్రజ, అవధివంటి దాదాపు 25 భాషలు హిందీని రుద్దడంవల్ల అంతరించిపోయాయనీ, తమిళానికి అటువంటి గతిపట్ట నీయబోమనీ ఆయన ప్రకటిస్తున్నారు.నిజానికి ఆరేడు దశాబ్దాల క్రితం ద్రవిడ భాషోద్యమం మొదలవడానికి వెనుకగల పరిస్థితులువేరు, ఇప్పుడున్న పరిస్థితులు వేరు.హిందీ నేర్చుకొన్నంత మాత్రాన ఇతరభాషలు అంతరించిపోతాయనడం వితండ వాదంగానే అనిపిస్తుంది. మారుతున్న కాలానుగుణంగా, విద్యావసరాలు విస్తరిస్తున్న కారణంగా ఎన్నో కొత్తదారులలోకి వెళ్లవలసివస్తుంది. పూర్వ కాలం అనుకొనే బి.సి అయిదారువేల యేళ్లకింద ఉన్న ప్రాకృతం దగ్గరభారతీయ భాషావైభవం ఆగిపోలేదుకదా! ప్రాకృతాన్ని సంస్కరించిసంస్కృతం వ్యాప్తిచెందింది. ఆతర్వాత ఎన్నో ప్రాంతీయ భాషలు ఉద్భవించాయి. కొన్నియాసలు భాషలుగా మారాయి. కొన్ని భాషలు యాసలుగా మారి కాలక్రమంలో కనుమరుగయ్యాయి. దానంతటికి ప్రధాన కారణం మారుతున్న వైజ్ఞానిక అవసరాలుమాత్రమే.కంప్యూటర్లు వచ్చిన తరువాతవాటికి అనుగుణంగా అన్ని భాషలలో చాలా మార్పులు వచ్చాయి.తెలుగులోను అటువంటి పరిణామాలు కనిపిస్తాయి.అది వేరేఅంశం. కానీ హిందీని రుద్దడంవల్ల ప్రాంతీయ భాషలు అంతరించిపోతున్నాయనడమే విడ్డూరంగా కనిపిస్తుంది. సంస్కృతం తోపాటు తమిళం, తెలుగు,కన్నడం, ఒరియాతో కలిపి ఇప్పటికి ఐదుభాషలకు ప్రాచీనభాషహోదా లభించింది. వాటిలో మూడు దక్షిణాది భాషలే కావడం గమనించవలసిన అంశం. ఆ మూడింటిలో తమిళానికి తొలుత లభించింది. తెలుగుకు రాకుండా చేయాలని అప్పట్లో కొందరు తమిళ నేతలు ఎంతో ప్రయత్నించారని కూడా గతంలో చాలాసార్లు వినిపించింది. అలా ఏం జరిగినా తెలుగు తట్టుకొని నిలబడింది. అయినా ద్రవిడ పార్టీలనేతల అక్కసువల్ల జనాభాపరంగాఆధిక్యం ఉన్నా తమిళనాడులోని పలుప్రాంతాల్లో తెలుగు వారు రెండు,మూడవ స్థానాల్లోనే మిగిలిపోయారు. తెలుగువారికి రావలసిన ఎన్నో ప్రయోజనాలను తమిళనేతలు సాధించారని కూడాఅంటారు. అప్పుడు వారికిలేని నొప్పికేంద్రప్రభుత్వంత్రిభాషా సూత్రాన్ని అమలుచేయడంలో కనిపించడమేవిచిత్రంగా అనిపిస్తుంది. ప్రజలను రెచ్చగొట్టేవిధానం గాక, నిజంగా ప్రయోజనం కలిగించే విధానాలు అవసరం. త్రిభాషా సూత్రాన్ని నిరసిస్తూ బిజెపి నాయకురాలు,నటిరంజన గతవారంపార్టీకి రాజీనామా చేయడం కూడా కొంతసంచలనం కలిగించింది. త్రిభాషాసూత్రాన్ని ప్రతిపాదించిందిబిజెపి కాదు. 1948-49 నుంచే ఉన్న ప్రతిపాదనను 1968నుంచి ఆధికారికంగా అమలుచేసే యత్నాలు ఆరంభించారు. ఆ మూడు భాషల్లో కూడా రెండుస్థానిక భాషలుండవచ్చన్నారు. అటువంటప్పుడు తగవులెందుకు? వాస్తవాలను వక్రీకరించకూడదు కదా!అనవసరంగా తుట్టెను కదలించడం వల్ల ఎవరికినష్టంకలుగుతుందోఆలోచించుకోవాలి. ఎన్నికలొస్తున్నాయి కదాఅని అనవసరయుద్ధం చేయడం మంచిదికాదేమో!నేతలుఆలోచించాలి. ●

దేశం
బంగ్లాదేశ్

# సైనిక తిరుగుబాటు!

**గన్ని మోహన్**

అంతర్గత సంక్షోభంతో అట్టుడికిపోతున్న బంగ్లాదేశ్‌లో రానురాను అంతర్యుద్ధాలు పెరిగిపోతున్నాయి. గత ఏడాది విద్యార్థులు రిజర్వేషన్ ఉద్యమం పేరుతో నాటిప్రధాని షేక్ హసీనాను గద్దెదించడం, ఆపై హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్న వైనం తెలిసిందే. ఇప్పుడు బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వ పాలనపై విసిగిపోయారో ఏమోకాని కొత్తగా విద్యార్థి సంఘాలు పుట్టుకొస్తున్నాయి. గణతంత్ర ఛాత్రసంఘ్‌సద్ పేరిట కొత్తసంఘం వచ్చింది. ఒకప్పుడు ఈ ఉద్యమానికి నాయకత్వం వహించిన నేతలు ఇప్పుడు తాత్కాలిక ప్రభుత్వ సారథి యూనస్ కేబినెట్‌లో మంత్రి పదవిలో ఉన్న సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్‌లో ప్రభుత్వం కూలిపోవడానికి అమెరికా కారణమని హసీనా ఆరోపిస్తుంటే మరోవైపు పాకిస్థాన్ ప్రత్యక్ష పరోక్ష మద్దతుతోనే విద్యార్థి సంఘాలను రెచ్చగొట్టిందన్నది సమాచారం. కేవలం భారత్‌కు సానుకూలంగా వ్యవహరించారన్న నెపంతోనే హసీనాపై రాజకీయ పోరాటానికి దిగారు. వీటన్నింటి పరిణామాల కంటే తాజాగా బంగ్లా ఆర్మీ చీఫ్ జనరల్ వకార్ ఉజ్‌జమాన్ చేసిన వ్యాఖ్యలు బంగ్లాలో సైనిక తిరుగుబాటు తప్పదన్న సంకేతాలు ఇస్తున్నాయి. దేశంలో సామాజిక ఆర్థిక సంక్షోభానికి కారణం మనమేనని ఆయన అన్నారు. ఇప్పుడు పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని, పౌరులు నిరంతరం ఒకరి నొకరు దూషించుకోవడంలో ఉన్నారన్నారు. సాయుధ దళాల కార్యక్రమంలో పాల్గొని ఆయన చేసిన ప్రసంగం ఆసాంతం చూస్తుంటే సైనిక తిరుగుబాటు అనివార్యం అవుతున్నదన్న భావన వ్యక్తం అవుతోంది. మనం చూస్తున్న అరాచకం మనమే సృష్టించుకున్నదని పోలీసుల నిస్సహాయతకూడా ప్రమాదకరంగా మారిందని ఆయన అన్నారు. అన్ని స్థాయిల అధికారులు భయపడుతున్నారని వారి సహచరులు న్యాయపరమైన కేసులు ఎదు ర్కోవడం లేదా జైలుకు వెళ్లడం వంటివి జరిగి నందువల్లనే అధికార యంత్రాంగం మొత్తం భయం గుప్పిట్లో బతుకుతున్నదన్నారు. క్షీణించిన శాంతిభద్రతలు బంగ్లాదేశ్ సాయుధ దళాలపై బాధ్యతలు మరింతగా పెంచుతున్నాయని చేసిన వ్యాఖ్యలు బంగ్లా ప్రభుత్వాన్ని సైన్యం స్వాధీనం చేసుకోక తప్పదన్నట్లుగా ఉన్నాయి. మరోపక్క భారత్‌లో ఆశ్రయం పొందుతున్న షేక్ హసీనా కూడా తీవ్రస్థాయిలోనే స్పందిస్తున్నారు. తన కార్యకర్త లను హత్యలు చేస్తున్నారని, ప్రత్యేకించి అవామీ లీగ్ నేతలు,కేడర్ ఇళ్లను ధ్వంసం చేస్తున్నారని, తాను తిరిగి వచ్చి అంతకుఅంతా ప్రతీకారం తీర్చుకుంటానని కూడా హెచ్చరికలు జారీచేసా రు. దీనితో బంగ్లాదేశ్‌లో ఇప్పుడు మరింత ఉద్రిక్తతలు పెరిగాయి. ఓవైపు ముస్లిం నేతలు కరుడు గట్టిన మతఛాందస వాదుల ఆధ్వర్యంలో హిందూ మైనార్టీలపై దాడులు, అణిచివేతలు యధేచ్ఛగా సాగిస్తున్నారు.




వకార్ ఉజ్ జమాన్

ఈ క్రమంలో కేర్‌టేకర్ మహ్మద్ యూనస్ పాకిస్థాన్ ప్రధానమంత్రితో భేటీ కావడం సరి హద్దు సమ స్యలపై చర్చలు జరపడం వంటివి కూడా భారత్‌కు ఆందోళన కలిగించే పరిణామా లు. ఆ రోజు హసీనా గద్దెదిగడానికి కారణమైన విద్యార్థినేత కూడా పాకిస్థాన్ ఐఎస్ఐ చీఫ్‌తో సమావేశం కావడం భవిష్యత్తులో ఎదురయ్యే తీవ్రస్థాయి పరిణామాలను సూచించింది వీటన్నింటినీ పరిగణనలోనికి తీసుకునే ఆర్మీ చీఫ్ వకార్ తీవ్రస్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తం చేసారు. గడచిన ఏడెనిమిది నెలలుగా దేశానికి అపారమైన నష్టం జరిగిందని, ఇకనైనా ఒక్కటిగా వెళ్లాలని, నాయకులు ఒకరి నొకరు నిందించుకోవడంలో బిజీగా ఉండటంతో దుండగులు, ఉగ్రవాదులు, చట్టవ్యతిరేక శక్తులు అనుకూలంగా తీసుకుని పేట్రేగిపోతారని హెచ్చరించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో వారు దేనినైనా తప్పించుకోగలమని నమ్ముతున్నారని బంగ్లా ఆర్మీ చీఫ్ హెచ్చరించారు. అలాగే షేక్ హసీనా ప్రభుత్వాన్ని కూల్చివేసిన విద్యార్థుల నేతృత్వంలోని విప్లవం ప్రయోజనాలు కూడా ప్రమాదంలో పడుతున్నాయని జనరల్ జమాన్ అన్నారు. గత ఏడాది ఆగస్టులో హసీనా రాజీనామా చేసి భారత్‌కు పరారయిన తర్వాత ఆర్మీచీఫ్‌గా జనరల్ వకార్ ఉజ్ జమాన్ బాధ్యతలు చేపట్టారు. నోబెల్ గ్రహీత మహ్మద్ యూనస్ ఆధ్వర్యంలో కేర్‌టేకర్ ప్రభుత్వం వచ్చినా అక్కడ శాంతి మాత్రం నెలకొనలేదు. ఈ నేపథ్యంలో ఆర్మీచీఫ్ వకార్ చేసిన వ్యాఖ్యలు ఆలోచింప చేస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం నెలకొన్న అశాంతి, అస్థిరతను కట్టడి చేయాలంటే ప్రభుత్వాన్ని ఆర్మీ హస్తగతం చేసుకోవడం ఒక్కటే మార్గం అన్నట్లుగా ఉన్నాయి. ఇప్పటికే భారత్‌కు పొరుగుననే ఉన్న మయన్మార్‌లో కొనసాగుతున్న అణిచివేత, సైనికపాలన ఏరకంగా సాగుతుందో మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఆ దేశ సైనిక చీఫ్ మిన్‌ఆంగ్‌హ్లెయింగ్ ఆధ్వర్యంలో జరిగిన మయన్మార్ తిరుగుబాటు ప్రజాస్వామ్య హక్కులవాది ఆంగ్‌సాంగ్ సూకీని జైలుపాలు చేసింది. మంత్రులందరూ పారిపోవడమో లేక కటకటాల వెనక్కిపోవడమో జరిగింది. ఎక్కడ నిరసనలు కనిపించినా అత్యంత కఠినంగా అణిచివేస్తున్నారు. ఐక్యరాజ్యసమితి హెచ్చరించినా కూడా మయన్మార్ ఆర్మీ చీఫ్ వైఖరి మారలేదు. ఇప్పుడు బంగ్లాదేశ్ పరిస్థితి కూడా చూస్తుంటే అదే దారిలో వెళు తున్నట్లుగా ఉంది. మరోపక్క ఈ ఏడాది చివరిలో కానీ వచ్చే ఏడాది ప్రారంభంలో కానీ బంగ్లాదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇలాంటి అంతర్గత సంక్షోభ పరిస్థితుల్లో బంగ్లా దేశ్‌లో ఎన్నికలు జరుగుతాయని కూడా ఊహిం చలేం. ఆర్మీ జనరల్ వకార్ ఉజ్‌జమాన్ చేసిన వ్యాఖ్యలు గమనిస్తుంటే సమీప భవిష్యత్తులో బంగ్లాదేశ్ పరిరక్షణకోసం పేరిట సైనిక తిరుగు బాటు తప్పదన్న సంకేతాలు బలంగా వెలువడు తున్నాయి. ఈలోపు రాజకీయ పార్టీలు ఏక తాటిపైకి రాకుంటే ప్రజాస్వామ్య వ్యవస్థ అనేది ఇక ఆదేశంలో మనం ఎప్పటికీ చూడలేం అన్నది నగ్నసత్యం. ●

# జాబ్ క్యాలెండరు జాడ ఏదీ?

**శ్రవణ్ కుమార్**

మన దేశంలో మిగితా రాష్ట్రాలు భౌగోళికంగా ఏర్పడితే, తెలంగాణ ఒక భావోద్వేగ రాష్ట్రం. కదిలిస్తే ఇక్కడ అమర వీరుల తల్లుల కన్నీళ్లు కన్పిస్తాయి. నీళ్లు, నిధుల కోసం నాయకులు కొట్లాడితే కొలువులే కొలమానంగా తొలి నుండి తుది తెలంగాణ ఉద్యమంలో కొట్లాడింది విద్యార్థులే. తెలంగాణ వస్తే కోరుకున్న కొలువువస్తదని, గొప్పగా బతుకుతాం అని విద్యార్థులు తమ జీవితాలని లెక్కచేయకుండా, ప్రాణాలని పనంగా పెడితే ఆ త్యాగల పునాదులపై తెలంగాణ పురుడుపోసుకున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తొలి ఫలితం విద్యార్థులకే దక్కాలి. అది వారి హక్కు కూడా. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ విషయంలో నిరుద్యోగుల నిరాశనీ, ఆసంతృప్తినీ, ఆందోళనీ, తీవ్రతని, భయాన్ని, దయనియా స్థితిని అర్థంచేసుకోవాలి. ప్రజా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీనీ వెంటనే అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించి, యుద్ధ ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీ చేయాలనీ నిరుద్యోగులంతా ప్రజాప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో నిరుద్యోగులదే కీ రోల్‌అని ప్రభుత్వం ఏర్పాటు తర్వాతకూడా ప్రభుత్వంగుర్తించడం నిజంగా గొప్ప విషయం. ఇది నిరుద్యోగుల యొక్క గౌరవాన్ని పెంచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే మాది నిరుద్యోగుల ప్రభుత్వం అని, మా ప్రజా ప్రభుత్వం నిరుద్యోగుల బాధలు, సమస్యలు వినడానికి సిద్ధంగా ఉన్నదని ప్రకటించడం అంటే ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై సీరియస్‌గా ఉందనే విశ్వాసాన్ని నిరుద్యోగులకి కల్పించారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన 2లక్షలఉద్యోగాలు, జాబ్ క్యాలెండరు అనేది ఒక సంచలనం. పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలని శరవేగంగా భర్తీచేసి కొత్త సంవత్సరంలో పకడ్బందిగ జాబ్ క్యాలెండరు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. బీజీపిఎస్సీ చైర్మన్ పదవీకాలం పూర్తికాకముందే కొత్త చైర్మన్‌ని నియమించడం మంచి పరిణామం. కోచింగ్ సెంటర్ల దోపిడీనుండి గ్రామీణ పేద విద్యార్థులకి విముక్తి కల్పించి, తల్లిదండ్రులకి లక్షల రూపాయల కోచింగ్ ఫీజు భారం తగ్గించేలా అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటుచేస్తాం అని గొప్పగా ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుత జాబ్ క్యాలెండరు అమలుకు ముందే ప్రతి నియోజకవర్గంలో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్లనీ ఏర్పాటు చేసి అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేతఖరీదైనా కోచింగ్‌ని ఉచితంగా అందిస్తాం అని,25,000 టీచర్ ఉద్యోగాలతో మెగా డిఎస్సీ,4000 రూపాయల నిరుద్యోగభృతి, పరీక్ష ఫీజులు వసూలు చేయమని, లైబ్రరీలని అభివృద్ధి చేస్తాం అని, పరీక్ష పరీక్షకి సమయం అంటూ అనేక హామీలని స్వయంగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం నిరుద్యోగులకి హామీ ఇచ్చింది.ఇగ కాంగ్రెస్ ప్రభుత్వంలో కొలువులపండగే అనుకున్నాం కానీ కొలువులు ఇవ్వకుండా కాంగ్రెస్‌ప్రభుత్వం నిరుద్యోగులని నిలువు,మోసం చేస్తున్నదని నిరుద్యోగులంతా తీవ్ర అగ్రహంతో ఉన్నారు. సంవత్సరం తిరిగేలోపే ఇచ్చిన హామీలని నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం నిరుద్యోగులని నమ్మించి మోసం చేసిందని నిరుద్యోగులంతా తీవ్రనిరాశ, నిస్పృహలో ఉన్నారు. కొలువుల కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై కోటిఆశలు నిరుద్యోగులు పెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తి అయింది. సంవత్సరం తిరిగేలోగా 2లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తాం అని కాంగ్రెస్ పెద్దలు గొప్పగా చెప్పారు. కానీ నేటికీ ఇచ్చింది కొంచెం ఆటుఇటుగా 12వేల ఉద్యోగాలు మాత్రమే అంటే కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన మొత్తం ఉద్యోగాలలో ఇది కేవలం 5 శాతం మాత్రమే ఇంకా 95శాతంఉద్యోగాలు భర్తీ ఎప్పుడు? ఉద్యోగాలు ఇచ్చింది కొంత కానీ కాంగ్రెస్ చెప్పుకునేది మాత్రం కొండంతే. కాంగ్రెస్ పార్టీ 2 లక్షల ఉద్యోగాలు దేవుడెరుగు, 12వేల ఉద్యోగాలు ఇచ్చి 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని ప్రభుత్వం చెప్పుకోవడం సమంజసం కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా 1.9లక్షల ఉద్యోగాలనీ ఎప్పుడు నింపుతుంది. ఎక్కడ ఆచిత్తశుద్ధి, కనీసం ఆ వైపు అడుగులు పడటం లేదు. మేడిపండు కథల 2లక్షల ఉద్యోగాల భర్తీ మారింది.మా ఉద్యోగాలు మాకు దక్కుతాయన్న



నమ్మకం రోజురోజుకి సన్నగిల్లుతున్నది. ఇచ్చిందిలేదు. జాబ్ క్యాలెండరు అమలు లేదు అయినా కాంగ్రెస్ నాయకులు పోటాపోటీగా జబ్ క్యాలెండరు కృతజ్ఞత సభలు ఎందుకు పెడుతున్నారో అర్థం కావడంలేదు. నిరుద్యోగులంటే నిరక్షరాస్యులు కాదు, చదువుకున్న వారిని కూడా సునాయసంగా మోసం చేస్తాం అంటే ఎలా?ఉద్యోగాల ఊసేలేదు, ఉద్యోగాలు నింపడంలో ఎక్కడ మీ కార్యాచరణ? స్వయానా కాంగ్రెస్ అగ్రనాయకుడైనా రాహుల్ గాంధీ అశోక్ నగర్ వచ్చి నిరుద్యోగుల బాధలని కళ్లారా చూసి చలించిపోయి రాహుల్‌గాంధీ ఇది నా గ్యారంటీఅని చెప్పిన జాబ్ క్యాలెండర్ ఎక్కడ? 2లక్షల ఉద్యోగాల భర్తీ ఎక్కడ? కనీసం పదవిలో ఉన్నప్పుడైనా ప్రభుత్వ పెద్దలు హుందగా, గౌరవంగా మాట్లాడుతారని, ఇచ్చిన మాటకి కట్టుబడతారని అనుకున్నారు. కానీ రాజకీయాలనీ రోజురోజుకి దిగజార్చుతున్నారు. ప్రతిపక్షంలో ఉంటే ఎదో మంచోడిలా నటిస్తున్నారు, అధికారంలోకి వచ్చిన తర్వాత వాళ్ళ అసలు రంగు కన్పిస్తున్నది. ముఖ్యమంత్రి పదే పదే చెప్తున్నా 55,000 ఉద్యోగాల రికార్డు గురించి పరీక్ష రాసిన నిరుద్యోగులకి, పరీక్ష పెట్టిన ప్రభుత్వానికి తెలుసు కానీ సామాన్య ప్రజలకి తెలియదు. ఇదే వాళ్లబలం, పడిపడి రికార్డు స్థాయిలో ఉద్యోగాలని భర్తీ చేస్తున్నాం అని చెప్తూ ఇటు ప్రజల దృష్టిని ఆకర్షిస్తూ, అటు జాబ్ క్యాలెండరు, 2లక్షల ఉద్యోగాలని తొక్కిపెడుతున్నారు. చివరికి అప్పులంటూ, వర్గీకరణ అంటూ కాలయాపన కావాలనే చేస్తున్నారని నిరుద్యోగులంతా ప్రభుత్వంపైమండి పడుతున్నారు. ఉద్యోగాల భర్తీ విషయంలో ఎస్సీ వర్గీకరణ అడ్డంకికాదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీవర్గీకరణ అమలు చేస్తాం అంటూనే జాబ్‌క్యాలెండరుని ఇటీవల విడుదలచేసింది. జాబ్ క్యాలెండరు అమలులో, ఉద్యోగాల భర్తీ విషయంలో ఆంధ్రప్రదేశ్‌లో రానిఅడ్డంకి తెలంగాణలో ఎందుకువస్తున్నదని ప్రభుత్వాన్ని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. నిరుద్యోగులంటే ఎందుకు ప్రభుత్వాలకి అంతనిర్లక్ష్యం? నిరుద్యోగులంటే అంత చిన్నచూపా. అవమానకరంగా అప్పులతో నిరుద్యోగుల జీవితాలని తీసిపడేయడం ఇది ఏ విధంగా ప్రజా ప్రభుత్వ గౌరవాన్నిపెంచుతుంది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే 2లక్షల ఉద్యోగాలని, జాబ్ క్యాలెండరు ద్వారా భర్తీ చేస్తుందని అనుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు 10యేండ్లు అధికారంలో లేదు, రాజకీయ నిరుద్యోగులుగా ఉన్నారు. తప్పకుండా వారికి నిరుద్యోగుల బాధలు తెలుసు కాబట్టి ఉద్యోగాల భర్తీనే ప్రధాన ఎజెండాగా ప్రజా ప్రభుత్వం శరవేగంగా కొలువుల భర్తీ చేయాలనీ నిరుద్యోగులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. అంతేకాని అప్పులతో నిరుద్యోగుల జీవితాలని ముడివేయడం నిజంగా బాధాకరం. ప్రస్తుతం ఉన్న అప్పులు గత ప్రభుత్వం చేసిన అప్పులే, అయినా అప్పటి ప్రభుత్వం మీద ఉద్యోగాలు భర్తీ చేయడం లేదు అని ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు పోరాడారు కదా, కొట్లాడారు కదా? మేనిఫెస్టోలో పెట్టిన రెండు లక్షల ఉద్యోగాలని భర్తీచేసి ఆగమైన జీవితాలకి భరోసా ఇవ్వాలని నిరుద్యోగులుప్రార్థిస్తున్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం రిటైర్మెంట్ వయస్సు పెంపు చేస్తున్నట్టు, ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఉద్యోగుల వయస వయస్సు పెంపు ప్రతిపాదనలని సిద్ధం చేయాలనీ స్వయంగా ముఖ్యమంత్రి ఆదేశించడనే వస్తున్న వార్తలతో నిరుద్యోగులలో తీవ్ర నిరాశనెలకొన్నది.కేవలం ఆర్థిక ఇబ్బందులు అనే కారణంతో ప్రభుత్వం రిటైర్ అయ్యే ఉద్యోగుల అన్ని రకాల బెనిఫిట్స్ చెల్లించకుండా తాత్కాలిక ఉపశమనం కోసం ఇలా ప్రభుత్వమే నిరుద్యోగుల ఉద్యోగ కలలని సమాధి చేస్తదని ఊహించలేదు.ఎప్పటికప్పుడు ఖాళీ అయ్యే ప్రతి ఉద్యోగాన్ని, ఖాళీ అయ్యేముందు రోజువరకే ఆ ఉద్యోగం భర్తీ అయ్యేలా ప్రభుత్వం కృషి చేయాలి. ప్రభుత్వ ఉద్యోగాలు పరిమితంగానే ఉంటాయి కాబట్టి ప్రభుత్వం ప్రయివేట్ ఉద్యోగాల భర్తీపై ప్రత్యేకంగా దృష్టిసారించాలి. తెలంగా బిడ్డలకి ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలకు ప్రభుత్వం రాయితీలని, ప్రోత్సహాకాలని అందించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదే. నియామకాల కోసంకాబట్టి, ప్రయివేటు ఉద్యోగాలలో 75శాతం ఉద్యోగాలు స్థానికులకి దక్కేలా ప్రభుత్వం చట్టం తీసుకురావాలి. పరిశ్రమలకి కావాల్సింది నైపుణ్యం ఉన్న మానవ వనరులే కాబట్టి పరిశ్రమలకి అవసరమైన సాంకేతిక నైపుణ్యాలని ప్రభుత్వమే అందివ్వాలి. ప్రతిమండలంలో నైపుణ్య శిక్షణకేంద్రాలని ఏర్పాటుచేయాలి. పరిశ్రమలు కోరుకుంటున్న పారిశ్రామిక అవసరాలు తీర్చేలా విద్యావ్యవస్థని సమూలంగా మార్చాలి. ●

2-3Pg5.qxd:2-3Pg5.qxd 1/1/02 6:19 AM Page 1



# భారత్ ధనికదేశంగా మారాలంటే..

## ఏడు సూత్రాలు ప్రతిపాదించిన ప్రపంచ బ్యాంకు



**న్యూఢిల్లీ, మార్చి 1:** భారత్ అత్యంతధనిక దేశంగా మారాలంటే ఆదేశ ఆర్థికవ్యవస్థ వేగంగా వృద్ధి పథంలోకి రావాల్సి ఉందని ప్రపంచ బ్యాంకు విశ్లేషించింది. ఆబ్యాంకు నివేదిక ప్రకారం 2047 నాటికి అధిక ఆదాయ దేశంగా మారాలంటే భారత్ ప్రతి ఏడాది సగటున 7.8శాతం వృద్ధిని సాధించాలి. ప్రస్తుతం ఇండియాలో తలసరి స్థూల జాతీయఆదాయం 2.22 లక్షలుగా ఉంది. ఈ స్థాయినుంచి తలసరి స్థూల జాతీయ ఆదాయం 17.48 లక్షలు అంటే ఎనిమిదిరెట్లు పెరిగితేనే 2047 నాటికి భారతదేశం అధిక ఆదాయ దేశంగా మారుతుందని అందుకోసం కొన్ని కీలక సూత్రాలు ఆచరించాలని ప్రపంచ బ్యాంకు వెల్లడించింది. దేశంలోకి కొత్తపెట్టుబడులు పెరగాలని, పరిశ్రమలు మరిన్ని నెలకొల్పాలని సూచించింది. ఉద్యోగావకాశాలు ఎక్కువ సృష్టించగలగాలని మరీ ముఖ్యంగా మౌలికవసతులను బలోపేతం చేయాలన్నారు. రోడ్లు, రైలు మార్గాలు, విమానాశ్రయాలు డిజిటల్‌కనెక్టివిటీ మెరుగుపరచడం వల్ల వ్యాపార వాతావరణం మెరుగవుతుంది. దీనితోపాటు విద్యా వ్యవస్థను ఆధునీకరించాలని సాంకేతిక నైపుణ్యాలపై ఎక్కువ దృష్టి పెట్టాలని సూచించింది. పరిశోధన అభివృద్ధి రంగంలో పెట్టుబడులు పెరగాల్సి ఉందన్నారు. ప్రపంచం లోనే అత్యధిక జనాభా కలిగిన దేశం అయిన భారతదేశం 2032 నాటికి ఎగువ మధ్యతరగతి ఆదాయ దేశంగా మారుతుందని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. దేశంలో ఉన్న యువతశక్తిని సద్వి నియోగం చేసుకుని కొత్త ఉద్యోగావకాశాలను సృష్టించాలని కార్మిక నిబంధనలను సరళీకరించి మరింతమంది ప్రజలకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉత్పాదకతను పెంచేందుకు తయారీ రంగంబలోపేతం కావాలనిమేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్‌లాంటి కార్యక్రమాలు మరింతప్రోత్సహించాలని విదేశీ పెట్టుబడులు ఆకర్షించేందుకు వ్యాపార నిబంధనలు సరళీకరించాలని సూచించారు. ఇక భారత వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలని, కొత్త సాంకేతికతలను అందుబాటులోకి తీసుకురావాలని కర్షకులకు ఎక్కువ ఆదాయం వచ్చేలా వ్యవస్థనను మార్చాలని పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని క్లీన్‌ఎనర్జీ ప్రాజెక్టులను వేగంగా అమలు చేయాలన్నారు. ఈమార్గంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందితే 2047నాటికి ప్రపంచంలోనే పెద్ద ఆర్థిక శక్తిగా మారే అవకాశంఉందన్నారు. ప్రభుత్వ విధానాలు ప్రజల భాగస్వామ్యం పరిశ్రమల సహ కారం ఉంటే భారత దేశాన్ని ధనికదేశంగా మార్చ డం అసాధ్యం కాదని ప్రపంచబ్యాంకు విశ్లేషించింది.

# క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదు



## ట్రంప్‌తో జరిగిన వాగ్వాదంపై జెలెన్‌స్కీ

**కీవ్, మార్చి 1:** అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీల భేటీ నేపథ్యంలో ఇద్దరునేతల మధ్య మాటల యుద్ధం జరిగిన సంగతి తెలిసిందే. ఈ భేటీ తర్వాత జెలెన్‌స్కీ కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్‌నకు క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ ఘటనపై మాట్లాడారు. వైట్‌హౌస్‌లో జరిగిన ఘటనపై ట్రంప్‌నకు క్షమాపణ చెప్పే ఉద్దేశం ఉందా అని ఓ విలేకరి ప్రశ్నించారు. దీనికి జెలెన్‌స్కీ బదులిస్తూ 'అలాంటిదేదీ లేదు. నేను అధ్యక్షుడిని, అమెరికన్ ప్రజలను గౌరవిస్తాను. నేను ఏదో తప్పు చేశానని అనుకోవడం లేదు' అని అన్నారు. ఇది చాలా కఠినమైన పరిస్థితి అని, ఇందులో స్నేహం ఎక్కడ ఉందంటూ అమెరికాను ఉద్దేశించి అన్నారు. ఖనిజాల ఒప్పందం ఒక భద్రతా హామీ మాత్రమేనని స్పష్టం చేశారు. ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌ల మధ్య సంబంధంపైనా జెలెన్‌స్కీ స్పందించారు. ట్రంప్ తటస్థంగా ఉండాలని, తమవైపే ఉండాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఓవెల్ ఆఫీసులోని ఘర్షణ ఇరుపక్షాలకు మంచిది కాదన్నారు. రష్యాపై ఉన్న అభిప్రాయాన్ని తాను మార్చుకోలేనని స్పష్టం చేశారు.

రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య శాంతి ఒప్పందంతో పాటు కీవ్‌లోని అరుదైన ఖనిజాల తవ్వకం వంటి కీలక అంశాలపై మాట్లాడేందుకు ట్రంప్‌తో జెలెన్‌స్కీ భేటీ అయ్యారు. భవిష్యత్తులో తమపై రష్యా ఏదైనా దురాక్రమణకు పాల్పడితే రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా ఆయన ఒత్తిడి చేశారు. ట్రంప్, ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్‌లకు ఇది ఆగ్రహం తెప్పించింది. దీంతో ఇన్నాళ్లుగా సాయపడుతూ వస్తున్న దేశంతో మాట్లాడే పద్ధతి ఇది కాదని, ఇది అవమానకరంగా ఉందని ట్రంప్ ఖండించారు. ఇలాగైతే లాభం లేదని తేల్చి చెప్పేశారు. డిమాండ్ చేసే పరిస్థితుల్లో ఉక్రెయిన్ లేదంటూ మండిపడ్డారు. దీనికి జెలెన్‌స్కీ కూడా అంతే స్థాయిలో బదులిచ్చారు. తమ దేశంలో తాము ఉంటున్నామని, ఎవరికీ తలవంచే ప్రసక్తే లేదన్నారు. ఈ క్రమంలోనే ఇరువురు నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో జెలెన్‌స్కీ అమెరికాతో ఖనిజాల ఒప్పందంపై సంతకం చేయకుండానే అక్కడి నుంచి వెనుదిరిగారు.

# యుఎస్ ఎయిడ్ నిలిపివేతతో ట్రాన్స్‌జెండర్ల క్లినిక్‌లు మూత

## దాదాపు 5వేల మందికి అందని వైద్యసేవలు



**న్యూఢిల్లీ, మార్చి 1:** అంతర్జాతీయ అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సాయం అందించే యూఎస్ ఎయిడ్ సేవలను నిలిపివేస్తున్నట్లు అమెరికా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రభావం భారత్‌పై పడిందని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. యూఎస్ ఎయిడ్ నుంచి భారత్‌కు అందుతున్న సాయం నిలిచిపోవడంతో దేశంలో ట్రాన్స్‌జెండర్లకోసం ఏర్పాటు చేసిన మూడు క్లినిక్‌లు మూతపడినట్లుగా వార్తలు వస్తున్నాయి. దీనివల్ల దాదాపు 5 వేల మందికి వైద్యసేవలు అందడం లేదని నివేదికలు పేర్కొంటున్నాయి. భారత్‌లోని హైదరాబాద్, కళ్యాణ్, పుణె ప్రాంతాల్లో ఈ క్లినిక్‌లు ఏర్పాటు చేశారని నివేదికలు పేర్కొంటున్నాయి. 2021లో హైదరాబాద్‌లో మొదట ఈ ఆసుపత్రిని ప్రారంభించినట్లు సమాచారం. ఈ క్లినిక్‌ల ద్వారా ట్రాన్స్‌జెండర్లకు హార్మోన్ థెరపీపై అవగాహన, మందులు, మానసిక ఆరోగ్యంతో పాటు హెచ్ఐవి, ఇతర లైంగికంగా సంక్రమించే వ్యాధులపై కౌన్సిలింగ్, సాధారణ వైద్య సంరక్షణ, న్యాయసహాయంతో సహా పలు సేవలను అందించినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ సేవలు అందించడానికి ప్రతిఒక్కరికీ ఏడాదికి రూ.30 లక్షల వరకు అవుతుందని తెలిపాయి. ప్రస్తుతం యూఎస్ ఎయిడ్ నిధులు అందకపోవడంతో ఈ సేవలు నిలిచిపోయినట్లు తెలుస్తోంది. భారత్‌లోని మూడు ట్రాన్స్‌జెండర్ల క్లినిక్‌లు మూసివేస్తున్నట్లు వస్తున్న వార్తలపై ప్రపంచకుబేరుడు ఎలాన్‌మస్క్, రిపబ్లికన్ సెనెటర్ జాన్ కెన్నడీ స్పందిస్తూ అమెరికా ప్రజలు చెల్లిస్తున్న పన్నుల వల్ల ఏ దేశాలు బాగుపడుతున్నాయో, ఎవరికి నిదులు వెళుతున్నాయో ఇప్పటికైనా అర్థం అయిందా అంటూ సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. యూఎస్ ఎయిద్ ద్వారా వృథా ఖర్చులు ఎక్కువవుతున్నాయని, అది నేరగాళ్ల సంస్థ అని మస్క్ ఆరోపించడంతో ఆయన సూచనల మేరకు తొలుత కొంతకాలం పాటు యుఎస్ ఎయిడ్ సేవలను నిలిపివేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అనంతరం ఆ సంస్థలోని వేల మంది ఉద్యోగులను తొలగించి దానిని మూసివేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. దీంతో ఇన్నాళ్లు యూఎస్ ఎయిడ్‌పై ఆధారపడిన దేశాలపై తీవ్ర ప్రభావం పడింది.



# పాస్‌పోర్టుకు జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి

## నిబంధనలు సవరించిన కేంద్రం

**న్యూఢిల్లీ, మార్చి 1:** పాస్‌పోర్టు పొందగోరే అభ్యర్థులకు ప్రభుత్వం కొత్తనిబంధనలు విడుదల చేసింది. ఈ క్రమంలోనే విదేశాంగశాఖ గెజిట్‌నోటిఫికేషన్ కూడా జారీచేసింది. 1980నాటి పాస్‌పోర్టు నిబంధనల్లో సవరణ తెచ్చింది. పాస్‌పోర్టు దరఖాస్తుచేసుకున్న సమయంలో జనన ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలని కొత్త నిబంధనల్లో పేర్కొన్నారు. సవరించిన నిబంధనల ప్రకారం 2023 అక్టోబరు ఒకటవ తేదీకంటే ముందు జన్మించిన అభ్యర్థులు బర్త్ సర్టిఫికేట్‌ను ప్రూఫ్‌గా ఇవ్వాలని పేర్కొన్నారు. మున్సిపాలిటీల్లో ఇచ్చే బర్త్ సర్టిఫికేట్లు లేదా మెట్రిక్యులేషన్, స్కూలు సర్టిఫికేట్లు, లేదా పాన్‌కార్డు, పిపిఒ, ఎల్ఐసి బీమా పాలసీ పత్రాల్లో ఏదో ఒకటి ఇవ్వాల్సి ఉంటుందని కేంద్రం తెలిపింది. ఇక 2023 అక్టోబరు ఒకటవ తేదీ తర్వాత జన్మించిన వారు మాత్రం రిజిస్ట్రారు ఆఫ్ బర్త్ అండ్ డెత్స్ లేదా మున్సిపల్ కార్పొరేషన్ లేదా ఇతర అధికారులు ఇచ్చే జనన ధృవీకరణ పత్రాలు సరిపోతాయని ఆ నోటిఫికేషన్‌లో కేంద్రం వెల్లడించింది.

# జెలెన్‌స్కీ శాంతిని కాంక్షించే వ్యక్తి కాదు

## యుఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్




**వాషింగ్టన్, మార్చి 1:** ఖనిజాల తవ్వకం ఒప్పందంపై చర్చల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య అత్యవసరంగా కాల్పుల విరమణ ఒప్పందం జరగాలని తాను కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. శాంతి చర్చలకు జెలెన్‌స్కీ తిరిగి వచ్చినప్పటికీ.. అందుకు తాను సిద్ధంగా లేనని తెలిపారు. ఈ భేటీలో ఘర్షణ తర్వాత విలేకరులతో ట్రంప్ మాట్లాడారు. 'మేము ఈ రోజు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యాం. ఈ సమావేశంలో ఆయన కొంచెం అతి చేసినట్లు నాకు అనిపించింది. మేము శాంతి కోసం చూస్తున్నాం. కానీ, ఆయన దాన్ని కోరుకుంటున్నట్లుగా నాకు అనిపించడం లేదు. మరో పదేళ్లు యుద్ధానికి వెళ్లి ఆటలాడాలని మేము అనుకోవడం లేదు. శాంతి నెలకొల్పాలని నేను చూస్తుంటే ఆయన మరొకదాన్ని ఆశిస్తున్నారు. మాకు తక్షణమే శాంతి కావాలి. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇదే కోరుకుంటున్నారు. ఈ యుద్ధాన్ని ముగించాలనుకుంటున్నారు' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జెలెన్‌స్కీతో శాంతిచర్చలు కొనసాగిస్తారా అని ఓ విలేకరి ప్రశ్నించారు. ఆయన అందుకు రావాలనుకుంటున్నారు. కానీ తాను అందుకు సిద్ధంగా లేనని ట్రంప్ బదులిచ్చారు. జెలెన్‌స్కీ శాంతి కోరుకోవడం లేదు, ఆయన అలాంటి వ్యక్తే కాదంటూ విమర్శించారు.

రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య శాంతి ఒప్పందం కుదర్చడానికి బదులుగా కీవ్‌లోని అరుదైన ఖనిజాల తవ్వకానికి అనుమతించాలని అమెరికా ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఈ ఒప్పందంపై చర్చించేందుకు ట్రంప్‌తో జెలెన్‌స్కీ భేటీ అయ్యారు. భవిష్యత్తులో తమపై రష్యా ఏదైనా దురాక్రమణకు పాల్పడితే రక్షణ కల్పించాలని ఆయన ఒత్తిడి చేశారు ఇది ట్రంప్‌నకు ఆగ్రహం తెప్పించింది. దీనిపై ఇరువురి నేతల మధ్య వాగ్వాదం జరిగింది.

# ఉత్తరాఖండ్ మంచు చరియల్లో మరో నలుగురు మృతి, ఇంకా ఆచూకీ తెలియని మరో ఐదుగురు



**డెహ్రాడూన్, మార్చి 1:** ఉత్తరాఖండ్ మంచు చరియల్లో మరోనలుగురు తీవ్ర గాయాలతో చనిపోయారు. మరో ఐదుగురి ఆచూకీ ఇప్పటికీ వెలుగులోకి రాలేదు. రక్షణ, సహాయ కార్యకలాపాలు మాత్రం కొనసాగుతున్నాయి. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ చరియలు విరిగిపడిన మానా ప్రాంతంలో ఒక ప్రత్యేక స్థావరాన్ని ఏర్పాటు చేసింది. ఈ ప్రాంతంచైనా సరిహద్దుకు సమీపంలో ఉంది. మొత్తం 55 మంది బిఆర్ఓ కార్మికులు ఈ మంచుచరియల్లో కూరుకుని పోయారు. వారిలో 50 మందిని రక్షించామని అధికారులు చెపుతున్నారు. అయితే వీరంతా కూడా కొంత ఆందోళనకర స్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది. మిస్ అయిన వారికోసం కృషిచేస్తున్నామని గాలింపు జరుగుతున్నట్లు లెఫ్టినెంట్ కల్నల్ మనీష్ శ్రీవాస్తవ చెప్పారు.

ప్రస్తుతం యుద్ధప్రాతిపదికన సహాయ కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్నారు. ఈప్రాంతంలో నిరంతరం మంచుకురుస్తుండటం వల్ల సహాయ కార్యకలాపాలకు కొంత ఆటంకం కలుగుతున్న దన్నారు. భారీ ఎత్తున మంచుకురుస్తున్నందున శుక్రవారం రాత్రినుంచి గాలింపుచర్యలు నిలిపి వేసారు. ఛమోలి జిల్లా ఉపద్రవ నివారణ కమిటీ అధికారి శనివారం ఉదయంనుంచి సహాయక చర్యలు పునరుద్ధరించామనానరు. ఆర్మీ సిబ్బంది కూడా సహకరిస్తున్నట్లు చెప్పారు. ఆర్మీ పిఆర్ఒ శ్రీవాస్తవ మాట్లాడుతూ ఏడుగురు అధికారులు, 17 మంది జూనియర్ కమాండింగ్ అధికారులు, 150 మంది సిబ్బంది భారత్ ఆర్మీనుంచి మనా గ్రామంలో మొహరించామని వారంతా ఈ పనుల్లో నిమగ్నం అయ్యారాన్నరు. ఇండో భూటాన్ బ్రిగేడ్ అత్యధిక మంచుకురిసే ప్రాంతాల్లోనే పనులు నిరాఘాటంగా చేస్తుందని ఆదిశగా వారికి శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. రాడార్లు, యుఎవిలు క్వాడ్‌కాప్టర్లు, మంచు చరియల నుంచి రక్షణసూచించే జాగిలాలు, ఇతర అన్ని వనరు లను ఈ ప్రాంతంలో దించినట్లు ఆయన తెలిపారు. వెలికితీసిన వారిని హెలికాప్టర్ల ద్వారా ఆసు పత్రులకు తరలిస్తున్నట్లు చెప్పారు.

# ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై ట్రక్కును ఢీకొన్న బస్సు 4గురు మృతి, 19 మందికి గాయాలు

**ఆగ్రా, మార్చి 1:** వారణాసి జెపూర్ బస్సు ఒక స్టేషనరీ ట్రక్కును ఢీకొనడంతో నలుగురు మృతి చెందారు. మరో 19 మంది తీవ్ర గాయాల పాలయ్యారు. ఆగ్రా లక్నో ఎక్స్‌ప్రెస్‌వేపై శనివారం ఉదయం ఈ ఘోరప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బస్సు ట్రక్కుపైకి దూసుకువచ్చిందని తేలింది.



ఉదయం 5.30 గంటలప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ఫతేబాద్ ఎసిపి అమర్‌దీప్ లాల్ మాట్లాడుతూ మృతదేహాలను పోస్టుమార్టంకోసం పంపించామని, మృతుల్లో ఒకరిని ఇంకా గుర్తించాల్సి ఉందని గాయపడిన అందరినీ కూడా అంబులెన్స్‌ల్లో ఆసుపత్రులకు తరలించినట్లు చెప్పారు. మృతుల్లో ముగ్గురు 68 ఏళ్ల గోవింద్ రాజస్థాన్‌కు చెందినవాడు. రాజస్థాన్‌నుంచే 45 ఏళ్ల రమేష్, ఆగ్రా వాసి 40 ఏళ్ల దీపక్ వర్మలుగా పోలీసులు గుర్తించారు. తీవ్ర గాయాలపాలయిన వారిని ఒకప్రైవేటు ఆసు పత్రికి తరలించారు. మిగిలిన వారందరినీ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినట్లు ఫతేబాద్ ఎసిపి తెలిపారు.

# బీహార్‌లో పాతబడిన ఎన్డీయే ప్రభుత్వాన్ని మార్చాలి..

## ఆర్జేడి నేత తేజస్వి యాదవ్ మండిపాటు!



**పాట్నా, మార్చి 1:** బీహార్‌లో బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంపై ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ మండిపడ్డారు. సిఎం నితీష్‌కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం పాత వాహనం మాదిరిగా ప్రజలకు భారంగా మారిందని విమర్శించారు. ఈ నేపథ్యంలో 15 ఏళ్ల వాహనాల మాదిరిగా ఆ ప్రభుత్వాన్ని నిషేధించాలని అన్నారు. 'బీహార్‌లో సిఎం నితీశ్‌కుమార్ నేతృత్వంలోని 20 ఏళ్ల ఎన్డీయే ప్రభుత్వం ఇప్పుడు పాతగా, పాడైన వాహనంగా మారింది. బీహార్ అంతగా 15 ఏళ్ల కంటే ఎక్కువ కాలం నాటి వాహనాలపై నిషేధం ఉంది. ఎందుకంటే అవి ఎక్కువ పొగను విడుదల చేస్తాయి. కాలుష్యాన్ని పెంచుతాయి. ప్రజలకు హానికరం. అందుకే 20 ఏళ్ల దుర్భరమైన ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రంలో పనిచేయడానికి ఎందుకు అనుమతించాలి? ఈ ప్రభుత్వం బీహార్ ప్రజలకు భారంగా మారింది. దీనిని మార్చాలి తేజస్వి యాదవ్ పేర్కొన్నారు. కాగా, గత 20 ఏళ్లుగా నితీశ్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలో పేదరికం, నిరుద్యోగం, అవినీతి, నేరాలు, వలసలు వంటి ప్రాణాంతక కాలుష్యాన్ని వ్యాప్తి చేసిందని, తేజస్వియాదవ్ మండిపడ్డారు. నితీశ్, బిజెపి ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరించడం వలన 20 ఏళ్లలో రెండు తరాల జీవితాలు నాశనం అయ్యాయని విమర్శించారు.

ఈ శిథిలమైన, అనారోగ్యకరమైన, నమ్మదగని ప్రభుత్వాన్ని తొలగించి, కొత్త ఆలోచన, కొత్త దృక్పథం, కొత్త ఉత్సాహం, కొత్త దిశను తీసుకురావాలని బీహార్ యువత నిశ్చయించుకున్నారు. ఇది విశ్వసనీయమైనది. ఉద్యోగాలు, ఉపాధి, అభివృద్ధిని అందించడానికి అంకితభావంతో ఉంటుంది అని ఆ పోస్ట్‌లో ప్రస్తావించారు.

# జిఎస్టీ వసూళ్లు రూ.1.84 లక్షలకోట్లు



**న్యూఢిల్లీ, మార్చి 1:** దేశంలో వస్తుసేవలపన్ను అంటే జీఎస్టీ వసూళ్లమరోసారి రికార్డుస్థాయిలో నమోదయ్యాయి. ఫిబ్రవరి నెలలో జీఎస్టీ మొత్తంగా రూ.1.84 లక్షలకోట్లు వసూలు చేసినట్లు కేంద్రం ప్రకటించింది. గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే వసూళ్లలో 9.1శాతం వృద్ధిని నమోదుచేసింది. జీఎస్టీ రాబడుల్లో దేశీయ రెవెన్యూ పరంగా 10.2శాతం పెరిగి 1.42 లక్షలకోట్లరూపాయలకు చేరాయి. దిగుమతులద్వారా వచ్చే రాబడుల్లో 5.4శాతం వృద్ధి నమోదయింది. రూ.41,702 కోట్లు వసూలయ్యాయి. ఫిబ్రవరి నెలకు వసూలైన మొత్తం వసూళ్లలోసెంట్రల్ జీఎస్టీనుంచి రూ.35,204 కోట్లు, రాష్ట్ర జీఎస్టీ నుంచి రూ.43,704 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీనుంచి రూ.90,870 కోట్లు వసూలయినట్లు గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. ఇవికాకుండా సుంకాలరూపంలో రూ.13,868 కోట్లు వచ్చాయి. ఈ ఏడాదిజనవరిలో అత్యధికంగా రూ.1.96 లక్షలకోట్లు జీఎస్టీ వసూళ్ల నమోదయిన సంగతి తెలిసిందే. గత ఏడాది ఫిబ్రవరిలో స్థూల జీఎస్టీ1.68 లక్షలకోట్ల రూపాయలు వసూలు కాగా నికర వసూళ్లు 1.50 లక్షలకోట్లవరకూ ఉన్నట్లు కేంద్ర పరోక్ష పన్నులబోర్డు ప్రకటించింది.

# మణిపూర్ పరిస్థితులపై సమీక్షించిన అమిత్ షా



**న్యూఢిల్లీ, మార్చి 1:**గత రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో అల్లకల్లోలంగా మారిన మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రంలోని భద్రతా పరిస్థితులపై ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా మార్చి 8 నుంచి రాష్ట్రంలోని అన్ని మార్గాల్లో ప్రజల రాకపోకలు స్వేచ్ఛాయుతంగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అడ్డంకులు సృష్టించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. హింసతో రగిలిపోతున్న ఈశాన్య రాష్ట్రంలో సాధారణ స్థితిని పునరుద్ధరించడంపై అమిత్ షా అధికారులతో చర్చలు జరిపినట్లు సమాచారం. ఢిల్లీలో నిర్వహించిన ఈ సమావేశంలో మణిపూర్ గవర్నర్ అజయ్‌కుమార్ భల్లా, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఆర్మీ, పారామిలటరీ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించిన తర్వాత అక్కడి పరిస్థితుపలై సమీక్ష సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి. దాదాపుగా రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో రగులుతున్న మణిపుర్‌లో కల్లోల పరిస్థితుల నేపథ్యంలో ఇటీవల సిఎం బీరేన్‌సింగ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించిన కేంద్ర ప్రభుత్వం అధికారాలన్నింటినీ అక్కడి గవర్నర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తమ వద్ద ఉన్న అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఏడు రోజుల్లోగా అప్పగించాలని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు గవర్నర్ అజయ్‌కుమార్ విజప్తి చేశారు. ఏడు రోజులలో దాదాపు 300 ఆయుధాలను ప్రజలు ప్రభుత్వానికి అప్పగించినట్లు సమాచారం.

# కెమికల్స్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం



**భోపాల్, మార్చి 1:** కెమికల్ ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. స్థానికులు ఎంతో భయాందోళనలు వ్యక్తం చేసారు. మద్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈసంఘటన జరిగింది. శనివారం గోవింద్‌పూర్‌లోని పెయింట్ తయారీ కెమికల్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. జెకెరోడ్డులోని టాటా మహీంద్రషోరూమ్ వెనుక ఉన్న ఈ ఫ్యాక్టరీలో మంటలు చెలరేగాయి. 20 అడుగుల ఎత్తువరకూ మంటలు ఎగిసిపడ్డాయి. పొగలు దట్టంగా వ్యాపించాయి. ఈ మంటలు పొగలు చాలాదూరంనుంచి కనిపించాయి. దీనితో స్థానికులు భయాందోలన చెందారు. సమీపంలోని షాపులను వ్యాపారులు మూసివేసారు. కాగా పలుప్రాంతాలనుంచి అగ్నిమాపక వాహనాలు అక్కడకు చేరుకున్నాయి. మంటలను ఆర్పేందుకు ఫైర్‌సిబ్బందిప్రయత్నించారు. జనం పెద్దసంఖ్యలో అక్కడగుమిగూడారు. దీనితో పోలీసులు పరిస్థితిని అదుపుచేసారు.మరోవైపు ఈ అగ్నిప్రమాదానికి సంబంధించిన విడియోలు నెట్టింటవైరల్‌కావడంతో స్థానికులు ఇరుగు పొరుగున ఉన్నవారు తీవ్రంగాభీతిల్లారు. కొం దరయితే ఇళ్లు ఖాళీచేసి బయటికి పరుగులు తీసారు.

# 15 యేళ్లు పైబడిన వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం బంద్



**న్యూఢిల్లీ, మార్చి 1:** దేశ రాజధానిలో కాలుష్య నివారణకు ఢిల్లీ బిజెపి సర్కారు కీలక నిర్ణయాలు తీసుకుంది. 15 సంవత్సరాలు పైబడిన వాహనాలకు మార్చి 31వ తేదీ తర్వాత పెట్రోల్ బంకుల్లో ఇంధనం పోయడం నిలిపివేయాలని నిర్ణయించింది. కాలుష్య కట్టడి చర్యల్లో భాగంగా అధికారులతో పర్యావరణ శాఖ మంత్రి మంజిందార్ సింగ్ సిర్సా శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. వాహన కాలుష్య నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని తమ ప్రభుత్వం నిర్ణయించినట్లు మీడియాతో మాట్లాడుతూ సిర్సా చెప్పారు. పాత వాహనాలపై ఆంక్షలు, తప్పనిసరి యాంటీ స్మోగ్ చర్యలు, దశలవారీగా ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావడంపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు 'పెట్రోల్ పంపుల వద్ద గాడ్జెట్‌లు ఏర్పాటు చేస్తాం. వాటి సాయంతో 15 యేళ్లు పైబడిన వాహనాలను గుర్తిస్తాం. వాటికి ఇంధనం సరఫరా ఆపేస్తాం' అని మంత్ర తెలిపారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర పెట్రోలియం శాఖకు కూడా తెలియజేశామని చెప్పారు. ఇంధనం సరఫరా ఆంక్షలతోపాటు, ఢిల్లీలోని బహుళ అంతస్తుల భవనాలు, హోటళ్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లకు తప్పనిసరిగా యాంటీ స్మోగ్ గన్లను అమర్చాలని వెల్ల డించారు. ఈ యేడాది డిసెంబరు కల్లా సుమారు 90 శాతం సిఎన్‌జి బస్సులను దశలవారీగా ఉపసంహరించుకుని ఎలక్ట్రిక్ బస్సులతో భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ఢిల్లీలో కొన్ని పెద్ద హోటళ్లు, పెద్ద ఆఫీస్ కాంప్లెక్‌లు, ఢిల్లీ విమానాశ్రయం, పెద్ద నిర్మాణ స్థలాలు ఉన్నాయని, వాటన్నింటినీ వెంటనే యాంటీ స్మోగ్ గన్స్‌ను ఇన్‌స్టాల్ చేయడం తప్పనిసరి చేయనున్నట్లు మంత్రి చెప్పారు. కమర్షియల్ కాంప్లెక్స్‌లకు కూడా ఇది వర్తింప జేస్తామని తెలిపారు.



## క్రీడాకారులకు అందుబాటులోకి ఇండోర్ స్టేడియం

**విశాఖపట్నం,మార్చి 01,ప్రభాతవార్త:**

జీవీఎంసీ 65 వ వార్డు వికాస్ నగర్ లో నూతనంగా ఆధునీకరించిన రాజీవ్ ఇండోర్ స్టేడియం,ఈత కొలను(స్విమ్మింగ్ ఫూల్)లను త్వరలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.దీనిలో భాగంగా వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు శనివారం పనులను పరిశీలించారు. స్టేడియం చుట్టూ పచ్చదనం కనిపించేలా వివిధ రకాల మొక్కలు,క్రోటన్స్ ఏర్పాటు చేశారు. క్రీడాకారులకు అనువుగా ఉండేలా లోపల సౌకర్యాలు కల్పించారు. గాజువాక నియోజకవర్గ పరిధిలో క్రీడాకారులకు ఇదొక మణిహారంలా ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చొరవతో అధికారులు ఇక్కడ కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారని చెప్పారు.అతిధుల చేతుల మీదుగా ప్రారంభించి క్రీడాకారులకు అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు. కూటమి నాయకులు కృష్ణ,కోలనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఆర్ఐటి కళాశాలలో సాంకేతిక విజ్ఞాన సదస్సు




**ఆనందపురం, మార్చి 1, ప్రభాతవార్త:**

మండలంలోని శొంఠ్యాంలో ఉన్న ఎన్ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సాంకేతిక విజ్ఞాన సదస్సు జరిగింది. టెక్నిమ్బల్-2025 పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా యువతలో సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆలోచనల పట్ల ఆసక్తిని పెంపొందించడ ముఖ్య ఉద్దేశమని డిల్లీలోని ఇందిరా గాంధీ మహిళా సాంకేతిక విశ్వ విద్యాలయం సిఎస్ఈ విభాగాదిపతి ప్రొఫెసర్ రామ్ నారాయణ రెడ్డి చెప్పారు. ఈ సదస్సులో నగరంలోని వివిధ కళాశాలల నుంచి సుమారు ఐదు వందల మంది విద్యార్థులు పాల్గొనగా వారి సాంకేతిక పరిజ్ఞానాన్ని అంచనా వేసే విధంగా పలు పోటీలు, వివిధ రకాల ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శంభు ప్రసాద్, సిఎమ్ఓ డాక్టర్ పి.ఎస్. రాజు, కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎన్. ప్రసాద రాజు పాల్గొన్నారు.

## అనంతపద్మనాభస్వామి వార్షిక తిరుకళ్యాణోత్సాలను విజయవంతం చేయాలి



**పద్మనాభం, మార్చి 1,ప్రభాతవార్త:**



పద్మనాభం గ్రామంలో ఈనెల 9 నండి 15 వరకు జరగనున్న అనంతపద్మనాభస్వామి వార్షిక తిరు కళ్యాణోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ ఈ.ఒ.ఎస్.నానాజీబాబు కోరారు. శనివారం కుంతీమాధవస్వామి ఆలయంలో కళ్యాణోత్సవాలు నిర్వాహణపై ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.9 న అంకురార్పణ,10 న కళ్యాణం, 12 న తెప్పోత్సవం, 13 న రథోత్సవం,15 న స్వామివారి పుష్పాంజిలి కార్యక్రమంతో ముగిస్తాయని అన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు ఈ ఉత్సవాలకు సహయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు. ఉత్సవ నిర్వాహణపై కమిటీ సభ్యులు సలహాలను ఆయన స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.రాంబాబు, సభ్యులు పద్మనాభం, లక్ష్మీనాయుడు, పైడిరాజు, నారాయణరావు, నాగు, పైడినాయుడు, అప్పలరాజు, సన్నిబాబు, నమ్మివెంకటరావు, రమణ, పాల్గొన్నారు.

## పంట మార్పులపై రైతులకు ప్రత్యేక శిక్షణ




**పద్మనాభం, మార్చి 1, ప్రభాతవార్త:**

మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సింహాచలం ఆధ్వర్యంలో శనివారం రైతులకు పంట మార్పులపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమంను ఏర్పాటు చేసారు.ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరైన వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త బి.సహదేవరెడ్డి మాట్లాడుతూ వరి,చెరకు స్ధానే మొక్కజొన్న,అపరాలు , పండ్ల తోటలలో ఉలవలు వేయడం వల్ల ప్రత్యేకమైన దిగుబడులను సాధించి అనుకున్న ఆదాయంను పొందవచ్చునని ఆయన రైతులకు తెలియజేసారు. మరో శాస్త్రవేత్త కె.తేజేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం తరుణంలో నీటి పొదుపు కోసం ఆరుతడి పంటలు,కూరగాయల పంటలను సాగుచేయడం వల్ల లక్షల రూపాయలను సంపాదించవచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నారాయణరావు, అన్నమయ్య, పాల్గొన్నారు.

# నవతరానికి నాంది... స్త్రీశక్తి

### - మానవత్వంలోమేటి మహిళ

### - మహిళా జర్నలిస్టులకు విశిష్ట ప్రతిభా పురస్కారాలు

**డాబాగార్డెన్స్.. మార్చి 1,ప్రభాతవార్త:**



నవతరానికి స్త్రీ శక్తి నాంది అని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంక బ్రత బాగ్చి సతీమణి శుభోశ్రీ బాగ్చి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా "ప్రజాపిత బ్రహ్మకుమారీస్ "ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శనివారం (డాబా గార్డెన్) వి.జే.ఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మహిళా మీడియా ప్రతినిధుల సత్కార కార్యక్రమము లో శుభో శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశ్వ మనుగడలో "స్త్రీ"పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. సాంకేతిక, ఆధ్యాత్మిక, కుటుంబ నడవడిక వంటి విజయాలు మహిళల ఉత్సాహంపై ఆధారపడి ఉంటాయన్నారు. మానవత్వం.. త్యాగనిరతిని చాటి చెప్పడంలో మేటి మహిళా మణి ఒకస్ఫూర్తిదాయకమని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా పాల్గొన్న సి.ఐ.డి. ప్రాంతీయ ఉన్నతాదికారి ప్రేమ్ కాజల్ మాట్లాడుతూ నేడు అన్ని రంగాలలో మహిళలు మగవారితో పోటీపడుతూ సత్ఫలితాలను సాధిస్తున్నారని అన్నారు. మహిళా సామాజిక చైతన్యానికితోడ్పడే వార్తా కథనాలను విస్తృతంగా జర్నలిస్టులు అందించాలని సిఐడి అధికారి ప్రేమ్ కాజల్ పిలుపునిచ్చారు. ఆయా కథనాలు రాసి నప్పుడు జాగ్రత్తలు పాటించి సమాజా భివృద్ధి లో భాగస్వామ్యం కావాలి అన్నారు. సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి మాజీ సభ్యులు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ మహిళామూర్తుల సేవలు సమాజానికి ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రతి ఏడాది మహిళా జర్నలిస్టుల ప్రతిభను ప్రోత్సహిస్తూ విశిష్ట ప్రతిభా పురస్కారాలు అందిస్తున్నట్లు శ్రీనుబాబు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వాహకురాలుబ్రహ్మకుమారి ఈశ్వరీయ మెడిటేషన్ ఇన్చార్జి బి కె రామేశ్వరి అక్కయ్య మాట్లాడుతూ ఎక్కడైతే మహిళలు సంతోషంగా ఉంటారో, అక్కడ ప్రగతి చాయలు కనిపిస్తాయన్నారు.ప్రణాళిక బద్ధంగా, అంకితభావం, త్యాగాలకు మహిళలే చక్కని చిరునామాలుగా అభివర్ణించబడుతున్నారని తెలిపారు .నాటి సీతా దేవి నుంచి నేటి సునీతా విలియమ్స్ వరకు మహిళలు అన్ని రంగాల్లోవారు కోరుకున్న రీతిలో పురోగతి సాధించారు అన్నారు.సీనియర్ జర్నలిస్ట్ జాతీయ కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజు పట్నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నగరానికి చెందిన జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనగా, వారిలో 15 మంది మహిళ మీడియా జర్నలిస్టులకు, ఈనెల 8న జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని విశిష్ట ప్రతిభా పురస్కారాలను నగర పోలీస్ కమిషనర్ సతీమణి శుభోశ్రీ చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాకారిని చిన్ను చేసిన శాస్త్రీయ నృత్యం, డెబ్బీర్ హర్ష గీతాలు పలువురుని ఎంతగానో ఆకట్టుకున్నాయి..

## వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సత్య డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థికి బంగారు పతకం

**మాధవధార :మార్చ్ 01,ప్రభాతవార్త:**



స్థానిక గాజులరేగ సత్య డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థిని పల్లవికి అంతర్ యూనివర్సిటీ గేమ్స్ 2024-25 వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకం సాధించింది.ఈ సందర్భంగా ఆమెను కళాశాల సిబ్బంది శనివారం నాడు అభినదించారు.సత్య డిగ్రీ, పీజీ కళాశాల లో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పల్లవి ఇటీవల హిమాచల్ ప్రదేశ్ ధర్మశాల సెంట్రల్ యూనివర్సిటీ లో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో 71 కేజీల విభాగంలో క్లీన్ అండ్ జర్క్ 110 కేజీలు,స్నాచ్ 90 కేజీలు మొత్తం 200 కేజీలు వెయిట్ ఎత్తి జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించింది.ఈ సందర్భంగా కళాశాల లో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు శశి భూషణ రావు మాట్లాడుతూ పల్లవినీ చూసి విద్యార్థులు స్ఫూర్తి పొందాలని,నిరంతర సాధనతో ఏ లక్ష్యం అయినా సాధించడం అవుతుందని,అలాంటి విద్యార్థులకు ఎంతైనా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వి సాయి దేవ మణి,కోచ్ చల్ల రాము,ఎన్ సి సి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్య వేణి,లెఫ్టినెంట్ ఎం. ఉదయ్ కిరణ్,ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ బి సూరపు నాయుడు,కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎస్ హెచ్ హెచ్ ప్రసాద్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

### - నగర పోలీస్ కమిషనర్ బాగ్జీ

**సిరిపురం .. మార్చి 1,ప్రభాతవార్త:**




సిరిపురం కూడా చిల్డ్రన్స్ ఎరినా ప్రాంగణంలో ఇస్కాన్ అనుబంధ విద్యా సంస్థ డివైన్ టచ్ పాఠశాల 14వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్జి విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి బాగా చదువుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని అన్నారు . తల్లిదండ్రులు విద్యార్థుల యొక్క మనస్తత్వాన్ని గ్రహించి తద్వారా వాళ్లని ఆప్యాయత ప్రేమతో పెంచి దేశం గర్వించదగ్గ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు . ప్రతి విద్యార్థి క్రమశిక్షణను అలవాటు చేసుకుని నీతిగా నిజాయితీగా జీవిస్తూ ఉత్తములుగా రాణించాలని పేర్కొన్నారు . ప్రత్యేక ఆహ్వానితులుగా కెనడాకు చెందిన ఇస్కాన్ ప్రతినిధి భక్తి మార్గ్ స్వామి మహరాజ్ విద్యార్థులకు హరే కృష్ణ మహా మంత్రంతో ప్రసంగించి ఆశీస్సులను అందజేశారు . డివైన్ టచ్ పాఠశాల ప్రిన్సిపల్ నేహా దాస్ , ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్యక్షులు సాంబదాస్ ప్రభూజి తదితరులు పాల్గొని ప్రసంగించారు . పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ స్వాగతొపన్యాసం చేయగా పాఠశాల ప్రతినిధి ప్రసన్న వందన సమర్పణ చేశారు . డివైన్ టచ్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన వివిధరకాల 27 సాంస్కృతిక అంశాలు అందరినీ అలరించాయి . అనంతరం విద్యార్థిని విద్యార్థులకు అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## ఆంధ్ర యూనివర్సిటీ పునర్ వైభవానికి కృషి...

### - ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య రాజశేఖర్ బాధ్యతల స్వీకరణ...

**విశాఖపట్నం మార్చి 01,ప్రభాతవార్త:**




ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య రాజశేఖర్ బాధ్యతల స్వీకరణ ఆంధ్ర విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా ఆచార్య జి.పి రాజశేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలోని వైస్ ఛాన్సర్ కార్యాలయంలో ఆయన లాంచలంగా బాధ్యతలను చేపట్టారు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చేరుకున్నాయన ముందుగా మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, వర్సిటీ వ్యవస్థాపక ఉప కులపతి కట్టమంచి రామలింగారెడ్డి ల విగ్రహాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం కార్యాలయంలో బాధ్యతలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు ప్రిన్సిపాల్స్ ఇతర అధికారులు పాల్గొన్నారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా ఏయూ కళాశాలల ప్రిన్సిపాల్స్, డీన్లు ఇతర అధికారులతో అకడమిక్ సెనేట్ మందిరంలో సమావేశం అయ్యారు. నిరాడంబరంగా బాధ్యతల స్వీకరణ.ఆచార్య రాజశేఖర్ పదవి బాధ్యతల స్వీకరణ నిరాడంబరంగా నిర్వహించారు అధికారులు ఎవరూ పూల బొకేలు, శాలువాలు, బహుమతులు తీసుకురావద్దని ముందుగానే సర్కులర్ సైతం పంపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం అధికారులు, సిబ్బంది నుంచి ఆయన శుభాకాంక్షలు అందుకున్నారు.

## ఆనందపురం సబ్ రిజిస్ట్రార్‌గా బాలాజీ రమేష్

**ఆనందపురం మార్చి1, ప్రభాతవార్త**



ఆనందపురం సబ్ రిజిస్ట్రార్ గా కసిరెడ్డి బాలాజీ రమేష్ శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న నక్క అనంద్ కుమార్ శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. గతంలో జరిగిన బదిలీల సమయంలో బాలాజీ రమేష్ కు ఆనందపురం బదిలీ అయింది. కానీ న్యాయ పరమైన సమస్యలు వలన ఆనంద్ కుమార్ నే ఇక్కడ కొన సాగించారు. ఈ సందర్భంగా బాలాజీ రమేష్ మాట్లాడుతూ కక్షి దారులకు ఇబ్బందులు లేకుండా విధులను నిర్వహిస్తానని తెలిపారు.

## కష్టపడి చదివితేనే భవిష్యత్తు బంగారం





**పద్మనాభం, మార్చి 1, ప్రభాతవార్త:**

కష్టపడి చదివిన ప్రతి విద్యార్థికి భవిష్యత్ బంగారమవుతుందని వైసీపీ సీనియర్ నాయకుడు తాలాడ పద్మనాభస్వామి అన్నారు. శనివారం పద్మనాభం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పదివ తరగతి విద్యార్థుల వీడ్కోల సమావేశానికి ఆయన హాజరయి మాట్లాడారు. తల్లిదండ్రుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని వారి ఆశయాలను నెరవేర్చే విధంగా చదివాలని కోరారు.మండలానికి ప్రదమ స్థానంలో నిలిచిన విద్యార్థికి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తారని అన్నారు.అలాగే ఎంఈఒ రమణ మాట్లాడుతూ పదివ తరగతి పరీక్షలలో ఎటువంటి ఆందోళన చెందవద్దని అన్నారు.అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.లు బాలామణి, సన్యాసిరావు,కృష్ణకుమార్, శంకరరావు, గిరి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 95 శాతం సాంఘిక భద్రత పింఛన్లు పంపిణీ



**ఆనందపురం మార్చి1, ప్రభాతవార్త**

ఆనందపురం మండలంలో శనివారం 18 సచివాలయాల పరిధిలో 95 శాతం పింఛన్లను పంపిణీ చేసినట్టు ఎంపీడీవో వి.జానకి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వి. జానకి గంభీరం పంచాయతీ లో పింఛన్లు పంపిణీని తనిఖీ చేశారు. పింఛను దారుల ఇంటి దగ్గర నుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పంపిణీ చేసిన వారి వివరాలను ఆమె మొబైల్ అప్లికేషన్ లో పరిశీలించారు. అందుకు గల కారణాలను మొబైల్ అప్లికేషన్లో నమోదు చేసిన తర్వాతే పింఛను అందించాలని సిబ్బందికి సూచించారు. కాగా సాయంత్రం 5 గంటల వరకు మండలంలో మొత్తం 8,224 మంది లబ్ధిదారులకు రూ. 3,49,86,000 మొత్తాన్ని సచివాలయం సిబ్బంది అందజేశారు. మిగిలిన వారికి సోమవారం పంపిణి చేస్తామని ఎంపీడీవో జానకి ఈ సందర్భంగా తెలిపారు.

## కూటమి ప్రభుత్వంతోనే నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి

**జగదాంబ మార్చి 1 ప్రభాతవార్త**

నాయి బ్రాహ్మణుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని విశాఖ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు, విశాఖ టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు నరవ పైడిరాజు అన్నారు. కూటమి ప్రభుత్వం వార్షిక బడ్జెట్లో నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించారని, గతంలో ఉన్న ఆదరణ పథకాని పునః ప్రారంభిస్తూ ఆదరణ పథకానికి వెయ్యి కోట్లు, అదేవిధంగా గతంలో నాయి బ్రాహ్మణ సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్తు నూట యాభై యూనిట్లు నుంచి రెండు వందల యూనిట్లు పెంచడం హర్షదాయకం అన్నారు. నాయి బ్రాహ్మణ సెలూన్ షాపులకు, చేనేతనాలకు ఉచిత విద్యుత్ పథకానికి నాలుగు వందల యాభై కోట్లు బడ్జెట్లో ప్రవేశపెట్టారు. ఈరోజు నాయి బ్రాహ్మణ అభివృద్ధికి కృషి చేస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టిన గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్, విద్యా ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్, ఆర్థిక శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్ కి రాష్ట్ర, విశాఖ జిల్లా నాయి బ్రాహ్మణుల తరుపున నరవ పైడిరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులకు మరింత ప్రోత్సహిస్తారని ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

## గుర్తు తెలీని వాహనం ఢీకొని మహిళ మృతి

**ఆరిలోవ, మార్చి 1, ప్రభాతవార్త**



గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ మహిళ మృతి చెందింది. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఎస్ ఎస్ ఎన్ నగర్ లో నివాసముంటున్న గెడ్డం సావిత్రి (60) అనే మహిళ శనివారం సాయంత్రం తన చెల్లెలు రాధికతో కలిసి శ్రీ కృష్ణాపురం బి ఆర్ టి ఎస్ రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు వాహందారులు అందించిన సమాచారం మేరకు ఆరిలోవ శాంతి భద్రతల ఎస్సై వై. కృష్ణ తో పాటు ట్రాఫిక్ ఎస్సై సీమల శ్రీకాంత్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఢీకొన్న వాహనం ఆగకుండా వెళ్లిపోవడంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మృతి చెందిన మహిళను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.



కెవిఆర్ ఎస్టేట్స్ అధినేత కాయల వెంకటరెడ్డి సోదరుడు కాయల సూరారెడ్డి 50వ జన్మదిన వేడుకలని కెవిఆర్ ఎస్టేట్స్ ఆఫీస్ సీతమ్మధార నందు ఎంతో ఘనంగా నిర్వహించినారు ఈ జన్మదిన వేడుకలలో స్నేహితులు సన్నిహితులు బంధుమిత్రులు పాల్గొన్నారు





సింగపూర్ తెలుగు సమాజం గోల్డెన్ జూబిలీ వేడుకలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణం రాజుకి ఆహ్వానం

- మిగతా 8 లో..




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

# వార్త

ఆదివారం 02 మార్చి 2025


# వైసిపిది ఫ్యాక్షనిస్టులు బడ్జెట్

## కూటమిది ప్రభుత్వం మేధావుల బడ్జెట్

రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి వెల్లడి



**విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త:**

కూటమి ప్రభుత్వం నిన్న పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టింది అని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో మేధావులు బడ్జెట్ ప్రవేశపెడితే వైసీపీ ప్రభుత్వ హయాంలో ఫ్యాక్షనిస్టులు బడ్జెట్ ప్రవేశపెట్టారు. బడ్జెట్ లో విశాఖ కు 12 నుంచి 14 వందల కోట్లు కేటాయించారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా 2025-26 బడ్జెట్ ను ప్రవేశపెట్టారు అని చెప్పారు 2026వ సంవత్సరం చివరికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అవుతుంది.జగన్ గత ఐదేళ్లలో అభివృద్ధి ప్రక్కనపెట్టి కేవలం బట్టన్ నొక్కడనికే పరిమితం అయ్యారని ఎద్దేవ చేశారు.డబల్ ఇంజన్ సర్కార్ తో

తరువాయి 8లో..

# మహా యజ్ఞంగా మొక్కలు పెంపకం

## కాలుష్య నివారణకు నడుం బిగించిన పోర్టు యాజమాన్యం - మూడేళ్లలో పది లక్షలు మొక్కలు పెంపకానికి ప్రణాళిక





**విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త:**

పారిశ్రామిక రాజధానిగా గుర్తింపు పొందిన విశాఖ నగరంలో నానాటికి కాలుష్యం పెరిగిపోతోంది. కాలుష్య నివారణకు యాంత్రికంగా చర్యలు చేపట్టిన అవి పూర్తిస్థాయిలో ఫలితాలను ఇవ్వడం లేదు. పర్యావరణాన్ని పరిశుద్ధం చేసే పచ్చని మొక్కలే ఈ కాలుష్య భూతాన్ని అడ్డుకోగలవన్న విశ్వాసంతో పోర్టు యాజమాన్యం తీసుకున్న నిర్ణయం అదరహో అంటున్నారు విశాఖ ప్రజలు. నగరవ్యాప్తంగా లక్షల సంఖ్యలో మొక్కలు నాటేందుకు పోర్టు యాజమాన్యం చర్యలు చేపట్టింది. గత ఏడాది నుంచి నగరంలో అవకాశమున్న చోటల్లా మొక్కలు నాటే ప్రక్రియను పోర్టు యాజమాన్యం మొదలుపెట్టింది. మూడు సంవత్సరాలలో అంటే 2027 ఆగస్టు నాటికి నగరమంతా పది లక్షల మొక్కలు నాటేందుకు మిషన్ మోడ్లో పని చేస్తోంది పోర్టు యాజమాన్యం. కేవలం పోర్టు ఉద్యోగులు, సిబ్బంది మాత్రమే కాకుండా, అధికార యంత్రాంగ సహకారాన్ని కూడా తీసుకుంటుంది. స్వచ్ఛతా కాంపెయిన్ 4.0, స్వచ్ఛతాహీ సేవా 2024లో భాగంగా 'ఏక్ పేడ్ మా కే నామ్' పేరుతో మేగా ప్లాంటేషన్ డ్రైవ్ను

తరువాయి 8లో..



## పెన్షన్లు పంపిణీ శతశాతం పూర్తిచేయాలి

జిల్లా కలెక్టరు విజయ కృషన్



మిగతాలు 8లో..



## కనిపించిన నెలవంక

నేటి నుండి రంజాన్ మాసం ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 1 ప్రభాతవార్త

ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శనివారం రాత్రి నెలవంక దర్శనమిచ్చింది. దీంతో నేటి నుండి రంజాన్ పవిత్ర మాసం ప్రారంభం కానుంది. ఈ సమయంలో ముస్లింలు నెలరోజులపాటు కఠినమైన ఉపవాసాలు చేస్తారు.





విశాఖ యువతకు సువర్ణావకాశం ఎంపీ శ్రీభరత్

# పనితీరు మెరుగుపర్చుకోకపోతే క్రమశిక్షణా చర్యలు తప్పవు



సచివాలయ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరిక

లిదయాళ్ నగర్ -1, 2 వార్డు సచివాలయాల ఆకస్మిక తనిఖీ, సేవలపై గంటన్నర సేపు ఆరా

లిసచివాలయాలకు వచ్చే ప్రజలతో సఖ్యతగా మెలగాలని, సత్వర సేవలందించాలని ఆదేశాలు

వైద్యాధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సూటి ప్రశ్న

తరువాయి 8లో..



## అన్నీ ఉన్నా.. మాతాశిశు మరణాలు ఎందుకు సంభవిస్తున్నాయి

వైద్యాధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సూటి ప్రశ్న

మిగతాలు 8లో..

## ఎవరెక్స్ ఫార్మా పరిశ్రమలో ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కార్మికులను పరామర్శించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

**ఎలమంచిలి, మార్చ్ 01, ప్రభాతవార్త:**



నియోజకవర్గం అచ్యుతాపురంలోని ఎస్ ఈ జెడ్ పరిధిలోగల ఎవరెక్స్ ఫార్మా పరిశ్రమలో ప్రమాద సంఘటనలో ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. పరిశ్రమలో గల రసాయనిక ద్రవం పడి తీవ్రంగా గాయపడిన కార్మికులు ఎస్ రాజేశ్వరరావు, ఈ పెంటయ్య, అచ్యుతాపురం లో గల రైస్ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. కార్మికులను పరామర్శించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా వైద్యులతో గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

నక్కపల్లి జూనియర్ కళాశాల ,ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల లలో శనివారం నుంచి ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు 8 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకోవడంతో వారి హాల్ టికెట్లను


తరువాయి 8లో..



## 30 ఏళ్ళ తరువాత ఒకే వేదికపై తోడల్లుళ్లు

ఒకే వేదికను పంచుకోనున్న దగ్గుబాటి వెంకటేశ్వరరావు, చంద్రబాబు

.. వార్త 8లో





# ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య రాజశేఖర్ బాధ్యతల స్వీకరణ



**విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త:**

ఆంధ్ర విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా ఆచార్య జి.పి రాజశేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలోని వైస్ ఛాన్సలర్ కార్యాలయంలో ఆయన లాంచలంగా బాధ్యతలను చేపట్టారు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చేరుకున్నాయన ముందుగా మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, వర్సిటీ వ్యవస్థాపక ఉప కులపతి కట్టమంచి రామలింగారెడ్డి ల విగ్రహాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం కార్యాలయంలో బాధ్యతలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు ప్రిన్సిపాల్స్ ఇతర అధికారులు పాల్గొన్నారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా ఏయూ కళాశాలల ప్రిన్సిపాల్స్, డీన్లు ఇతర అధికారులతో అకడమిక్ సెనేట్ మందిరంలో సమావేశం అయ్యారు.

**నిరాడంబరంగా బాధ్యతల స్వీకరణ....**

ఆచార్య రాజశేఖర్ పదవి బాధ్యతల స్వీకరణ నిరాడంబరంగా నిర్వహించారు అధికారులు ఎవరూ పూల బొకేలు, శాలువాలు, బహుమతులు

తరువాయి 8లో..





## నక్కపల్లిలో మెగా క్రికెట్ టోర్నమెంట్

8 లో

## విశాఖ యువతకు సువర్ణావకాశం: ఎంపీ శ్రీభరత్

ంవిశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త :

గీతం యూనివర్సిటీలో మార్చి 5, 6 తేదీల్లో జరిగే నాస్కామ్ ఫ్రైమ్ కెరీర్ ఫేర్ 10,000కు పైగా ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తెస్తోంది. 2024, 2025లో టెక్నాలజీ, ఆర్ట్స్, సైన్స్, ఐటిఐ, పాలిటెక్నిక్స్, డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులకు ఈ జాబ్ మేళా ఎంతో ఉపయోగపడుతుంది. విప్రో, టీసీఎస్, టెక్ మహీంద్రా, జెన్ ప్యాక్ట్, కాంసెంట్రిక్స్, యాక్సిస్ వంటి ప్రముఖ కంపెనీలు ఈ కెరీర్ ఫెయిర్ లో పాల్గొననున్నాయి. ఈ కెరీర్ ఫెయిర్ ద్వారా అభ్యర్థులు పరిశ్రమ ప్రముఖులతో ప్రత్యక్షంగా కలుసుకుని, తమ కెరీర్ అవకాశాలను తెలుసుకోవడంతో పాటు ఉద్యోగాలను పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. ఈ కార్యక్రమం 'ఫస్ట్ కం, ఫస్ట్ సర్వ్' విధానంలో కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, "2024-25 లో ఆయా కోర్సులో పూర్తి చేసిన విద్యార్థులు, యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని ఆయన అన్నారు. విశాఖపట్నం విద్య, పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని, ఈ తరహా కార్యక్రమాలు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా నగర ఆర్థికాభివృద్ధి కి తోడ్పడతాయని శ్రీభరత్ పేర్కొన్నారు. అభ్యర్థులు మార్చి 3వ తేదీలోగా వెబ్‌సైట్‌లో ముందుగా నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం ప్రతి రోజూ ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న యువతకు ఈ నాస్కామ్ ఫ్రైమ్ కెరీర్ ఫేర్ ఎంతో ఉపయోగపడుతుంది అని, వారి జీవిత లక్ష్యాలను సాకారం చేసుకునే మార్గాన్ని అందిస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## సింగపూర్ తెలుగు సమాజం గోల్డెన్ జూబిలీ వేడుకలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు,

### డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణం రాజుకి ఆహ్వానం

విశాఖపట్నం, మార్చి1, ప్రభాతవార్త:

సింగపూర్ తెలుగు సమాజం ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడుని స్పీకర్ ఛాంబర్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. 1975లో స్థాపితమైన ఈ సంఘం గోల్డెన్ జూబిలీ వేడుకలను ఏప్రిల్ 2025లో ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా సమాజ అధ్యక్షుడు బొమ్మరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కాకర్ల మహేష్ చౌదరి స్పీకర్ అయ్యన్నపాత్రుడుని, డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణారాజుని వ్యక్తిగతంగా కలిసి, వేడుకలకు సాధారంగా ఆహ్వానించారు.సింగపూర్‌లో స్థాపితమైన తెలుగు సమాజం, ప్రముఖ తెలుగు సంఘాలలో ఒకటైన ఈ సంస్థ తెలుగువారి సాంస్కృతిక, సాహిత్య, సామాజిక, విద్యా సేవా కార్యక్రమాలకు వేదికగా నిలుస్తోందని వారు తెలిపారు. దశాబ్దాలుగా ఈ సంస్థ తెలుగు రాష్ట్రాలతో బంధాన్ని పెంపొందిస్తూ, రెండు ప్రాంతాల మధ్య పెట్టుబడులు, మైగ్రేషన్ మార్పిడులను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు హాజరు సమాజానికి గౌరవంగా ఉండటంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి గొప్ప ప్రేరణగా నిలుస్తుందని బొమ్మరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు.

## పనితీరు మెరుగుపర్చుకోకపోతే క్రమశిక్షణా చర్యలు తప్పవు

### సచివాలయ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరిక

### లిదయాళ్ నగర్ -1, 2 వార్డు సచివాలయాల ఆకస్మిక తనిఖీ, సేవలపై గంటన్నర సేపు ఆరా

### లిసచివాలయాలకు వచ్చే ప్రజలతో సఖ్యతగా మెలగాలని, సత్వర సేవలందించాలని ఆదేశాలు

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త:

పనితీరు మెరుగుపర్చుకోకపోతే క్రమశిక్షణా చర్యలు తప్పవని సచివాలయ ఉద్యోగులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరించారు. శనివారం ఉదయం విశాలాక్షినగర్ పరిధిలోని దయాళ్ నగర్ -1, 2 వార్డు సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుమారు గంటన్నర సేపు అక్కడే ఉన్న కలెక్టర్ వివిధ అంశాలపై, సేవలపై, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటిస్తున్నారా లేదా, వారి కర్తవ్యాలను విధిగా నిర్వర్తిస్తున్నారా లేదా అనే అంశాలపై పరిశీలన చేశారు. హాజరు పట్టీలను, ప్రగతి నివేదికలను సునిశితంగా పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులకు సకాలంలో పరిష్కారం చూపుతున్నారా, ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారా అనే కోణంలో సూక్ష్మ స్థాయి పరిశీలన చేశారు. ప్రభుత్వ నిర్దేశించిన కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల నిర్వహణలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్కరి లాగిన్ ఓపెన్ చేయించి పెండింగ్ లో ఉన్న వినతులను పరిశీలించారు. జాబ్ చార్ట్ ఆధారంగా ప్రతి ఒక్కరూ పని చేస్తున్నారా లేదా అని ఆరా తీశారు.

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించే ప్రసక్తే లేదు**

తనిఖీలో భాగంగా వివిధ అంశాలపై సచివాలయ ఉద్యోగులు వెనుకబడి ఉండటాన్ని, నిర్లక్ష్య ధోరణిని గుర్తించిన కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. అన్ని సదుపాయాలు కల్పించినప్పటికీ ప్రజలకు సేవలు అందించటంలో ఎందుకు వెనుకబడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వీడాలని, సేవలను మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని, సచివాలయాలకు వివిధ సమస్యలపై వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకొని వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని హితవు పలికారు. ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలు చేపట్టడంతో ఉత్సాహం ప్రదర్శించాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని, హౌస్ హెల్డ్ మ్యాపింగ్ ను పక్కాగా చేపట్టాలని సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించినా, సమయపాలన పాటించకపోయినా, లక్ష్యాలను చేరుకోవటంలో మందగమనం పాటించినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. అప్పగించిన పనిని సకాలంలో పూర్తి చేయాలని, నివేదికలను సక్రమంగా అందజేయాలని సూచించారు.

## వైద్యాధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సూటి ప్రశ్న

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త:

అన్ని రకాల సదుపాయాలు, వసతులు, ఆధునిక సాంకేతిక వైద్య పరిజ్ఞానం ఉన్నప్పటికీ మాతాశిశు మరణాలు ఎందుకు సంభవిస్తున్నాయని వైద్యాధికారులను, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూటిగా ప్రశ్నించారు. గత ఏడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది జనవరి మధ్య కాలంలో జిల్లాలోని వివిధ ఆసుపత్రుల పరిధిలో చోటుచేసుకున్న మాతాశిశు మరణాలపై శనివారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమావేశంలో ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. ఒక్కొక్క ఘటన తాలూక పూర్వపరాలను తెలుసుకున్నారు. ఈ నాలుగు నెలల కాలంలో మొత్తం ఎనిమిది దుర్ఘటనలు చోటు చేసుకున్నాయని, అందులో ఐదుగురు తల్లులు, ముగ్గురు పిల్లలు వివిధ అనారోగ్య కారణాలతో మృత్యువాత పడ్డారని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి పి. జగదీశ్వరరావు వివరించారు. ఆయా రోగుల విషయంలో వైద్యులు పాటించిన నియమాలు, తీసుకున్న చర్యలు, ఇతర అంశాల గురించి కలెక్టర్ కు నివేదించారు. నాలుగు నెలల కాలంలో సంభవించిన మాతాశిశు మరణాలపై కలెక్టర్ స్పందిస్తూ... ఆధునిక వసతులు ఉన్నప్పటికీ ఇలా జరగటం శోచనీయమని విచారం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కావడానికి వీల్లేదని నిర్దేశించారు. రోగుల స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, దానికి తగ్గ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లాలోని ఆధునిక వసతులు కలిగిన ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులు ఉన్నాయని, ఇలాంటి చోట మనుషుల్ని కోల్పోవడం బాధాకరమని, దీనిపై వైద్యాధికారులు, సిబ్బంది పునఃపరిశీలన చేసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అందించే వైద్యపరమైన సేవలపై ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు కచ్చితంగా తెలియపరచాలని వైద్యాధికారులను ఆదేశించారు. అలాగే రోగితో పాటు వచ్చే సహాయకులకు కూడా అన్ని విషయాలు తెలియపరచాలని, మెడికేషన్ పై అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రయివేటు ఆసుపత్రుల నిర్వాహకులు, వైద్యులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఉండే సిబ్బంది గ్రామ, వార్డుల పరిధిలో నూతనంగా వివాహం చేసుకున్న మహిళలను ముందుగానే కలిసి, ఇలాంటి అంశాలపై కౌన్సెలింగ్ ఇవ్వాలని ఆదేశించారు. వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని, భవిష్యత్తులో మాతాశిశు మరణాలు సంభవించకుండా జాగురూకతతో వ్యవహరించాలని, సేవలను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి పి. జగదీశ్వరరావు, డీఐవో లూసీ, డీసీహెచ్ఎస్ శంకర్ ప్రసాద్, డీఎంవో తులసి, ఎన్.టి.ఆర్. వైద్యసేవ జిల్లా కో-ఆర్డినేటర్ అప్పారావు, కేజీహెచ్, వివిధ ప్రయివేటు ఆసుప్రతుల వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో మెగా క్రికెట్ టోర్నమెంట్

(నక్కపల్లి, ప్రభాతవార్త)

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత జన్మదినోత్సవ సందర్భంగా నక్కపల్లి కేంద్రంగా మెగా క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించేందుకు టిడిపి నియోజకవర్గ నాయకులు నిర్ణయించారు. మార్చి 24వ తేదీన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ జన్మదినోత్సవం ఆ సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇప్పటినుంచి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు జానకి శ్రీను, పెద్దిరెడ్డి చిట్టిబాబు, అమలకంటి అబద్ధం ల సమక్షంలో చర్చించారు. ఘనంగా మెగా టోర్నమెంట్ నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు సర్పంచ్ రెడ్డి వరహాలు, అయినంపూడి అప్పలరాజు, దార్ల కృష్ణ, పిక్కి గంగరాజు, సత్తయ్య, కాళ్ళ శ్రీను, సూరకాసుల పెద్ద గోవిందు, మడత రాంబాబు, పెదకాపు, పూజారి, కొప్పిశెట్టి వీరబాబు, అల్లాడ సన్యాసిరావు తదితరులు ఉన్నారు.







కెవిఆర్ ఎస్టేట్స్ అధినేత కాయల వెంకటరెడ్డి సోదరుడు కాయల సూరారెడ్డి 50వ జన్మదిన వేడుకలని కెవిఆర్ ఎస్టేట్స్ ఆఫీస్ సీతమ్మధార నందు ఎంతో ఘనంగా నిర్వహించినారు ఈ జన్మదిన వేడుకలలో స్నేహితులు సన్నిహితులు బంధుమిత్రులు పాల్గొన్నారు

## 30 ఏళ్ళ తరువాత ఒకే వేదికపై తోడల్లుళ్లు

### ఒకే వేదికను పంచుకోనున్న దగ్గుబాటి వెంకటేశ్వరరావు, చంద్రబాబు

విశాఖపట్నం, మార్చి1, ప్రభాతవార్త:

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఇద్దరు అల్లుళ్లు 30 ఏళ్ళ తరువాత ఒకే వేదికపైకి రాబోతున్నారు. ఎన్టీఆర్ పెద్దల్లుడు, మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ప్రపంచ చరిత్ర పుస్తక ఆవిష్కరణ సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిధిగా హాజరవుతున్నారు. విశాఖలోని గీతం యూనివర్సిటీ లో వీరిద్దరూ కలవబోతున్నారు. ఈ నెల ఆరవ తేదీ ఉదయం పదిన్నర గంటలకు ఈ సభ జరగబోతోంది. దాదాపు 30 ఏళ్లుగా ఈ తోడల్లుళ్లు కలిసిన సందర్భాలు లేవు. డాక్టర్ దగ్గుబాటి కొంత కాలంగా పుస్తక రచనలోనే నిమగ్న మయ్యారు. ఇప్పటికి ఆరు పుస్తకాలు రాశారు. రాజకీయాలకు కాస్తా దూరంగా ఉంటూనే ప్రపంచ చరిత్రను పుస్తక రూపంలో ఇవ్వాలని తపించించారు. కరోనా రోజుల్లో సమయాన్ని వృథా చేయకుండా ప్రపంచ చరిత్రను రాయడం ప్రారంభించారు. ఈ ప్రపంచంలోని అన్ని విషయాలనూ సమర్థంగా అందించడమే కాదు, ఆయా దేశాల గురించి వాటి పరిణామాల తో సహా సవివరంగా తన పుస్తకంలో పొందు పరిచారు దగ్గుబాటి. 320 పేజీల ఈ పుస్తకంలో మొత్తం ప్రపంచ చరిత్రను ఇనుమడింపజేయడం విశేషమే ఇంగ్లీష్ పుస్తకాన్ని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, తెలుగు పుస్తకాన్ని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆవిష్కరిస్తారు. రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఈ సభను నిర్వహిస్తున్నారు.

## పెన్షన్లు పంపిణీ శతశాతం పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టరు విజయ కృషన్

అనకాపల్లి, మార్చి , ప్రభాత వార్త :

ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ మొదటి రోజే శత శాతం పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. శనివారం మునగపాకలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పాల్గొని లబ్దిదారులకు పించన్లు అందించారు. విభిన్న ప్రతిభావంతుల పెన్షను పొందుతున్న ఆడారి పల్లవి, ఆడారి మహేష్ నాయుడు, వృద్ధాప్య పెన్షను పొందుతున్న ఆడారి అప్పలనాయుడు, ఆడారి జగ్గయ్యమ్మలకు పెన్షన్లు అందించారు. వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. జిల్లాలో జరుగుతున్న పెన్షన్లు పంపిణీ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ ప్రోజెక్టు డైరెక్టరు కె.శచీదేవి, మండల ప్రత్యేక అధికారి మరియు జిల్లా ఉద్యానశాఖ అధికారి జి. ప్రభాకరరావు, తహశీల్దారు ఉమామహేశ్వరరావు, మండల అభివృద్ధి అదికారి ఎమ్. ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిది ఫ్యాక్షనిస్టులు బడ్జెట్

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వం నిన్న పూర్తి స్థాయి బడ్జెట్ ప్రేవేశపెట్టింది అని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో మేధావులు బడ్జెట్ ప్రేవేశపెడితే వైసీపీ ప్రభుత్వ హయాంలో ఫ్యాక్షనిస్టులు బడ్జెట్ ప్రవేశపెట్టారు. బడ్జెట్ లో విశాఖ కు 12 నుంచి 14 వందల కోట్లు కేటాయించారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా 2025-26 బడ్జెట్ ను ప్రేవేశపెట్టారు అని చెప్పారు 2026వ సంవత్సరం చివరికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అవుతుంది.జగన్ గత ఐదేళ్లలో అభివృద్ధి ప్రక్కనపెట్టి కేవలం బట్టన్ నొక్కడనికే పరిమితం అయ్యారని ఎద్దేవ చేశారు.డబల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుంది. విశాఖ మెట్రో ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి అని అన్నారు. బడ్జెట్ కేటాయింపులు పై మాజీ మంత్రి అమర్నాధ్ కు అవగాహన లేదు అని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గొంపా సత్యనారాయణ, ఉత్తర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు వెల్లంకి భరత్ పాల్గొన్నారు

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు.!

7వ పేజీ నుంచి తరువాయి

పరిశీలించి లోపలకు అనుమతించారు. ప్రిన్సిపల్ శ్రీదేవి, సువర్ణ ల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేటట్లు త్రాగునీటిని ఏర్పాటు చేయడమే కాకుండా మెడికల్ శిబిరాలు కూడా ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద సిఐ కె. కుమారస్వామి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకుల్లపతిగా ఆచార్య రాజశేఖర్ బాధ్యతల స్వీకరణ

7వ పేజీ నుంచి తరువాయి

తీసుకురావద్దని ముందుగానే సర్కులర్ సైతం పంపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం అధికారులు, సిబ్బంది నుంచి ఆయన శుభాకాంక్షలు అందుకున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆచార్య రాజశేఖర్ అవినీతికి స్థానం కల్పించమంటూ విజిలెన్స్ ప్రతిజ్ఞను చేశారు. పారదర్శకంగా, అవినీతి రహితంగా విశ్వవిద్యాలయ నిర్వహణ జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం పరిశోధకులకు సంబంధించిన పలు దస్త్రాలపై ఆయన సంతకాలు చేశారు. పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన విధినిర్వహణలో నిమగ్నమయ్యారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రతిష్టను ఇనుమడింపజేసే విధంగా పనిచేస్తానని తెలిపారు.

**సమిష్టిగా పని చేద్దాం... అభివృద్ధి దిశగా నడిపిద్దాం....**

ఆంధ్ర విశ్వవిద్యాలయాలు ఆచార్యులంతా సమిష్టిగా పనిచేస్తూ ఏ.యు ని అత్యుత్తమంగా తీర్చిదిద్దడం భాగం కావాలని వైస్ ఛాన్సర్ ఆచార్య రాజశేఖర్ పిలుపునిచ్చారు. పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన ప్రిన్సిపాల్స్, డీన్లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యతే మన బలమని చెప్పారు. కేంద్రీయ విద్యాసంస్థల కన్నా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎంతో పెద్దదని అన్నారు. ఎందరో మహనీయులు కృషి, స్ఫూర్తి ఫలితంగా నేడు యూనివర్సిటీ ఎంతటి ఉన్నత స్థానాల్లో నిలిచిందని చెప్పారు. అందరి సహకారం, ఆశీస్సులు తనకు కావాలని కోరారు. ప్రభుత్వం తనకి బాధ్యతను అపగించిందని అన్నారు. పదవుల కంటే అకడమిక్స్ ఎంతో ప్రధానమని చెప్పారు. ఈ ప్రక్రియలో చాలా సవాళ్లు ఉన్నాయని, విద్య లో అనేక సంస్కరణలు చోటు చేసుకుంటాయని చెప్పారు. నేడు అధునాతన సాంకేతికతలు విస్తృతంగా అభివృద్ధి చెందుతున్నాయని, అదే సమయంలో కోర్ సబ్జెక్టులను విస్మరించడం సరికాదని చెప్పారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను కల్పిస్తూ అవసరమైన కరికులం రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. విశ్వవిద్యాలయాన్ని కేంద్రీయ, అంతర్జాతీయ విద్యా సంస్థలతో సమన్వయం చేస్తూ వనరులు, నిధులు పెంపొందించే దిశగా కృషి చేస్తామని అన్నారు.ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది సంవత్సరంలోకి వెళు తోందని దీనికి అవసరమైన ప్రణాళికను రూపొందించి సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని గ్రామీణ ప్రాంతాలకు అనుసంధానం చేస్తాము ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని గ్రామీణ ప్రాంతాలకు అనుసంధానం చేస్తాము. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఉన్నత విద్యను చదువుకునే దిశగా నడిపించడానికి కృషి చేస్తాను.ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి పదవిగా కాకుండా ఒక బాధ్యతగా తీసుకుంటున్నాను. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత తయారు కావాలని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తున్నారని ఈ దిశగా పనిచేస్తామని చెప్పారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయస్థాయిలో అభివృద్ధి సాధించడం, పూర్వవైభవాన్ని సంతరించుకోవడం తమ లక్ష్యమన్నారు. విద్యార్థుల కోసం కేంద్రీయ విశ్వవిద్యాలయాల తరహాలో లీడర్షిప్ అకాడమీ ఏర్పాటు చేయడం దిశగా పనిచేస్తామని అన్నారు.విశ్వవిద్యాలయాన్ని పరిశ్రమ పరిశ్రమలతో అనుసంధానం చేయడం, ఇండస్ట్రియల్ కాంక్లేవ్ లు నిర్వహించడం చేస్తామని అన్నారు.





## మహా యజ్ఞంగా మొక్కలు పెంపకం


7వ పేజీ నుంచి తరువాయి





విశాఖపట్నం పోర్టు ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలో పలు చోట్ల నిర్వహించింది. పర్యావరణ పరిరక్షణలో స్థానికులను భాగస్వాములుగా చేస్తూ పోర్టు ఈ కార్యక్రమాలను చేపట్టింది. వచ్చే మూడేళ్లలో 1 మిలియన్ మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించడంలో భాగస్వాములు కావాలని పోర్టు యాజమాన్యం జిల్లా యంత్రాంగాన్ని కోరుతూ విశాఖ జిల్లా కలెక్టర్ కు జనవరి 22, 2025న లేఖ రాసింది. పోర్టు పిలుపునకు విశాఖ జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించారు. పర్యావరణ పరిరక్షణకు బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన పోర్టు యాజమాన్యాన్ని అభినందిస్తూ జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు కలెక్టర్ ముందుకు వచ్చారు. ఇందులో భాగంగా గ్రీన్ విశాఖ మిషన్ ను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. గ్రీన్ విశాఖ మిషన్ ను ముందుకు తీసుకువెళ్లేందుకు కార్యాచరణను రూపొందించారు. ఇందులో భాగంగా నగరంలో ఉన్న అన్ని ప్రభుత్వ విభాగాలు, ఎన్జీవోస్, స్కూల్స్, కాలేజీలను భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రీన్ విశాఖ మిషన్ ను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలను చర్చించేందుకు అన్ని విభాగాలతో ప్రతి గురువారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా మొదటి సమావేశాన్ని ఫిబ్రవరి 13 రెండో సమావేశాన్ని ఫిబ్రవరి 20న నిర్వహించారు. ఈ మొక్కల నిర్వహణను పర్యవేక్షించే బాధ్యతను జిల్లా నీటి నిర్వహణ ఏజెన్సీకి అప్పగించారు. గ్రీన్ విశాఖ మిషన్ లో భాగంగా 1 మిలియన్ ప్లాంటేషన్ ను చేపట్టనున్నారు. తొలి విడతలో ఈ మార్చ్ నాటికి 3.5 లక్షల మొక్కలను పోర్టు సిద్ధం చేయనుంది. ఈ మొక్కలను నగరంలోని జీవీఎంసి, విఎంఆర్డీఏ, అటవీశాఖ, వివిధ పరిశ్రమలు, స్కూల్స్ కాలేజీలు, ఎన్జీవోలు, ఇతరులకు వారి అవసరాల మేరకు అందించనున్నారు. తదుపరి వచ్చే సంవత్సరం మరో 3.5 లక్షల మొక్కలను పోర్టు అందించనుంది. సంస్థల అవసరాలకు అనుగుణంగా ఈ మొక్కలను వారివారి పరిధిలో నాటుకోవాల్సి ఉంటుంది. ఇక చివరి విడతను 2026-27 ఏడాదికి సిద్ధంచేసి అందించనున్నారు. దీంతో వచ్చే మూడేళ్లలో విశాఖపట్నం పోర్టు జిల్లా యాంత్రాంగం సంయుక్తంగా గ్రీన్ విశాఖ మిషన్ ను పూర్తి చేసేలా ప్రణాలికలు రూపొందించారు. 1 మిలియన్ ప్లాంటేషన్ లో భాగంగా విశాఖపట్నం పోర్టు ఏజెన్సీలోని పలు పాఠశాలలో 21 వేల మొక్కలు నగరంలో మరియు చుట్టు పక్కల ప్రాంతాల్లో వివిధ ఎన్జీవోలతో కలిపి ఇప్పటికే 50 వేల మొక్కలు నాటే ప్రక్రియను పూర్తిచేసింది. ప్లాంటేషన్ లో భాగంగా మామిడి, సపోట, కస్టర్డ్ ఆపిల్, కొబ్బరి, చింత వంటి పండ్ల రకాలు, వేప, బాదాం, కదంబ, డెలోనిక్స్, మహాగని వంటి అటవీ జాతులను అందిస్తున్నారు. ప్రతి గురువారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీన్ విశాఖ మిషన్ పై వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, విభాగాల అధికారులు, పరిశ్రమల ప్రతనిధులు, ఎన్జీవోలతో సమీక్షను నిర్వహించి ప్లాంటేషన్ తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించనున్నారు. ఈ మొక్కలు అనతి కాలంలో పెరిగి పెద్దవైతే కాలుష్య రహిత విశాఖను మనం చూడబోతున్నాం.





## ఆలయానికి విరాళం

నక్కపల్లి, మార్చి 1, ప్రభాతవార్త

నక్కపల్లి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి నక్కపల్లి కి చెందిన కోల్నాటి అప్పారావు 25 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఆలయ పెద్దలు ,విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ బాధ్యులు కొలనాటి ఆదినారాయణ, కొమ్మోజు వెంకట్రావు, శ్రీనివాస్, బోగిపాటి త్రిమూర్తులు, మొల్లేటి రాజు, సత్యనారాయణ, శివార్చన, పరచవేది నాగేశ్వరరావు లకు శనివారం అందజేశారు. ఆలయ అభివృద్ధికి ముందుకొచ్చిన అప్పారావు కుటుంబీకులను అభినందించారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు.!





నక్కపల్లి, మార్చి 1, ప్రభాతవార్త

నక్కపల్లి జూనియర్ కళాశాల, ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలో శనివారం నుంచి ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యా ర్థులు 8 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకోవ డంతో వారి హాల్ టికెట్లను పరిశీలించి లోపలకు అనుమతించారు. ప్రిన్సిపల్ శ్రీదేవి, సువర్ణల ఆధ్వ ర్యంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఎదు రుకాకుండా ఉండేటట్లు త్రాగునీటిని ఏర్పాటు చేయడమే కాకుండా మెడికల్ శిబిరాలు కూడా ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద సిఐ కె. కుమారస్వామి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆంజనేయ స్వామి ఆలయానికి విరాళం

నక్కపల్లి, మార్చి 1, ప్రభాతవార్త



నక్కపల్లి పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి పట్టణానికి చెందిన కొల్నాటి అప్పారావు రూ.25 వేలు విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ ప్రాంగణంలో గ్రామ పెద్దలు వీసం రామకృష్ణ, కోసూరి శ్రీనివాస రావు, మేడేటి శంకర్, కక్కిరాల సురేష్, శ్రీపాద ప్రణవ రామ్, నవర నూకరాజు శర్మలకు కుటుంబ సభ్యులు సమక్షంలో అందజేశారు. ఆలయ అభివృద్ధికి సహకరించినందుకు అప్పారావును అభినందించారు.

## నానాజీని పరామర్శించిన వైకాపా నాయకులు



నక్కపల్లి, మార్చి 1, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు చేతికి గాయమైన బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోలినాటి నానాజీని రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ నాయకులు వీసం రామకృష్ణ శనివారం పరామ ర్శించారు. త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. ఆయనతోపాటు పరామర్శించిన వారిలో బిజెపి మండల శాఖ మాజీ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, ఆంజనే యస్వామి ఆలయ కమిటీ బాధ్యులు శ్రీపాద ప్రణవ్, పలువురు గ్రామ పెద్దలు ఉన్నారు.

## కళ్యాణ మండపానికి సహకరించండి.. గ్రామస్తులు వినతి

నక్కపల్లి, మార్చి 1, ప్రభాతవార్త



నక్కపల్లి పట్టణంలో ఉన్న సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపం అభివృద్ధికి సహకరించాలని నక్కపల్లి కి చెందిన గ్రామ పెద్దలు వీసం రామకృష్ణ నాయకత్వంలో పాయకరావుపేట మండలం కేశవరం వద్ద ఉన్న దక్కన్ కెమికల్స్ అధిపతులు రాజు, సూర్యనారాయణ రాజు లను శనివారం కలసి విజ్ఞాపన అందజేశారు కళ్యాణ మండపానికి సంబంధించిన నిధులు సిఎస్ఆర్ ద్వారా ఏర్పాటుచేసి అభివృద్ధికి సహకరిస్తారని కోరారు ఆయనతో పాటు కలసిన వారిలో గ్రామాలకు చెందిన పెద్దలు కోసూరి శ్రీనివాసరావు మేడేటి శంకర్ నరేష్ నవర నూకరాజు శర్మ కక్కిరాల సురేష్ శ్రీపాద ప్రణవ్, పరమేష్ తదితరులు ఉన్నారు.

## నాయి బ్రాహ్మణుల అభివృద్ధి బడ్జెట్ కేటాయింపుపై హర్షం



గొలుగొండ మార్చ్ 1, ప్రభాతవార్త

వార్షిక బడ్జెట్లో నాయి బ్రాహ్మణ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిం చడంపై నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం బడ్జెట్ సమావేశంలో న్యాయ బ్రాహ్మణుల అభివృద్ధికి బడ్జెట్ కేటాయింపు ఆయన మాట్లాడారు. గతంలో ఉన్న ఆదరణ పథకానికి పునర్ ప్రారంభిస్తూ 1000 కోట్లు, అదేవిధంగా గతంలో నాయి బ్రాహ్మణ సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్ 150 యూనిట్లు ఉండగా ప్రస్తుతం దాన్ని 200 యూనిట్లు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం ఆశించదగిన విషయం అన్నారు. నాయి బ్రాహ్మణుల సెలూన్ షాపు లకు ఉచిత విద్యుత్ పథకానికి 450 కోట్లు బడ్జెట్లో కేటాయింపు జరిగిందన్నారు. నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రు డుకు రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రమాదవశాస్తు మేడ పైనుండి పడి యువకుడు మృతి

గొలుగొండ, మార్చి 1, ప్రభాతవార్త



మండలంలో సిహెచ్ నాగ పురం గ్రామానికి చెందిన మరిసా కృష్ణ(30) ప్రమాదవశాస్తు తన ఇంటి మేడ పై నుండి కిందపడి ఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు కృష్ణా దేవి పేట ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు. శుక్రవారం రాత్రి భోజనం చేసి మేడపై నిద్రించేందుకు వెళ్లారని, రాత్రి సమయంలో పాస్ పోసేందుకు లేచి కాలుజారి ఇంటి ముందు ఉన్న సిసి రోడ్ పై పడిపోయారని అన్నారు. ఈ సంఘటనలో వ్యక్తి కృష్ణ తలకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందారని తెలిపారు. పంచనామా చేసి కృష్ణ మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించమన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు...



ఎలమంచిలి, మార్చి1, ప్రభాతవార్త

పట్టణములోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కొక్కిరాపల్లి గురుకుల పాఠశాల లో ఇంటర్మీడియట్ పరీక్షలు శనివారం ప్రారం భమయ్యాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద కొక్కిరాపల్లి గురుకుల పాఠశాల వద్ద ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించి పరీక్షా కేంద్రాల్లోకి పంపిస్తున్నారు. పరీక్షా కేంద్రాలు ముఖద్వారం దగ్గర పట్టణ, రూరల్ పోలీసులు విద్యార్థు ను విధిగా తనిఖీ చేసి లోపలికి అనుమతి ఇస్తున్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొదటి సంవత్సరం పరీక్షలకు 477 మంది విద్యార్థులకు గాను 465 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు.

## మహిళా దినోత్సవంలో కిషోర్ బాలికల సైకిల్ ర్యాలీ

గొలుగొండ మార్చ్ 1, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిషోర్ బాలి కలతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. గొలు గొండ శాఖ ఆధ్వర్యంలో జోగంపేట హైస్కూల్ లో చదువుతున్న కిషోర్ బాలికలకు అవగాహన కల్పించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి ఒకటి నుంచి 8వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సిడిపిఓ శ్రీ గౌరీ తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మహిళా దినోత్సవం ప్రాముఖ్యతను తెలిపే విధంగా విద్యార్థులతో పలు అంశాలపై వివరించారు. బాలి కలు ఎదిగే వయసులో ఇతర వ్యక్తులు పట్ల ఎలా ప్రవర్తించాలి వారి ప్రవర్తనను ఎలా ఎదుర్కోవాలో తెలిపారు. సైకిల్ పై ర్యాలీ నిర్వహిస్తూ పలు నినాదాలు చేశారు. సిడిపిఓ శ్రీ గౌరీ, ప్రధాన ఉపాధ్యా యులు సరోజినీ, సూపర్వైజర్లు సత్య శ్రీ, సత్యవతి, హైస్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రగడను పరామర్శించిన టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు...



ఎలమంచిలి, మార్చి 1, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు శనివారం అచ్యుతాపురంలోని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజవర్గం ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావును ఆయన నివాసంలో పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సాయి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కొలుకులూరు విజయబాబు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కసిరెడ్డి ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు రాజు, ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు, రెడ్డి నగేష్ పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ దినోత్సవ స్ఫూర్తిని విద్యార్థులు కొనసాగించాలి..

ఎలమంచిలి, మార్చి 1, ప్రభాతవార్త



సరైన ఆర్థిక సహాయం, మౌలిక సదుపాయాలు లేని కాలంలోనే సర్ సివి రామన్ పట్టుదలతో సైన్స్ పరిశోధనలు చేయడంతో పాటు భారతదేశా నికి ముఖ్యంగా ఆసియా ఖండానికే ఫిజిక్స్లో నోబుల్ బహుమతి సంపాదించడం గొప్ప విషయ మని విద్యార్థులు సర్ సివి రామన్ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.చంద్రశేఖర్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ఫిజిక్స్ విభాగం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఫిజిక్స్ విభాగం అధ్యాపకులు కె.వెంకన్న ఆధ్వర్యం లో విద్యార్థులకు వర్కింగ్ మోడల్, ఎలక్యూషన్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, చార్ట్ డిస్ప్లే, క్విజ్ అనే అంశాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు ప్రథమ బహుమతిగా 2000 ద్వితీయ బహుమతిగా 1000 తృతీయ బహుమతిగా 500 రూపాయల నగదు బహుమతులతో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## లైన్- ఇనస్పెక్టర్ మాణిక్యాలరావుకు జాతీయ ప్రతిభా అవార్డు



మాకవరపాలెం మార్చి 1 ప్రభాతవార్త

మాకవరపాలెం విద్యుత్ సబ్- స్టేషన్ పరిధి లోని లైన్-ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహి స్తున్న మాణిక్యా లరావుకు జాతీయ లైన్-మేన్ దినోత్సవ సందర్భంగా ఉత్తమ ప్రతిభ అవార్డు వరించింది. ఈ మేరకు స్థానిక సబ్ స్టేషన్ ఇంజనీరింగ్ అధికారి బాలకృష్ణ అవార్డు విషయాలు తెలియజేస్తూ ఏపీ ఈపీడీసీ ఎల్ విద్యుత్ శాఖ ఉద్యోగిగా పనిచేస్తున్న లైన్- ఇనస్పెక్టర్ మాణిక్యాలరావుకు జాతీయ ప్రతిభా అవార్డుకు ఎంపికైనట్లు ఇంజనీర్ తెలిపారు. మార్చి 4వ తేదీన దేశ రాజధాని ఢిల్లీలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ అవార్డును బొంతు మాణిక్యాలరావు అందుకోనున్నట్లు తెలిపారు. ప్రతిభ అవార్డును కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ చేతుల మీదుగా అందు కోవడం జరుగుతుందని బాలకృష్ణ తెలియజేశారు. మాకవరపాలెం సబ్ స్టేషన్ ఢిల్లీస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన మాణిక్యాలరావుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మాకవరపాలెం సబ్ స్టేషన్ పరిధిలోని లైన్,- ఇనస్పెక్టర్గా బొంతు మాణిక్యాలరావు అందిస్తున్న సేవలకు ప్రజలలో మంచి గుర్తింపు సంపాదించారు. మాకవరపాలెం సబ్ స్టేషన్ పరిధిలోని ఉద్యోగులను కలుపుకొని పనిచేయడంలో తోటి ఉద్యోగులతో పాటు విద్యుత్ వినియోగదాలలో మంచి పేరు సంపాదించుకున్న మాణిక్యాలరావు జాతీయ స్థాయి ప్రతిభ అవార్డు వరించడం పట్ల పలువురు హర్షం వ్యక్తపరుస్తున్నారు. లైన్ ఇన్స్పెక్టర్ మాణిక్యరావు ఏపీ ఈపీడీసీఎల్ జాతీయ లైన్మెన్ దినోత్సవం 2025 సంవత్సరానికి గాను జాతీయ ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకోవడం తమకు ఎంతో గర్వంగా ఉందని, సబ్ స్టేషన్ ఇంజనీర్ బాలకృష్ణ, సిబ్బంది ఆనందం వ్యక్తపరుస్తూ, మాణిక్యాలరావుకు అభినందన తెలియజేస్తున్నారు.

## వైకాపా రాజయ్యపేట గ్రామ శాఖ అధ్యక్షుడిగా మాధవ

నక్కపల్లి, మార్చి 1, ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేట గ్రామ వైకాపా అధ్యక్షుడిగా అర్జిల్ల మాధవలను గ్రామ పార్టీ నాయ కత్వం ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. జడ్పిటిసి సభ్యు రాలు గోసల కాసులమ్మ, పార్టీ నాయకులు ఎర్రిపల్లి నగేష్లతోపాటు గ్రామ పార్టీ నాయకుల నాయ కత్వంలో జరిగిన ఈ ఎన్నికల్లో ఎంపికైన మాధవను మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి అభినందించారు. పార్టీ కోసం పని చేయాలని సూచించారు అభినందించిన వారిలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, పిక్కి తాతీలు, పైడితల్లి,మైలపల్లి బాబ్జి, దుంపల కాశి ఉన్నారు.

## మై హోమ్ సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..



ఎలమంచిలి, మార్చి 1, ప్రభాతవార్త

మండలంలోని ములకలాపల్లి గ్రామంలో గల మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్ ఫ్యాక్టరీ) సి.ఎస్.ఆర్.లో భాగంగా శనివారం కొత్తలి ఎంపియుపి స్కూల్, పురుషోత్తపురం గ్రామంలో గల ఎంపియుపి స్కూల్, జడ్పీ హైస్కూల్ నందు విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. మధ్యాహ్నం పేట బయ్యవరం గ్రామంలో గల ఎన్పి యుపి స్కూల్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక వైద్య బృందంచే వైద్య పరీక్షలు చేసి, అవసరమైన విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితముగా మందులు పంపిణీ చేశారు. ఫ్యాక్టరీ సీనియర్ జిఎం ఆపరేషన్ బి రామస్వామి మాట్లాడుతూ సుమారు 245 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత మందులు పంపిణీ చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ సీనియర్ డీజీఎం(పి అండ్ ఏ) ఎల్ శ్రీనివాసరావు, ఓహెచ్సి ఇంచార్జ్ బి రాజు, డాక్టర్ సాంబమూర్తి (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ మేఘన (గైనకాలజిస్ట్), డాక్టర్ భాను తేజ (డెంటల్), ధనుంజయ్ (కన్సల్టెంట్ ఆప్త మెట్రిషియన్) పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎవరెక్స్ డ్రగ్స్ పరిశ్రమ ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలి.. సిఐటియు

ఎలమంచిలి, మార్చి 1, ప్రభాతవార్త



నియోజవర్గంలోని అచ్చుతాపురం ఎస్ఈజెడ్ ఎవరెక్స్ డ్రగ్స్ ఫార్మా పరిశ్రమలో రసాయనాలు పడి తీవ్ర గాయాలకు గురై అచ్చుతాపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సివ్వం రాజేశ్వరరావు, పల్నాటి. పెంటయ్య నాయుడు కార్మి కులకు మెరుగైన వైద్య సేవలు అందించి, నష్టపరిహారం ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా నివారించవలసిన అధికారులు ప్రమాదాలు జరిగినప్పుడు హడావుడి తప్ప ప్రమాదాలు జరగకుండా భద్రత ప్రమాణాలు పాటించడంలో తీవ్రంగా విఫలం చెందుతున్నారు. భద్రత ఆడిట్లు సక్రమంగా జరగడం లేదు అందువల్ల ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



## ఉచిత వైద్య శిబిరానికి స్పందన!

నక్కపల్లి, మార్చి 1, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు ఎన్నడు చూడని విధంగా వారోత్సవాలు నిర్వహించడం అది కూడా పోలీస్ శాఖ నిర్వహించడం మహిళల్లో ప్రతి ఎత్తున ఆనందం వ్యక్తం అవుతుంది. ఈ మేరకు ఎస్పీ ఆధ్వ ర్యంలో ఆయా సర్కిల్ పరిధిలో మహిళలకు సంబం ధించిన పలు కార్యక్రమాలను పోలీసు సిబ్బంది పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. శనివారం నక్కపల్లి సర్కిల్ కార్యాలయం వద్ద మండల పనిచేస్తున్న మహిళా పోలీసులు స్టేషన్లో పనిచేస్తున్న మహిళా పోలీసులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సీఐ కె.కుమారస్వామి పర్యవేక్షణలో మహిళలకు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులకు సిఐ అభినందనలు తెలిపారు. ఆయనతోపాటు ఎస్.రాయవరం లద్దు రామకృష్ణ, ఎస్ఐ సన్నీబాబు, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రావు, బంగారి, కిషోర్లతోపాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## నక్కపల్లిలో మెగా క్రికెట్ టోర్నమెంట్

నక్కపల్లి, మార్చి 1, ప్రభాతవార్త



రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత జన్మదినో త్సవ సందర్భంగా నక్కపల్లి కేంద్రంగా మెగా క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించేందుకు టిడిపి నియోజకవర్గ నాయకులు నిర్ణయించారు. మార్చి 24వ తేదీన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ జన్మదినోత్స వం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇప్పటినుంచి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు జానకి శ్రీను, పెద్దిరెడ్డి చిట్టిబాబు, అమలకంటి అబద్ధంల సమక్షంలో చర్చించారు. ఘనంగా మెగా టోర్నమెంట్ నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.టిడిపి నాయకులు సర్పంచ్ రెడ్డి వరహాలు, అయినంపూడి అప్పలరాజు, దార్ల కృష్ణ, పిక్కి గంగరాజు, సత్తయ్య, కాళ్ళ శ్రీను, సూరకాసుల పెద్ద గోవిందు, మడత రాంబాబు, పెదకాపు, పూజారి, కొప్పిశెట్టి వీరబాబు, అల్లాడ సన్యాసిరావు తదితరులు ఉన్నారు.




## నక్కపల్లి పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్.!





నక్కపల్లి, మార్చి 1, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు విద్యార్థినిలకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థి నిలను నక్కపల్లి పోలీస్ స్టేషన్కు ఆహ్వానించారు. ఈ మేరకు సీఐ కే.కుమార్ స్వామి విద్యార్థినిలకు పోలీసులకు సంబంధించిన విధులు రికార్డులు నిర్వహణ స్టేషన్లో ఏఏ విభాగాలు ఉంటాయి ఆ విభాగాల్లో ఏ విధంగా సిబ్బంది వ్యవహరిస్తారు. అనేది పూర్తిస్థాయిలో వివరించారు. ఇది ఒక భాగం అయితే ఫిర్యాదు వచ్చిన వెంటనే ఆ ఫిర్యాదు ను ఏ విధంగా ఆన్లైన్ చేస్తారు, ఆన్లైన్ చేసిన విధానం ఇదే కాకుండా వేగవంతంగా కేసును చేదించవచ్చు అనేది మహిళా కానిస్టేబుల్ కవిత కంప్యూటర్ విభాగానికి సంబంధించి వివరించారు. స్టేషన్లో నిందితులనుంచే గది వెపన్స్ భద్రపరిచే గదితో పాటు అన్ని విభాగాలను చూపించి వారికి తెలియజేశారు. సమాజంలో ఉన్న ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్సై సన్నీ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులతో పాటు ఏఎస్ఐ సత్య నారాయణ, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రావు, బంగారి, కిషోర్ తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం



కసింకోట, మార్చి 1, ప్రభాతవార్త

పోలీస్ సూపరిండెంట్ శ్రీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా మహిళా సాధికారత వారోత్సవాలలో భాగంగా, శనివారం కసింకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బాలికలను ఆహ్వానించి ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కసింకోట సీఐ అల్లుస్వామి నాయుడు, ఎస్సైలు కే.లక్ష్మణరావు, మనోజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థిను లకు పోలీసు వ్యవస్థ, చట్టాలు, బాలికల, మహిళల భద్రతకు సంబంధించిన అంశాలు వివరించడమే కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే సహాయ హెల్ప్లైన్ నంబర్లు (100, 112, 181, 1098) గురించి తెలియజేశారు. అదనంగా, మహిళా పోలీస్ సిబ్బందికి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంకాలజిస్టులు (క్యాన్సర్ నిపుణులు), గైనకాలజిస్టులు (స్త్రీ రోగ నిపుణులు) వంటి వైద్యులు పాల్గొని, మహిళా సిబ్బందికి అవసరమైన వైద్య సహాయాన్ని అందించారు. పోలీసుల విధులు, మహిళా భద్రత, చట్టాలు, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన పెంచడమే లక్ష్యం. భవిష్యత్తు లో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామని పోలీస్ అధికారులు తెలిపారు. సీఐ అల్లు స్వామి నాయుడు, ఎస్ఐ లు కె లక్ష్మణ రావు, మనోజ్ కుమార్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెల్లవార లేదు.. గ్రామాల్లోకి అధికారులు..!

నక్కపల్లి, మార్చి 1, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా మొదటి తారీఖునే పంపిణీ చేసే పింఛన్ల కార్యక్రమం ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు ఎదురుకా కుండా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెల్లవా రకముందే ఆయా గ్రామాలకు ఎండిఓ దెందు కూరు సీతారామరాజు తోపాటు పంచాయతీ కార్యదర్శులు పింఛన్ బాధ్యులు చేరుకొని పంపిణీ చేసే కార్యక్రమంలో నిమగ్నమయ్యా రు. సీతారామరాజు నక్కపల్లి తో పాటు పలు గ్రామాల్లో పింఛన్ కార్యక్రమాన్ని నేరుగా పరిశీలించారు. నూటికి నూరుశాతం పింఛన్లు అందేటట్లు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఆ మేరకే కార్యదర్శులు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా పంపిణీలో నిమగ్నం అయ్యారు. ఇదే కాకుండా మండల స్థాయి అధికారులతో పింఛన్లు పంపిణీపై మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకమైన సెల్ ఏర్పాటు చేసి ఎండిఓ సీతారామరాజు ఎప్పటికప్పుడు గ్రామాల వారిగా వివరాలు సేకరించారు. ఏపీఎం శ్రీనివాసరావుతో పాటు ఇన్చార్జి ఈవో పిఆర్డి మజ్జి శ్రీనివాస రావు, కార్యదర్శులు మూర్తి, పివిపి రాజశేఖర్, నర్సింగరావు, జూనియర్ అసిస్టెంట్ మూర్తి ఉన్నారు.

## నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా నాటు సారాపై అవగాహన సదస్సు..



ఎలమంచిలి, మార్చి1, ప్రభాతవార్త

ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో మున్సి పాలిటీ పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో నవోద యం 2.0 కార్యక్రమాన్ని గ్రామస్తులు కలిసి నాటు సారాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తేజ వెంకట కుమార్ మాట్లా డుతూ నాటుసారా తయారుచేసిన, అమ్మిన కేసులు నమోదు చేస్తామని అన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం తమకు సహకరించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సోమయ్య, కే శ్రావణి, పోలీస్ సిబ్బంది, వీఆర్వోలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సుంకరమెట్టు ఆలయం హుండీ లెక్కింపు


అనకాపల్లి, మార్చి 1, ప్రభాతవార్త



సుంకర మెట్టు శ్రీ సత్యనారాయణ స్వామి, శ్రీ సూర్యనారాయణ స్వామి వార్ల దేవస్థానం వైకుంఠ ఏకాదశి, మాఘమాసం రథసప్తమి సందర్భంగా భక్తులు దర్శనంకు వచ్చి హుండీలో కానుకలు ద్వారా వచ్చిన రాబడి లెక్కింపు కార్యక్రమం శని వారం జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాలతో చైర్మన్ బొడ్డేడ మురళి, ధర్మకర్తలు భక్తులు సమక్షంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి మురళి పర్యవేక్షణలో భక్తులు హుండీలో వేసిన కానుకలు లెక్కింపు జరగగా 2,35,663 రూపాయలు రావడం జరిగిందని చైర్మన్ మురళీ తెలిపారు. గత సంవత్సరం కార్తీకమాసంలో 1,50,202 రూపాయలు హుండీ ఆదాయం రావడం జరిగిందని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 85,461 రూపాయలు ఎక్కువగా దేవస్థానానికి ఆదాయం వచ్చిందని తెలిపారు. స్వామివారి దర్శనం టికెట్ల ద్వారా 1,30,970 రూపాయలు, స్వామివారి ప్రసాదం ద్వారా 43,785, స్వామివారి వ్రతాల ద్వారా 54,800 పై అన్నిటి ద్వారా వచ్చింది 4,65,218 రూపాయలు వచ్చిందని చైర్మన్ మురళి తెలిపారు.ఈ మాఘమాసం రథసప్తమి వేడుకల మహోత్సవం సందర్భంగా భక్తులకు సౌకర్యాలు కల్పించి గతంలో కంటే స్వామివారి వ్రతాలకు దర్శనమునకు గ్రామీణ ప్రాంతాల నుండి విశేషంగా భక్తులు తరలి రావడం జరిగిందని,దేవాలయంలో ఉన్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తున్నామని మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పెంటకోట చంద్రరావు, సూరిశెట్టి బల్లమ్మ, శ్రీకాకుళం గణపతి మారిశెట్టి భాస్కరరావు తురకలపూడి హేమఈశ్వర్ దొడ్డి భరత్ దేవాలయ ఇన్స్పెక్టర్ మురళి సిబ్బంది ప్రధాన అర్చకులు విద్యాసాగర్, అటెండర్ అనపర్తి శంకర్రావు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా గుడివాడ పాఠశాల వార్షికోత్సవం

నక్కపల్లి, మార్చి 1, ప్రభాతవార్త



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడివాడ నందు శనివారం విద్యార్థుల కేరింతల నడుమ పాఠశాల వార్షికోత్సవాన్ని హెచ్.ఎం.నాగన్నదొర అధ్యక్షతన ఘనంగా నిర్వహిం చారు. మొదటగా ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యా ర్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పదవ తరగతి విద్యా ర్థుల పరీక్షలకు సంబంధించి అన్ని విషయాలు వివరిం చారు. ఏకాగ్రతతో చదివితే పరీక్షలు సునాయాసంగా రాసి, మంచి ఉత్తీర్ణత సాధించవచ్చని, తద్వారా భవిష్యత్కు పునాదులు వేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు, కుందూరు రాజు, మహేశ్వరీ, శ్రీదేవి, భవాని, భాస్కర్రావు, కుమారి, పద్మావతి, గ్రామస్థులు, పూర్వవిద్యార్థులు, పాల్గొన్నారు.

## 2న నిర్వహించే శ్రీ అష్టలక్ష్మి యాగం భూమి పూజకి సర్వం సిద్ధం..



ఎటపాక, మార్చి 1, ప్రభాతవార్త

శ్రీ సీతారాముల వారు నడయాడిన ఉష్ణ గుండాల సమీపంలో మార్చి 12 నుంచి 23 వరకు నిర్వహించే ఆశ్రమ స్థలంలో మార్చి 2 ఆదివారం ఉదయం 9:15 నిమిషాలకు శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపక ఆచార్యులు, శ్రీ పీతాంబరం రఘునాథ చార్యులు స్వామీజీ వారి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడుతుంది. శ్రీ అష్టలక్ష్మి యాగం నిర్వహించే ఆశ్రమ స్థలంలో 108 మంది జంటలతో నాగలితో దుక్కిని కదిలించి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల లోని భక్తులందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపకాచార్యులు, శ్రీ పీతాంబరం రఘునాథచార్యులు స్వామీజీ, నక్కా భాస్కరరావు, (రిటైర్డ్ డిఈ పంచాయతీరాజ్) గాదె మాధవరెడ్డి (పట్టణ సంఘ సేవకులు) గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి పుట్టి రమేష్ (తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు) ఎడ్ల లక్ష్మణరావు ఎడ్ల బాలాజీ ప్రతాప్ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళలు సైకిల్ ర్యాలీ

డుంబ్రిగుడ రూరల్, మార్చి 1, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శనివారం డుంరిగూడ మండల కేంద్రంలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థులతో ఐసిడిఎస్ సిడిపిఓ నీలిమ ఆధ్వర్యంలో భారీగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సంస్కృతి, థింసా కార్యక్రమంలో నిర్వహించారు. ప్రతి విద్యార్థి సంస్కృతి కార్యక్రమాలతో పాటు విద్యాపై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. అధికారి సుందర్‌రావు, కేజీబీవీ ఉపాధ్యాయురాలు కృష్ణ కుమారి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అడపవలస పాఠశాలలో సందర్శించిన ఎటిడబ్ల్యుఓ



డుంబ్రిగుడ రూరల్, మార్చి 1, ప్రభాతవార్త

మండలంలోని సాగర పంచాయతీ అడపవలస జిపిఎస్‌టి డబ్ల్యూ పాఠశాలను ఏటీడబ్ల్యూఓ అధికారి మల్లికార్జున రావు ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఉపాధ్యాయుల విద్య బోధనను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న విద్యపై ఆరా తీశారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు పాల్గొన్నారు.

## పింఛన్లు సద్వినియోగం చేసుకోండి: జేసి డా.అభిషేక్ గౌడ

పాడేరు, మార్చి1, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పించను పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ డా.ఎంజె అభిషేక్ గౌడ సూచించారు. శనివారం పాడేరు మండలం గుత్తులపుట్టులో ఫించన్ల పంపిణీని ప్రారంభించిన జేసి మాట్లాడుతూ వివిధ కేటగిరీల కింద లబ్ధిదారులకు పింఛన్లు ప్రతి నేలా ఒకటవ తేదీన అందజేయటానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని దానిని అమలు చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోందని జేసి తెలిపారు. మొదటి రోజైన శనివారం సాయంత్రం 5గంటల సమయానికి సుమారు 93 శాతం మందికి ఫించన్లు పంపిణీ చేయడం జరిగింది. జిల్లాలో మొత్తం 1,22,907 మందికి రూ.51,65,57,500లు పించన్లు మంజూరు కాగా సాయంత్రం 5గంటల సమయానికి 1,14,219 (సుమారు 93%) మందికి రూ. 47,79,26,000లు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఎ పిడి వి. మురళి, గిరిజన సంక్షేమ శాఖ డిడి ఎల్.రజని, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత దిశగా అడుగులు : జేసి డా.అభిషేక్ గౌడ




పాడేరు, మార్చి1, ప్రభాతవార్త

మహిళా సాధికారిత దిశగా ప్రతి మహిళా అడుగులు వేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ డా.ఎం.జె అభిషేక్ గౌడ సూచించారు. ఈ నెల ఎనిమిదవ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా శనివారం బేటీ బచావో, బేటీ పడావో పేరుతో స్థానిక అంబేద్కర్ కూడలి నుండి ఐటిడిఎ వరకు నిర్వహించిన ర్యాలీని జేసి జండా ఊపి ప్రారంభించారు. జేసి అభిషేక్ గౌడ మాట్లాడుతూ మహిళలందరూ సాధికారత దిశగా అడుగులు వేయాలని ప్రతి మహిళా తన స్వంత కాళ్ళపై నిలబడేందుకు కృషి చేయాలని సూచించారు. బాలికల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి గల హక్కులు, రక్షణ చట్టాల గూర్చి అవగాహన కల్పించాలని ఆదేశించారు. మహిళా సాధికారత తోనే ఆర్థిక వ్యవస్థ మేరుగుపడుతుందన్నారు. మహిళలు గత 10, 15 ఏళ్ళతో పోలిస్తే మహిళలు అన్ని రంగాలాలో ఉన్నప్పటికీ మరింత సాధికారత సాధించే దిశగా ఎదగాలని అభిప్రాయపడ్డారు. ఐసిడిఎస్ సిడిపిఓ పి. ఝాన్సి రాణి, గిరిజన సంక్షేమ శాఖ డిడి ఎల్.రజని, డిఎంహెచ్ఓ డా.జమాల్ బాషా, డిఇఓ పి. బ్రహ్మాజీ రావు, డిఆర్ డిఎ పిడి వి.మురళి, ఎంఇఓ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు నిబంధనలు పాటించకపోతే జరిమానా తప్పదు : జీకేవీధి సీఐ వరప్రసాద్

గూడెంకొత్తవీధి, మార్చి 1, ప్రభాతవార్త



వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోతే జరిమానా తప్పక చెల్లించాల్సి ఉంటుందని జీకేవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ అన్నారు. శనివారం జీకేవీధి మండల కేంద్రంలో వాహన చోదకులతో సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్క వాహనదారుడు ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన ట్రాఫిక్ విధానాలకు తప్పక అనుసరించాలని సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని ద్విచక్ర వాహనాలలో ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రతి ఒక్క వాహనదారుడు లైసెన్స్ వాహనాలకు బీమా కలిగి ఉండాలన్నారు. ప్రమాదాల నివారణ లక్ష్యంగా భద్రత ప్రమాణాల దృశ్య ప్రభుత్వం ట్రాఫిక్ విధానాలపై జరిమాన మార్పులను గమనించాలన్నారు. అతివేగం మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే దుష్పరిణా మాలపై అవగాహన కల్పించారు. బాధ్యతగా వాహనాలు నడుపుతూ కుటుంబ సంరక్షణ దిశగా ఆలో చన చేయాలని మైనర్ యువకులు వాహనాలు నడిపినచో తల్లితండ్రులపై కేసులు నమోదు చేసి జరిమానా విధించబడునని దిశనిర్దేశం చేశారు. వాహన చోదకులు యూనియన్ నాయకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం : సంయుక్త కలెక్టర్ డా.అభిషేక్ గౌడ



పాడేరు, మార్చి1, ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలో ప్రారంభమైన ఇంటర్మీడియ ట్, ఒకేషనల్ మొదటి సంవత్సరం పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయని సం యుక్త కలెక్టర్ డా.ఎం.జే అభిషేక్ గౌడ తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు 26 కేంద్రాలు, ఒకేషనల్ పరీక్షలకు 08 కేంద్రాలు కేటాయించిన విషయం విదితమే. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షకు 6,350 మంది హాజరు కావలసి ఉండగా 5,892 మంది (92.79%) హాజరయ్యారు. మిగిలిన 458 మంది పరీక్షకు గైరు హాజరయ్యారు. అదేవిధంగా ఒకేషనల్ మొదటి సంవత్సరం పరీక్షకు 1,301 మంది అభ్యర్థులకు గాను 1,093 (84%) మంది హాజరు కాగా మిగిలిన 208 మంది గైరు హాజరయ్యారు. మొదటి రోజు పరీక్ష నిర్వహణను సంయుక్త కలెక్టర్ డా.ఏం.జే అభిషేక్ గౌడ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కడ ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, చూసి వ్రాతలకు అవకాశం కల్పించవద్దని హెచ్చరించారు.



## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పాడేరు,మార్చి1,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు డివిజన్ కేంద్రంలో శ్రీ మోద ఉమా నీలకంఠేశ్వర ఎలక్ట్రీషన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ నెలవారి సమావేశం స్థానిక శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి దేవాలయం వద్ద శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా భవన నిర్మాణ కార్మిక సంఘాలైనటువంటి తాపీ మేస్త్రిలు, ఎలక్ట్రీషన్స్, కార్పెంటర్, పెయింటర్స్ ముఖ్య అసోసియేషన్‌లతో కార్మికుల సమస్యలను గురించి చర్చించారు. అలాగే కార్మికుల సమస్య లు పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. నూతనంగా అసోసియేషన్‌లో చేరే సభ్యులకు ఐడెంటి కార్డులను అసోసియేషన్ సభ్యులచే అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, శ్రీ మోదమాంబ తాపీ మేస్త్రీ సంఘం అధ్యక్షులు రాంబాబు, శ్రీమోధ మాంబ పెయింటర్స్ అధ్యక్షులు బొంజు బాబు, పెయింటర్ సంఘం అధ్యక్షులు శ్రీశైలం నానాజీ, సందడి దామోదర్, పొట్నూరు బబ్లు, మఠం స్వామి నాయుడు, పట్నాయక్ శేఖర్, బంగరు ప్రకాష్ రావు, లక్కీ గిరి పాత్రుడు, పాంగి వెంకటరమణమూర్తి, సంతోష్ కుమార్ పాంగి ఈశ్వరరావు జి.యశోద బి.కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోవాలి : జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్



పాడేరు, మార్చి1, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ గుత్తులపుట్టు గిరిజన సంక్షేమ బాలిక ఆశ్రమ పాఠశాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థినులతో ఎస్పీ మాట్లాడారు. అలాగే పరీక్షల్లో పాటించవలసిన జాగ్రత్తలను పరీక్ష రాసే విధానంపై విద్యార్థినుల్లో అవగాహన కల్పించారు. ఉన్నతమైన లక్ష్యాలను వారి వారి అభిరుచులను బట్టి ఎంచుకోవాలని విద్యార్దులు వారి వారి లక్ష్యాలను చేరుకోవటానికి కష్టపడి చదువుకోవాలనీ ఎస్పీ సూచించారు. చెడు అలవాట్లు వైపు వెళ్ళకూడదని, కష్టపడి చదువుకుని వారు చదివిన పాఠశాలకు, కన్న తల్లిదండ్రులుకు, ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలనీ ఎస్పీ అమిత్ బర్దర్ కోరారు. పరీక్షలను విద్యార్థినులు ధైర్యంగా ఎదుర్కొని మంచి ఫలితాలు సాధించాలని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.ధీరజ్, పాడేరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి.దీనబంధు, స్కూల్ బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి :సిడిపిఓ లక్ష్మీదేవి

గూడెంకొత్తవీధి, మార్చి 1, ప్రభాతవార్త



మహిళల హక్కుల పరిరక్షణకు సభ్య సమాజం కృషి చేయాలని జీకేవీధి సిడిపిఓ లక్ష్మీదేవి అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని జీకేవీధి మండల పరిధిలోగల 203 అంగన్వాడి కేంద్రాల ఆవరణలలో పిల్లల తల్లులచే మొక్కలు నాటించే కార్యక్రమం చేపట్టారు. సమాజంలో మహిళలకు సముచిత స్థానం కల్పించి వారి హక్కులకు భంగం కలగకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని ఆమె అన్నారు.ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న అరాచకాలపై స్పందించి బాధ్యతాయుతంగా ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకునేలా ప్రభుత్వాలు నిబంధనలు విధించాలని కోరారు. మహిళా మాతృమూర్తుల హక్కులు సమానత్వం సాధికారత గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ర్యాలీ నిర్వహించారు.సూపర్వైజర్లు వలసమ్మ, రామలక్ష్మి, కృష్ణకుమారి, మహిళా సంరక్షణ కార్యదర్శి అంగన్వాడి సిబ్బంది, కిశోర బాలికలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



పాడేరు,మార్చి1,ప్రభాతవార్త

జిల్లాలోని పశువుల రైతులు జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సిహెచ్ నరసిం హులు పిలుపు నిచ్చారు. శనివారం పాడేరు మండ లం, పాడేరు గ్రామ పంచాయతి, సుండ్రుపుట్టు గ్రామంలో జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం గోడపత్రికను సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. మార్చి ఒకటవ తేదీ నుండి మార్చి 30 వరకు జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా పశువులకు గాలికుంటు, వ్యాధి నిరోధక టీకాలు, బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలను ఉచితంగా వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. డా.రాజీవ్ కిషోర్ (వి.ఏ.యస్) వి.రమణ (ఎల్ఎస్ఎ), కృష్ణ (ఎల్ఎస్ఎ),పలాసి శ్రీను బాబు (అనిమల్ హస్బండ్రి అసిస్టెంట్) పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ అమరులకు ఘన నివాళులు

రాజవొమ్మంగి, మార్చి 1, ప్రభాతవార్త



ముప్పై సంవత్సరాల ఎమ్మార్పీఎస్ పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమర వీరులకు ఘన నివాళులను అర్పించారు. శనివారం మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రాజవొమ్మంగిలో స్థానిక ఎస్సి కాలనీలో ఉన్న కమ్యూనిటీ భవనం నందు ఎస్సి వర్గీకరణపై అసువులు బాసిన మాదిగ అమర వీరులకు అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు మోర్త బుజ్జిబాబు ఆధ్వర్యంలో వారు ఎస్సీ వర్గీకరణపై చేసిన సేవలను స్మరించుకుని వారికి నివాళులను అర్పించారు. జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పెద్దాడ నూకరాజు, ఎమ్మార్పీఎస్ పెద్దలు అయినవెల్లి అనిల్, కాపు దుర్గాప్రసాద్, మోర్త చిన్న ప్రశాంత్, మధు, ఎమ్మార్పీఎస్ యువత పాల్గొని జోహార్లు అర్పించారు.

## ఇంటర్ మీడియట్ పరీక్షలకు 18 మంది గైర్హాజరు

రాజవొమ్మంగి, మార్చి 1, ప్రభాతవార్త



శనివారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో జరిగిన ఇంటర్ మొదటి సంవత్సర తెలుగు పరీక్షలకు 333 మంది విద్యార్థులకు 315 మంది హాజరు కాగా, 18 గైర్హాజరు అయ్యారని చీఫ్ సూపరిండెంట్ సంతోషి కుమారి తెలిపారు. ఒకేషనల్ ఒక్కరు, జనరల్ 17 మంది పరీక్షలకు హాజరు కాలేదన్నారు. రాజవొమ్మంగి పి.హెచ్.సి ఇన్ ఛార్జ్ వైద్యాధికారిణి డా.యామిని ప్రియ పర్యవేక్షణలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు హెల్త్ అసిస్టెంట్స్ గఫూర్, అధికారి సత్యనారాయణ, కళాశాల ఏఎన్.ఎం.శ్యామలాదేవి వైద్య సేవలను అందించారు. రాజవొమ్మంగి ఎస్ఐ నరసింహామూర్తి పరీక్ష కేంద్రం వద్ద బందోబస్తు విధులను పరిశీలించారు. రాజవొమ్మంగి తహసీల్దారు ఏ. సత్యనారాయణ కూడా పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. వీఆర్వోలు సూర్యాకాంతం, భారతి పాల్గొన్నారు.

## నేడు ఏకలవ్య ప్రవేశ పరీక్షలు

రాజవొమ్మంగి, మార్చి 1, ప్రభాతవార్త

ఏకలవ్య ఆరోతరగతి ప్రవేశ పరీక్ష ఆదివారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉదయం 11.30ని. నుండి మధ్యాహ్నం 1.30ని వరకూ జరుగుతుందని ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం తెలిపారు. సకాలంలో పరీక్షకు హాజరు కావాలని అన్నారు.

## తెదేపా బలోపేతానికి కృషి చేయాలి..



గూడెంకొత్తవీధి, మార్చి 1 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు విస్తృతంగా కృషి చేయాలని ఆంధ్ర ప్రదేశ్ టూరిజం డైరెక్టర్ తెదేపా రాష్ట్ర కార్యదర్శి కిల్లు వెంకట రమేష్ నాయుడు అన్నారు.శనివారం దేవరపల్లి పంచాయితీ పరిధిలో మంగలపాలెం, కొట్నాపల్లి, రామగడ్డ గ్రామాలలో ఆయన పర్యటించారు.స్థానిక ముఖ్య నాయకులతో సమావేశమై పార్టీ బలోపేతానికి విస్తృతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాబోయే రోజుల్లో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయుటకు బడ్జెట్ కేటాయించడం హర్షణీయమన్నారు.సూపర్ సిక్స్ లో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన హామీల అంశంలో కట్టుబడి ఉన్నామని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేసి గాడిలో పెట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అహర్నిశలు శ్రమిస్తున్నారని మెల్లిమెల్లిగా సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టబోతున్నారని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్తపై ఉందన్నారు. అందరి సమన్వయంతో మరింత ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి సన్నద్ధం కావాలన్నారు. తెదేపా నాయకులు మొట్టడం రామకృష్ణ, దేవరపల్లి సర్పంచ్ బుజ్జిబాబు, మాజీ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బాబురావు, లకే రామారావు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.




## మహిళల హక్కులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



రాజవొమ్మంగి, మార్చి 1, ప్రభాతవార్త

మహిళలు బాలికల హక్కులపై విద్యార్థి దశ నుండే అవగాహనను కలిగి ఉండాలని రాజవొమ్మంగి సి.ఐ. సన్యాసినాయుడు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా రాజవొమ్మంగి ఎస్.ఐఈ. ఎల్.నరసింహామూర్తి ఆధ్వరంలో ర్యాలీ, మానవహారాన్ని నిర్వహించారు. సి.ఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ బాలికల సంరక్షణకు అనేక చట్టాలు, హక్కులు ఉన్నాయని అన్నారు. బాల్యవివాహాలు నేరమన్నారు. గుడ్.. టచ్, బాడ్ టచ్‌పై వివరించారు. పోలీసులు ప్రజల్లో ఒక భాగమని, నేరుగా వచ్చి ఎలా పిర్యాదు చేయవచ్చునో ఎస్.ఐ.నరసింహామూర్తి విద్యార్థులకు వివరించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో జరిమానాలు విధిస్తున్న వివరాలను ఎస్.ఐ వెల్లడించారు. హెల్మెట్, లైసెన్స్, షీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలను నడపడం కూడా నేరమని ప్రతీ దానికి జరిమానాలు వేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సి.ఐ సన్యాసినాయుడు, ఎస్.ఐ ఈ.ఎల్. నరసింహామూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దూసరపాము సచివాలయాన్ని తనిఖీలు

రాజవొమ్మంగి, మార్చి 1, ప్రభాతవార్త



దూసరపాము సచివాలయాన్ని శనివారం ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీలను నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాలు ప్రకారం సర్వేలను పూర్తి చేసి నివేదికను ఇవ్వాలన్నారు. హౌస్ హోల్డ్ సర్వే, ఆధార్ క్యాంప్‌లు, సీనియర్ సిటిజెన్ సర్వే, చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తేవాలన్నారు. మండలంలో 6,294 పింఛన్లు పంపిణీలో భాగంగా శనివారం 6,041 మందికి పింఛన్ల సొమ్ములను అందించి 95.98 శాతం నమోదు పూర్తి అయ్యిందన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అమల్లోకి వచ్చిన కొత్త వాహన చట్టం.. చింతపల్లి సీఐ ఎం.వినోద్ బాబు



చింతపల్లి, మార్చి 1, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మార్చి ఒకటి నుంచి కొత్త వాహన చట్టం అమల్లోకి వచ్చిందని దీనిని వాహనదారులందరూ తప్పక పాటించాలని చింతపల్లి సీఐ ఎం.వినోద్‌బాబు అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వాహన దారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. విధిగా శిరస్త్రానం, సీట్ బెల్ట్ ధరించాలన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, అలాగే వాహనాలకు భీమ సౌకర్యం ఉండాలన్నారు. ఇకపై హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే రూ 1000 జరిమానా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ 5000 జరిమానా, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపితే రూ 10000 జరిమానా, నెంబర్ ప్లేట్లు సరిగ్గా కనబడకుండా ఉంటే రూ.2 వేల జరిమానా విధించనున్నట్లు ఆయన తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై భారీగా జరిమానాలు విధించే అవకాశం ఉందన్నారు. చింతపల్లిలో వాహన దారులతో సమావేశం నిర్వహించి కొత్తగా వచ్చిన మోటార్ వెహికల్ చట్టంపై అవగాహన కల్పించారు. ప్రమాదాల ను నివారించే లక్ష్యంతో ప్రభుత్వం చేసిన మార్పులను గమనించాలన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని వాహనదారులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వరరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన మోటారు వాహన చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు

కొయ్యూరు, మార్చి 1, ప్రభాతవార్త



నూతన మోటారు వాహన చట్టం అమల్లోకి వచ్చిందని, ఈ చట్టం నియమ నిబంధనలు అతిక్రమించిన వాహన చోదకులపై ఫైన్ కొరడా ఝులిపించక తప్పదని కొయ్యూరు సీఐ పి.వెంకటరమణ, ఎస్సై కిషోర్ వర్మ హెచ్చరించారు. శనివారం సాయంత్రం వారు పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఇలా తెలిపారు. గత చట్టం కంటే ఇప్పుడు జరిమానాలు పదిరెట్లు అధికంగా ఉన్నాయని, దీనిని వాహన చోదకులు గుర్తించి నియమ నిబంధనలను అనుసరించి వాహనాలను నడపాలని కోరారు. మద్యం తాగి డ్రైవ్ చేసినా, హెల్మెట్ లేకపోయినా, బైక్పై ముగ్గురు ప్రయాణించినా, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లేకపోయినా, కాలం చెల్లిన వాహనాలు నడిపినా, షీట్ బెల్ట్ ధరించకపోయినా జరిమానాలు తప్పవన్నారు. ఈ మేరకు గ్రామాల్లోనూ, వారపు సంతల్లోనూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. అలాగే మండల కేంద్రంలో డ్రైవింగ్ లైసెన్స్ మేళా ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. వాహన చోదకులు ప్రతి ఒక్కరూ నూతన మోటార్ వాహన చట్ట నియమ నిబంధనలను గుర్తెరగాలన్నారు. లైసెన్స్ లేని వ్యక్తికి వాహనం ఇచ్చిన యెడల రూ.5వేలు, డ్రైవింగ్ లైసెన్స్ లేనియెడల రూ.5000లు, మైనర్లు వాహనం నడిపిన యెడల రూ.10వేలు, వేగంగా నడిపిన ఎడల రూ.1000నుండి రూ.2వేలవరకు, ప్రమాదకరంగా వాహనం నడిపిన ఎడల తొలిసారి రూ.2వేలు, మరోసారి రూ.10వేలు, రిజిస్ట్రేషన్, అలాగే ఫిట్నెస్ లేని వాహనాలు నడిపితే మొదటిసారి రూ.2వేలు, రెండోసారి రూ.8వేలు ఇలా జరిమానాలు ఉంటాయని కొన్ని ఉదహరించారు. ఈ మేరకు కాకరపాడు జంక్షన్‌లో శనివారం అవేర్నెస్ కార్యక్రమం కూడా నిర్వహించారు.

## నాలుగో రోజు సాగిన అన్న సమారాధన

రాజవొమ్మంగి, మార్చి 1, ప్రభాతవార్త



జడ్డంగి గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లి ఖార్జునస్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి ఉత్స వాలు కొనసాగుతున్నాయి. నాలుగోరోజు శనివారం కొమరాపురం గ్రామ నివాసి అయిన ఆద్య రమేష్ ఆధ్వర్యంలో జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో రెండు వేలమంది భక్తులు పాల్గొని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. అన్నసమారాధన కార్యక్రమానికి సహకరించిన ఆలయకమిటీకి రమేష్ అభినందనలు తెలిపారు.

## ఏపీలో అమల్లోకి వచ్చిన కొత్త మోటార్ యాక్ట్..

### నిబంధనలు అతిక్రమిస్తే భారీగా జరిమానాలు : సిఐ

ఎటపాక, మార్చి 1, ప్రభాతవార్త




మండల పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో స్థానిక సిఐ కనపరాజు మార్చి నెల రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకు వచ్చిన మోటారు వాహనాల చట్టం అమలు ఉల్లంఘనలు జరిమా నాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. జరిమానాలు ఈ క్రింది విధంగా ఉన్నా యని తెలిపారు. హెల్మెట్ లేకపోతే వెయ్యి. వెనుక కూర్చున వ్యక్తికి లేకపోతే వెయ్యి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే పది వేలు వాహనానికి భీమా లేకపోతే వెయ్యి రెండోసారి పట్టుబడితే రెండు వేలు శబ్ద పొగ కాలుష్యం చేస్తే రెండు వేలు నుంచి నాలుగు వేలు డేంజరస్ పార్కింగ్ పది హేను వేలు నుంచి మూడు వేలు వరకు జరిమానా విధిస్తారు అని అన్నారు.అలాగే ఓవర్ స్పీడ్ ఐదు వేలు డేంజరస్ డ్రైవింగ్ పది వేలు మైనర్ డ్రైవింగ్ వెయ్యి ప్రయాణికులను రవాణా వాహనాలలో ఎక్కిస్తే మనిషికి రెండు వందలు చొప్పున జరిమానాలు విధిస్తామని పోలీస్ రవాణా శాఖ అధికారులు తెలిపారు అని వాటి పైన అవగాహనతో పాటు పలు సూచనలు చేశారు.

# రైతుల కష్టం కార్మికుల రక్తం ఏటి పాలేనా?

## ఏటిపాలు అవుతున్న బెల్లం పాకం (సిరప్) -మారని యాజమాన్యం తీరు



చోడవరం, మార్చి 1, ప్రభాతవార్త

చోడవరం షుగర్ ఫ్యాక్టరీలో రైతుల కష్టం, కార్మికుల రక్తం నీటి పాలు అవుతుందా? అంటే అవుతుందని చెప్పాలి. నిన్నటి వరకు ఫ్యాక్టరీలో చెరకు రసం ఏటి పాలు అవుతున్న విషయం తెలిసిందే. తాజాగా బెల్లం పాకం (సిరప్) ఏటిపాలు అవుతుందన్న విమర్శలు వెల్లు వెతుకుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న రైతులు ఫ్యాక్టరీ ఏమవుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే రైతులకు పేమెంట్లు లేక కార్మికులకు జీతాలు లేక అగమ్య గోచరంలో పడ్డారు. పాత బకాయిలు కూడా చెల్లించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో యాజమాన్యం తీరు అనుమానాలకు తావిస్తుంది. యాజమాన్యం తీరు మారదా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. శుక్రవారం నాటికి 59 వేల టన్నులు చెరకు క్రషింగ్ జరగగా, 29వేల పంచదార బస్తాలు ఉత్పత్తి అయ్యాయి.మరో 30 వేల బస్తాలు పంచదార లాస్ అయినట్లు తెలుస్తుంది. ఇదంతా చూస్తుంటే ఫ్యాక్టరీ మూతపడే విధంగా యాజమాన్యం ప్రవర్తిస్తుందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు రైతాంగం. ఈ విషయంపై రైతులు సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్ ను కలిసి జరుగుతున్న పరిస్థితులను వివరించి దిశగా అడుగులు వేస్తున్నారు. మరి కలెక్టర్ మేడం ఏమంటారో...

# పెదరాంభద్రపురంలో పెన్షన్లు పంపిణీ చేసిన ఐపిఆర్డీ చంద్రశేఖరరావు

పాయకరావుపేట రూరల్, మార్చి 1, ప్రభాతవార్త



మండలంలోని పెదరాంభద్రపురంలో శనివారం ఐపిఆర్డీ చెక్కా చంద్రశేఖరరావు లబ్ధిదారులకు సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. ఉదయం ఆరు గంటలకు లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేశారు. అనంతరం సచివాలయ సిబ్బంది, హరిత రాయబారులతో కలసి గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఎ.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో 673 పెన్షన్లకు గాను శనివారం 633 పెన్షన్లు పంపిణీ పూర్తి చేశామని తెలిపారు.

# ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం

చోడవరం, మార్చి 1, ప్రభాతవార్త



చోడవరం ఇందిరా కాలనీలో శనివారం సాయంత్రం ఎమ్మార్పీఎస్ ఏంఎస్పి, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మాదిగ అమర వీరులకు నివాళులతో జోహార్లు అర్పించే కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు యలక మల్లి బాబు మాదిగ మాట్లాడుతూ మాదిగ జాతి చిరకాల ఆకాంక్ష వర్గీకరణ లక్ష్యసాధన కోసం తమ విలువైన ప్రాణాలను అర్పించిన మాదిగ అమరవీరులను స్మరించి కొని సంస్మరణ సమావేశాలను ఏర్పాటు చేసి మాదిగ అమర వీరులకు ఘన నివాళులు అర్పించడం కృష్ణ మాదిగ అదేశాల మేరకు ఈ సభను ఎర్పాటు చేశామన్నారు. అలాగే త్యాగాల్లో అన్నింటి కంటే గొప్ప త్యాగం ప్రాణత్యాగం అలాంటి వీరులను స్మరించుకోవడం మనందరి బాధ్యతన్నారు. మరి కొద్ది రోజుల్లోనే వర్గీకరణ లక్ష్యాన్ని ముద్దాడ బోతున్న సందర్భంగా మనమందరం ఒక్కటై 30 ఏళ్ళ ఉద్యమంలో వివిధ రూపాల్లో త్యాగాలు చేసి అమరులైన ప్రతి ఒక్కరిని స్మరించుకుందాం మని మల్లి బాబు అన్నారు. జిల్లా ఎంఎస్పీ అధ్యక్షుడు ఏలుచూరి ఘటిలు మాట్లాడుతూ 30ఏళ్ళ ఉద్యమ ప్రస్థానం లో ఉద్యమానికి ప్రత్యక్షం గాను లేదా పరోక్షంగాను జాతి లక్ష్యానికి సహకరించిన వారినీ ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ జాతిని గెలిపించే లక్ష్యం వైపు సుదీర్ఘ కాలంగా ఉద్యమానికి నాయకత్వం వహించిన వారినిఎవరి పైన అయితే కేసులు నమోదు అయ్యా వారినిఉద్యమంలో కోర్టు కేసుల చుట్టూ తిరిగిన వారినిజాతి లక్ష్యం కోసం జైలు కెళ్ళిన వారిని ఉద్యమ ఘర్షణల్లో లాటి దెబ్బలతో గాయపడ్డవారిని వివిధ కార్యాలయాల వద్ద నిరసన, నిరాహార దీక్షల్లో పాల్గొన్న వారిని డప్పు కొట్టి ఉత్సాహపరచిన కళాకారుల్ని ఆర్థికంగా చేయూత నిచ్చిన వారిని ఉద్యమానికి తమ గళం గొంతుతో జన సమీకరణ చేసిన వారిని వర్గీకరణ లక్ష్యం కోసం త్యాగాలు చేసిన వీరందరిని జాతి లక్ష్యం సాధించబోతున్న సందర్భంగా ఒక్కసారి అందరం ఒక్కటై మనస్ఫూర్తిగా స్మరించుకుందాంమని అశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టమూరి మంగరాజు జిల్లా అధికార ప్రతినిధి కొల్లి చిన్న అప్పారావు, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకినాడ కనకేశ్వరరావు, మాజీ జిల్లా అధ్యక్షుడు గోటివాడ సామ్రాట్ కుమార్, ఎంఎస్పి జిల్లా ప్రెసిడెంట్ ఏలుసురుఘటిలు ఎమ్మార్పీఎస్ సబ్బవరం నియోజక వర్గం ఇన్చార్జి ఇందిగి బిల్లి గోపి మారేడుపూడి కోటి గుడివాడ రవికుమార్, అధిక సంఖ్యలో ఇందిరా కోలనీ మాదిగ యువకులు మాదిగ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఈసారైనా కచ్చితంగా వ్యవహరిస్తారా.. ప్లాస్టిక్ వినియోగంపై..


ఎలమంచిలి, మార్చి 1, ప్రభాతవార్త



మునిసిపాలిటీ పరిధిలోని మున్సిపల్ అధికారులు ప్రతి సంవత్సరం ఏదో ఒక నెల ప్లాస్టిక్ వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామంటూ ప్రకటనలను జారీ చేస్తున్నారే తప్ప అది పూర్తిస్థాయిలో ఆచరణ సాధ్యంలోకి రావడం లేదు. గతంలో కూడా ప్లాస్టిక్ కవర్లు ఏవి వాడకూడదంటూ హడావుడి సృష్టించారు. ఆ తరువాత దానిని పూర్తిగా విస్మరించారు. తిరిగి వ్యాపారస్తులు అందరూ కవర్లను వాడకం మొదలుపెట్టారు, ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై ఖచ్చితంగా పూర్తిస్థాయిలో నిషేధం అమల్లోకి తెస్తే బాగుంటాది అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్లాస్టిక్ కవర్లను ఎక్కువ మొత్తంలో తెచ్చి షాపులకు విక్రయించే వారిపై ప్రధానంగా దృష్టి సారించాలని అప్పుడే ఈ ప్లాస్టిక్ కవర్లు వినియోగం ఉండదని, అలా కాకుండా షాపులు వద్దే తనిఖీలు నిర్వహించి షాపుల వారికి అపరాధ రుసుము వసూలు చేస్తే ఇది ఆగే పరిస్థితి లేదని, భారీ మొత్తంలో ప్లాస్టిక్ కవర్లను తెచ్చే వారిపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి వారిపై కఠినంగా వ్యవహరించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. గతంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి ప్లాస్టిక్ కవర్లు వినియోగంపై చాలావరకు పోరాడారు కానీ దానికి అనుగుణంగా ఎవరు సహకరించకపోవడంతో మరల అదే స్థాయిలో ప్లాస్టిక్ కవర్లు వినియోగంలోకి వచ్చాయి. ఇప్పుడైనా అధికారులు, ప్రజల సహకారంతో ప్లాస్టిక్ కవర్లను పూర్తిస్థాయిలో నిషేధించగలమని అభిప్రాయపడుతున్నారు.


# ఇంటర్మీడియేట్ పరీక్షా కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

అనకాపల్లి, మార్చి 1, ప్రభాతవార్త



విద్యార్థులందరూ పరీక్షలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం అచ్చుతాపురంలో గల ప్రశాంతి జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియేట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసారు. పరీక్షా కేంద్రంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, కళాశాలలో విద్యార్థులకు చేసిన ఏర్పాట్లను గూర్చి అడిగి తెలుసుకున్నారు. కొంతమంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాకపోడం గమనించి వారి వివరాలను సంబంధిత కళాశాలలకు పంపించి, వారు పరీక్షలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారి బి.సుజాతను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారి బి.సుజాత, పరీక్షల చీఫ్ సూపరింటెండెంటు ఎస్.కుసుమావతి, డిపార్టుమెంటల్ అధికారి కె.సురేష్ కుమార్ పాల్గొన్నారు.

# పెన్షన్లు పంపిణీలో సిబ్బంది పనితీరుపై ప్రశంసలు



కశింకోట, మార్చి1, ప్రభాతవార్త

మండలంలో పెన్షన్లు పంపిణీలో సిబ్బంది పనితీరుపై జిల్లా రెవెన్యూ అధికారి సత్య నారాయణ ప్రశంసించారు. శనివారం మండల కేంద్రమైన కసింకోట గ్రామంలో పెన్షన్ పంపిణీ విధానాన్ని జిల్లా రెవెన్యూ అధికారి సత్య నారాయణ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలోనే సిబ్బంది పెన్షన్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. మండలంలోని 10వేల 221 మందికి 9819 మందికి పెన్షన్లు పంపిణీ చేశారు. మిగిలిన 402 మంది అందుబాటులో లేకపోవడం వల్ల ఇవ్వలేక పోయామని సిబ్బంది తెలిపారు. మిగిలిన వారికి ఆదివారం, సోమవారం అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డి వెంకట లక్ష్మీ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అమ్మో.. పెద్ద వాహనం..!

నక్కపల్లి, మార్చి 1, ప్రభాతవార్త



నక్కపల్లి జాతీయ రహదారిపై ఇంత పెద్ద వాహనం చూసిన ప్రతి ఒక్కరు అమ్మో ఇంత పెద్ద వాహనం అంటూ ఆశ్చర్య పోయారు. చెన్నై నుంచి ఒడిశాలోని స్టీల్ ప్లాంటుకు వెళుతుందని వాహనదారులు తెలిపారు. నక్కపల్లి లో కొంతసేపు ఆపారు చేరుకునేసరికి చాలా రోజులు పడుతుందని చెప్పారు.

# ఎస్.రాయవరం పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్.!



నక్కపల్లి, మార్చి 1, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవా ల్లో భాగంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు విద్యార్థినిలకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. స్థానిక కేజీబీవీ పాఠశాలల విద్యార్థినిలను ఎస్ రాయవరం పోలీస్ స్టేషన్కు ఆహ్వానించారు. ఈ మేరకు సీఐ లడ్డు రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు పోలీసులకు సంబంధించిన విధులు రికార్డులు నిర్వహణ స్టేషన్లో ఏఏ విభాగాలు ఉంటాయి ఆ విభాగాల్లో ఏ విధంగా సిబ్బంది వ్యవహరిస్తారు అనేది పూర్తిస్థాయిలో వివరించారు. ఇది ఒక భాగం అయితే ఫిర్యాదు వచ్చిన వెంటనే ఆ ఫిర్యాదును ఏ విధంగా ఆన్లైన్ చేస్తారు, ఆన్లైన్ చేసిన విధానం ఇదే కాకుండా వేగవంతంగా కేసును చేదించవచ్చు అనేది కంప్యూటర్ విభాగానికి సంబంధించి వివరించారు. స్టేషన్ లో నిందితులనుంచే గది వెపన్స్ భద్రపరిచే గదితో పాటు అన్ని విభాగాలను చూపించి వారికి తెలియజేశారు. సమాజంలో ఉన్న ప్రజల్లో చట్టాల పట్ల వాటిని గౌరవించే విషయంలోని చైతన్యం తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్సై విభీషణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు తదితరులు ఉన్నారు.

# ప్రశాంతంగా జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు



చింతపల్లి, మార్చి 1, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏపీఆర్ కళాశాలలో శనివారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మొదటిరోజు జరిగిన పరీక్షలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 441 మంది విద్యా ర్థులకు గాను 398 విద్యార్థినీ విద్యార్థులు, ఏపీఆర్ కళాశాలకు 261 మంది విద్యార్థుల కు గాను 247 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు గోవిందరావు, రామేశ్వరరావు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం అలాగే ఒకేషనల్ మొదటి సంవత్సరం విద్యార్థులు మొత్తం 645 మంది పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. మొదటిరోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

చింతపల్లి, మార్చి 1 ప్రభాతవార్త



చింతపల్లి డిగ్రీ కళాశాల, శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది అని కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం. విజయభారతి తెలిపారు. శనివారం స్థానిక డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారన్నారు. అయితే సమయాభావం వల్ల 130 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 90 శాతం మందికి కంటి అద్దాలను సూచించడం జరిగిందన్నారు. శంకర్ ఫౌండేషన్ సభ్యులు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస పాత్రుడు, డాక్టర్ రమణ, డాక్టర్ కేజియా, రవీంద్ర నాయక్, జగత్ రాయి పాల్గొన్నారు.

# నూతన మోటారు వాహన చట్టాలపై అవగాహన



రంపచోడవరం, మార్చి1, ప్రభాతవార్త

రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం రంప చోడవరం అంబేద్కర్ సెంటర్లో మానవ హారం ఏర్పాటు చేసి నూతన మోటారు చట్టాలపై అవగాహన కల్పించారు. మార్చి 1 నుండి నూతన మోటర్ వెహికల్ యాక్ట్ అమల్లోకి రానుందని ఈ చట్టం నియమ నిబంధనలు అతిక్రమించిన వాహన చోదకు లకు కఠిన చర్యలు తప్పవని రంపచోడవరం సీఐ రవికుమార్, ఎస్సై వెంకట రావు హెచ్చరించారు. గత చట్టం కంటే ఇప్పుడు జరిమానాలు పదిరెట్లు అధికంగా ఉన్నాయని, దీనిని వాహన చోదకులు గమనించి వాహనాలను నడపాలని కోరారు. మద్యం తాగి డ్రైవ్ చేసినా, హెల్మెట్ లేకపోయినా, టూ వీలర్ పై ముగ్గురు ప్రయాణించినా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఇన్సూరెన్స్ లేకుండా వాహనం నడిపిన, కాలం చెల్లిన వాహనాలు నడిపినా భారీగా జరిమానాలు కట్టాల్సి వస్తుంది అని హెచ్చరించారు. దీనికి ఎంత జరిమాన అనేది వివరంగా తెలియజేశారు. ద్విచక్ర వాహనాల మీద ప్రయాణించే ఇరువురు హెల్మెట్ తప్పక ధరించాలని అన్నారు. ప్రతిరోజు వాహనాలు చెకింగ్ ఉంటుందని కొత్త మోటర్ వెహికల్ యాక్ట్ జరిమానాలు ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకుని జాగ్రత్తలు పాటించాలని కోరారు.

# రాష్ట్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్

## వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు, మార్చి1, ప్రభాతవార్త

అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ గా ఉందని వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు,పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తీవ్ర స్థాయిలో విమర్శించారు.ఎన్డీయే కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కేవలం రెండే రెండు హామీలు బడ్జెట్లో పెట్టారని ఆ హామీలు కూడా భారీ కోతలతో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ బడ్జెట్లో ప్రవేశ పెట్టడం చాలా చాలా దురదృష్టకరమని భాగ్యలక్ష్మి అన్నారు.ఎన్నికల్లో వారిచ్చిన హామీలు అట్టర్ ఫ్లాప్ సుపర్ సిక్స్ హామీలుగా మిగిలిందని ఆమె ఆరోపించారు. వైసిపి ప్రభుత్వంలో అమ్మఒడి కింద పెద విద్యార్దులకు సహాయం చేయడంతో విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చామని అయితే రాష్ట్రంలో సుమారు 97 లక్షల మంది విద్యార్దులు 4వ తరగతి నుంచి ఇంటర్ వరకూ వారి విద్యాభివృద్ధికి 12,450 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉండగా కేవలం బడ్జెట్లో 8,278 కోట్ల రూపాయలు కేటాయించారని దాదాపుగా బడ్జెట్లో నాలుగు వేల కోట్ల రూపాయలు కొత్త విధించి విద్యార్దులకు అన్యాయం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే అన్నదాత సుఖీభవకి రైతులందరికీ దాదాపుగా పది వేల ఏడు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉండగా ఆరు వేల మూడు వందల కోట్ల రూపాయలు మాత్రమే బడ్జెట్లో కేటాయించి 4,400 కోట్ల రూపాయలు కొత విధించి రైతులను కూటమి ప్రభుత్వం అన్యాయం చేసిందని భాగ్యలక్ష్మి ఆరోపించారు. దరస్తిరికరణ నిది వైసీపీ ప్రభుత్వంలో మూడు వేల కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్లో కేవలం మూడు వందల కోట్లు మాత్రమే కేటాఇంచారన్నారు. దీంతో ఎంత మంది రైతులకు కోత విధిస్తున్నారో తెలుస్తోందన్నారు. ఎన్నికల్లో మహిళకి ఫ్రీ బస్ అన్నారు. బడ్జెట్లో ఆ ప్రస్తావన లేదు.ప్రతి నెల మహిళలకు 15 వందలు ఇస్తామన్నారు. ఆ ప్రస్తావన లేదన్నారు.ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కిందని భాగ్యలక్ష్మి విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

# జివో నెం.3 ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలకు హామీలేని బడ్జెట్

## జీ సి సి అభివృద్ధికి కేవలం 20 లక్షలు కేటాయించడం అన్యాయం -ఆదివాసీ గిరిజన సంఘం

పాడేరు,మార్చి1,ప్రభాతవార్త



రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం 3.22 లక్షల కోట్లు రూపాయిలతో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొద్దు బాల దేవ్, ఎస్.ధర్మన్నపడాల్ అన్నారు. గిరిజన సంక్షేమానికి గత బడ్జెట్లో 4,561 కోట్లు కేటాయించి ప్రస్తుత బడ్జెట్ లో 4671 కోట్లు రూపాయిలు కేటాయించి కేవలం 129 కోట్లు రూపాయిలు మాత్రమే ఎక్కువ కేటాయించారు. గిరిజన విద్యాకి గతంలో 948 కోట్లు కేటాయించగా ప్రస్తుతం కేవలం 945 కోట్లు మాత్రమే కేటాయించారు. అటవీ ఉత్పత్తులు గిట్టుబాటు ధరలు జీజిసి అభివృద్ధికి కేవలం 20 లక్షలు రూపాయిలు మాత్రమే కేటాయించి జిసిసికి నిధులు లేకుండ చేయడం అన్యాయమని ఇంటింటికి రేషన్ పంపిణీకి నిధులు కేటాయించలేదని ఏజెన్సీ ప్రాంతంలో డోలిమోత లేని గ్రామాలే లక్ష్యంగా పనిసేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటనకు బడ్జెట్ కేటాయింపులో ప్రస్తావన లేదని బడ్జెట్ సమావేశంలో జివో నెం.3 ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలకు ఏటువంటి ప్రకటనలు లేదన్నారు. ఆదివాసీలకు విద్య, వైద్యం, మౌలిక వసతులు కల్పినకు గిరిజన సంక్షేమనికి బడ్జెట్ కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ అమలులో భాగంగా నిరుద్యోగ భృతి, డ్వాక్రా మహిళలకు నెలకు 1500 ఉచిత బస్ సౌకర్యం కల్పనను బడ్జెట్లో ప్రస్తావన లేదని రెవిన్యూ లోటు భర్తీ పేరుతో భవిష్యత్లో ప్రజలకు బారలు మరింత పెంచెవిధంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నదని ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో ఆదివాసుల సంక్షేమం సమగ్రాభివృద్ధికి నిధులు పెంచాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటి డిమాండ్ చేసారు.

# మాటలు కొయ్యూరుకి.. మాపిటికూటికి నర్సీపట్నానికి..!

## స్థానిక సమస్యలుపట్టని నేతలు, అధికారులపై ప్రజల ఆగ్రహం

కొయ్యూరు, మార్చి1, ప్రభాతవార్త



'మాటలు మా ఇంటికి.. మాపిడి కూటికి మీఇంటికి...' అన్న చందంగా కొంత మంది ప్రజాప్రతినిధు లు, నేతలు, అధికారులు కొయ్యూరులో మాటలు చెబు తూ, నర్సీపట్నంలో నివాసం ఉంటూ స్థానిక సమస్యల ను విస్మరిస్తున్నారని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విధి నిర్వహణలో ఆ కొంత మంది నేతలు, అధికారులు సక్రమంగానే వ్యవహరిస్తున్నప్పటికీ స్థానికంగా నివాసం ఉండకపోవడంతో స్థానికంగా ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలు వారు గుర్తించలేకపోతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏళ్ల తరబడి మండల కేంద్రం పరిసర ప్రాంతాలలో కోతుల బెడద అధికంగా ఉన్నప్పటికీ, ఆ సమస్యను స్థానికులే చవిచూస్తున్నారు. తప్పా స్థానికంగా నివాసం ఉండని ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఆ బాధ తెలియడం లేదని చర్చ సాగుతోంది. అలాగే అప్రకటిత విద్యుత్ కోతలు, అనూహ్య తాగునీటి సమస్యలు, తదితర స్థానికులు పడే కొన్ని ఇబ్బందులు, దోమల బెడద వంటి అనారోగ్య సమస్యలు, స్థానికంగా నివాసం ఉండని ఆ నేతలకు, అధికారులకు తెలియక ఈ సమస్యల పరిష్కారానికి సకాలంలో చొరవ చూపించలేకపోతున్నారన్న విమర్శలు వినబడుతున్నాయి. ఇప్పటికైనా నేతలు, అధికారులు నెలలో కొన్ని రోజులు పాటైనా స్థానికంగా నివాసం ఉండడం వలన కొన్ని సమస్యలు యాదృచ్ఛికంగానే పరిష్కరింపబడే అవకాశం ఉందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# అంగన్వాడికేంద్రాల్లో మహిళా దినోత్సవాలు

కొయ్యూరు, మార్చి1, ప్రభాతవార్త



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో వారం రోజులపాటు నిర్వహించనున్నట్టు సిడిపిఓ విజయ కుమారి తెలిపారు. ఈ మేరకు అంగన్వాడి కేంద్రాల్లో ర్యాలీ లు నిర్వహించడం, లబ్ధిదారులు, బాలికలతో అంగన్వాడి కేంద్రాల్లో మొక్కలు నాటటం, బర్త్ డేలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం కంటారం సెక్టార్లో ఆడాకుల కార్యకర్తకు సీమంతం నిర్వహించామన్నారు. డౌనూరు పీహెచ్సిలో బేబీ ఫీడింగ్ రూం (తల్లులు పాలిచ్చి గదిని) ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సునీత, బాలామణి, మహాలక్ష్మి, బీసీ శేఖర్, డౌనూరు మెడికల్ ఆఫీసర్ లలిత, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారని సిడిపిఓ వివరించారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, NETALA BHARATI W/O PAMU SUDHAKAR previously called PAMU BHARATHI R/O 14-1-5, NOWROJE ROAD, MAHARANIPETA, VIZAG now changed my name from PAMU BHARATHI to NETALA BHARATI Henceforth I will be called as NETALA BHARATI for all purposes.

(Ro.No.45002)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RACPC -1, పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003. Email : sbi.05251@sbi.co.in

సంక్షిప్త డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా: కుమారి సౌమ్య బొర్రా, 1-44-3/21, కైలాష్ టవర్స్, సెక్టార్-1, ఎమ్‌వీపీ కాలనీ, విశాఖపట్నం - 530017. వేరొక చిరునామా: కుమారి సౌమ్య బొర్రా, మెస్సర్స్ ఐబీఎమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మైండ్‌స్పేస్ సర్వే నెం.64, ఎపిఐఐసి సాఫ్ట్‌వేర్ లే అవుట్, హైటెక్ సిటీ, మాదాపూర్, హైదరాబాద్ - 500081. వేరొక చిరునామా: కుమారి సౌమ్య బొర్రా, సి-19, ఆల్విన్స్ కాలనీ, ఫేజ్-2, లాస్ట్ బస్‌స్టాప్, మామత్రి హోటల్ వెనుక వైపు, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ - 500072.

II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: SBI Home Loan A/c No. 37126161316, SBI Suraksha Loan A/c No. 37176952036.

III) చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది. 09-02-2025 నాటికి రూ. 10,68,023/- (అక్షరాల పది లక్షల అరవై ఎనిమిది వేల ఇరవై మూడు రూపాయలు మాత్రమే) + తేది. 10.02.2025 నుండి భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.

IV) డిమాండ్ నోటీసు తేది : 10-02-2025. ఎన్‌పిఏ తేది: 08-02-2025

V) ఆస్తి వివరములు: షెడ్యూలు-ఎ: విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, కొత్త వెంకోజీపాలెం గ్రామ సర్వే నెం.3లోని, సెక్టార్-1, ఎమ్.వి.పి. కాలనీ వద్ద 47.78 చ॥గ॥లు లేదా 39.95 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంలోని భవనం రెండవ అంతస్తు నందు 430 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం. 112206 B606 144169, అసెస్మెంట్ నెం.36500/485, డోర్ నెం.1-44-3/21తో గల ఫ్లాట్ నెం.ఎల్ఎమ్ఐజి-ఎస్-4 యావత్తు ఆస్తి. ఫ్లాట్ నెం.ఎల్ఎమ్ఐజి-ఎస్-4నకు హద్దులు: తూర్పు : కామన్ ఓపెన్ స్పేస్, దక్షిణం : ఎస్-4 మరియు ఎస్-5 యొక్క ఉమ్మడి దారి మరియు ఎస్4 మరియు ఎస్5 మధ్య గల ఉమ్మడి గోడ, పడమర : ఉమ్మడి మెట్లు మరియు డక్ట్, ఉత్తరం : కామన్ ఓపెన్ స్పేస్. సేల్ డీడ్ నెం.5673/2017, తేది.01.09.2017 ప్రకారం గల ఆస్తి.

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు / హామీదార్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వెంకోజీపాలెం రోడ్డు, విశాఖపట్నం బ్రాంచ్ (15214), విశాఖపట్నం జిల్లా వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణములకు పైన పేర్కొన్న ఆస్తులను హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమనిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసులు తిరిగి వచ్చినందున / తిరుగు రశీదులపై ఋణగ్రహీతలు/హామీదారులు/లీగల్ వారసుల సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు/హామీదారులు/లీగల్ వారసులు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిలకు రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 10-02-2025 అధీకృత అధికారి

ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ కనకమహాలక్ష్మి తల్లి

**చీపురుపల్లి, మార్చి 1 ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర ఇలవేల్పుగా కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధిగాంచిన చీపురుపల్లిలో వెలసిన శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి 27వ జాతర ఉత్సవాల నిర్వహణకు ఘనంగా ఏర్పాటు జరుగుతున్నాయి. మార్చి నెల రెండు, మూడు, నాలుగు తేదీలో జరగనున్న జాతర మహోత్స వాలకు మూడు రోజులు పాటు జరగనున్నాయి. సుమారు ఆరు లక్షల మంది భక్తులు హాజరు కానున్నట్లు నిర్వాహకులు అధికారులు అంచనా వేస్తున్నారు. పూర్వీకుల కథనం మేరకు విజయనగరం గజపతిరాజుల పాలన కాలంలో గజపతిరాజు వంశీయులు చీపురుపల్లి ప్రాంతంలో రాజసంచారం చేసి సమయంలో చీపురుపల్లి పట్టణ మధ్య ప్రాంతం కోట దుర్గగుడి ప్రాంతంలో రాజవంశీయులు నిద్రిస్తున్న సమయంలో అమ్మవారి దర్శనం ఇచ్చినట్లు పూర్వీకులు కథనం. ఆ సమయంలో చీపురుపల్లి నుంచి లావేరు వెపు వేళ్ల రోడ్డు శివారులో తాను దర్శనం ఇస్తున్నట్లు కలలో తెలిపారు. ఆ విధంగా అక్కడ తలి దర్శనం జరిగింది. అమ్మవారి ఘటాలు ప్రభలతో నృత్య గీతా వాయిద్యాలు మంగళ వాయిద్యాలతో బారీ ఊరేగింపుగా శోభాయాత్రను నిర్వహించనున్నారు. జాతర రెండ రోజైన మూడవ తేదీ నాడు ప్రత్యేక కుంకుమ పూజలు న్విహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. శివారు రోజైన మార్చి 4వ తేదీన ఘటాలతో బారీ ఊరేగింపు శోభాయాత్రతో పాటు మూడు రోజులు పాటు భక్తులు కనువిందు కోసం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. జాతర చివరి రోజున తగిన జాగ్రత్తలు తీసుకుని బారీ బాణాసంచా సామాగ్రిని ప్రదర్శించనున్నారు.

# కేరంగి గ్రామాన్ని ప్రకృతి సేద్య గ్రామంగా తీర్చిదిద్దాలి

**పాచిపెంట, మార్చి 1 ప్రభాతవార్త**



కేరంగి గ్రామాన్ని ప్రకృతి సేద్య గ్రామంగా తీర్చిదిద్దాలంటే రైతుల తోడ్పాటు ఎంతో అవసరమని వ్యవసాయ అధిఆకరి కె.తిరుపతిరావు అన్నారు. గ్రామ రైతులు, గ్రమ పెద్దల ఆకాంక్ష మేరకు ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో మాట్లాడుతూ గత నెల రోజులుగా గ్రామ పెద్దలు ప్రకృతి వ్యవసాయ సన్నద్దత సమావేశాన్ని ఏరాపటు చేయాలని కోరడం ఆనందదాయకమని గిరిజన రైతులందరూ ప్రకృతి సేద్యం దిశగా నడవాలని కోరారు. అనంతరం గ్రామం నుంచి పది మంది రైతులు ్రకృతి సేద్యం చేయడానికి ముందుకు వచ్చారు. పర్యావరాన్ని కాపాడుకోవవాలన్న నేలల ఆరోగ్యం పోషకాఆలభ్యత పెంపొందించాలన్న ఆరోగ్యవంతమైన పంటలు పండించిన ప్రజల ఆరోగ్యం కాపాడాలన్న బూతాపాన్ని తగ్గించి జీవ వైవిద్యాన్ని పెంచుకోవాలన్నా ప్రకృతి సేద్యమే ప్రదాన ఆయుధమని తెలిపారు. రైతులు చిరుధాన్యాల సాగును పెంచాని ప్రభుత్వమే మద్దతు ధర కల్పించి చిరుధాన్యాలను కొనుగోలు చేస్తుందని ఘన ద్రవ జీవామృతాలను వినియోగిస్తే పోడు భూములలో కూడా అధిక దిగుబడి పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు మాట్లాడుతూ ఆర్ఓఎఫ్ ఆర్ భూములకు కూడా నీటి పంపులు అవసరమని పై అధికారులకు విషయానిన తెలియజేయమని కోరారు. అనంతరం గ్రామంలో చెక్‌డ్యాం అవసరమైన ప్రాంతాన్ని అలాగే శితిలమైన చెడ్క్యాంను పరిశీలించి రైతుల అవసరాలను జిల్లా వ్యవసాయ అధికారి ద్వారా జిల్లా కలెక్టర్‌కి తెలియజేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్య 12 మందగ్రామ వ్యవసాయ సహాయకులు అనిల్‌కుమార్, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రం అప్పుల్లో ఉన్న అన్ని వర్గాల వారికి మేలు జరిగింది

**శృంగవరపుకోట, మార్చి 1 ప్రభాతవార్త :**



రాష్ట్రం అప్పుల్లో ఉన్నా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలతో మేలు జరిగేలా బడ్జెట్‌ను రూపొదించారని ఎస్.కోట జనసేన పార్టీ ఇనచార్జి వబ్బిన సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం సంఓమ పథకాలు పేరిట వేలాది కోట్ల రూపాయలు దోచుకున్నారని రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అప్పుల్లో ముంచేశారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ్రవేశ పెట్టిన మొదటి బడ్జెట్‌లోనే ముఖ్యంగా సంక్షేమ పథకాలకు ప్రాముఖ్యత కల్పించారని తెలిపారు. వ్యవసాయ రైతు సంక్షేమ ఎన్టీఆర్ భరోసా, బీసీ సంక్షేమం, తల్లికి వందనం, స్కూల్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భజన పథకం, ఆదరణ తదితర పథకాలతో ఇలా అన్ని వర్గాల ్రజలకు అనుగుణంగా 3.22 లక్షలతో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారని ఆయన తెలిపారు. బడ్జెట్ ప్రవేశ పెట్టిన పయ్యావులకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ శ్యామలాంబ సిరిమాను తయారీకి సర్వం సిద్దం

**సాలూరు, మార్చి 1 ప్రభాతవార్త**



సాలూరు పట్టణ ప్రజల కోర్కెల తీర్చే కల్పవల్లి శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండుగ మే నెల 18,19,20 తేదీలలో ఎంతో వైభవంగా జరపడానికి ప్రజాప్రతినిధులు పెద్దలు అలాగే కమిటీ సభ్యులు నిర్ణయించిన సంగతి అందరికీ తెలిసిందే. అందులో భాగంగా ఉత్సవ కమిటీ సభ్యులు సిరిమానును చెట్టును స్థానిక అల్లువీధి, నాయుడు వీధి రామమందిరం వద్ద తీసుకురావడంతో ప్రజలు, వమిళలు అమ్మవారి ప్రతి రూపమైన సిరిమానును ప్రతిరోజు పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే శనివారం ఉదయం సిరిమాను చెట్టును బల్లంకి వారుసుల చేతులు మీదుగా సిరిమాను తయారీ కోసం ఉత్సవ కమిటీ సపభ్యులు సిద్దం చేస్తున్నారు. శ్యామలాంబ ఉత్సవ కమిటీ దర్మకర్త యువజరాజు ఛైర్మన్ అక్యాన అప్పారావు నిమ్మాది చిట్టి ఇందుపూరి నారాయణరావు, సిగడాపు బంగారయ్య డబ్బి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు నిరాశ పరిచిన బడ్జెట్ ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు: మడక

**రామభద్రపురం, మార్చి 1 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో అనేక రంగాలకు కేటాయింపులు చేసి, ఉద్యోగుల వేతన సవరణకు సంబందించి ఎటువంటి కేటాయింపులు చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులను నిరశకు గురి చేసిందని ఎపిటిఎఫ్ 1938 సంఘం విజయనగరం జిల్లా అద్యక్షుడు మడక బలరాం నాయుడు అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక మండల కేంద్రంలోని ఎపిటిఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 12వ వేతన సవరణ ఇప్పటికే రెండు సంవత్సరాలు ఆలస్యమైందని, ఎన్నికల ముందు ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన వెంటనే అప్పులు పట్టించుకోకపోవడం విచారకరమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ఉద్యోగ సంఘాలతో తమ డిమాండ్ల సాధనకు ఉద్యమం చేపట్టడానికి కార్యాచరణ చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను చిత్తుశుద్ధితో నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె.సత్యారావు మండ అద్యఓఉడు బొప్పి రవికుమార్, గౌరవాధ్యక్షుడు సువ్వాడ వెంకట అప్పలనాయుడు, గంగాధర్, వి.అప్పారావు, గేదెల ముసలయ్య, పూసర్ల విశేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలు

**కురుపాం, మార్చి 1 ప్రభాతవార్త**



కురుపాం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి కె.విజయగౌరీ ఆధ్వర్యంలో మార్చి 1 నుంచి 8వ తేదీ వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శనివారం ఇందులో భాగంగా స్థానిక కేజీబివీ స్కూల్ విద్యార్థులతో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడివో కార్యాలయం నుంచి రావాడ జంక్షన్ వరకు లింగ వివక్ష బాలికల మధ్య ఆరోగ్యం ప్రాముఖ్యతను వివరిస్తూ స్లోగన్స్‌తో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో ఎం.రమణమ్మ ఎంపిడివో ఉమామహేశ్వరి, కేజబీబీ ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్ సూపర్‌వైజర్ భవాని, తదితరులు పాల్గొన్నారు.

# పుక్కెళ్ల కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీచైర్మన్

**గరివిడి, మార్చి 1 ప్రభాతవార్త**



కొండపాలెం మేజర్ పంచాయతీ వార్డు సభ్యులు వైకాపా నాయకులు పుక్కెళ్ల నాగేశ్వరరావు కుటుంబానికి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు శనివారం పరామర్శించారు. నాగేశ్వరరావు ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో శనివారం ఆయన స్వగృహంలో జరిగిన దశమదిన కార్యక్రమంలో పాల్గొన్న మజ్జి శ్రీనివాసరావు మృతుడు నాగేశ్వరరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. ఒక మంచి నాయకుడుని కోల్పోయామని చిన్నశ్రీను అన్నారు. జడ్పీ చైర్మన్ చిన్నశ్రీను వెంట గరివిడి మండల జడ్పీటీసీ వాకాడ శ్రీను, ఎంపిపి ్రతినిధి మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపిపి కొణిసి కృష్ణంనాయుడు, వైకాపా నాయకులు బొంపల్లి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సమావేశం

**కొత్తవలస, మార్చి 1 ప్రభాతవార్త**



కొత్తవలస మండల నాయిబ్రాహ్మణ సర్వసభ్యసమావేశం సంఘ గౌరవాధ్యక్షుడు తెలకరావు అప్పారావు ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షుడు వద్దా శంకరరావు అధ్యక్షతన విశాఖ అరుకు ప్రదాన రహదారికి అనుకుని ఉన్న నాయీబ్రాహ్మణ సేవా సంఘం భవనంలో నిర్వహిచంఆరు. ఈ కార్యక్రమంలో అద్యక్షుడు వద్దాది శంకరరావు మాట్డాఉతూ ఇప్పటివరకు కొత్తవలస మండంలో గురువారం కొనసాగుతున్న సెలవును మంగళవారానికి మారుస్తున్నట్లు తెలపగా సంఘ సభ్యులు ఏకగ్రీవంగా అంగీకరించారు. అంతేకాకుండా సంఘం దృఢడంఆ ఉండాలంటే సభ్యులందరూ కలిసికట్టుగా ఉండాలని ఇప్పుడు నాయీబ్రాహ్మణులు వృత్తిలోకి కార్పొరేట్ సంస్థలు కూడా అడుగుపెడుతున్నాయని వారితో పోటీ పడే విధంగా అందరం తయారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మల్లువలస సత్తిబాబు, ఉపాద్యఓఉడు రేగ ప్రసాద్, కోశాధికారి పట్నాల కృష్ణప్రసాద్, సహాకర దర్శి తెలకరావు దేవుళ్లు, మండల కన్వీనర్ తెకరావు సుందరావు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో మొక్కలు నాటిని సిఐ

**తెర్లాం, మార్చి 1 ప్రభాతవార్త :**



అంతర్జాతీయ మహిళా వారోత్సవాల్లో భాగంగా మండలంలో శనివారం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రం ఐదులో ఈ నెల ఒకటవ తేదీ నుంచి ఎనిమిదివ తేదీ వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మొదటి రోజు స్థానిక అంగనా ్వడీ కేంద్రంలో బొబ్బిలి రూరల్ సిఐ కె.నారాయణరావు మొక్కను నాటారు. ఈయనతో స్థానిక ఎస్.ఐ బి.సాగర్‌బాబు, అంగన్వాడీ కార్యకర్తలు వై.శ్రీదేవి, కె.లక్ష్మి అంగన్వాడీ ఆయా లక్ష్మి పాల్గొన్నారు.

# డ్రోన్ల సహాయంతో పేకాట రాయుళ్ళ నాటుసారా బట్టీలు అన్వేషణ

**బలిజిపేట, మార్చి 1 ప్రభాతవార్త**



పార్వతీపురం జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు డ్రోన్ల సహాయంతో గ్రామంలో వివిధ అవాంఛనీయ సంఘటనలు పేకాట శిబిరాలు, సారాబట్టీలను కనిపెట్ట విధంగా డ్రోన్లు సహాయం తీసుకుని నిందితులకు చెక్‌పెట్టే విధంగా ఈ వ్యవస్థను తీసుకుంటున్నట్లు బలిజిపేట స్థానిక ఎస్.ఐ సింహచలం విలేకర్లకు తెలిపారు. ఇలాంటి కార్యక్రమలు గ్రామంలో జరిగినట్లయితే తెలియపరిచిన వారికి పారితోషికం ఇవ్వబడుతుందని వివరాలు రహస్యంగా ఉంచబడతాయని తెలిపారు. అందరూ 100 ఉపయోగించుకోవాలని ఎస్.ఐ సింహచలం తెలిపారు.

# నియమాలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు : ఎస్.ఐ

**మక్కువ, మార్చి 1 ప్రభాతవార్త**

మోటారు వెహికల్ చట్టం 1988 ప్రకారం మార్చి నెల నుంచి నూతన అపరాధ రుసుములు విధించనున్నట్లు ఎస్.ఐ ఎస్.వెంకటరమణ మీడియా సమావేశంలో వెల్లడించారు. చట్ట ప్రకారం ఉల్లంఘన జరిగే వాహనాలకు అపరాధ రుసుము శనివారం నుంచి అమలు కానున్నట్లు ఆయన తెలిపారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపి వాహనదారులకు మునుపు వెయ్యి రూపాయలు ఉండగా నేటి ఉంచి ఐదు వేల రూపాయలు పెంచినట్లు తెలిపారు. అలాగే మిగతా అపరాధ రుసుమును కూడా పెంచినట్లు తెలిపారు. వాహనదారులు తప్పకుండా నిబంధనలకు లోబడి వాహనాలను నడపాలని లేకపోతే చర్యలు తప్పవని అన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**పాచిపెంట, మార్చి 1 ప్రభాతవార్త**



అంతర్జాతీయ మమిళా దినోత్సవం సందర్భంగా పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి బొత్స అనంతలక్ష్మి ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు మండల కేంద్రమైన పాచిపెంట కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పివో మాట్లాడుతూ ఈ దినోత్సవం మార్చి ఒకటి నుంచి 8వ తేదీ వరకు నిర్వహించడం అదేవిధంగా మహిళల హక్కులను వారి ఎదుర్కొంటున్న సమస్యలను పివో వివరించారు. అదేవిధంగా మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాల విద్యార్థులతో ్రతిజ్ఞ చేసే అంతర్జాతీయ మమిళా దినోత ్సవం ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రాజీ ఇందిరా పలువురు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దెయ్యాల వేదాలు వల్లిస్తున్నట్లుంది వైకాపా నాయకుల తీరు : ఎమ్మెల్యే

**చీపురుపల్లి, మార్చి 1 ప్రభాతవార్త**



ఐదేళ్ళ పాటు రాస్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అసెంబ్లీలో ప్రసంగిఉ్తన్న తీరు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉందని చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రరావు అన్నారు. శనివారం చీపురుపలి పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గడచిన ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఏదైనా హామీలను ఇచ్చిందో ఆ సూపర్ సిక్స్ పథకాలను దశలవారీగా ్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేసుతన్నప్పటికీ వైకాపా నాయకులకు కానరావడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన మామీలను పెన్షన్ల పెంపుదల ఉచిత గ్యాస్ సిలిండర్లు భూసవరణ చట్టం రద్దు, త్వరలో అమలు చేయనున్న తల్లికి వందనం వంటివి ప్రతిపక్ష నాయకులకు కానరాకపోవడం శోచనీయమన్నారు. కూటమి ప్రభుత్వం అమలు జరుపుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక అసెంబ్లీలో వైఎస్సార్ సిపి నాయకులు సిగ్గుమాలిన ప్రసంగాలు చేస్తున్నారనా ్నరు. అనంతరం చీపురుపల్లి జరగనున్న శ్రీశ్రీ అమ్మవారి జాతర మహోత్సవాలను ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా మూడు రోజులు పాటు విజయవంంగా పూర్తి చేయాలన్నారు. భక్తులంతా జాతరలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఈ సందర్భంగా కళావెంకట్రావు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కె.త్రిమూర్తులరాజు, గివిడి నాగరాజు, ఆర్.కామునాయుడు, దన్నాన రామచంద్రుడు, విసినిగిరి శ్రీనివాసరావు, ముల్లు రమణ, పైల బలరాం, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సు ఢీ కొని ఒక వ్యక్తి మృతి

**శృంగవరపుకోట, మార్చి 1 ప్రభాతవార్త**



ఎస్.కోటలో స్కూల్ బస్సు ఢీ కొని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్‌కోట గౌరీనగర్ కాలనీకి చెందిన సరిత నాగభూషణరావు (55) కొత్తవలసలో ఒక ప్రైవేటు సైటలో పని చేస్తున్నాడు. అయితే కొత్తవలస వెళ్లేందుకు నాగభూసణం స్థానిక రైతుబజార్ నుంచి బస్సు కోసం నడుచుకుంటూ వెళుతుండగా ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఒక ప్రైవేట స్కూల్‌కు చంఎదిన బస్సు నాగభూషణం బలంగా ఢీ కొట్టింది. దీంతో నాగభూషణంకు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే నాగభూషణంను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృఇ చెందాడు. ఈ మేరకు ఎస.కోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజలకు పండుగలో కరెంటు కష్టాలు లేకుండా చేస్తాం : డీఈ

**సాలూరు, మార్చి 1 ప్రభాతవార్త**



సాలూరు పట్టణంలో జరగబోవు శ్రీశ్రీశ్రీ శ్యామలాంబ అమ్మవారి పండుగలో ్రజలకు ఎటువంటి కరెంటు సమస్యలు లేకుండా విద్యుత్‌శాఖ అధికారులు ముందుస్తు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా శనివారం సిరిమాను తిరువీధి రోడ్డు మ్యాప్‌ను పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పండుగకు ఎలాంటి ఆటంకం లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఆగేశ్వరరావు శ్యామలాంబ ఉత్సవ కమిటీ చైర్మన్ అక్యాన అప్పారావు, కార్యదర్శి నిమ్మాది చిట్టి కోశాధికారి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# మిమ్స్‌లో ఎనస్థీషియాపై జాతీయ సదస్సునేడు

**నెల్లిమర్ల, మార్చి 1 ప్రభాతవార్త**



ఇక్కడి మిమ్స్ వైద్య కళాశాలలో మార్చి 2వ తేదీ ఆదివారం ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్థీషియాల జిస్ట్స్ విజయనగరం సిటీ బ్రాంచి, మిమ్స్ ఎనస్థీషియ డిపార్ట్‌మెంటు సంయుక్త ఆధ్వర్యంలో సిఎంఇ సదస్సు 2025 నిర్వహిస్తున్నట్లు మిమ్స్ ఎనస్థీషియా విభాగం ప్రతినిధులు తెలిపారు. ఈ సదస్సు జాతీయ స్థాయిలో జరుగుతుందని, దేశం నలుమూలల నుంచి సుమారు 300 మంది ప్రతినిధులు హాజరు అవుతారని తెలిపారు. అనుభవజ్ఞులైన కన్సల్టెంట్లు ఉపన్యసిస్తారని తెలిపారు. ఉపయోగకరమైన చర్చలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమం ప్రధానంగా పోస్టు గ్రాడ్యుయేషన్ విద్యార్దులకు, ఎనస్థీషియా వైద్యులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు మిమ్స్ ఎనస్థీషియా విభాగం ఆచార్యులు డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డాక్టర్ సరోజ్, డాక్టర్ కృష్ణ చైతన్య, విజయనగరం సిటీ బ్రాంచి కన్సల్టెంట్స్ డాక్టర్ సిహెచ్.శ్రీకాంత్, డాక్టర్ రామారావు, డాక్టర్ దుర్గాప్రసాద్ జాతీయ రాష్ట్ర ఐఎస్ఎ సంస్థలతో సమన్వయం చేసుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని వారు వివరించారు.

# బొప్పడాం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బాల దంత సురక్ష కార్యక్రమం

**నెల్లిమర్ల, మార్చి 1 ప్రభాతవార్త**




మండలంలోని బొప్పడాం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఇండియన్ డెంటల్ అసోసియే షన్ విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో ఉన్న ఉమెన్ డెంటల్ కౌన్సిల్‌కు చెందిన మహిళా దంత వైద్యుల ఆధ్వర్యంలో బాల దంత సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 20 మంది మహిళాదంత వైద్యులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్దులందరికీ దంత పరీక్షలు నిర్వ హించి, దంత సంరక్షణపై అవగాహన కార్యక్రమం, తీసుకోవాల్సి న జాగ్రత్తలు గురించి వివరించారు. ప్రతి విద్యార్థి కి టూత్‌పేస్ట్‌లను ఉచితంగా అందజేశారు. అలాగే సామాజిక సేవా కార్యక్రమం కింద ఆ పాఠశాలకు నాలుగు సిమ్మెంటు బల్లలు, ఒక సోలార్ లైట్ వితరణగా అందజేశారు.

# ఒప్పందాలను మిల్లు యాజమాన్యం అమలుచేయాలి

**నెల్లిమర్ల, మార్చి 1 ప్రభాతవార్త**



కార్మిక శాఖ అధికారుల వద్ద చేసుకున్న ఒప్పందాలను మిల్లు యాజమాన్యం అమలుచేయాలని సిఐటియు నాయకుడు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. జరజాపుపేటలో శనివారం కార్మికులతో సమావేశమ య్యారు. ఈ సమావేశంలో రామారావు మాట్లాడుతూ గత నెల 10న విశాఖపట్నం కార్మిక శాఖ అదికారుల వద్ద జరిగిన ఒప్పందాలను మిల్లు యాజమాన్యం అమలుచేయాలని అన్నారు. ముఖ్యంగా ఒప్పందం ప్రకారం మృతి చెందిన రిటైర్డు కార్మికుల కుటుంబాలకు సీనియారిటీతో సంబంధం లేకుండా తక్షణమే గ్రాట్యుటీ బకాయిలుచెల్లించాలని అన్నారు అలాగే 2016లో రిటైర్ అయిన కార్మికులకు చెల్లించాల్సి న గ్రాట్యుటీ బకాయిలకు సంబంధించి మూడు చెక్కులను అప్పట్లో యాజమాన్యం ఇచ్చిందని, అందులో ఒకటి మాత్రమే చెల్లుబాటు అయిందని, మిగిలిన రెండు చెక్కులు చెల్లుబాటు కాలేదని అన్నారు. పిఎఫ్ కు మిల్లు యాజమాన్యం తన వాటా చెల్లించకపోవడంతో రిటైర్డు కార్మికులకు పింఛను సదుపాయం అమలు కాకుండా నిలిచిపోయిందని అన్నారు. మిల్లును తక్షణమే తెరిచి నడిపించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీనాయకుడు కె.పద్మనాభం, ఎస్.రమణ, ఎం.రాము, ఎం.కృష్ణ, టి.తాత తదితరులు పాల్గొన్నారు

# గాలి కుంటి నివారణతో పాడి పరిశ్రమ అభివృద్ధి

**చీపురుపల్లి, మార్చి 1 ప్రభాతవార్త**



పశువులకు గణనీయంగా సోకుతున్న గాలి కుంటి వ్యాధిని నివారించడం ద్వారా పాడి పరింశ్రమ రైతులు మరింత లాభాలను పొందగలరని చీపురుపల్లి పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకురాఉ ఆర్. శారద అన్నారు. శనివారం నాడు చీపురుపల్లి మండం అలజంగి, రావివలస, ఆర్థివలస గ్రామాలలో గాలి కుంటి వ్యాధి నివారణ టీకాలను పశువులకు అందజేశారు. ఆమె మాట్లాడుతూ మూడు నెలల వయస్సు దాటిన దూడలు పశువులకు గాలికుంటువ్యాది నివారణ టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. గాలి కుంటి వ్యాధి సోకితే పశువులను పాలు దిగుబడి తగ్గముఖం పడుతుందని రైతులకు వివరించారు. అంతేకాకుండా పశువులతో చూడి నిలబడకపోవడం వంటి అనార్థలు కూడా జరుగుతున్నాయన్నారు. శనివారం నాడు సుమారు మూడు గ్రామాలలో 400 పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార ్యక్రమంలో పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్‌ఫీల్డ్ వద్ద వాహనాలను ఆపి నిరసన తెలిపిన రైతులు

**పాచిపెంట, మార్చి 1 ప్రభాతవార్త**

మండలంలోని గరువునాయుడు పేట జీలికి వలస, సంచా రెవెన్యూ పరిధిలో ఉన్న రైతులంతా గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి వద్ద రైతులు సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గురువునాయుడు పేట ఎంపిటిసి, మండల వైస్ ఎంపిపి కొరిపిల్లి రవీంద్ర సిపిఎం జిల్లా నాయకులు కోరాడ ఈశ్వర రావు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవేను భూములు ఇచ్చిన రైతులకు పంట భూముల్లో పంటలు తెచ్చుకోవడానికి, భూములు వద్దకు వెళ్ళడాఇకి వీలు లేకుండా హైవే అధికారులు సైడ్‌వాల్ నిఆర్మణం చేపట్టి త్రోవ లేకుండా చేయడం ఎంతవరకు సమంజ సమని ఈ విషయమై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పంట భూముల్లోకి వెళ్లడానికి దారి ఇవ్వకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు. పంట భూములను హైవే నిర్మాణానికి ఇచ్చిన రైతుల పట్ల ఇటువంటి నిరంకుశత్వం సరైంది కాదని వెంటనే సైడ్వాలను తలగించే దారి కల్పించలని లేదంటే పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. పాచిపెంట తహశీల్దార్ రవి ఫోన్ చేసి మాట్లాడినప్పటికీ జిల్లా అధికారులతో హై అధికారు లతో చర్చలు జరిపి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. అలాగే హైవే సిబ్బంది, అధికారులు రైతులు వద్దకు వచ్చి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని హైవే సిబ్బందికి రవి తెలిపారు. ఆరు రోజుల్లో రహదారి సమస్య పరిష్కారం చేయకపోతే మళ్ళీ ఆందోళన చేపడతామని రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గరువునాయుడు పేట జీలిగివలస రైతులు పాల్గొన్నారు.



# మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేత డా.శిమ్మ శైలజ

పోలాకి, మార్చి 1 ప్రభాతవార్త




శ్రీకాకుళం జిల్లాకు చెందిన క్రీడాకారిణి డాక్టర్ శిమ్మ శైలజ విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీల్లో విజేతగా నిలిచారు. విజయవాడ క్లబ్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాస్టర్స్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ 2024–25లో శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలం మబుగాం గ్రామానికి చెందిన శిమ్మ శైలజ 35+ మహిళల సింగిల్స్ విభాగంలో విజేతగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ (ఏపీబీఏ) నిర్వహించిన ఈ పోటీలలో శైలజ తన అద్భుతమైన ఆటతీరుతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా, ఏపీబీఏ అధ్యక్షుడు ఎం.ద్వారకా నాథ్, కార్యదర్శి డాక్టర్ పి.అంకమ్మ చౌదరి, అలాగే ఆర్గనైజేషన్ సెక్రటరీ వల్లసాని విజయ్, రెఫరీ వారి తదితరులు శైలజను అభినందించారు. ఈ విజయం శ్రీకాకుళం జిల్లా మాస్టర్స్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తినిస్తుందని వారు కొనియాడారు. పోలాకి మండలం మబుగాం గ్రామంలో ధర్మాన అప్పా రావు, లక్ష్మీ కుమారి దంపతుల కుమార్తె అయిన శిమ్మ శైలజ తన ఉన్నత చదువు చేస్తూ తాను ఓంకార వరం ఆధ్యాత్మిక సంస్థలో భగవద్గీతను బోధిస్తున్నానని, గీతను నేర్చుకోవడం, అర్థం చేసుకోవడం, ఆచరించడం ద్వారా దివ్య ఆనందాన్ని పొందవచ్చని అన్నారు. ఫలితం గురించి ఆలోచించకుండా పని చేయడం వల్లనే తాను ఈ బ్యాడ్మింటన్ టోర్నీలో విజయం సాధించగలిగానని చెప్పారు. వచ్చే నెల 12వ తేదీ నుంచి జాతీయస్థాయిలో జరిగే పోటీలకు సిద్ధమవుతున్నానని ఆమె పేర్కొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధికి అనుకూలంగా బడ్జెట్

సీతంపేట, మార్చి 1 ప్రభాతవార్త



రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందించేలా రాష్ట్ర బడ్జెట్ ఉందని పాలకొండ టీడీపీ ఇన్‌చార్జ్ పడాల భూదేవి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై పడాల భూదేవి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని నవ్యాంధ్రగా చేయాలని దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్‌లోని పథకాలను అమలు చేసే విధంగా ముందు చూపుతో ఈ బడ్జెట్‌ను రూపొందించారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు హామీల అమలుకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు బడ్జెట్‌లో అధికంగా కేటాయింపులు చేసి రైతుల ప్రభుత్వమని నిరూపించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు బడ్జెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు బీసీ సంక్షేమానికి రూ.47,456 కోట్లు తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు (2025–26) విద్యా సంవత్సరం నుంచి అమలు కేటాయించి ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాల అభివృద్ధికి బాటలు వేశారని హర్షం వ్యక్తం చేశారు.

# గాలికుంటు వ్యాధి టీకాలను పాడి రైతులు వినియోగించుకోవాలి : పశువైద్యాధికారి కిరణ్‌కుమార్

కోటబొమ్మాళి, మార్చి 1 ప్రభాతవార్త



ప్రభుత్వ పశువులకు ఉచితంగా అందజేస్తున్న గాలి కుంటువ్యాధి నివారణ టీకాలను పాడి రైతులు పశువులకు తప్పనిసరిగా వేయించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ లభినేని కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం మండలం నిమ్మాడ, చౌదరి కొత్తూరు, తిలారు, కొత్తపల్లి గ్రామంలో సామూహిక గాలికుంటు వ్యాధి టీకల కార్యక్రమం కోటబొమ్మాళి సహాయ సంచాలకులు డాక్టర్ ఎం.లోకనాథం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. 513 ఆవులకు, గేదెలకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని అలాగే 22 ఆడదూడలకు బ్రుసెల్లోసిస్ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందన్నారు. టీకాలు నాలుగు మాసాల దూడల వయసు నుంచి అన్ని వయసు పశువులకు వేసుకోవచ్చునని మూడు మాసాలు లోపల దూడలకి, అనారోగ్య పశువులకు, నిండు చూడుతో ఉన్న వాటికి వేయకూడదని తెలిపారు. అలాగే చల్లని వాతావరణంలో ఉదయం 6.30 గంటల ప్రాంతంలో ఈ టీకాలు వేయడం ప్రారంభించాలని, టీకాలు వేసాక ఆరుబయట మేపుకు తీసుకు వెళ్లకూడదని పాడి రైతులకు వివరించారు. 103–106 డిగ్రీల జ్వరం, నోటి నుంచి చొంగ కారడం, నోటిలో పుండ్లు ఏర్పడటం, కాలి గుంట్లు, కాళ్ళ డెక్కలలో పుండ్లు, ఆకలి మందగించడం, చూడి పశువులు ఈనుకుపోవడం వంటివి గాలికుంటు వ్యాధి లక్షణములని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిలారు పశువైద్యాధికారి డాక్టర్ ఎం.ప్రభుచైతన్య, కె.ముకుందరావు, జ్యోతికుమారి, కె.పద్మ, రామకృష్ణ, ధనుంజయ, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి నాయకులకు నాయీబ్రాహ్మణులు పాలాభిషేకం

కోటబొమ్మాళి, మార్చి 1 ప్రభాతవార్త



రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాయీబ్రాహ్మణులకు ఇచ్చిన మాట ప్రకారం ఆదరణ శ్రీ పథకం కింద 2025–26 సంవత్సరానికి గాను రూ.1000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడంతో రాష్ట్ర నాయీబ్రాహ్మణుల సంఘం పిలుపు మేరకు జిల్లా ఉపాధ్యక్షుడు నౌగాపు నాగరాజు ఆధ్వర్యంలో కూటమి నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుల చిత్రపటాలకు శనివారం కోటబొమ్మాళి నాయీబ్రాహ్మణుల కమ్యూనిటీ హాల్‌లో నాయీబ్రాహ్మణులతో కలిసి ఆయన పాలాభిషేకం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 200 యూనిట్ల వరకు సెలూన్‌షాపులకు ఉచితంగా విద్యుత్ ఇస్తూ దాని కొరకు బడ్జెట్‌లో 150 కోట్లు చేయడం జరిగిందని, బీసీ కమ్యూనిటీ భవనాలకు, కమ్యూనిటీ హాల్స్ కొరకు రూ.13.14 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.47.456 కోట్లు కేటాయించారని ఆయన తెలిపారు. ఎన్నో బీసీ కమిషన్స్ జిల్లాకు వచ్చినప్పుడు నాయీబ్రాహ్మణుల స్థితిగతులపై ఆరా తీసి వారిపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని, అయితే ఇంత వరకు వాటిని కార్యరూపం దాల్చలేదని ఇప్పటికైనా కూటమి నాయకులు స్పందించి నాయీబ్రాహ్మణులకు మోస్టు బ్యాక్‌వర్డ్ క్యాస్ట్ (ఎంబీసీ)లో చేర్చాలని ఆయన కోరారు. సిహెచ్.కనకరాజు, సూర్యనారాయణ, వీరస్వామి, పోతల రామదాసు, అప్పారావు, తెలగవలస మోహనరావు, వెంకటేష్, బొమ్మాళి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీలలో సత్తా చాటిన సంతబొమ్మాళి విద్యార్థులు

సంతబొమ్మాళి, మార్చి 1 ప్రభాతవార్త



జాతీయ సైన్స్‌డే సందర్భంగా సారవకోట మండలం మదనాపురం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించినటువంటి జిల్లాస్థాయి క్విజ్ పోటీలలో సంతబొమ్మాళి ఆదర్శ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ పోటీలలో వరుసగా ప్రథమ, ద్వితీయ, నాలుగు, ఎనిమిదవ స్థానాలు కైవసం చేసుకుని విజయఢంకా మ్రోగించారు. పాఠశాలకు చెందిన కొయ్యన మోహన్, కానూరు నవ్యశ్రీ, కొన్నవర్షిని, దూబ రోహిత్‌కుమార్ ప్రథమ బహుమతిని గెలుచుకోగా, తంగి ప్రియాంక, చింతలపూరి ప్రణీత, ముద్దాడ నితీష్, కొన్న యతీష్ ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. అలాగే ఫంగ సాత్విక, కానూరు తరుణ్‌చంద్, కొన్న ధరణిధర్, మొండి ఉదయ్‌కుమార్ 4వ బహుమతిని, సిర్ల జ్యోత్స్న, తిప్పాన దుర్గాప్రసాద్, కొన్న లోహిత, కొన్న ధరణి 8వ బహుమతిని గెలుచుకున్నారు. మొదటి బహుమతిగా రూ.3333/- నగదు, షీల్డ్, సర్టిఫికేట్ పొందారు. ద్వితీయ బహుమతిగా 2,222 రూపాయలు నగదు, షీల్డ్, సర్టిఫికేట్ పొందారు. 4వ బహుమతిగా రూ.558లు నగదు, షీల్డ్, సర్టిఫికేట్ పొందారు. 8వ బహుమతిగా రూ.216 నగదు, షీల్డ్, సర్టిఫికేట్ పొందారు. విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారులు జె.చిన్నవాడు డి.అర్జునుడు, గ్రామపెద్దలు కూచెట్టి కాంతారావు మొండ అప్పారావు, పప్పు కృష్ణారావు, అల్లు రమేష్‌కుమార్ మరియు పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ చింతలపూరి అప్పారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు, ఉపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు, ఉపాధ్యాయులు లఖినాన వెంకటరమణ, నరసింహమూర్తి, హరిప్రసాద్, ఆనందరావు, సిమ్మన్న, మయూరి, భవాని, రోజారమణి, రజిని, పావని, ప్రవల్లిక, షాలిని పాల్గొన్నారు.



కంచిలి మండలం మకరాంపురం గ్రామంలో ఇటీవల మరణించిన స్వర్గీయ తమరాల రమణమూర్తి కుటుంబ సభ్యులను మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, గౌరవ ఎంఎల్‌సి నర్తు రామారావు పరామర్శించి వారి పట్ల తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభాతవార్త-కంచిలి

# అభివృద్ధి లేదు! సంక్షేమం లేదు! అమరావతే మా లక్ష్యం!

## ఇది 2025-26 బడ్జెట్ స్వరూపం

ఆముదాలవలస, మార్చి 1 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అభివృద్ధి లేదు. సంక్షేమం లేదు కేవలం అమరావతి అభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబు బడ్జెట్ ఉందని ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ అన్నారు. శనివారం ఆముదాలవలస నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ మొదటి సంవత్సరం సూపర్ సిక్స్‌ను అటకెక్కించిన చంద్రబాబు, రెండో సంవత్సరం కూడా సూపర్‌సిక్స్‌లోని ఆడబిడ్డనిధి, నిరుద్యోగభృతి, ఉచిత బస్సు హామీలను అటకెక్కించి, అమలు చేస్తామన్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు సగం సగం నిధులను మాత్రమే కేటాయించిందని రవికుమార్ అన్నారు. 50 సంవత్సరాలకే బీసీలకు పెన్షన్ ఇస్తామన్న చంద్రబాబు ఇప్పుడు ఆ పథకాన్ని ఎగ్గొంటింది పోగా ఇప్పటికే తొలగించిన 1లక్ష 20వేల పెన్షన్లతో పాటు మరో 10 లక్షల సామాజిక పెన్షన్లు తొలగింపుకు బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించారని ఇదంతా పేదవారి పొట్ట కొట్టడమేనని రవికుమార్ అన్నారు. దీపం పథకానికి తూట్లు పొడిచే విధంగా బడ్జెట్‌లో తక్కువ మొత్తం కేటాయించి, ఉద్యోగుల కోసం ఐఆర్, పిఆర్‌సి వంటి ప్రస్తావనలే బడ్జెట్‌లో లేవని చింతాడ రవికుమార్ అన్నారు. అప్పులు చేసి రాష్ట్రాన్ని జగన్మోహన్‌రెడ్డి నాశనం చేసి శ్రీలంకగా మారుస్తున్నారని బీరాలు పలికినచంద్రబాబు 2025–26 గాను 1లక్షా 4వేల కోట్లు అప్పులు చేస్తామని బడ్జెట్‌లో పెట్టారని, ఇలా అప్పు చేసిన మొత్తాన్ని రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి, ఉపాధి, సంక్షేమం కోసం ఉపయోగించకుండా తన రియల్ ఎస్టేట్ అభివృద్ధి కోసంఅమరావతిలో పెడుతున్నారని, అమరావతి కోసం 48వేల కోట్లు టెండర్లు పిలిచారని, దీని బట్టి చంద్రబాబు రాష్ట్రాన్ని గాలికి వదిలి, ఒక్క అమరావతి మీదనే దృష్టి పెట్టి తన సంపద అభివృద్ధి చేసుకుంటున్నారని రవికుమార్ అన్నారు.

# చేసిన సేవలే గుర్తింపునిస్తాయి : ఎంఈఓ

జలుమూరు, మార్చి 1 ప్రభాతవార్త



మండలంలోని ఎంపీయుపిఎస్ బసివాడ నందు శుక్రవారం పదవీ విరమణ పొందిన చింతు రాజా రావుకు తాను చేసిన సేవలే తనకు గుర్తింపు నిచ్చిందని మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు పేర్కొన్నారు. ఎంఈఓ మాధవరావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు దుశ్శాలువలతో ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణకుమారి, ఉపాధ్యాయులు బి.శ్రీను, ఎస్.శ్రీనివాసరావు, మండల యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎస్.పురుషోత్తం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సైన్స్‌డే

జలుమూరు, మార్చి 1 ప్రభాతవార్త

జలుమూరు మండలం లింగాలవలస ప్రాథమికోన్నత పాఠశాలలో సైన్స్‌డేను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా భౌతిక శాస్త్ర పరిశోధనలకు మలుపు తెచ్చిన శాస్త్రవేత్త, నోబుల్ అవార్డు గ్రహీత సీవీరామన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఆయన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం 1987 నుంచి ప్రతి సంవత్సరం సైన్స్‌డే నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో బి.శ్రీనివాసరావు, జె.రమణమూర్తి, విశ్వనాథం, దమయంతికుమారి, భాగ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# షుగర్ ఫ్యాక్టరీ దగ్గర అవకతవకలు

సంతకవిటి/రేగిడి, మార్చి 1 ప్రభాతవార్త



షుగర్ ఫ్యాక్టరీ దగ్గర బోలెడన్ని అవకతవకలు జరుగుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. సంతకవిటి మండలంలో చాలా మంది రైతులు ఫ్యాక్టరీకి అగ్రిమెంట్ చేసి చెరుకు వేయడం జరిగింది. చెరుకు నరికే సమయానికి నాన్ అగ్రిమెంట్ చెరుకులు కొట్టుకుని అగ్రిమెంట్ చెరుకులు కూడా కొట్టి నాన్ అగ్రిమెంట్ చెరుకులను భీమ్ సింగ్ చోడవరం బొబ్బిలి కేఆర్‌పురం కాకన్యం నుంచి వచ్చే ట్రాక్టర్లు గాని, లారీలు గాని డైరెక్టుగా అన్‌లోడ్ చేయించి అగ్రిమెంట్ చెరుకులను రెండేసి రోజులు ఫ్యాక్టరీ దగ్గర ఎండబెడుతున్నారు. రైతులు అడిగితే పట్టించుకునే నాథుడు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. అగ్రిమెంట్ చెరుకులు తెచ్చిన ట్రాక్టర్ డ్రైవర్లు రెండేసి రోజులు ఫ్యాక్టరీ దగ్గరే ఉండి నాన్న అవస్థలు పడుతున్నారు. ఇక్కడ ఆఫీసర్లు చెప్పిందే వేదం చేసిందే చట్ట అన్నట్లు అగ్రిమెంట్ చెరుకుల్ని ఎండబెడుతున్నారు. పది టన్నులు రావల్సిన చెరుకు రెండు రోజులు నుంచి ఎండి 8:2 అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇలా అయితే చెరుకు పంటని దున్నేసి వేరే పంట పెట్టుకోవల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

# గెలాక్సీ సిరీస్ ఆవిష్కరణ

టెక్కలి, మార్చి 1 ప్రభాతవార్త

వచ్చే వారం భారతదేశంలో మూడు కొత్త గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లను విడుదల చేయడానికి సామ్‌సంగ్ సన్నాహాలు చేస్తోంది. గెలాక్సీ ఎ భారతదేశంలో సామ్‌సంగ్ యొక్క అత్యంత విజయవంతమైన స్మార్ట్‌ఫోన్ సిరీస్, సామ్‌సంగ్ ప్రతి సంవత్సరం లక్షలాదిగా ఈ ఫోన్లను విక్రయిస్తుంది. కొత్త గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లు గత సంవత్సరం విడుదల చేసిన గెలాక్సీ ఎ 35 మరియు గెలాక్సీ ఎ 55 స్మార్ట్‌ఫోన్‌లకు వారసులుగా ఉంటాయి.

# గీతనాపల్లిలో ఘనంగా ప్రతిష్ట మహోత్సవాలు

వంగర, మార్చి 1 ప్రభాతవార్త






మండలం గీతనాపల్లి గ్రామంలో శ్రీసీతారామ చంద్ర స్వామి మందిర జీర్ణోద్దరణ పునఃచిత్రపట సహిత శిఖర ప్రతిష్ట మరియు శ్రీఅభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు గీతనాపల్లి వాస్తవ్యులు శ్రీవిద్యోపాసకులు గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ భోగాపురపు కాశీ విశ్వేశ్వర శర్మ, రమేష్‌శర్మల ఆధ్వర్యంలో శ్రీవిద్య ఉపాసకులు పొందూరు గౌరీ ప్రశాంత్‌శర్మ బ్రహ్మత్వంలో గ్రామ పెద్దలు పురజనులు పర్యవేక్షణలో ఈ ప్రతిష్ట మహోత్సవాలు శనివారం ఉదయం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భగా కాశీ విశ్వేశ్వర శర్మ, రమేష్‌వర్మ, ప్రశాంత్‌శర్మలతు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పరిషత్, ప్రాయశ్చిత్తం, మండప ఆవాహన, అఖండ దీపారాధన, రక్షాబంధనతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో శ్రీసీతారామచంద్రమూర్తి మందిర జీర్ణోద్దరణ పునఃచిత్రపట సహిత శిఖర ప్రతిష్ట మరియు శ్రీఅభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవములు శనివారం ఉదయం నుంచి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రతిష్టా మహోత్సవాలు రెండు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. త్రిచ అరుణ సౌర పూర్వక సూర్యనమస్కారములు అలాగే విశేష హోమములు క్షీరాభిషేకం పలు రకాల పూజ ఘట్టాలతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శనివారం సాయంత్రం వేళ తాళాలు, వేదమంత్రాల నడుమ దేవతామూర్తులు విగ్రహాలు గ్రామ ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, పంచ సయ్యాధివాసం పుష్పాదివాసం, వేదస్వస్తి కార్యక్రమంతో శనివారం కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఆదివారం ఉదయం శుభ ముహూర్త సమయానికి ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మహా పూర్ణాహుతి కార్యక్రమంతో ఈ ప్రతిష్ట కార్యక్రమాలు ముగించడం జరుగుతుందని తెలిపారు. 108 మందికి పైగా మహిళలు కలసలతో ఊరేగింపులో పాల్గొన్నారు. కేరళ డ్రమ్స్ నృత్యం అంగరంగ వైభవంగా ఈ గ్రామ ప్రదక్షిణ కార్యక్రమంలో అందరిని ఆకట్టుకుంది. భక్తులు మాట్లాడుతూ ఇంతటి మహత్తర కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 15 మంది రుత్వికులు, గ్రామపెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి :జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్

సీతంపేట, మార్చి 1 ప్రభాతవార్త



గిరిజన మహిళలు ఆర్థికంగా ఎదగాలని మన్యం జిల్లా కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ అన్నారు. శనివారం ఆయన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్‌రెడ్డితో కలిసి సీతంపేట ఏజెన్సీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఐటీడీఏలోని ముక్కిడి పోలమ్మ జీడి ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలించారు. జీడి తయారు చేసే విధానాలను అడిగి తెలుసుకున్నారు. కొండ చీపుర్లు అగరబత్తి, పసుపు ప్రాసెసింగ్ యూనిట్లును పరిశీలించి, వీటి ఉత్పత్తిని మరింత పెంచాలని అన్నారు. వీడీవీకే ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుటకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు వీడీవీకేలను అభివృద్ధి చేస్తామని అన్నారు. జీడి ప్రాసెసింగ్ యూనిట్‌కు అవసరమైన యంత్ర సామాగ్రిని సమకూరుస్తామని అన్నారు. అనంతరం జగతపల్లి వ్యూ పాయింట్‌ను పరిశీలించి టూరిజం అభివృద్ధికి గల అవకాశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జి.చిన్నబాబు, డీడీ అన్నదొర, ఈఈ రమాదేవి, ఎంపీడీఓ గీతాంజలి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# ప్రశాంతంగా ఇంటర్మీడియెట్ పరీక్షలు

సంతబొమ్మాళి, మార్చి 1 ప్రభాతవార్త




మండలంలో నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియెట్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 132 మంది విద్యార్థులకు గాను 127 మంది పరీక్షలకు హాజరు కాగా ఇందులో ఐదుగురు గైర్హాజరయ్యారు. సీఎస్‌గా నారాయణరావు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా నాగేశ్వరరావు వ్యవహరించారు.

# సైన్స్‌డే ఉత్సవాల్లో విజేతలు వీరే

వీరఘట్టం, మార్చి 1 ప్రభాతవార్త



సైన్స్‌డే ఉత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్‌డే ఉత్సవాల్లో భాగంగా మండల విద్యాశాఖ అధికారి ఆర్.ఆనందరావు విజేతలను ప్రకటించారు. మండలస్థాయి సైన్స్‌డే ఉత్సవాల్లో భాగంగా ప్రాథమిక స్థాయిలో 3,4,5 తరగతుల విద్యార్థులకు ఇస్రో విజయాలపై పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలలో 3వ తరగతిలో ఆర్.రోహిత్ సిద్ధు (కత్తులకవిటి) 4వ తరగతిలో ఆర్.జ్ఞానస్వరూప్ (కిమ్మి), 5వ తరగతిలో బి.అంజలి (కత్తులకవిటి) విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. సెకండరీ స్థాయిలో 6 నుంచి 9 తరగతి వరకు నిర్వహించిన క్విజ్ పోటీలలో బిటివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు డి.సిహెచ్.ప్రవీణ్, జి.సాగర్, కె.విజయలు ప్రథమస్థానంలో నిలిచారు. 8, 9 తరగతులకు నిర్వహించిన సెమినార్ పోటీలలో 8వ తరగతి విద్యార్థి ఎం.అక్షయ (కేజీబీవీ వీరఘట్టం), 9వ తరగతి విద్యార్థి జి.చైతన్య (కత్తులకవిటి) విద్యార్థి ప్రథమస్థానంలో నిలిచారు. విజేతలుగా నిలిచిన వారందరూ ఈనెల 3తేదీన పార్వతీపురంలో జరిగే జిల్లాస్థాయి పోటీలకు హాజరు కావాలన్నారు. ఈ పోటీలలో 11 ప్రాథమిక, 4 ప్రాథమికోన్నత, 11 ఉన్నత పాఠశాలలు మొత్తంగా 81 మంది విద్యార్థులు వారి గైడ్ టీచర్లతో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ ర్యాలీ

ఇచ్ఛాపురం, మార్చి 1 ప్రభాతవార్త



ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ బాలికోన్నత పాఠశాల బాలికలతో సైకిల్ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుజాత, నీలవేణి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

ఇచ్ఛాపురం, మార్చి 1 ప్రభాతవార్త

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. బాలికల జూనియర్ కళాశాలల్లో 284 మందికి కేటాయించగా 14 మంది గైర్హాజరయ్యారు. సెంటర్ సూపరింటెండెంట్ శంకరరావు, పీఓగా యుగంధర్ వ్యవహరించారు. ఆదిత్య కళాశాల సెంటర్‌లో స్వర్ణభారతి మరియు బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

# మండల కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం

కంచిలి, మార్చి 1 ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయంను శ్రీకాకుళం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎల్.వి.ఎన్.వి.శ్రీధర్‌రాజా ఆకస్మిక తనిఖీ చేసి మండల కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వి.తిరుమలరావు, ఎంపీడీఓ, హెచ్.వి.రమణమూర్తి, పరిపాలన అధికారి, మండల పరిషత్ కార్యాలయం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ రమణమూర్తి కుటుంబానికి పరామర్శ

కంచిలి, మార్చి 1 ప్రభాతవార్త



కంచిలి మండలం మకరాంపురంలో పంచాయతీలో ప్రజలకు సేవలందించి విశ్రాంతి ఉంటూ గత కొంత కాలంగా ఆరోగ్యం బాగోలేక ఇటీవల మృతి చెందిన మాజీ సర్పంచ్ తమరాల రమణమూర్తికి శ్రద్ధాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని కోరుకుంటూ తమ కుటుంబం భార్య, కుమారుడు టి.శోభన్, కోడలు, సర్పంచ్‌ను కలిసి తమ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన దక్కత ఢిల్లీరావు, మాజీ ఎంపీపీ, డి.కామేశ్వరరావు, ఎస్.సహదేవ్, ఎల్.పద్మనాభం, బి.విజయ్, గోపి, టివి.రమణ, జయరాం, సోమేష్, కృష్ణ పెద్దలు, ఆత్మీకులు, అభిమానులు అందరు కలిసి పాల్గొన్నారు.

# చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం సందర్శించిన భారతి సౌజన్య

కవిటి, మార్చి 1 ప్రభాతవార్త



కవిటి గ్రామ పంచాయతీలో, జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంను సందర్శించారు. మరియు కవిటి మండల పంచాయతీ కార్యదర్శులతో ఎస్‌డబ్ల్యుపీసీ, ఇండ్ల పన్నుల వసూళ్లు, రానున్న వేసవిలో నీటి ఎద్దడి గురించి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.శ్రీనివాసరెడ్డి, ఈఓపీఆర్ అండ్ ఆర్‌డి శివాజీ పాణిగ్రాహి, సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఈఓ జి.వీరభద్రస్వామి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వీరఘట్టంలో శరవేగంగా పారిశుధ్య పనులు

వీరఘట్టం, మార్చి 1 ప్రభాతవార్త



మండలం కేంద్రం వీరఘట్టంలో గత ఐదు రోజుల నుంచి ప్రారంభమైన పారిశుధ్య పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. మెయిన్‌రోడ్డుకి ఇరువైపులా ఉన్న కాలువల్లో పేరుకుపోయిన చెత్తా చెదరాన్ని తొలగించే పనిలో పంచాయతీ ఈఓ రవి నిమగ్నమై ఉన్నారు. చురుగ్గా జరుగుతున్న ఈ పనులను శనివారం ఎంపీడీఓ బి.వెంకటరమణ స్వయంగా పర్యవేక్షించి పలు సూచనలు చేశారు.

# పొట్టేలు పందేలలో ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

వీరఘట్టం, మార్చి 1 ప్రభాతవార్త



మండలంలోని కెల్ల గ్రామ సమీపంలో పొట్టేలు పందేలు నిర్వహిస్తున్నారన్న వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి ఒక పొట్టేలును అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై జి.కళాధర్ శనివారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ.1200లు నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

2 -3pg 9 cheli.qxd:2 -3pg 9 cheli.qxd 1/1/02 6:30 AM Page 1



# రంగు అందం కాదు ..



కరిష్మ

ఇలా అందానికి నిర్వచనాలెన్నో తారు అందుకు తగ్గట్లే సౌందర్య ఉత్పత్తులు తయారుచేస్తారు. మరి అలా లేనివాళ్ల లేనట్లేనా? నిజానికి మన దేశంలో ఎక్కువ శాతం డస్కీ బ్యూటీలే అలాంట ప్పుడు. ఉత్పత్తులు ఎలా పనికొస్తాయ్! ఇదే ఆలోచించింది. కరిష్మా కేవలమణి, దానికి వానికి మంచి రంగు పాపం ఇమ్మే చమన ఛాయ జంటగా బయటికెళ్తే ఆమెను చూసి ఏలా నేను పన్నారో ఉన్నమాటలు విన పడేవి. వేడుకలప్పుడు మెరుగ్గా కనిపిద్దామని వాళ్లమ్మ మేకప్ అనేమో సరిగా నప్పేది కాదు అది చూసి బ్యూటీ రంగంపై ఆసక్తి పెంచుకుంది కరిష్మ, తరవాత తను మర్చిపోయింది. ఈమెది ముంబయి. అమెరికాలో బిజినెస్ మేనేజ్‌మెంట్ కొన్నాళ్లు మేనేజింగ్ కన్సల్టెంట్‌గా పనిచేసింది. ఆ సమయంలో బ్యూటీనే ఎక్కువగా పనిచేసింది. అప్పుడే బ్యూటీ రంగంలో పనిచేయాలన్న తన కల కరిష్మకి గుర్చిచ్చిచన. ఏవేళల అనుభవం సంపాదించుకున్నాక భారతకి తిరిగొచ్చింది. మేకప్ స్కూల్లో కోర్సులు, టీవీ, సినిమా తారలకు మేకప్ ఆర్టిస్టులు పనిచేశారు. ఆ సమయంలో మనవాళ్లకు తగ్గట్టుగా ఉత్పత్తులు లేవని గ్రహించింది కరిష్మ, అందరికి తగ్గట్టుగా ఉత్పత్తులు 2018లో ప్లే ఆ ఈక్వల్ బ్యూబ్ (ఎస్‌ఏఈ) ప్రారంభించింది. తెల్లగా కనిపించడమే అంతం ఎందుకవ్వాలి? రంగు కాదు. ఆరోగ్యకరమైన చర్మం అయినా నందిని వారు స్వీకరించగలగాలి అదే ఆత్మవిశ్వాసానికి కాస్త బూస్ట్ ఇవ్వాలనుకున్నా. రాయలకు తగ్గ ఉత్పత్తులు తెచ్చా. మన సౌందర్యం మూగజీవులకు శాపం ఉత్పత్తులకే ప్రాధాన్యమిచ్చా అంటుంది కరిష్మ, దీనికోసం ఏళ్ళు కష్టపడింది. నిపుణులను ఎంచుకుంది తొలినాళ్లలో అన్నీ నష్టాలే అయినా పట్టుదలగా వర్మ 'హర ప్యాక్' నుంచే కాదు ఇతరులు నుంచీ పెట్టుబడులు అందుకుంది. రంగు మనదైన అందం వయసు, ప్రాంతంతో సంబంధం లేకుండా అలాంటిది విశ్వాసాన్ని అందించాలన్నదే నా ప్రయత్నం. అమ్మాయిల్లోనూ తమను తాము స్వీకరించే తత్వం పెరుగుతోంది. అది కరిష్మ. ★

## ఆమె విజయం తిరుగులేనిది..

అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా..



నేడు మహిళ అనేక రంగాలలో దూసుకు పోతున్నారు. కొంత వివక్ష ఉన్నా అది తాత్కాలికమే. శాస్త్ర సాంకేతిక రంగాలలో కూడా మహిళదేపై చేయిగా ఉంది సునీతా విలియమ్స్ అంతరిక్షములోకి వెళ్ళి మరో సారి విజయం సాధించింది. క్రీడా రంగంలో కూడా మహిళలు ఏ మాత్రం పురుషులకు తగ్గకుండ విజయం సాధిస్తున్నారు. ముఖ్యంగా క్రికెట్‌లో మహిళలు విశేషంగా రాణిస్తున్నారు. అండర్ 19లో గొంగడి త్రిష సాధించిన విజయం అపూర్వం. అలాగే హాకిలో కూడా మహిళలు ప్రతిభ కనపరుస్తున్నారు. ఒకప్పుడు కొంత విమర్శ ఎదుర్కొన్న వాటికి తిలోదకాలు ఇచ్చి ముందుకు సాగడం ముదావహం. ఇక రాజకీయాల్లో కూడ స్త్రీలు విశేషంగా ముందుకు వెళుతున్నారు. ఇటీవల ఎన్నికల్లో కూడా ఒక మహిళ ముఖ్యమంత్రి కావడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్‌లో కూడ ఒక మహిళ హోమ్ శాఖ చేపట్టడం విశేషం. ఇవన్నీ బాగానే ఉన్నా సగటు మహిళ ఇంకా నిద్రాణామైన స్థితిలో ఉండటం ఒకింత భాధ కలిగిస్తుంది. వారిలో మార్పురావాలి. చక్కగా చదువుకుని మహిళ సాధించలేనిది ఏదీ లేదని నిరూపించాలి. వెర్రితలలు వేస్తున్న మూఢచారాలపై తమ గళం విప్పాలి. ముఖ్యంగా బాల్య వివాహాలు అరికట్టబడాలి. దాని నివారణకు మహిళలే నాయకత్వం వహించాలి. ప్రతి మహిళ వారి అభ్యున్నతికి తొడ్పడితే సమాజం ప్రకాశవంతం అవుతుంది. ఇటీవల కాలంలో మహిళలు వారి భాగస్వాముల చేతిలో మరణించడం బాధా కరమైన విషయం. ఇటువంటి నరరూప రాక్షసులపట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి. భర్త యొక్క పనితీరు స్వభావం ఒక ప్రక్క కనిపెడుతూ ఉండాలి. తీయని మాటలు చెప్పి హతమార్చే వారు ఉంటారు, వివాహ బందానికే మచ్చ తెచ్చే వారు ఎక్కువైనారు. ఈ పరిస్థితులు అన్నీ ఓ కంట కనిపెడుతూ ఉండాలి. భర్త ప్రవర్తనలో మార్పు తేవాలి, నేడు మహిళలకు ఎన్నో అవకాశాలు వస్తున్నాయి.



అవకాశాలను అంది పుచ్చుకుని విజయ పథంలో ఉండటం స్త్రీ కే చెల్లింది. ఒకప్పుడు వరకట్నం అనేది ఓ జాఢ్యంలా ఉండేది. వరకట్న మరణాలు కూడా ఎక్కువే ఉండేవి. ఇప్పుడు వరకట్నం అనే మాట వినపడటం లేదు. ఎందుకంటే అమ్మాయిలు కూడా ఉద్యోగం చేస్తూ పురుషులకు ఏ మాత్రం తీసి పోవడం లేదు. మగ పిల్లలు వరకట్నం అడగటానికే సంకో చిస్తున్నారు. వరకట్నం అడిగితే వివాహం కాదు. అలా ఎంతో మంది వివాహం కాకుండ ఉన్న వాళ్ళు కోకొల్లలు. ఒక విధంగా ఇది స్త్రీ విజయమే. అందుకే చాలా మంది అమ్మాయి ఉద్యోగం చేస్తుంటే చాలు అనే స్థాయి కి వచ్చారు. నిజంగా ఇది మహిళ విజయమే. అందుకని ప్రతి మహిళ చదువుకోవాలి. తన కాళ్ల మీద తను నిలబడాలి. ఆర్థిక స్వాతంత్రం మహిళకు ఉండాలి. ఉద్యోగం ఉంది కదాని విర్ర వీగకూడదు. భర్తకు, బంధువులకు తగిన గౌరవం ఇవ్వాలి. అందరితో సఖ్యతగా ఉండాలి. కన్న వారి పట్ల ప్రేమ ఉన్నా, ముఖ్యంగా అత్త, మామలతో స్నేహ భవంతో మెలగాలి. ఓ పరిణితి చెందిన మహిళగా సమస్యలు రాకుండా నేర్పుతో సంసారాన్ని నెట్టుకురావాలి. ఈర్ష్య, అసూయలు ఏ మహిళకు పనికి రావు. ఖర్చులు అధికమైన సంసారాన్ని ఒద్దికగా, ఒడుపుగా లాక్కు రావాలి. అప్పుడే స్త్రీ యొక్క పొదుపు బయట పడుతుంది. ఏది ఏమైనా నేడు స్త్రీ తిరుగు లేని శక్తిగాభాసిస్తోంది. కొన్ని అపజయాలు ఉన్నా చాలా వరకు మహిళలలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఆమెలో చైతన్యం రావడమే ఒక విజయం. నేడు ప్రతి మహిళఅన్యాయాలు, అక్రమాలు సమర్ధవంతంగా ఎదుర్కొనివిజయం సాధిస్తుందని ఆశిద్దాం. (మహిళ దినోత్సవ సందర్భంగా ప్రతి మహిళకు శుభకాంక్షలు )

- కనుమ ఎల్లారెడ్డి.

## ఎండబెట్టడం ఎంత తేలికో!




**చారులో నంజుకోవడానికి వడియాలుంటే ఎంత బాగుంటుంది కదూ!** కానీ వాటిని ఎండబెట్టడం. పెద్ద ప్రహసనమే దుమ్మూధూళి పడుతుంది, కాకులు, పిల్లలు వంటి జీవాలు వస్తాయనే బెంగ ఉంటుంది. ఇక అలాంటి భయాలేమీ అవసరం లేదు. 'నైలాన్ నెట్టింగ్ ఫోల్డర్' కొనుక్కుని, ఎండ తగిలే చోట కొక్కెనికి తగిలించేయొచ్చు. వీటిలో నుంచి 5 వరకూ అరలుంటాయి. వడియాలు, చల్ల మిరప కాయలు ఎండు మిరపకాయలు మాగాయ పచ్చడికి ముక్కలు, పొడి చేసుకునేందుకు కూరగాయలు, వేటినైనా బేషుగ్గా ఎండబెట్టడం చాలా ముఖ్యమైనవి (ఎండరెట్టింత చోటు లేకపోవడానికి ఇది మరింత ఉపయోగపడు తుంది. ★

## మష్రూమ్ మటర్ మసాలా

**కావలసినవి :** పుట్టగొడుగులు అర కిలో, గోధుమపిండి చారెడు, పచ్చిబఠాణీలు 2 కప్పులు, ఉల్లిపాయలు, టొమాటోలు, పచ్చిమిర్చి 4 చొప్పున, కొత్తిమీర తరుగు అరకప్పు, ధనియాల పొడి అల్లం వెల్లుల్లి పేస్టులు 2 చెంచాల చొప్పున, నూనె 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు రుచికి తగిన కారం, పసుపు 1 స్పూను, పచ్చిమిర్చి ఉల్లి,

**తయారీ** టొమాటో, పచ్చిమిర్చిలను ముక్కలుగా కోసుకోవాలి. మష్రూమ్ సాగానికి కోసి, గోధుపి పిండివేసి ముక్కలకు పట్టుకునేలా కలపాలి. వాటిని నీళ్లలో ముంచి మరో పాత్రలోకి తీయాలి. అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో నూనె కాగనిచ్చి జీలకర్ర, కూరగాయ ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టులను వేయించాలి. కాస్త వేగిన తర్వాత.. పుట్టగొడుగులు, ధనియాల పొడి, బస్థిరీ కారం, పసుపు, ఉప్పు, గరంమసాలా, వేసి కలిపి మూత పెట్టాలి. మెత్తగా ఉడికించుకున్నాడు. మెంతి ఆకుల పొడి, కొత్తిమీర తరుగు వేసి ఇంకో నిమిషం ఉంచి దించేస్తే సరి. ఘుమఘుమలాడే మష్రూమ్ మటర్ మసాలా రెడీ



దాల్చినచెక్క అంగుళం ముక్క :ఉప్పు రుచికి సరిపడ, కొత్తిమీర తరుగు అర కప్పు

**తయారీ:** అలసందలు కడిగి ముందు రాత్రి నానబెట్టాలి. ఉదయం ఆ నీళ్ల వడకట్టేసి, తగినన్ని నీళ్ల పోసి ప్రెషర్ కుక్కర్లో మూడు విజిల్స్ వచ్చేదాకా ఉడికించాలి. అదనంగా నీళ్లుంటే తీసేసి, గింజలను పక్కనుంచాలి. కడాయిలో నూనె వేడయ్యాక.. దాల్చినచెక్క, సోంపు, జీలకర్రలు వేయాలి. అవివేక అల్లంవెల్లుల్లి ముద్ద, ఉల్లి, పచ్చిమిర్చి తరుగులను వేయించాలి. అవి దొరగా వేగాక... టొమాటో గుజ్జు, జీలకర్ర పొడి, మిరియాల పొడి, పసుపు, ఉప్పు, పంచదారలు జతచేయాలి. దొరగా అయ్యాక ఉడికించిన అలసందలు చేర్చి ఇంకో నాలుగు నిమిషాల పాటు మగ్గనివ్వాలి. తర్వాత పాలు పోసి సెగ తగ్గించాలి. చివర్లో కొత్తిమీర తరుగు వేసి దించేస్తే రుచికరమైన లోబియా మసాలా సిద్ధం.



## నీళ్లలోనూ పెరుగుతాయి...

కాలుష్యాన్ని తగ్గించాలన్నా, ఇంటి అందాన్ని పెంచాలన్నా... మొక్కల్ని మించినవి ఏముంటాయి? అయితే, వీటిలో కొన్నింటిని మట్టిలోనే కాదు... నీళ్లలోనూ పెంచొచ్చుని. మీకు తెలుసా? వివరాలు తెలుసుకుందాం.



స్పైడర్ ప్లాంట్ కోలియస్, లక్కీ బాంబూ, ఫిలోడెండ్రాన్, గోల్డెన్ పాథోష్, రబ్బర్ ప్లాంట్, కెలాడియం, ఇంగ్లీషు బలీతోపాటు బెగోనియా, హైసింగ్, మొరానియం వంటి పూల మొక్కల్ని నీళ్లలోనూ పెంచొచ్చు.

**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..** నీటిలో మొక్కల్ని పెంచేటప్పుడు ముందుగా... ఏ మొక్క లక్షణం ఏంటో తెలుసుకోవాలి. కొన్ని ప్రత్యక్ష కాంతిని ఇష్టపడితే... మరికొన్ని చీకట్లో ఉన్నా చక్కగా. పెరుగు తాయి. నికి అనుగుణం గా ఏ వాటర్ ప్లాంట్లను పెట్టొచ్చో నిర్ణయించుకోండి. ఇత్తడి స్టీలు వంటి లోహపు పాత్రలు కాకుండా.. పారదర్శకంగా ఉండే గాజువాటిని ఎంచుకోవాలి. మట్టిలో పెరిగే మొక్కలతో పోల్చితే ఇవి కొంచెం నెమ్మదిగా ఎదుగుతాయి. కానీ, ఎప్పుడూ పచ్చగా ఉంటాయి. పాత్రల్లోని నీళ్ల దుర్వాసన రాకుండా ఉండటానికి కాస్త బొగ్గు పొడిని చల్లండి. ప్రతి పదిహేను రోజులకోసారి వీటిని మార్చండి. వాటర్‌సాల్యుబుల్ ఫెర్టిలైజర్ ని నెలరోజులకోసారి ఇస్తే చాలు.. నీళ్లల్లో మొక్కలు పెంచే ఆరోగ్యంగా ఎదుగుతాయి.

ఆకులు రంగుమారినా, వడలినా పరోక్ష కాంతిలో ఓ వారంరోజుల పాటు నాలుగైదు గంటలైనా ఉంచండి. నెమ్మదిగా తిరిగి నిలదొక్కు కుంటాయి. ★

## మాంసాహారాలను మరిపించే వంటలు

చికెన్, మటన్, చేపలు, రొయ్యలు.. వీటిని చూస్తే చాలు.. నాన్వెజ్ప్రియులకు నోట్లో నీళ్లూరతాయి. శాకాహారం అంటే మాత్రం నాలుక చప్పరించేస్తారు. నిజానికి కాయగూరలతోనూ అద్భుతాలు చేయించారు పాకశాస్త్ర నిపుణులు, మాంసాహారాలను మరిపించే వంటలు మీకోసం..


## సాగ్ ఆలూ ..



**కావలసినవి:** బంగాళదుంపలు 4, పాలకూర 2 కట్టలు, ఉల్లి తరుగు అర కప్పు, పచ్చిమిర్చి 2. అల్లం అంగుళం ముక్క, నూనె 2 చెంచాలు, పసుపు, ధనియాల పొడి, నిమ్మ రసం అర చెంచా చొప్పున, జీలకర్ర చెంచా, వెల్లుల్లి రెబ్బలు 3, ఉప్పు రుచికి సరిపడా, ఇంగువ పావు

**తయారీ** పాలకూర, అల్లం, పచ్చిమిర్చిలను తరగాలి, బంగాళ దుంపలను పీల్ చేసి, ముక్కలు కోసి, కొంచెం మెత్తబడేదాకా ఉడికించి పక్కనుంచాలి. కడాయిలో నూనె వేడయ్యాక జీలకర్ర, వెల్లుల్లి రెబ్బలు, అల్లం తరుగు, పచ్చిమిర్చి ముక్కలు, ఉల్లి తరుగు, ఉప్పు వేసి దొరగా వేయించాలి. పసుపు తర్వాత, ధనియాల పొడి, ఇంగువ వేసి కలియతిప్పాలి. పాలకూర తరుగు జోడించి, సన్న సిగ మీద ఐదు నిమిషాలు ఉండాలి. అందులో కొంత ఉడికించిన బంగాళదుంప ముక్కలు వేసి ఇంకో రెండు నిమిషాలు మగ్గనివ్వాలి. దించేసి నిమ్మరసం చల్లితే సరి.. రుచికరమైన సాగ్ ఆలూ తయారైపోతుంది.

## వీగన్ బటర్



**కావలసినవి:** టోఫ్ 400గ్రా., ఉల్లి తరుగు అర కప్పు, టొమాటో ప్యూరీ, కొబ్బరి తురుము కప్పు చొప్పున, కొత్తిమీర తరుగు అర కప్పు, జీడిపప్పు ముప్పావు కప్పు, యాపిల్ సైడర్ వెనిగర్, నిమ్మరసం టేబుల్ స్పూన్ చొప్పున, గరం మసాలా, వెన్న 2 టేబుల్ స్పూన్ల చొప్పున, నాలుగు చెంచాలు, అల్లం వెల్లుల్లి, నాలుగు చెంచాలు దాల్చినచెక్క అంగుళం ముక్క బిర్యానీ ఆకులు 2, జీలకర్ర, కశ్మీరీ కారం, పసుపు, బ్రౌన్ షుగర్ చెంచా చొప్పున, మిరియాల పొడి అర చెంచా,

**తయారు:** ఉప్పు రుచికి సరిపడా కలిపి పల్లెంలో ఉంచి, దాని మీద బరువైన పాత్ర పెట్టి అరగంట పదిలేస్తే... గట్టిపడుతుంది. దాన్ని ముక్కలుగా కోసి., మిక్సింగ్ బౌల్లో వేయాలి, జీడిపప్పు, నిమ్మరసం, యాపిల్ సైడర్ వెనిగర్, గరం మసాలా, కొన్ని నీళ్ల జార్లో వేసి బ్లెండ్ చేసి, టోపులో వేసి, ఎగరేసినట్లు చేయాలి. ఈ ముక్కలను బేకింగ్ ట్రేలో సమంగా సర్ది, 15 నిమిషాలు బేక్ చేయాలి. ఈలోగా వెన్నలో లవంగాలు, యాలకులు, దాల్చినచెక్క, బిర్యానీ ఆకులు, జీలకర్ర, ఉల్లి, అల్లం వెల్లుల్లి తరుగులను వేయించాలి. అందులో మిరియాల పొడి, గరం మసాలా, పసుపు, టొమాటో ప్యూర్ వేసి ఉడికించాలి. నాలుగు నిమిషాల తర్వాత కొబ్బరి తురుము, బ్రౌన్ షుగర్, కశ్మీరీ కారం, ఉప్పు వేసి కలియబెట్టాలి. అందులో బేక్ చేసిన టోఫు ముక్కలు, కొత్తిమీర తరుగు వేసి రెండు నిమిషాలు తరువాత దించాలి.

## లోబియా మసాలా..

**కావలసినవి** లోబియా (అలసందలు) కప్పు, టొమాటో గుజ్జు, ఉల్లి తరుగు, పాలు ముప్పావు కప్పు చొప్పున, పచ్చిమిర్చి తరుగు ఒకటిన్నర చెంచా, నూనె 2 టేబుల్ స్పూన్లు, కారం, గరం మసాలా, ధనియాల పొడి, అల్లం వెల్లుల్లి ముద్ద 2 చెంచాల చొప్పున, జీలకర్ర, జీలకర్ర, సంచర పొడి, పోలవు,

## నవరతన్ కుర్మా



**నకావలసినవి :** క్యారేట్ క్యానీఫ్లవర్, బంగాళదుంపలు, పనీర్ 300 గ్రాముల చొప్పున, పచ్చిబఠాణీలు,. 100 గ్రా. చొప్పున, ఉల్లి తరుగు కప్పున్నర, ఫైనాపిల్ డంక్స్ పావు కప్పు, జీడిపప్పు పావు కప్పు, టిమిన్‌చానేను వెల్లుల్లి రెబ్బలు 4 అంగుళం ముక్క జీలకర్ర, యాలకి మసాలా చెంచా చొప్పున, కారం చెంచా, పసుపు అర చెంచా, ఉప్పు మంత్ ఆకుల పొడి టేబుల్ స్పూన్, కొబ్బరి తురుము ఆర కప్పు 2 టేబుల్ స్పూన్లు

**తయారీ,** కూరగాయలు, దుంపలను తరిగి ఉంచాలి. ఉల్లి తరుగు, అల్లం, వెల్లుల్లి, పన్నెండు జీడిపప్పులు మే బ్లెండ్ చేయాలి అడుగుభాగం మందంగా ఉన్న పాత్రలో నూనె యామిడి జీడిపప్పులు, కిస్ మిస్, ఫైనాపిల్ డంను వేయించాలి. వాటిని తీస్ కల్యాణ్ జీలకర్ల వేయాలి. అవి వేగాక ఉల్లి మిశ్రమం కలపాలి. అది కాస్త రంగు మారాక.. పొదగాయ ముక్కలు, కారం, పసుపు, ధనియాల పొడి, కప్పున్నర నీళ్ల వేసి కలియబెట్టి ఉడికించాలి. అందులో వేయించిన జీడిపప్పులు, కిస్ మిస్, ఫైనాపిల్ చంక్స్ కొబ్బరి తురుము, మెంతి దుల పొడి, గరం మసాలా వేసి, ఇంకో మూడు నిమిషాలు, దించేస్తే సరిపోతుంది. ★

## ప్రార్థనే మన ఆయుధం



'శిష్యుల మనస్సులను దృఢపరచి- విశ్వాసమందు నిలుకడగా ఉండవలెననియు, అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెననియు వారిని హెచ్చరించిరి' (అపొ 14:22) . ఇటీవల కాలంలో కాంగోలో 70మంది క్రైస్తవులను ఊచకోత కోసారు. కొన్ని గ్రూపుల ప్రజలు ఉదయం వారి గ్రామాలపై పడి, వారిని కిడ్నాప్ చేసి, రహస్య స్థలంలో వారిని హతమార్చారు. ప్రపంచంలో క్రైస్తవులపై హింసలు పెరిగిపోతున్నాయి. మనదేశంలో కూడా ఎప్పుడూ లేనంతంగా క్రైస్తవులు హింసకు గురవుతున్నారు. ఉత్తరాంధ్రలో ఈ హింస ఇంకా ఎక్కువగా ఉంది. మతపరమైన నూతన చట్టాలను తీసుకొచ్చారు. ఈ చట్టాలపేరుతో క్రైస్తవులపై తప్పుడు కేసులు ఎక్కువ అయ్యాయి. భవిష్యత్తులో మరిన్ని హింసలు, దాడులు పెరగవచ్చు. ఇంకా చెప్పాలంటే 'ఆదివారం' సెలవు దినాన్ని కూడా మార్చవచ్చు. ఏ మార్పులైనా ప్రభువును సేవించడంలో మనం వెనుకంజ వేయకూడదు. మన హృదయంలో ఉన్న దేవుడిని తీసివేయలేరు. హింస గుండానే సువార్త వ్యాపిస్తుంది. ఇది పూర్వకాలం నుంచి మనకు తెలిసిన విషయమే. కొన్ని గ్రామాలపై దాడులు చేసి, క్రైస్తవులను హతమారుస్తామని కొన్ని సంస్థలు హెచ్చరికలు చేస్తున్నాయి. అయినా వీటన్నింటితో మనకు ఓర్పు, సహనం అవసరం. దాడులకు ప్రతిదాడులు మనం పూను కోలేం. కేవలం అందరి రక్షణ గురించి మనం ప్రార్థించడం దేవుడు మనకు అనుగ్రహించిన గొప్ప వరం. మనం అనేక శ్రమలు అనుభవించి, దేవుడి రాజ్యంలో ప్రవేశించాలి అనేది దేవుడి సంకల్పం. దీన్ని మనం తప్పించుకోలేం. కాబట్టి మనల్ని పాలించే పాలకులు ఎన్ని కొత్త చట్టాలు తీసుకొచ్చినా, ఆ చట్టాల పేరుతో భయపెడుతూ, హింసిస్తున్నా అన్నింటికీ ఒక్కటే జవాబు. 'మౌనంగా ప్రార్థించడం'. అవసరమైతే ఉపవాసం ఉండడం. యేసుక్రీస్తు ఎన్నో శ్రమలు అనుభవించాడు, చివరికి ఆయనను హతమార్చారు. మన కోసం ఆయన మరణించాడు. కాబట్టి ప్రభువు హింసలో మనం కూడా పాలు పొందాల్సిందే. ప్రార్థనే మన ఐక్యత. ప్రార్థనే మన విజయం. ప్రార్థనే మన ఆయుధం. ప్రార్థన మన బలం, శక్తి. కాబట్టి దేశాలను, చట్టాలను మార్చేది దేవుడు తప్ప మరొకరు కాదు. పట్టుదలతో కూడిన ప్రార్థనాజీవితాన్ని కొనసాగిస్తూ, ముందుకు సాగిపోదాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

## మహిళ ప్రాతినిధ్యం..

స్కూళ్లలో సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టుల్ని ఆసక్తికరంగా చెప్పేలా, విద్యార్థుల్లో ఉత్సుకత పెంచేల టీచర్లని తీర్చిదిద్దాలి. అప్పుడు అమ్మాయి లూ ఇటువైపు రావాలని చూస్తారు. కెరియర్ మధ్యలో ఆగి పోకుండా చూడాలి. ఇందుకు కుటుంబం, సంస్థ, సహోద్యోగులు అండగా నిలవాలి. రోల్ మెడల్స్‌ను పెట్టుకోవాలి. కంఫర్ట్ జోన్ వదిలి పనిచేయాలి. ★

# '14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో' ట్రైలర్ లాంచ్

దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు చేతులు మీదుగా 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో ట్రైలర్ విడుదలైంది. యూత్‌ని కట్టిపడేసే కంటెంట్‌తో వస్తున్న తాజా చిత్రం 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో. సత్య ఆర్ట్స్ ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్‌పై సత్య కోమల్ నిర్మిస్తున్న 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో చిత్రాన్ని శ్రీ హర్ష మన్నె దర్శకత్వం వహించారు. సౌండ్ మిక్సింగ్ విభాగంలో గ్రామీ అవార్డును అందుకున్న పీ.ఏ దీపక్ 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో చిత్రానికి పనిచేయడం విశేషం. ఈ చిత్రం ట్రైలర్ విడుదలచేసిన రాఘవేంద్ర రావు సినిమా కాస్ట్ అండ్ క్రూ ను అభినందించారు. నేటి తరానికి కనెక్ట్ అయ్యేలా ఉందని మెచ్చుకున్నారు. మార్చి 7న విడుదల అవుతున్న 14 డేస్‌చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని కోరారు. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలలో నటించిన అంకిత్ కొయ్య హీరోగా నటిస్తుండగా ఆయన సరసన శ్రియ కొంతం హీరోయిన్‌గా నటిస్తున్నారు. సినిమా ఆద్యంతం యువతను ఆకట్టుకునేలా, లవ్, కామెడీ సన్నివేశాలతో తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తుంటే అర్థం అవుతుంది. గర్ల్ ఫ్రెండ్‌ను కలవడానికి వెళ్లిన కుర్రాడు అనుకోకుండా అదే ఇంట్లో 14రోజులు ఉండాల్సి వస్తే ఏంటి పరిస్థితి అనే పాయింట్ చుట్టూ అల్లుకున్న కథ ఇది. అమ్మాయి వాళ్ల తల్లిదండ్రులకు, తాతాకు ఈ విషయాన్ని తెలియకుండా హీరోయిన్ ఎలాంటి పాట్లు పడింది అనేది చాలా ఆసక్తిగా ఉంది. వెన్నెల కిషోర్ పాత్ర కూడా చాలా కెమెడీగా తీర్చిదిద్దినట్లు ట్రైలర్‌లో కనిపిస్తుంది. ఇక ఫుల్ సినిమాలో ఆయన కామెడీ ఏ రేంజ్‌లో ఉంటుందో చూడాలి. శ్రియ కొంతం హీరోయిన్‌గా నటిస్తున్నారు. తన స్క్రీన్ ప్రజెన్స్ చాలా బాగుంది. స్క్రీన్‌పై చాలా గ్లామరస్‌గా కనిపిస్తున్నారు. అంకిత్ కొయ్య, శ్రియ కొంతంలతో పాటు ఇంద్రజ, వెన్నెల కిషోర్, ప్రశాంత్ శర్మ తదితరులు నటిస్తున్నారు. దర్శకుడు పూరి జగన్నాథ్ అసోసియేట్‌గా పనిచేసిన శ్రీ హర్ష మన్నె 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో చిత్రంతో డెబ్యూగా ఎంట్రీ ఇస్తున్నారు. శ్రీ హర్ష మన్నె అన్నపూర్ణ స్టూడియోస్ నుంచి స్క్రిప్ట్ కోర్స్ పూర్తి చేశారు. మంచి సినిమాను ప్రేక్షకులకు అందించాలనే తపనతో సత్యకోమల్ ఖర్చుకు వెనకాడకుండా ఈ సినిమాను నిర్మించారు.



# హిమాలయాల్లో రెక్కీ చేస్తున్న 'అఖండ 2: తాండవం'

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ అఖండ 2: తాండవం కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. వారి మునుపటి బ్లాక్ బస్టర్ అఖండకు ఈ సీక్వెల్ యాక్షన్, ఇంటెన్స్ నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నంద మూరి సమర్పిస్తున్నారు. అఖండ 2: తాండవం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం డైరెక్టర్ బోయపాటి శ్రీను ఈ సినిమా కోసం హిమాలయాల్లో రెక్కీ చేస్తున్నారు. హిమాలయాల్లోని అద్భుతమైన ప్రదేశాలలో కొన్ని ఎక్స్‌ట్రార్డినరీ సన్నివేశాలను చిత్రీకరించడానికి ఆయన సిద్ధమవుతున్నారు. ఈసన్నివేశాలు మూవీలో మెయిన్ హైలైట్ కానున్నాయి. హై బడ్జెట్‌తో భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సీక్వెల్‌లో సంయుక్త ఫీమేల్ లీడ్‌గా కనిపించనుంది. సంగీత సంచలనం ఎస్ థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ సిరాంప్రసాద్, ఎడిటర్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్ వంటి అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. అఖండ 2 పాన్ ఇండియా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ చిత్రం దసరా పండుగ సందర్భంగా సెప్టెంబర్ 25, 2025న థియేటర్లలోకి రానుంది. నటీనటులు: గాడ్ ఆఫ్ మాస్ నందమూరి బాలకృష్ణ, సంయుక్త, ఆది పినిశెట్టి సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను, నిర్మాతలు: రామ్ ఆచంట, గోపి ఆచంట, బ్యానర్: 14 రీల్స్ ప్లస్, సమర్పణ: ఎం తేజస్విని నందమూరి, సంగీతం: థమన్ ఎస్, డీవోపీ: సి రాంప్రసాద్, ఆర్ట్: ఏఎస్ ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, ఫైట్స్: రామ్ లక్ష్మణ్, పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.



# 'కోర్టు-స్టేట్ వర్సెస్ ఎ నోబడీ' గ్లింప్స్ విడుదల

నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్ చేస్తున్న మూవీ కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న నటిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రం మార్చి 14న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఫస్ట్ గ్లింప్స్, ఫస్ట్ సింగిల్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిన తర్వాత మేకర్స్ ఒక ఆసక్తికరమైన గ్లింప్స్ ద్వారా సినిమా ట్రైలర్ గురించి అనౌన్స్ చేశారు. వీడియోలో హర్ష్ రోషన్ పాత్ర అతను ఫోన్‌లో మాత్రమే మాట్లాడిన తన గర్ల్ ఫ్రండ్‌ని కలవమని ఉత్సాహంగా అడుగుతున్నట్లు చూపిస్తుంది. మరొక సన్నివేశంలో ఒక క్లయింట్ న్యాయవాదితో మీటింగ్ షెడ్యూల్ చేయడానికి ప్రయత్నిస్తాడు, అతని అసిస్టెంట్, ప్రియదర్శి శుక్రవారం ఏదో ముఖ్యమైన విషయం గురించి సూచిస్తాడు. సినిమా థియేటర్లలోకి రావడానికి వారం ముందు మార్చి 7న ట్రైలర్ విడుదల అవుతుందని రివిల్ చేస్తూ క్లిప్ ముగుస్తుంది. ముందుగా రివిల్ చేసినట్లు సినిమా పోక్సో చట్టం నేపథ్యంలో వుంటుంది, ఇది క్లిష్టమైన, సోషల్ ఇష్యూని ప్రస్తావిస్తుంది. శివాజీ, సాయి కుమార్, రోహిణి, హర్షవర్ధన్, శుభలేఖ సుధాకర్, రాజశేఖర్ అనింగి, సురభి ప్రభావతి, విశిక, వడ్లమాని శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం పని చేస్తున్నారు. దినేష్ పురుషోత్తమన్ తన అద్భుతమైన సినిమాటోగ్రఫీ అందించగా, విఠల్ కోసనం ఆర్ట్ డైరెక్టర్, కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటింగ్‌ను నిర్వహిస్తున్నారు. స్క్రీన్‌ప్లేను కార్తికేయ శ్రీనివాసులు, వంశీధర్ సిరిగిరి రాశారు. తారాగణం: ప్రియదర్శి, శివాజీ, సాయి కుమార్, రోహిణి, హర్షవర్ధన్, హర్ష్ రోషన్, శ్రీదేవి, శుభలేఖ సుధాకర్, రాజశేఖర్ అనింగి, సురభి ప్రభావతి, విషిక, వడ్లమాని శ్రీనివాస్, సాంకేతిక సిబ్బంది: సమర్పణ: నాని నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని, సహ నిర్మాత: దీప్తి గంటా, బ్యానర్: వాల్ పోస్టర్ సినిమా, కథ, దర్శకత్వం: రామ్ జగదీష్, డీవోపీ: దినేష్ పురుషోత్తమన్, సంగీతం: విజయ్ బుల్గానిన్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, ఆర్ట్: విట్టల్ కోసనం.






# పాన్ ఇండియా ఫిల్మ్ 'నాగబంధం'

విరాట్ కర్ణ హీరోగా, అభిషేక్ నామా దర్శకత్వంలో, కిషోర్ అన్నపురెడ్డి నిర్మాతగా వి.రీ స్టూడియోస్, ఇన్ అసోసియేషన్ విత్ అభిషేక్ పిక్చర్స్ పాన్ ఇండియా ఫిల్మ్ 'నాగబంధం' క్రూషియల్ రోల్ లో వెర్సటైల్ యాక్టర్ అనసూయ భరద్వాజ్ యంగ్ హీరో విరాట్ కర్ణ హైలీ యాంటిసిపేటెడ్ పాన్‌ఇండియా మూవీ 'నాగబంధం'. ప్యాషనేట్ ఫిల్మ్ మేకర్ అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతోంది. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో వెర్సటైల్ యాక్టర్ అనసూయ భరద్వాజ్ ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం షూటింగ్ లో పాల్గొంటున్న ఆమె సెట్స్ నుంచి ఫోటో షేర్ చేశారు. రాయల్ లుక్ లో కనిపిస్తున్న చేతులుని ప్రజెంట్ చేసే ఈ ఫోటో చాలా క్యురియాసిటీ పెంచింది. 'ది సీక్రెట్ ట్రెజర్' అనే ట్యాగ్‌లైన్‌తో 'నాగబంధం' ఒక ఎపిక్ అడ్వెంచర్‌గా రూపుదిద్దుకుంటోంది. అభిషేక్ నామా కథ, స్క్రీన్‌ప్లే రెండింటికీ తనదైన విజన్‌ను తీసుకువస్తున్నారు. వి.రీ స్టూడియోస్ ఆధ్వర్యంలో కిషోర్ అన్నపురెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా గర్వంగా సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో విరాట్ కర్ణ హీరో, నభా నటేష్, ఐశ్వర్య మీనన్ హీరోయిన్స్, జగపతిబాబు, రిషభ్ సహానీ, జయప్రకాష్, జాన్ విజయ్, మురళీ శర్మ, అనసూయ, శరణ్య, ఈశ్వరిరావు, జాన్ కొక్కిన్, అంకిత్ కొయ్య, సోనియా సింగ్, మాథ్యూ వర్గీస్, జాసన్ షా, బి.ఎస్.అవినాష్, బేబి కియరా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పాన్ ఇండియన్ ఫిల్మ్ నాగబంధం ఒక పురాణ ఇతిహాసాల నుంచి తీసుకున్న కథాంశాన్ని మిళితం చేస్తూ పద్మనాభస్వామి, పూరీ జగన్నాథ దేవాలయాల వద్ద ఇటీవల కనుగొనబడిన గుప్త నిధుల నుంచి ప్రేరణ పొంది, ఆధ్యాత్మిక సాహసోపేతమైన ఇతివృత్తాలతో వుంటుంది. ఈ పవిత్ర స్థలాలను రక్షించే నాగబంధం పురాతన ఆచారాలపై దృష్టిసారించి, భారత దేశంలోని విష్ణు దేవాలయల చుట్టూ ఉన్న రహస్యాన్ని నాగబంధంలో అద్భుతంగా ప్రజెంట్ చేస్తున్నారు. ఈ చిత్రం అసాధారణమైన నిర్మాణ విలువలు, అత్యాధునిక విఎఫ్ఎక్స్ హై -ఆక్టేన్ అడ్వెంచర్‌కి ప్రామిస్ చేస్తోంది. ఈ చిత్రానికి సౌందర్ రాజన్ ఎస్ డీవోపీగా పనిచేస్తున్నారు. అభే సంగీతదర్శకుడు. కళ్యాణ్ చక్రవర్తి డైలాగ్స్ రాయగా, ఆర్‌సీ ప్రణవ్ ఎడిటర్, అశోక్ కుమార్ ప్రొడక్షన్ డిజైనర్, స్క్రిప్ట్ డెవలప్‌మెంట్ శ్రా1, రాజీవ్ ఎన్ కృష్ణ. నాగబంధం 2025లో తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో ఏకకాలంలో పాన్ ఇండియా లెవల్‌లో విడుదల కానుంది.



# 'మ్యాడ్ స్క్వేర్' మీట్ ది ప్రెస్

బ్లాక్ బస్టర్ చిత్రం మ్యాడ్‌కి సీక్వెల్‌గా రూపొందుతోన్న మ్యాడ్ స్క్వేర్ కోసం సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, విష్ణు ఓఐ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ పతాకాలపై హారిక సూర్య దేవర, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. సూర్య దేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. 2025, మార్చి 29న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది. ఇటీవల విడుదలైన టీజర్‌కు విశేష స్పందన లభించింది. ఈ నేపథ్యంలో ఐటీసీ కోహినూర్‌లో ప్రెస్ మీట్ నిర్వహించిన చిత్ర బృందం, సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది. నార్నే నితిన్ మాట్లాడుతూ, "మ్యాడ్1కి అద్భుత మైన స్పందన లభించింది. ఈసారి మ్యాడ్2 దానికి మించిఉంటుంది. థియేటర్లలో ఎవరూ సీట్లలో కూర్చొని ఉండరు. అంతలా నవ్వుతారు సినిమాచూస్తూ ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను" అన్నారు. సంగీత్ శోభన్ మాట్లాడుతూ, "మీరు టీజర్ లో చూసింది చాలా తక్కువ. సినిమాలో అంతకు మించిన వినోదం ఉంటుంది. మ్యాడ్ స్క్వేర్‌పై అంచనాలు, ఊహించిన దానికంటే ఎక్కువ ఉన్నాయి. మ్యాడ్ సినిమా సమయంలో నిర్మాత వంశీ ఒక మాట చెప్పారు. సినిమా నచ్చకపోతే టికెట్ డబ్బులు వెనక్కి ఇస్తామని. ఇప్పుడు ఆయన మాటగా నేను చెప్తున్నా, ఎవరికైనా సినిమా నచ్చకపోతే టికెట్ డబ్బులకి డబుల్ ఇచ్చేస్తాం (నవ్వుతూ). మళ్ళీ సక్సెస్ మీట్‌లో కలుద్దాం" అన్నారు. రామ్ నితిన్ మాట్లాడుతూ, "మ్యాడ్ సినిమా సమయంలో మాకు అందరూ ఎంతో సపోర్ట్ చేశారు. మొదటి సినిమాకి అంత ఆదరణ రావడం అనేది మామూలు విషయం కాదు. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు హృదయ పూర్వక ధన్యవాదాలు. అలాగే మీడియాకి, ప్రేక్షకులకు కృతజ్ఞతలు" అన్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, "మంచి సినిమా తీశాము. మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాము. రెండు గంటల పాటు మనస్ఫూర్తిగా నవ్వుకోవడానికి ఈ సినిమాకి రండి. స్నేహితులతో కలిసి మా సినిమా చూసి ఎంజాయ్ చేయండి" అన్నారు. దర్శకుడు కళ్యాణ్ శంకర్ మాట్లాడుతూ, "మ్యాడ్ సినిమాను మీరందరూ చూసి ఎంజాయ్ చేశారు.



# 'అగత్యా'కి భారీ రెస్పాన్స్

ట్యాలెంటెడ్ హీరో జీవా, యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా లీడ్ రోల్స్‌లో నటించిన ఫాంటసీ హారర్ థ్రిల్లర్ 'అగత్యా'. వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్, వామిండియా బ్యానర్స్‌పై ఇషారి కే గణేష్, అనీష్ అర్జున్ దేవ్ నిర్మించిన ఈ చిత్రానికి ప్రముఖ గీత రచయిత పా.విజయ్ దర్శకత్వం వహించారు. రాశీఖన్నా హీరోయిన్‌గా నటించింది. ఫిబ్రవరి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్‌తో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్ ప్రిమియర్‌లో సినిమాని వీక్షించిన హీరో జీవా అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అందరికీ నమస్కారం. రంగం సినిమా నుంచి ఎంతగానో సపోర్ట్ చేస్తున్నారు. మీ అందరి సపోర్ట్‌కి థాంక్ యూ. 'అగత్యా' కోసం గత మూడేళ్ళుగా చాలా హార్డ్ వర్క్ చేశాం. అర్జున్, రాశితో కలిసి నటించడం మంచి ఎక్స్ పీరియన్స్. డైరెక్టర్ అద్భుతమైన స్క్రిప్ట్‌తో గొప్ప సినిమా ఇచ్చారు, సినిమాకి చాలా గొప్ప రెస్పాన్స్ వస్తోంది. అందరూ థియేటర్స్‌లో చూడాల్సిన సినిమా ఇది. హెవీ సిజీ వర్క్, వీఎఫ్ఎక్స్ వున్న సినిమా ఇది. ఇంటర్నేషన్ టెక్నికల్ టీంతో ఈ సినిమా చేశాం. అవతార్ స్థాయిలో షూట్ చేశాం. చాలా కొత్త టెక్నాలజీని వాడాం. ఆడియన్స్‌కి బిగ్ స్క్రీన్‌పై గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. మన ల్యాండ్, కల్చర్, హెరిటేజ్, మెడిషన్‌ని సెలబ్రేట్ చేసుకునే సినిమా ఇది. హారర్‌తో పాటు మంచి ఎమోషనల్ హై కూడా ఆడియన్స్ ఎక్స్‌పీరియన్స్ చేస్తున్నారు. నాకు ఇలాంటి సినిమాచేయాలని ఎప్పటినుంచో వుండేది. ఈసినిమాతో ఆ కోరిక తీరింది. దేశవ్యాప్తంగా ప్రేక్షకులుని అలరించే కంటెంట్ వున్న సినిమా. ఈ సినిమా ఫస్ట్ క్రిడిట్ డైరెక్టర్ విజయ్‌కి దక్కుతుంది. ప్రతి క్రాఫ్ట్‌లో చాలా కేర్ తీసుకున్నారు. అద్భుతమైన సెట్ వర్క్ వుంది. ఆర్ట్ డైరెక్టర్ షన్ముఖం అద్భుత మైన సెట్స్‌ని తీర్చిదిద్దారు. కెమరా వర్క్, సౌండ్ డిజైన్ కూడా సినిమాకి స్పెషల్ హైలెట్‌గా నిలిచింది. ఈ సినిమా కోసం డైరెక్టర్ చాలా రీసెర్చ్ చేశారు. భారతీయ ఔషదాలు, వైద్యానికి సంధించిన చాలా విలువైన అంశాలు ఇందులో వున్నాయి. అవి ఆడియన్స్‌కి చాలా కొత్త అనుభూతిని పంచుతాయి. అందరికీ రిలేట్ అయ్యే సినిమా ఇది. అర్జున్‌కి నేను బిగ్ ఫ్యాన్‌ని. ఆయనతో కలసి వర్క్ చేయడం బ్లెసింగ్‌గా భావిస్తున్నాను. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. దాదాపు ఇందులో సిజీలో షూట్ చేశాం.





# మార్చి 7న 'ఆఫీసర్ ఆన్ డ్యూటీ'

కుంచాకో బోబన్ నటించిన మలయాళ చిత్రం ఆఫీసర్ ఆన్ డ్యూటీ ఫిబ్రవరి 20న విడుదలై మంచి అద్భుతమైన రివ్యూస్‌తో బాక్సాఫీస్ వద్ద విజయవంతమైంది. ప్రియా మణి కథానాయికగా నటించగా, జగదీష్, విశాక్ నాయర్ కీలక పాత్రలు పోషించారు. జితు అష్రఫ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మార్టిన్ ప్రక్కట్, రెంజిత్ నాయర్, సిబి చావర నిర్మించారు. ఈ చిత్రం ఇప్పుడు తెలుగులో విడుదలకు సిద్ధంగా ఉంది. ఇ4 ఎంటర్‌టైన్‌మెంట్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హక్కులను సొంతం చేసుకోగా, మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ మార్చి 7న ఈ సినిమాని గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. మేకర్స్ తెలుగు ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. ఓ కేసు ఇన్వెస్టిగేషన్‌లో భాగంగా హరిశంకర్ అనే పోలీసు అధికారి ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నాడు? ఆయన వ్యక్తిగత జీవితంలో చోటుచేసుకున్న పరిణామాలేంటి? ఒక చిన్న నేరాన్ని దర్యాప్తు చేస్తూ ఆర్గనైజ్ నేరాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, సైకో కిల్లర్స్‌ని ఎలా వెలికితీస్తాడనే ఎలిమెంట్స్‌ని చాలా ఎక్స్‌యిటింగ్ ప్రజెంట్ చేశారు. బ్రెత్ టేకింగ్ యాక్షన్ సన్నివేశాలు, ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌లు, ఎంగేజింగ్ నెరేటివ్‌తో ట్రైలర్ ప్రేక్షకులని కట్టిపడేసింది. జేక్స్ బిజోయ్ నేపథ్య సంగీతం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాబీ వర్గీస్ రాజ్ కెమెరా వర్క్ థ్రిల్‌ని మరింత ఎలివేట్‌చేసింది. మలయాళంలో ఇప్పటికే బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన ఆఫీసర్ ఆన్ డ్యూటీ తెలుగులో స్ట్రాంగ్ ఇంపాక్ట్‌ని చూపనుందని ట్రైలర్ హామీ ఇస్తోంది. తారాగణం: కుంచాకో బోబన్, ప్రియ మణి, జగదీష్, విశాక్ నాయర్, సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: జితు అష్రఫ్, నిర్మాత: మార్టిన్ ప్రక్కత్, రెంజిత్ నాయర్ అండ్ సిబి చవర రచయిత: షాహి కబీర్, డిఓపీ: రాబీ వర్గీస్ రాజ్ సంగీతం: జేక్స్ బిజోయ్ ఎడిటర్: చమన్ చక్కో పీఆర్వో: వంశీ శేఖర్ ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ రైట్స్ ఇ4 ఎంటర్ టైన్‌మెంట్, రిలీజ్ మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్.



# 'దిల్ రూబా' నుంచి లిరికల్ సాంగ్

సక్సెస్‌ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. "దిల్‌రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తు న్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. "దిల్ రూబా" నుంచి మోస్ట్ అవేటెడ్ సాంగ్ కన్నా నీ.. రిలీజ్ చేశారు. కన్నా నీ.. పాటను టాలెంటెడ్ మ్యుజీషియన్ సామ్ సీఎస్ అద్భుతమైన ట్యూన్‌తో కంపోజ్ చేశారు. భాస్కరభట్ల హార్ట్ టచింగ్ లిరిక్స్ అందించగా.. సత్య ప్రకాష్, మాళవిక సుందర్ మళ్లీ మళ్లీ వినేలా పాడారు. కన్నా నీ.. పాట ఎలా ఉందో చూస్తే కన్నా నీ ప్రేమ సంద్రమే, నేను నీ తీరమే, కన్నా నువ్వు నా ప్రాణమే, నేను నీ దేహమే, అలలుగా తాకగానే, కరిగిపోనా నీలో, ప్రళయమై తాండవిస్తే, అలజడే నాలో.. అంటూ గుండె లయనే అక్షరాలుగా మార్చిన లవ్ వైబ్రేషన్‌తో సాగుతుంది పాట. నటీనటులు: కిరణ్ అబ్బవరం, రుక్సర్ థిల్లాన్, తదితరులు, టెక్నికల్ టీమ్: పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్) అండ్ దుద్ది శ్రీను. ప్రొడక్షన్ డిజైనర్: సుధీర్, ఎడిటర్: ప్రవీణ్.కేఎల్, సినిమాటోగ్రఫీ: డానియేల్ విశ్వాస్, మ్యూజిక్: సామ్ సీఎస్, నిర్మాతలు: రవి, జోజో జోస్, రాకేష్‌రెడ్డి, సారెగమ. రచన, దర్శకత్వం: విశ్వ కరుణ్.



2-3pg10.qxd:2-3pg10.qxd 1/1/02 6:44 AM Page 1



### టెన్నిస్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లిన
# భారత్ స్టార్ బాంబ్రీ జోడీ



**న్యూఢిల్లీ:** భారత టెన్నిస్ డబుల్స్ స్టార్ యూకీ బాంబ్రీ జోడీ ఈ ఏడాది తొలి టైటిల్ సాధించేందుకు విజయం దూరంలో నిలిచాడు. దుబాయ్ చాంపియన్‌షిప్ ఏటీపీ-500 టోర్నీలో అలెక్సీ పాపిరిన్ (ఆస్ట్రేలియా)తో కలిసి యూకీ బాంబ్రీ పురుషుల డబుల్స్‌లో ఫైనల్లోకి దూసుకెళ్లాడు. దుబాయ్‌లో జరిగిన సెమీఫైనల్లో యూకీ-పాపిరిన్ ద్వయం 6-2, 4-6, 10-7తో సూపర్ టైబ్రేక్‌లో జేమీ ముర్రే (బ్రిటన్)-జాన్ పీర్స్ (ఆస్ట్రేలియా) జంటపై గెలిచింది. 82 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండో-ఆసీస్ జోడీ రెండు ఏస్లు సంధించి, ఒక డబుల్ ఫాల్ట్ చేసింది. తమ సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను రెండు సార్లు బ్రేక్ చేసింది. ఈ గెలుపుతో 32 ఏళ్ల యూకీ తన కెరీర్‌లో తొలిసారి ఏటీపీ-500 స్థాయి టోర్నీలో ఫైనల్‌కు చేరాడు. కాగా అసోసియేషన్ ఆఫ్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) టూర్‌లో యూకీ మూడు డబుల్స్ టైటిల్స్ సాధించి, మరో మూడు టోర్నీలలో రన్నరప్‌గా నిలిచాడు.

# మే 29 నుంచి టేబుల్ టెన్నిస్ లీగ్
### బరిలో వివిధ దేశాల స్టార్ ప్లేయర్లు

**న్యూఢిల్లీ:** అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ (యూటీటీ) ఆరో సీజన్ త్వరలో ప్రారంభం కాబోతోంది. అహ్మదాబాద్ వేదికగా మే 29 నుంచి జూన్ 15వ తేదీ వరకు లీగ్ జరుగుతుందని జాతీయ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ప్రకటించింది. అహ్మదాబాద్‌లోని ఈకేఏ ఎరీనా వేదికగా జరగనున్న లీగ్‌లో మొత్తం 8 జట్లు పోటీపడనున్నాయి. ఇందులో ఆతిథ్య భారత్‌తో పాటు, పలు దేశాలకు స్టార్ ప్లేయర్లు, యువ ఆటగాళ్లు బరిలోకి దిగనున్నారు. రానున్న సీజన్‌లో ఎనిమిది జట్లు రెండు గ్రూపులుగా విడిపోయి తలపడనున్నాయి. డిఫెండింగ్ చాంపియన్ గోవా చాలెంజర్స్ ముచ్చటగా మూడో టైటిల్‌పై కన్నేసింది. కాగా ఈ లీగ్ ద్వారా విదేశీ ప్లేయర్లతో పోటీపడే అవకాశం లభించిందని జాతీయ టీటీ అసోసియేషన్ కార్యదర్శి కమలేశ్ మెహతా పేర్కొన్నారు.




ఆట

### ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్‌లో
# శ్రీలంక రెండో విక్టరీ
### ఆస్ట్రేలియా 3 వికెట్ల తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ టీ20 టోర్నీలో శ్రీలంక మాస్టర్స్ వరుసగా రెండో విజయాన్ని అందుకుంది. వడోదర వేదికగా ఆస్ట్రేలియా మాస్టర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 3 వికెట్ల తేడాతో శ్రీలంక గెలుపొందింది. దీంతో పాయింట్ల పట్టికలో శ్రీలంక రెండో స్థానానికి



దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 217 పరుగులు చేసింది. ఆసీస్ బ్యాటర్లలో షాన్ మార్ష్ (49 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్సులతో 77), బెన్ డంక్ (29 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సులతో 56) అద్భుతమైన హాఫ్ సెంచరీలతో మెరిశారు. అతడితో పాటు డానియల్ క్రిస్టియన్ (34), కటింగ్ (19) పరుగులతో రాణించారు. లంక బౌలర్లలో గుణరత్నే, ఉదనా, చతురంగ డిసిల్వా తలా వికెట్ సాధించారు. అనంతరం 218 పరుగుల లక్ష్యాన్ని శ్రీలంక 19.2 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి ఛేధించింది. ఉపుల్ తరంగ విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. కేవలం 54 బంతుల్లోనే 8 ఫోర్లు, 6 సిక్సర్లతో 102 పరుగులు చేసిఔటయ్యాడు. అతడితోపాటు, లహిరు తిరమానే(34 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్సర్‌తో 53) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఆసిస్ బౌలర్లలో బెన్ లాఫ్లిన్ మూడు వికెట్లు పడగొట్టగా, డానియల్ క్రిస్టియన్ రెండు, జేవియర్ డోహెర్టీ ఒక్క వికెట్ సాధించారు.



# భారత్ అంటే టెర్రర్!
### అడ్డుకోవడం న్యూజిలాండ్‌కు కష్టమే
### నేడు టీమిండియా చివరి గ్రూప్ మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భాగంగా భారత జట్టు తన చివరి గ్రూప్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ దుబాయ్‌లో జరుగుతుంది. ఈనెల 2న జరిగే ఈ మ్యాచ్ కోసం ఇరు జట్లు సిద్ధంగా ఉన్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌అద్భుతంగా తన ప్రయాణం కొనసాగిస్తోంది. తొలి రెండు మ్యాచ్‌లను గెలుచుకోవడంతో భారత్, న్యూజిలాండ్‌లు ఇప్పటికే సెమీఫైనల్స్‌లో తమ స్థానాన్ని ఖరారు చేసుకున్నాయి. దీంతో రాబోయే మ్యాచ్‌లో భారత జట్టు ఓడిపోయినా టోర్నీలో కొనసాగే విషయంలో పెద్దగా ఏమీ జరగదు కానీ, కీలకమైన సెమీ ఫైనల్ మ్యాచ్‌కు ముందు ఓటమి అంటే జట్టు ఒత్తిడిలోకి జారుకునే అవకాశముంది. దీంతో న్యూజిలాండ్, భారత్‌లు ఎలాగైనా తమ తర్వాతి మ్యాచ్‌ను గెలుచుకోని మరింత జోష్‌తో సెమీఫైనల్ పోరుకు వెళ్లాలని భావిస్తున్నాయి. కాగా రోహిత్ శర్మ నాయకత్వంలోని భారత జట్టు తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను చిత్తుచేసింది. ఆ తర్వాతి మ్యాచ్‌లో పాకిస్తాన్‌ను ఓడించింది. ఇప్పుడు మూడో మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో కూడా భారత్ విజయం పక్కా అని తెలుస్తోంది. ఎందుకంటే ఇప్పటికే ఇరు జట్ల రికార్డులుగమనిస్తే భారత్‌జోరును న్యూజిలాండ్ ఆపడం కష్టమనే చెప్పాలి.

రెండు జట్ల మధ్య జరిగే వన్డేల్లో హెడ్ టు హెడ్ గణాంకాలను పరిశీలిస్తే భారత్‌దే పైచేయిగా ఉంది. ఇప్పటి వరకూ భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య 118 వన్డే మ్యాచ్‌లు జరిగాయి. భారత జట్టు 60 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. కివీస్ జట్టు 50 మ్యాచ్‌ల్లో గెలవగలిగింది. రెండు జట్ల మధ్య జరిగిన ఒక వన్డే టై మాత్రమే టై కాగా, మరో 7 మ్యాచ్‌లు ఫలితం తేలలేదు. వన్డేల్లో న్యూజిలాండ్‌పై భారత జట్టు పైచేయి సాధించిందని ఈ రికార్డులే చెబుతున్నాయి. 2000 ఛాంపియన్స్ ట్రోఫీలో న్యూజిలాండ్ భారత్‌తో తలపడింది. ఈ మ్యాచ్‌లో కివీస్ జట్టు భారత్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించింది. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఇప్పటివరకు భారత్ న్యూజిలాండ్ మధ్య ఒక్క మ్యాచ్ కూడా జరగలేదు. కానీ, మొత్తంగా వన్డే రికార్డులు గమనిస్తే భారత్‌దే పైచేయిగా ఉంది. భారత జట్టులో చాలా మంది బ్యాట్స్‌మెన్ కూడా మంచి ఫామ్‌లో ఉన్నారు.

అదే సమయంలో కీవీస్ జట్టును తక్కువగా అంచనా వేయడానికి లేదు. ఒంటిచేత్తో మ్యాచ్‌ను మలుపు తిప్పే బ్యాటర్లు, బౌలర్లు ఆ జట్టులో ఉన్నారు. ఇండియా, న్యూజిలాండ్ టెస్టు క్రికెట్ రికార్డులు చూస్తే మొత్తం ఆడిన టెస్టు మ్యాచ్‌లు 65 కాగా ఇండియా గెలిచిన 22, న్యూజీలాండ్ 16 ఇంటిలో గెలుపొందింది. 27మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. అలాగే ఇండియా, న్యూజిలాండ్ టీ20లో మొత్తం ఆడిన మ్యాచ్‌లు 25 కాగా, ఇండియా 14 మ్యాచ్‌లు, న్యూజీలాండ్ 10 గెలవగా, 1 మ్యాచ్ ఫలితం రాలేదు.

# మళ్లీ టాప్ లేపిన ఢిల్లీ క్యాపిటల్స్
### మహిళల ప్రీమియర్ లీగ్‌లో 9 వికెట్లతో ముంబయి ఇండియన్స్ చిత్తు

**న్యూఢిల్లీ:** టేబుల్ టాపర్ల మధ్య జరిగిన పోరులో చివరికి ఢిల్లీ క్యాపిటల్స్ జట్టే పైచేయి సాధించింది. బెంగళూరులో జరిగిన లీగ్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ పై ఘనవిజయం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై ఘోరంగా విఫలమైంది. హేమా హేమీలున్నప్పటికీ, దాదాపు బంతికో పరుగు చొప్పున స్కోరు సాధించారు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 123 పరుగులు చేసింది. జట్టులో ఓపెనర్ హీలీ మథ్యూస్, కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ చెరో 22 పరుగులతో టాప్ స్కోరర్స్ గా నిలిచారు. జెస్ జొనాసెన్, మిన్ను మణి మూడేసి వికెట్లతో రాణించారు. అనంతరం ఛేదనను కేవలం 14.3 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 124 పరుగులు చేసి ఢిల్లీ క్యాపిటల్స్ పూర్తి చేసింది. ఓపెనర్ కమ్ కెప్టెన్ మెగ్ ల్యానింగ్ మెరుపు ఫిఫ్టీ (49 బంతుల్లో 60 నాటౌట్, 9 ఫోర్లు) అజేయంగా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చింది. అమెలియా కెర్ కు ఒక వికెట్ దక్కింది. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన ముంబై ఏ దశలోనూ బారీ స్కోరు దిశగా సాగలేదు. ఆరంభంలోనే ఓపెనర్ కమ్ వికెట్ కీపర్ యస్తిక భాటియా (11) వికెట్ కోల్పోయింది.



మధ్యలో హీలీ, హర్మన్ ప్రీత్ కౌర్ కాస్త పోరాటం చేసినా, ఢిల్లీ బౌలర్ల ముందు తలవంచక తప్పలేదు. మిగతా బ్యాటర్లు కూడా విఫలం కావడంతో ఓ మాదిరి స్కోరుతోనే ముంబై సరిపెట్టుకుంది. కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన ఢిల్లీ బౌలర్లు ముంబై భారీ స్కోరు చేయకుండా అడ్డుకున్నారు. మిగతా బౌలర్లలో శిఖా పాండే, అన్నాబెల్ సదర్లాండ్‌లకు తలో వికెట్ దక్కింది. ఇక బంతికో పరుగు సాధిస్తే, సునాయసంగా గెలిచే స్థితిలో బ్యాటింగ్ ప్రారంభించిన ఢిల్లీకి ఓపెనర్లు ల్యానింగ్, షెఫాలీ వర్మ (28 బంతుల్లో 43, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) తుఫాన్ ఆరంభాన్ని అందించారు. షెఫాలీ బ్యాట్ ఝుళిపించి ముంబై ఎడాపెడా బౌండరీలు బాదింది. ల్యానింగ్ కూడా వీలు చిక్కినప్పుడల్లా వేగంగా పరుగులు చేయడంతో పవర్ ప్లేలోనే 57 పరుగులు వచ్చాయి. అప్పటికే ఫలితం దాదాపు తేలిపోవడంతో మరింత స్వేచ్ఛగా ఆడిన బ్యాటర్లు జోరు ప్రదర్శించారు. తొలి వికెట్ కు 85 పరుగులు జోడించాక షెఫాలీ ఔటయ్యింది. ఈ దశలో జెమీమా రోడ్రిగ్స్ (15 నాటౌట్) తో కలిసి ల్యానింగ్ జట్టును విజయ తీరాలకు చేర్చింది. వీరిద్దరూ అబేధ్యమైన రెండో వికెట్ కు 28 బంతుల్లోనే 39 పరుగులు జోడించారు. ఈ విజయంతో టోర్నీలో నాలుగో విజయాన్ని ఢిల్లీ సాధించగా, ముంబై రెండో ప్లేస్ కు పడిపోయింది. నాలుగు విజయాలతో గ్రూపులో మళ్లీ అగ్రస్థానానికి ఢిల్లీ దూసుకుపోయింది.

# ఆర్‌బిఐని సంప్రదించండి: 'అనిల్'కి కోర్టు ఆదేశం

**ముంబై, మార్చి 1:** బ్యాంకులు ఖాతాలను 'ఎగవేత', 'మోసం'గా ప్రకటిస్తూ ఆదేశాలు జారీ చేసే 'కట్, కాపీ, పేస్ట్ పద్ధతి'పై బాంబే హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. తన రుణ ఖాతాను మోసంగా ప్రకటిస్తూ యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఆర్‌బిఐని సంప్రదించాలని పారిశ్రామికవేత్త అనిల్ అంబానీని కోరింది. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా 2024 అక్టోబరు 10న జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ, అనిల్ అంబానీ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తులు రేవతి మోహితే డెరె, నీలా గోఖలేలతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. ఆదేశాలు జారీ చేయడానికి ముందు తనకు ఎటువంటి విచారణకు అనుమతి ఇవ్వలేదని, బ్యాంకు జారీ చేసిన రెండు షోకాజ్ నోటీసులను సవాలు చేస్తూ ఆయన పిటిషన్ వేశారు. ఈ ఆదేశాలను జారీ చేసేందుకు ఏ పత్రాలపై ఆధారపడ్డారో, వాటి నకళ్లు అడిగినా ఇవ్వలేదని తన పిటిషన్‌లో అనిల్ పేర్కొన్నారు. విచారణ సందర్భంగా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించకుండా, బ్యాంకులు ఖాతాలను మోసం, ఉద్దేశపూర్వక ఎగవేతగా ప్రకటించే కేసులు పదే పదే వస్తున్నాయని కోర్టు తెలిపింది. ఇలాంటి కట్, కాపీ, పేస్ట్ ఆర్డర్లు ఉండకూడదు. ఇది ప్రజాధనం. మనం అలాంటి ఆర్డర్లను అంత యాదృచ్ఛికంగా ఆమోదించకూడదు. దీని కోసం కొత్తవ్యవస్థను తీసుకు రావాలని ధర్మాసనం పేర్కొంది. ఆర్‌బిఐ మాస్టర్ సర్క్యులర్‌లలో ప్రచురించిన మార్గదర్శకాలు అమలులో ఉన్నాయనే వాస్తవాన్ని బ్యాంకులు తప్పకుండా గుర్తుంచుకోవాలని హైకోర్టు పేర్కొంది. బ్యాంకు అధికారులపై రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా చర్య తీసుకోకపోతే ఇటువంటి ఆదేశాలు జారీ చేస్తూనే ఉంటాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని, ఆర్‌బిఐ కొత్త యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం మంచిది అని కోర్టు తెలిపింది.



# బిగ్ బాస్కెట్ ఐపిఒ

**ముంబై, మార్చి 1:** ప్రముఖ క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ బిగ్‌బాస్కెట్ పబ్లిక్ ఇష్యూకి రావాలని యోచిస్తోంది. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఈ ప్లాట్‌ఫామ్ నిత్యావసర సరకుల నుంచి ఆపిల్ ఐఫోన్ల వరకు అనేక వస్తువులను నిమిషాల్లోనే డెలివరీ అందిస్తోంది. క్విక్ కామర్స్ విభాగంలో పెరుగుతున్న డిమాండ్‌ను అందిపుచ్చుకొనేందుకు ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే ఐపిఒకు రావాలని చూస్తోంది. 2026 మార్చి నాటికి బిగ్‌బాస్కెట్ తన వ్యాపారాన్ని రెట్టింపు చేసే దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టింది. ప్రస్తుతం 35 నగరాల్లో ఉన్న తన సేవల్ని వచ్చే యేడాది నాటికి 70కి పెంచేందుకు ప్రణాళికలు రచిస్తోంది. రానున్న 18 నుంచి 24 నెలల్లో పబ్లిక్ ఇష్యూకి వెళ్లాలని యోచిస్తోందని కంపెనీ సిఇఒ హరిమీనన్ తెలిపారు. తాజాగా ముంబైలో జరిగిన రిటైల్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన ఈ వార్తా సంస్థతో ఈ విషయాన్ని పంచుకున్నారు. త్వరలోనే క్విక్ ఫుడ్ డెలివరీ విభాగంలో అడుగుపెట్టనున్నట్లు తెలిపారు. అయితే ఎప్పటిలోగా ఈ సేవల్ని ప్రారంభించనున్నారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. దేశీయ క్విక్ కామర్స్ పరిశ్రమ రెండంకెల వృద్ధిని నమోదు చేస్తోంది. స్విగ్గీ-ఇన్‌స్టామార్ట్, జొమాటో-బ్లింకిట్ వంటి సంస్థలు సహనగరాల్లో కేవలం 10 నిమిషాల్లో డెలివరీలు అందిస్తూ ఈ విభాగంలో ఉన్న డిమాండ్‌ను సద్వినియోగం చేసుకుంటున్నాయి. అంతేకాకుండా మార్కెట్లో తమ వాటా పెంచు కొనేందుకు ఈ విభాగంలో పెట్టుబడుల్ని పెంచుతున్నాయి. మరోవైపు బిగ్‌బాస్కెట్ ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, ఫార్మా ప్రొడక్ట్స్, ఫ్యాషన్ విభాగంలో తన వ్యాపారాన్ని విస్తరిస్తోంది. క్విక్‌ఫుడ్ డెలివరీ విభాగం కూడా ఊపందుకుంటోంది. జొమాటో బిస్ట్రో పేరిట ఈ తరహా సేవలు అందిస్తుంటే, స్విగ్గీ, 'బోల్ట్' పేరిట, జెప్టో 'జెప్టో కేఫ్' పేరిట కేవలం 10 నిమిషాల్లోనే వినియోగదారులకు ఆహార పదార్థాలను డెలివరీ చేసే సేవలందిస్తోంది.





# టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ రూ.4,215 కోట్ల నష్టం

**ముంబై, మార్చి 1:** టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ అనేది రైల్వేలకు చెందిన ఒక సంస్థ. ఈ కంపెనీ గూడ్స్ రవాణా వ్యాగన్లు, ప్యాసింజర్ కోచ్‌లు, మెట్రో రైళ్లు, ఎలక్ట్రిక్ రైళ్లు, స్టీల్ కాస్టింగ్, ప్రత్యేక పరికరాలు, వంతెన ఇంకా ఓడల నిర్మాణం తయారీ ఇంకా అమ్మకాలలో కొనసాగు తుంది. రైల్వే రంగ పెట్టుబడిదారులలో అత్యంత డిమాండ్ ఉన్న స్టాక్‌లలో టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ ఒకటి. ఎందుకంటే ఈకంపెనీ ఇటీవలి సంవత్సరాలలో పెట్టుబడిదారులకు మల్టీబ్యాగర్ రాబడిని అందించింది. ఉదాహరణకు చూస్తే ఈ కంపెనీ స్టాక్ గత 5 సంవత్సరాలలో పెట్టుబడి దారులకు 1,642శాతం మల్టీబ్యాగర్ రాబడిని ఇచ్చింది. గత 3 సంవత్సరాలలో కంపెనీషేర్ ధర 719 శాతం పెరిగింది. గత 2 సంవత్సరాలలో టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ షేర్ ధర 238.74శాతం పెరిగింది. 27 జూన్ 2024న స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ట్రేడింగ్ సమయంలో కంపెనీ షేరు ధర 52 వారాల గరిష్ట స్థాయి రూ.1,896.50కి చేరుకుంది. కానీ ఈ షేర్ ప్రస్తుత పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఒక్క నెలలోనే టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ షేర్లలో పెట్టుబడిదారులు మొత్తం రూ.4,215 కోట్ల నష్టాన్ని చవి చూశారు. ఫలితంగా ఇప్పుడు ఏమి చేయాలో తెలియక ఆలోచనలో ఉన్నారు. ఈ ఫిబ్రవరిలోనే టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ షేరు ధర దాదాపు 31 శాతం తగ్గింది. గత జనవరి నెలాఖరు నాటికి టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ షేరు ధర సుమారు రూ.1,000 ఉంది. గత డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ ఆర్థిక ఫలితాలు అసంతృప్తి కరంగా ఉండటం, స్టాక్ మార్కెట్లలో క్షీణత, ప్రభుత్వ టెండర్లలో క్షీణత వంటివి కంపెనీ స్టాక్ తగ్గడానికి కారణాలలో ఉన్నాయి. గత డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 16శాతం తగ్గి రూ.62.8 కోట్లకు చేరుకుంది. ఇదే త్రైమాసికంలో కంపెనీనిర్వహణఆదాయం 5.5శాతం తగ్గి రూ.954.70 కోట్లకు చేరుకుంది. ఈ స్టాక్ ప్రస్తుతం 52 వారాల గరిష్ట స్థాయి కంటే 63 శాతం దిగువన ఉంది. ఇలాంటి పరిస్థితిలో ఈ స్టాక్‌లను కొనుగోలు చేయడం మంచిదేనా అని పెట్టుబడిదారులు అయోమయంలో ఉన్నారు. అనేక బ్రోకరేజ్ సంస్థలు టిటాగఢ్ స్టాక్‌పై టార్గెట్ ధరను తగ్గించాయి.




# మెటా నుంచి ఎఐ యాప్!

**వాషింగ్టన్, మార్చి 1:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో ఓపెన్‌ఎఐ సంస్థ దూసుకెళ్తోంది. చాట్‌జిపిటి చాట్‌బాట్ సేవలతో సంచలనాలు సృష్టిస్తోంది. ఈ విభాగంలో పోటీ ఇస్తున్న మెటా కూడా తన సేవల్ని మరింత మెరుగుపరచాలని చూస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా మెటా ఎఐ యాప్‌ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోందన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అలాగైతే తాము ఓ సోషల్ మీడియా యాప్‌ను తీసుకొస్తామంటూ ఓపెన్‌ఎఐ సిఇఒ శామ్ ఆల్ట్‌మన్ పేర్కొన్నారు. ఓపెన్‌ఎఐ, మైక్రోసాఫ్ట్‌లానే, మెటా కూడా ఎఐ చాట్‌బాట్ ప్రీమియం వెర్షన్‌ను తీసుకురావాలని యోచిస్తున్నట్లు ఒక నివేదిక వెల్లడించింది. రెండో త్రైమాసికంలో ప్రత్యేక యాప్ విడుదల చేయాలనుకుంటోందని పేర్కొంది. దీనిపై ఆల్ట్‌మన్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఫేస్‌బుక్ ఎఐ యాప్‌ను తీసుకు రావాలని చూస్తుంటే మేం కూడా సోషల్ మీడియా యాప్‌ను తీసుకొస్తాం. అప్పుడు ఫన్నీగా ఉంటుంది' అని ఆల్టమ్‌మన్ పేర్కొన్నారు. అయితే ప్రత్యేక యాప్ విషయంపై మెటా నుంచి మాత్రం ఎలాంటి అధికారిక స్పందన లేదు. 2023లోనే మెటా ఎఐ సేవల్ని లాంచ్ చేసింది. ఇది ప్రశ్నలకు సమాధానం ఇవ్వడమే కాకుండా, ఇమేజ్ జెనరేషన్ సదుపాయాల్ని అందిస్తోంది. ఎఐ సేవల్ని మరింత మందికి చేరువ చేయడం కోసం తన ప్లాట్‌ఫామ్‌లైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, మెసేంజర్ సెర్చ్ బార్‌లలో ఈ కృత్రిమ మేధ సేవల్ని జోడించింది. మరోవైపు ఈ విభాగంలో సేలు అందిస్తున్న ఓపెన్‌ఎఐ, గూగుల్ సంస్థలకు గట్టి పోటీ ఇవ్వాలనికంపెనీ సిఇఒ మార్క్ జుకర్ బర్గ్ చూస్తున్నారు. అందులో భాగంగా ఎఐ మౌలిక సదుపాయాల కోసం ఈయేడాది 65 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలని చూస్తున్నారు. మరోవైపు మెటా రియాలిటీ ల్యాబ్స్ కింద ఎఐ ఆధారిత హ్యుమనాయిడ్ రోబోలపైనా పనిచేస్తోంది.




# వాణిజ్యం

# ఇంకా ప్రజల వద్దే రూ.6400 కోట్ల 2వేల నోట్లు

**న్యూఢిల్లీ, మార్చి 1:** దేశంలో రూ.2వేల నోట్లు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఉపసంహరించుకుని దాదాపు 20 నెలలపైనే అయ్యింది. అయినా ఇంకా రూ.6,400 కోట్ల విలువైన నోట్లు ప్రజల చేతుల్లోనే ఉన్నాయని తాజాగా ఆర్‌బిఐ వెల్లడించింది. చలామణీలో ఉన్న వాటిల్లో 98.18 శాతం నోట్లు తిరిగి బ్యాంకుల వద్దకు చేరినట్లు కేంద్ర బ్యాంకు తెలిపింది. రూ.2వేల విలువైన నోటును ఉపసంహరించుకుంటున్నట్లు 2023 మే 19న ఆర్‌బిఐ ప్రకటించింది. ఆ నిర్ణయం వెలువడే నాటికి రూ.3.56 లక్షల కోట్ల విలువైన నోట్లు చలామణీలో ఉన్నాయి. తొలుత బ్యాంకుల్లో నోట్ల మార్పిడి/డిపాజిట్‌కు ప్రజలకు 2023 సెప్టెంబరు 30 వరకు అవకాశం ఇచ్చారు. అనంతరం అదే యేడాది అక్టోబరు 7 వరకు ఆ గడువును పొడిగించారు. ఆ తర్వాత నుంచి ఆర్‌బిఐ ప్రాంతీయకార్యాలయాల్లో మాత్రమే ఈ నోట్లను స్వీకరిస్తున్నారు. అలా ఫిబ్రవరి 28, 2025 వరకు 98.18శాతం నోట్లు బ్యాంకులను చేరినట్లు ఆర్‌బిఐ వెల్లడించింది. ఇంకా రూ.6,471 కోట్ల నోట్లు ప్రజల వద్దే ఉన్నట్లు తెలిపింది. ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాల వద్ద నోట్లను మార్పిడి/డిపాజిట్ చేసుకోవచ్చని కేంద్ర బ్యాంకు తెలిపింది. రీజనల్ ఆఫీసులకు చేరుకోలేనివారు పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఆయా కార్యాలయాలకు పంపొచ్చని పేర్కొంది. హైదరాబాద్, అహ్మదాబాద్, బెంగళూరు, బేల్‌పూర్, భోపాల్, భువనేశ్వర్, ఛండీగఢ్, చెన్నై, గువాహటి, జైపూర్, జమ్మూకశ్మీర్, కాన్పూర్,కోల్‌కతా,లక్నో, ముంబై, నాగ్‌పూర్, ఢిల్లీ, పాట్నా, తిరువనంతపురంలో ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి.



# స్మాల్, మిడ్‌క్యాప్‌లకు భారీ నష్టాలు

**ముంబై, మార్చి 1:** భారతీయ స్టాక్ మార్కెట్ల ప్రయాణం 2025కి ముందు మెగా ర్యాలీతో పట్టుకున్నదల్లా బంగారం లాగా ఇన్వెస్టర్లను ఆకర్షించింది. కొన్ని నెలల కిందట ఇన్వెస్టర్లు స్మాల్ అండ్ మిడ్ క్యాప్ కేటగిరీ షేర్లను భారీగా కొనుగోలు చేశారు. ఆ సమయంలో ఈ కేటగిరీ మ్యూచువల్ ఫండ్స్‌కి కూడా భారీగా డబ్బుల రాక వచ్చిన విషయం విదితమే. అయితే ప్రస్తుతం స్టాక్ మార్కెట్ల ఒడుదుడుకుల సమయంలో మెజారిటీ స్మాల్ స్మాప్ కేటగిరీ షేర్లు కరెక్షన్ చూడడంతో పతనాన్ని నమోదు చేస్తున్నాయి. దీంతో ఇన్వెస్టర్ల డబ్బు కర్పూరంలా కరిగిపోతోంది. దీంతో స్మాల్ క్యాప్ కంపెనీలు పెట్టుబడిదారులకు దాదాపు రూ.16లక్షల కోట్ల భారీ నష్టాన్ని అందించాయి. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులు ఈ విషయంలో కొంత అదృష్టంతో భారీ నష్టాలను చూడనప్పటికీ, నేరుగా షేర్లపై బెట్ వేసిన అనేక మంది పెట్టుబడి దారులకు మాత్రం ప్రస్తుతం కన్నీళ్లే మిగిలాయని నిపుణులు చెబుతున్నారు. పైగా భారతీయ స్టాక్ మార్కెట్లో జాబితా అయిన 936 బిఎస్ఇ స్మాల్ క్యాప్ స్టాక్స్‌లో దాదాపు 55శాతం షేర్లునష్టాల్లో కొట్టుమిట్టాడడం పెట్టుబడిదారులకు నిరాశను మిగిల్చింది. బేర్స్ పంజాతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఈ కేటగిరీ షేర్లలో భారీగా అమ్మకాల ఒత్తిడి రోజు రోజుకూ పెరగడంపై ఇన్వెస్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.